Dwaraka

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-1-2018 బుధవారం సంపుటి :23 సంచిక : 353 పేజీలు :16 వెల : 5.00



మంగళవారం దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సందర్భంగా ఏపి సిఎం చంద్రబాబుతో నవ్వులు పంచుకుంటున్న మంత్రి కెటిఆర్

చంద్రబాబు, కెటిఆర్ ముచ్చట్లు

దావోస్‌లో తెలుగు రాష్ట్రాల నేతలు కలిసిన వేళ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమైన ప్రపంచ ఆర్థిక వేదిక ప్లీనరీ కొనసాగుతుంది. దీనికి హాజరైన భారత ప్రధాని నరేంద్రమోడీ భారతీయ ప్రాచీన తత్వం వసుదైక కుటుంబం భావనకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.ఇదే వేదికలో టిడిపి అధినేత,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబునాయుడు, ఆయన కుమారుడు ఏపి ఐటీ, పంచాయతీరాజ్ మంత్రి నారా లోకేశ్, తెలంగాణ రాష్ట్రం తరఫున ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. కాగా, చంద్రబాబునాయుడును దావోస్‌లో కెటిఆర్ కలుసుకున్నారు. ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తర్వాత నారా లోకేశ్‌ను కూడా కలుసుకున్నారు. వారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీ గల్లా జయదేవ్ కూడా ఉన్నారు. అయితే చంద్రబాబుతోను,లోకేష్‌తో కెటిఆర్ దిగిన ఫోటోలు రెండు తెలుగు రాష్ట్రాల సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. లోకేశ్, చంద్రబాబులను ఈ మధ్య కాలంలో కలిసే అవకాశం కెటిఆర్‌కు రాలేదు. దావోస్‌లో రెండు తెలుగు రాష్ట్రాల నేతలు కలుసుకోవడం విశేషం.

6 రెట్లు పెరిగిన ఆర్థికం

దావోస్ వేదికగా భారత్ పురోగతిని ప్రపంచానికి చాటి చెప్పిన ప్రధాని మోడీ

ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి

దేశంలో పెట్టుబడులకు భారీ అవకాశాలు

వాతావరణ మార్పులపై సమష్టికృషి అనివార్యం

ప్రపంచ ఎకనమిక్ ఫోరంలో ప్రధాని మోడీ



మంగళవారం దావోస్‌లో స్విస్ కన్ఫెడరేషన్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఛైర్మన్ ప్రొఫెసర్ క్లాస్ స్క్వాబ్‌తో ప్రధాని మోడీ

దావోస్, జనవరి 23: భారత్ ఆర్థికవ్యవస్థ 2025 నాటికి ఐదు లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని ప్రధాని నరేంద్రమోడీ వెల్లడించారు. మంగళవారం ప్రధాని ప్రపంచ ఆర్థికవేదిక ప్లీనరీనుద్దేశించి మోడీ తొలి కీలక ప్రసంగంచేసారు. పెట్టుబడులకు ఆకర్షణీయమైన కేంద్రంగా భారత్ నిలిచిందని ప్రభుత్వం సంస్కరణలతో పనితీరు, పరివర్తన దిశగా ముందుకు అడుగులు వేస్తోందని అన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో సులువైన విధానం అమలుచేస్తున్నామని, భారత్‌లో ఉత్పత్తిరంగం పనిచేసేందుకు సైతం సులువైన వాతావరణం కల్పిస్తున్నట్లు వివరించారు. లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేస్తూ పర్మిట్ రాజ్‌ను తొలగించామన్నారు. వివిధ అనుమతుల మంజూరులో రెడ్‌టేపిజం నిర్మూలించి ఎర్రతివాచీ పరుస్తున్నట్లువివరించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు భారత్ తలుపులు తెరిచే ఉన్నాయని 1400 కాలం చెల్లిన పురాతన చట్టాలను రద్దుచేసామని ఈచట్టాలు దేశ ప్రగతిని హరిస్తున్నందున వీటిని రద్దుచేసినట్లు మోడీ పేర్కొన్నారు. వస్తుసేవల చట్టాన్ని అమలుచేసామని, సాంకేతికపరిజ్ఞానంతో పారదర్శకతను మరింతపెంచామని అన్నారు. ప్రజాసామ్యం,భౌగోళిక వ్యవస్థపరంగా మా లక్ష్యంచేరుకునేందుకు సాహసోపేతమైన చర్యలుతీసుకుంటున్నట్లు ప్రకటించారు.

1997లో అప్పటి ప్రధాని దేవెగౌడ హాజరైనసమయంలో భారత్ ఆర్థికవ్యవస్థ 400 బిలియన్‌డాలర్లుగా ఉందని, రెండుదశాబ్దాల తర్వాత ఇపుడు ఆరురెట్లు పెరిగిందని అన్నారు. అప్పటి దేవెగౌడ తర్వాత మొదటిప్రధానిగా నరేంద్రమోడీ దావోస్‌లో సదస్సుకుహాజరయ్యారు. ఈసదస్సుద్వారా ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందనిఅన్నారు. 1997లో అమెజాన్ కేవలం ఒక అడవిగా ఉండేదని, ఆరుదశాబ్దాలతర్వాత ఎంతో వృద్ధితో ఉందన్నారు. ఈరంగంలో సాంకేతికవ్యవస్థకీలక ప్రాధాన్యతను సంతరించుకుందని, ఇపుడు మనకు పర్వతశ్రేణుల డేటా సైతం లభిస్తోందని అన్నారు. సమైక్యత, సమానత్వంపై భారత్ ఎల్లవేళలా నమ్ముతున్నదని, వసుదైక కుటుంబం దిశగా భారత్ నడుస్తుందని అన్నారు. ప్రపంచం మొత్తం ఒక కుటుంబం లాంటిదని, ఎన్నో అంతరాలను తొలగించేందుకు సమైక్యత, సమానత్వం ఉపకరిస్తాయన్నారు. ప్రపంచం మొత్తం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నదని వాటిలోమూడు కీలకంగా ఉన్నాయన్నారు. టాప్‌స్థాయిలో జరుగుతున్న ఈ ప్రపంచ బిజినెస్ సదస్సుకు 70 మంది దేశాల అధిపతులు, 38 అంతర్జాతీయసంస్థల అధిపతులు పాల్గొన్నారు. ప్రపంచ వాణిజ్యసంస్థ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకులప్రతినిధులు సైతం వచ్చారు. సుమారు ≫2

రాజకీయ భవిష్యత్ లేకనే ప్రతిపక్షాల ఆరోపణలు

మంత్రులు తుమ్మల, ఈటల 6లో

మందకృష్ణకు బెయిలు

చంచల్‌గూడ జైలు నుంచి విడుదల



2లో

మంగళవారం విడుదల అనంతరం మీడియాతో కృష్ణమాదిగ



మంగళవారం చైర్మన్ స్వామిగౌడ్‌తో కలిసి శాసనమండలిని సందర్శించిన నేపాల్ బృందం

శాసన మండలిని సందర్శించిన

నేపాల్ ప్రతినిధి బృందం

జూబ్లీహాల్ విశిష్టతను తెలిపిన కౌన్సిల్ చైర్మన్ స్వామిగౌడ్

తెలంగాణలో విద్యావిధానంపై వివరించిన చీఫ్‌విప్ పాతూరి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23: నేపాల్ ప్రతినిధి బృందం మంగళవారంనాడు తెలంగాణ శాసనమండలిని సందర్శించింది. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డితో వేర్వేరుగా భేటీ జరిపి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా చైర్మన్ స్వామి గౌడ్ మీడియాతో మాట్లాడుతూ 'ఈ రోజు నేపాల్ నుంచి తెలంగాకు వచ్చిన అధ్యయనం బృందం రావడం సంతోషకరం, పరిగి తదితర ప్రాంతాల్లో ఆ బృందం పర్యటించింది. తెలంగాణ ప్రభుత్వ పనితీరును వారికి వివరించాను. కౌన్సిల్‌లో జరిగే చర్చల వివరాలను చట్టసభలు సమర్ధంగా పనిచేస్తున్న తీరును వివరించాం. బాల కార్మిక వ్యవస్థను 15,20 ఏళ్లలో నిర్మూలించి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుపుతాం. గత 60 ఏళ్లుగా సమైక్య రాష్ట్రంలో ఎంతో కోల్పోయాం. అందరి ఆకాంక్షలు నెరవర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. బాల్య వివాహాలు అరికట్టేందుకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఉపయోగపడుతున్నాయి. కొన్నేళ్లలో బాల్య వివాహాలు తెలంగాణలో జీరో స్థాయికి తెస్తాం. త్వరలోనే నేపాల్ పర్యటించి అక్కడి పరిస్థితులు అధ్యయనం చేస్తాం. ఇలాంటి పరస్పర పర్యటనలు కొత్త విషయాలు తెలుసు కోవడానికి ఉపయోగపడుతాయి' అని పేర్కొన్నారు. తర్వాత చైర్మన్ నేపాల్ బృందానికి కౌన్సిల్ చూపించి నిజాం కట్టించిన భవనాలలో జూబ్లీహాల్ ఒకటని దాని విశిష్టతను వర్ణించారు. ఏడుగురితో కూడిన నేపాలీ ప్రతినిధి బృందం తెలంగాణ పర్యటనలో భాగంగా తనను కలిసిందని కౌన్సిల్ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. 'తెలంగాణలోని వివిధ పాఠశాలల్లో అందుతున్న విద్యా వకాశాలను ఆ ప్రతినిధి బృందం పరిశీలించింది. నేపాల్ కన్నా గత మూడేళ్లలో తెలంగాణలో గణనీయమైన విద్యాభివృద్ధి చోటుచేసుకుంది. గత మూడున్నరేళ్లలో 500 ≫2

'అక్రమ' పోలీసు కేసులో

సిఐ, ఎస్పీ సస్పెన్షన్

కొనసాగుతున్న పోలీసు విచారణ... ఇరు కుటుంబీకుల నుంచి వివరాల సేకరణ

మల్లికార్జున్ రెడ్డి నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కావాలని డిజిపిని కలిసిన సురేందర్ రెడ్డి



హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: పోలీసు శాఖలో దుమారం రేపిన ఎసిబి అదనపు ఎస్పీ సునితా రెడ్డి, కల్వకుర్తి సిఐ మల్లిఖార్జున్ రెడ్డిల వివాహేతర సంబంధం వ్యవహారం ముదురుతోంది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో వీరిద్దరి బండారాన్ని సునితారెడ్డి భర్త సురేందర్ రెడ్డి బట్టబయలు చేయడం తెలిసిందే. ఈ సందర్బంగా మల్లిఖార్జున్ రెడ్డిపై సునితారెడ్డి, సురేందర్ రెడ్డి కుటుంబీకులతో పాటు స్థానికులు చెప్పులతో దాడిచేయగా అతను అక్కడి నుంచి పారిపోవడం, ఈ వ్యవహారం అంతా మీడియాలో రావడం విదితమే. దీనిపై విచారించిన పశ్చిమ మండల ఐజి స్టీపెన్ రవీంద్ర కల్వకుర్తి సిఐ మల్లిఖార్జున్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయగా, కొన్ని గంటల తరువాత ఎసిబి అదనపు ఎస్పీ సునితారెడ్డిని సస్పెండ్ చేస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు వీరిద్దరి బండారంపై సైబరాబాద్ పోలీసులు విచారణ వేగవంతం చేయగా ఈ ఘటనలో మల్లిఖార్జున్ రెడ్డితో పాటు తన భార్య సునితారెడ్డిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని, మల్లిఖార్జున్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని వుందని, రక్షణ కల్పించాలని సురేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు అతను డిజిపి మహేందర్ రెడ్డిని మంగళవారం సాయంత్రం కలిసి వినతి పత్రం అందించారు.

రాష్ట్రంలో సంచలనం రేపిన ఇద్దరు పోలీసుల అక్రమ సంబంధం ఓవైపు పోలీసు శాఖను అప్రతిష్ట పాలుచేయగా మరోవైపు ఈ వ్యవహారం మూడు కుటుంబాల్లో చిచ్చురేపింది. 2010 గ్రూప్ వన్ అధికారిగా ఎంపికై పోలీసు శాఖలో డిఎస్పిగా చేరిన సునితా రెడ్డికి అదే ఏడాది హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సురేందర్ రెడ్డితో వివాహం అయ్యింది. అయితే కొంత కాలంగా ఇరువురి మధ్య సఖ్యతలేదని తెలుస్తోంది. అయితే 2015 మే నెలలో ఓటుకు నోటు కేసులో అప్పటి టిడిపి ఎం.ఎల్.ఎ రేవంత్ రెడ్డి ఎసిబికి పట్టుబడిన సమయంలో ఎసిబిలో డిఎస్పిగా వున్న సునితా రెడ్డికి, కల్వకుర్తిలో పనిచేస్తున్న సిఐ మల్లిఖార్జున్ రెడ్డితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ఇద్దరి మధ్య కొంత సాన్నిహిత్యానికి దారితీసిందని సునితా రెడ్డి భర్త సురేందర్ రెడ్డి గమనించి తన భార్యను మందలించారు. అయినప్పటికీ సునితా రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డిల మధ్య సంబంధం కొనసాగుతున్న విషయాన్ని సురేందర్ రెడ్డి గమనించి ఇద్దరిపై నిఘా వుంచారు.చివరగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో కూకట్‌పల్లిలోని సునితారెడ్డి ఇంట్లో మల్లిఖార్జున్ రెడ్డి అభ్యంతకర పరిస్థితుల్లో వుండగా ఆమె భర్త సురేందర్ రెడ్డి మీడియాతో పాటు ఇరు కుటుంబీకుల సమక్షంలో పట్టుకోవడం, అనంతరం అతనిపై దాడి చేయడం సంచలనానికి దారితీసింది. దీని తరువాత సురేందర్ రెడ్డి ఈ వ్యవహారంపై మాదాపూర్ డిసిపికి ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీసులు ఇద్దరిపై ఐపిసి 447, 497, 506 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇదంతా రెండు రోజులుగా మీడియాలో హల్‌చల్ అవడంతో ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు మొదట సిఐ మల్లిఖార్జున్ రెడ్డిపై వేటు వేశారు. అనంతరం సునితా రెడ్డిని మొదట విఆర్‌కు పంపగా చి వరగా ఆమెపై కూడా సస్పెన్షన్ వేటు పడింది. మరోవైపు ఈ వ్యవహారంలో సైబరాబాద్ పోలీసులు సునితా రెడ్డి వుంటున్న కూకట్‌పల్లిలోని అపార్ట్‌మెంట్ వద్ద ప్రత్యక్ష సాక్షులను విచారించారు. ఇదే సమయంలో అపార్ట్‌మెంట్ వద్ద వున్న సిసి కెమెరాల్లోని ఫుటేజిలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఫుటేజిలో ≫2

ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు పెంచొద్దు

పెంచితే పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవు

తాజాగా ఆదేశాలు జారీ చేసిన సర్కార్

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు..కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులు పెంచొద్దని ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఎవరైనా ఫీజులు పెంచితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈమేరకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. ఇటీవల రాష్ట్రంలో కార్పొరేట్ స్కూళ్లలో వసూలు అధిక ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం నియమించిన 'తిరుపతిరావు కమిటీ' రూపొందించిన నివేదికను సమర్పించింది. అయితే ఇందులో రాష్ట్రంలో ప్రైవేటు విద్యా సంస్థలు 10 శాతం ఫీజులు పెంచుకోవాలని సిఫార్సు చేయడంతో తల్లిదండ్రుల నుంచి పెద్దఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వ ఈ నివేదికను అమలు చేయొద్దని..పెండింగ్‌లో ఉంచాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించింది. అంతేకాకుండా ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఒక్కరూపాయి కూడా ఫీజు పెంచవద్దని స్పష్టంగా ప్రకటించింది.

ఈనేపథ్యంలో జూన్ నుంచి ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరం 2018-19కి ఆయా కార్పొరేట్ స్కూళ్లలో అడ్మిషన్లను ఇప్పుడే ప్రారంభించారనీ.. అందులో 10 శాతం అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారనీ ప్రభుత్వానికి ఫిర్యాదు అందాయి. దీంతో గతంలో ఒకసారి ఈమేరకు ఆదేశాలు ఇచ్చినా.. మళ్లీ మంగళవారం కూడా ఏ స్కూల్‌లోనూ పాత ఫీజులను వసూలు చేయాలనీ.. అదనంగా ఎలాంటి ఫీజులు పెంచవద్దని హెచ్చరిస్తూ..ఆదేశాలను విడుదల చేసింది.

భక్తుల రాకతో పులకించిన మేడారం



మంగళవారం మేడారంలో అమ్మవారి గద్దెలకు మొక్కుతున్న డిప్యూటీ సిఎం కడియం

ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి

మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలి: మంత్రి చందూలాల్

మంగపేట, జనవరి 23, ప్రభాతవార్త: మేడారం సమీపిస్తున్నా నేటికీ పనులు జరుగుతున్నాయని పనులను ఎప్పుడు పూర్తి చేస్తారని జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగవా అని సంబందిత అధికారులను ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి హెచ్చరించారు. మంగళవారం మేడారంలో జిల్లా కలెక్టర్ కర్ణన్ అధ్యక్షతన మేడారంలోని ఐటిడీఏ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో మేడారంలో జరుగుతున్న పనులపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి దేవాదాయ శాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, గిరిజనాభివృద్ధి, పర్యాటక మంత్రి ఆజ్మీరా చందూలాల్, రవాణా శాఖమంత్రి మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. మేడారంలో రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే గిరిజన సాంప్రదాయం ప్రకారం జరుగుతుందని ఈజాతరకు గతంలో కోటి మంది భక్తులు వచ్చే వారని ఈనెల 31నుండి 3వ తేది వరకు జరిగే జాతరకు సుమారు కోటి 20లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారని భక్తులు ఇప్పటికే చాలా మంది భక్తులు ముందస్తుగా మొక్కులు చెల్లించు కుంటున్నారని అధికారులు మేడారంలో జరుగుతున్న పనులపై ఎందుకు శ్రద్ధపెట్టడం లేదని నేటికీ పనులు జరుగుతున్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదోడ్లు ఎన్ని పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని పూర్తికావాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ వాటర్ సరఫరా సక్రమంగా ఉండాలని క్లీనింగ్ విషయంలో అధికారులు అలర్ట్‌గా ఉంగాలనా ఆయన సూచించారు. శానిటేషన్, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని భక్తులు తిన్న తరువాత పడేసిన చెత్తను వెంటనే తీసేసే విధంగా సిబ్బందిని నియమించాలని డీపీఓను ఆదేశించారు. మేడారం జాతరకు రావడానికి ఈసారి మూడు దారులు ఉన్నాయని ఒక్కటి వరంగల్ నుండి, రెండు జయశంకర్ భూపాలపల్లి నుండి మేడారం వరకు, మూడవది ఏటూరునాగారం వైపు నుండి రెండు లేన్ల దారులు ఉన్నాయని అయితే ఈదారుల్లో పునులు పూర్తి చేయలేదని డిఇని అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రధాన రహదారి వెంట ఎక్కడా సైన్ బోర్డులు, ట్రాఫిక్ బోర్డులు, జీబ్రా లైన్లు ఎక్కడా కన్పించడం లేదని ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. మేడారం జాతరలో అధికారులు ≫2

6 రెట్లు పెరిగిన ఆర్థికం

≫ 2వేలమందికిపైగా సిఇఒలు, వారిలో భారత్‌నుంచే వందమందికి పైగా ఈ సదస్సుకు హాజరయ్యారు. ప్రపంచంలో హిమనీనదాలు తగ్గిపోతున్నాయని, ఆర్కిటిక్‌మంచు మొత్తం కరిగిపోతున్నదని, ద్వీపకల్పాలు సముద్రగర్భంలోనికి కలిసిపోతున్నాయని అన్నారు. ఉష్ణోగ్రత,మంచు, అధిక వర్షాలు,కరువు పరిస్థితులు ప్రతిచోటా మరింతగా కనిపిస్తున్నాయని, ఇక్కడ అంటే దావోస్‌లో కూడా 20ఏళ్లలో ఎన్నడూలేనివిధంగా గరిష్టస్థాయిమంచుకురవడాన్ని గమనిస్తున్నామని మోడీ పేర్కొన్నారు. వాతావరణ మార్పులకు అధిగమించేందుకు సమిష్టి కృషిఅవసరం అవుతుందన్నారు. పర్యావరణంపై శ్రద్ధ భారత్ సంస్కృతిలో భాగమన్నారు. మనలో అభిప్రాయబేధాలను పక్కనపెట్టి ఈ సవాలును ఎదుర్కొనాలని ఆయన సూచించారు. వాతావరణ ఉద్గారాలు తగ్గాల్సిందేనని ప్రతి ఒక్కరూ చెపుతారని, ఎన్ని అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధిచెందుతున్న దేశాలకు సాంకేతికపరిజ్ఞానం అందిస్తున్నాయని మోడీప్రశ్నించారు. వేల సంవత్సరాలక్రితం నాటి చరిత్రను తిరగేస్తే మానవాళి కూడా ధరిత్రి బిడ్డలేనని అన్నారు. పర్యావరణం, మానవాళిమధ్య ఎందుకు ఎడ్డంచూస్తున్నామని ఆయన ప్రశ్నించారు. వినియోగ ఆధారిత వనరులను మహాత్మాగాంధీ ఎప్పుడూ ఉటంకించేవారని అవసరాన్ని బట్టి వనరులు వినియోగించుకోవాలని, దురాశ పనికిరాదని అనేవారన్నారు. అయితే ఇపుడు ఆ సంస్కృతికి చాలా దూరంలో ఉన్నామన్నారు. పర్యావరణ కాలుష్యం నివారించేందుకుగాను భారత్ 175 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్‌ను చేపట్టిందని, ఇప్పటికే 33శాతం లక్ష్యం సాధించామన్నారు.

ఉగ్రవాదమే అతిపెద్దసవాల్

ఇకప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతల్లో ఉగ్రవాదం మరొక పెద్ద సవాల్‌గా నిలిచిందనిమోడీ పేర్కొన్నారు. మానవాళికి పొంచి ఉన్న ప్రమాదం ఉగ్రవాదమేనన్నారు. ఉగ్రవాదంనుంచి ఉన్న ప్రమాదం మనందరికీ తెలిసిందేనన్నారు. ప్రపంచంలో మంచి, చెడు ఉగ్రవాదులు



సైతం తయారవుతున్నారని, కొందరు యువతను కావాలనే ఈ విప్లవ ధోరణులకు లాగుతున్నారని మోడీ ఆందోళన వ్యక్తంచేసారు. ఇక మూడో అతిపెద్ద సవాల్‌గా పెరుగుతున్న కేంద్రీకృత వైఖరి ఒకటని అన్నారు. ప్రపంచ వ్యాపతంగా అంతర్జాతీయకరణ కుచించుకు పోతోందని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఇంటర్‌కనెక్ట్‌ప్రపంచాన్నే కోరుకుంటున్నారని రెండోప్రపంచ యుద్ధం తర్వాత మనం కొత్త ఆధునిక ప్రపంచాన్ని చూస్తున్నామని, కొన్ని ప్రపంచశక్తులు ప్రపంచీకరణకు మోకాలడ్డుతుండటమేకాకుండా స్తంభింపచేస్తున్నాయన్నారు. భారత్ మహాత్మాగాంధీ సిద్ధాంతాలనే అనుసరిస్తున్నదని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంపట్ల భారతీయులకు అవగాహన ఉందని, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యంపట్ల భారత్‌కు ఎంతో విశ్వాసం ఉందన్నారు. 2014లో భారత్‌లో 60కోట్ల మంది ఓటర్లు మొదటిసారిగా ఒక పార్టీకి పూర్తిస్థాయి మెజార్టీని అందించారన్నారు సబ్‌కేసాత్ సబ్‌కా వికాస్ సిద్ధాంతంతో ముందుకు వచ్చామన్నారు. అందరు భారతీయులకు బ్యాంకు ఖాతాలను తెరిచామని, ఆర్థికచేకూర్పుతోపాటు డిజిటల్‌చేకూర్పు, లింగవివక్షను పారద్రోలి ప్రగతిఒక్కటే కీలకమన్న భావనతో ముందుకుసాగుతున్నట్లు వివరించారు. పనితీరు, పరివర్తనం, సంస్కరణలు నినాదంతో భారత్ ముందుకుసాగుతోందన్నారు. అందుకోసమే భారత్‌లోపెట్టుబడులకు సులువైన వాతావరణం ఏర్పడిందన్నారు. భారత్‌లో ఉత్పత్తి, భారత్‌లో పర్యటించడం గతంకంటే ఎంతో సులువుగా మారిందన్నారు. మూడున్నరేళ్లక్రితంతోపోలిస్తే భారత్‌లో ఎన్నోమార్పులు చేర్పులు తెచ్చామన్నారు. ఉద్యోగాలకోసం ఎగబడేయువతను ఔత్సాహికపారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది ఉపాధి కల్పించేవారిగా మార్చామన్నారు. ప్రపంచ ఆర్థిక,రక్షణరంగసంస్థలు సంస్కరణలు కోరుతున్నాయన్నారు. ప్రపంచ ఆర్థి ప్రగతికూడా వేగవంతం కావాలన్నారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ అనునిత్యంప్రపంచానికి సహకరించిందన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతిదళాల్లో భారత్‌నుంచే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. పొరుగుదేశాలు, మిత్రదేశాల్లో సంక్షోభాలపై భారత్ సత్వరమే స్పందించిందన్నారు.ప్రపంచదేశాల్లోని అగ్రస్థాయికంపెనీల సిఇఒలందరూ భారత్‌కు రావాలని, సంపదవృద్ధిని కోరుకుంటే భారత్‌కు రావాలనిఆయన కోరారు. ఆరోగ్యకరంగా ముందుకవెళ్లాలనుకునేవారు భారత్‌వైపు చూడాలని, పెట్టుబడులతో వచ్చేవారికి భారత్ ఎల్లవేళలా సాదరస్వాగతం పలుకుతుందని మోడీ వెల్లడించారు.

'అక్రమ' పోలీసు కేసులో సిఐ, ఎస్సై సస్పెన్షన్

≫ మల్లికార్జున్ రెడ్డి, సునీతా రెడ్డిలు పలుమార్లు కారులో ఏకాంతంగా వచ్చినట్లు వుంది. దీని తరువాత సునీత రెడ్డి, సురేందర్ రెడ్డి కుటుంబీకుల వాంగ్మూలం తీసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఏం జరిగిందనే దానిపై పోలీసులు ఇరు కుటుంబీకుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ ఘటన ఎసిబితో పాటు నాగర్‌కర్నూల్ జిల్లాలో కలకలం రేపింది. ఎసిబిలో అనేక కేసులను విచారిస్తున్న సునీత రెడ్డి ఇలా చేయడం అక్కడ పనిచేస్తున్న పలువురు అధికారులను విస్మయానికి గురిచేసింది. ఇదిలావుండగా ఎసిబి అదనపు ఎస్పీ సునీత రెడ్డి, సిఐ మల్లికార్జున్ రెడ్డిల వ్యవహారంపై సునీత రెడ్డి భర్త సురేందర్ రెడ్డి మంగళవారం డిజిపి మహేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సునీత రెడ్డి, మల్లికార్జున్ రెడ్డిల మధ్య 2016 నుంచే అక్రమ సంబంధం ఉందని తెలిపారు. ఈ విషయమై ఇరు కుటుంబీకుల సమక్షంలో రాజీ కుదిరింది, ఈ క్రమంలోనే తాను తన భార్యను క్షమించానని తెలిపారు. రాజీ సందర్భంగా ఇకముందు బుద్ధిగా వుంటానని సునీత రెడ్డి చెప్పడంతో తాను అప్పట్లో ఏమీ అనలేదని సురేందర్ రెడ్డి తెలిపారు. తన భార్యను క్షమించడం తాను చేసిన పెద్ద పొరపాటని ఆయన ఆవేదన చెందారు. ఇద్దరి మధ్య కొనసాగుతున్న వ్యవహారాన్ని అందరి సమక్షంలో రట్టు చేసేందుకే తాను ఆదివారం నాడు అర్ధరాత్రి సమయంలో మీడియా సమక్షంలో తన భార్య వుంటున్న ఇంటికి వెళ్లానని ఆయన తెలిపారు. ఈ సమయంలోనే ఇద్దరు అభ్యంతరకర పరిస్థితుల్లో దొరికిపోయారని ఆయన వెల్లడించారు. ఈ కేసులో ఇద్దరిని కఠినంగా శిక్షించాలని తాను డిజిపిని కోరానని ఆయన తెలిపారు. తన భార్యను సిఐ మల్లికార్జున్ రెడ్డి ఒక పథకం ప్రకారం ట్రాప్ చేసి లొంగదీసుకున్నాడని సురేందర్ రెడ్డి ఆరోపించారు. మల్లికార్జున్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని వుందని ఆయన తెలిపారు. అతని నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరారు. తన వినతికి డిజిపి సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు.

వారం - వర్జ్యం

24-1-2018 బుధవారం
హేవళంబి నామ
సంవత్సరం ఉత్తరాయణం
పుష్యమాసం శుక్లపక్షం
సప్తమి సా. 4.16
రేవతి ఉ. 8.34
రా. మ. 12.00-1.30
యమ. ఉ. 7.30-9.00
వ. తె. 4.23-5.59

ఓటర్ల జాబితా సవరణకు షెడ్యూల్ ఖరారు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23: ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణకు షెడ్యూల్ ప్రకటించింది. 83 గ్రామీణ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ కార్య క్రమం చేపట్టనుంది. ఈ మేరకు ఈసీ ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. ఓటర్ల జాబితాపై ఫిబ్రవరి 14 వరకు అభ్యంతరాలు, వినతులను స్వీకరించనున్నారు. ఫిబ్రవరి4,12వ తేదీల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈసీ మార్చి 24న ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనుంది. జనవరి1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.



బుధుడు తేల్చనున్న సూర్యుడి వయసు?
భానుడి గ్రావిటీలో మార్పుని బట్టి బుధ గమనం?

వార్త, సైన్స్‌డెస్క్: అనంత కాల ప్రవాహంలో గ్రహాలు, నక్షత్రాల వయసును లెక్కకట్టటం చాలా చాలా కష్టం. ఎంతో మంది శాస్త్రవేత్తలు ఈ విషయంలో ఎన్నో సిద్ధాంతాలను ప్రతిపాదించారు. సూర్యుడిని ఆధారం చేసుకొని గ్రహాల వయసును, గ్రహ గమనాలను బట్టి సూర్యుడి వయసును అంచనా వేయటం ఇప్పుడున్న నవీన పద్ధతి అంటున్నారు. తాజాగా బుధుడి గమనంలో వస్తున్న మార్పును బట్టి సూర్యుడి వయసును అంచనా వేస్తున్నారు అమెరికాలోని భౌతిక శాస్త్రవేత్తలు. గత కొద్ది కాలంగా నాసా మెసెంజర్ నుంచి సేకరించిన భారీ సమాచారాన్ని క్రోఢీకరిస్తే.. సూర్యుడికి దగ్గరగా ఉండి మెల్లగా పరిభ్రమిస్తూ...సూర్యుడి ఉపరితల వాతావరణానికి బాగా ప్రభావితం అయ్యే బుధుడి కక్ష్యలో స్వల్ప మార్పును గమనించారు. దీన్ని బట్టి సూర్యుడి ఉపరితలంపై ఉష్ణోగ్రతల తీరు, సూర్యుడు వ్యాకోచించే తీరు, గ్రావిటీని కోల్పోయే తీరు. ఇలాంటివి కొలిక్కుబట్టి అంచనా వేయచ్చుట. దానివల్ల సూర్యుడి గ్రావిటీ శక్తిలో వస్తున్న మార్పుని బట్టి కొంత మేరకు వయసును అంచనా వేయవచ్చని అంటున్నారు శాస్త్రవేత్తలు. విశ్వంలో ఉన్న అన్ని గ్రహాలకూ తనదైన గ్రావిటేషనల్ శక్తి ఉంటుందట. అది సూర్యుడి స్థిర గ్రావిటీ మీద ఆధారపడి ఉంటుందట. సూర్యుడు తన శక్తితో ఇతర గ్రహాల గ్రావిటీని లాక్కొనే తీరు లేదా నియంత్రించే తీరు, సుర్యుడి స్థిర గ్రావిటీ ప్రభావం లాంటివి బుధుడి నుండి చక్కగా అంచనా వేయచ్చని తేలింది. మనకు దగ్గరవాళ్ళే మన గుట్టు రట్టు చేసినట్లు భానుడి రహస్యాలన్నీ బుధుడు బయటేస్తాడన్నమాట. ఇంక త్వరలోనే సూర్యుడి వయసు గుట్టుతో బాటు విశ్వంగుట్టు కూడా ఛేదించవచ్చని భౌతిక శాస్త్రవేత్తలు ఉత్సాహంగా ఉన్నారు.

నేపాల్ ప్రతినిధి బృందం

≫ రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రారంభించి తెలంగాణ దేశంలో నెంబర్ వన్‌గా నిలిచింది. నేపాల్‌కు కూడా తెలంగాణ నుంచి అధ్యయన బృందాలను పంపుతాం' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ టీఎస్ కమిషన్ చైర్మన్ గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధిపై నేపాల్ బృందం ప్రశంసల జల్లు

శాసనమండలి ఆవరణలో చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, చైర్మన్ స్వామిగౌడ్‌లతో భేటీ సందర్భంగా ఆస్సాన్ నేపాల్ స్వచ్ఛంద సంస్థ టీమ్‌నాయకురాలు రాధా కొయిరాలా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవల్ కిషోర్ యాదవ్ తదితరులు రంగారెడ్డి జిల్లాలో తాము జరిపిన పర్యటన విషయాలను వెల్లడించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో త్వరితగతిన అభివృద్ధి ఫలాలు దక్కాలన్న తపన అందరిలో ఉండటాన్ని తాము గమనించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు అద్భుతంగా ఉన్నాయని వారు కితాబిచ్చారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు రూపుమాపడానికి తెలంగాణ ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాలు త్వరగా నెరవేరాలన్న ఆకాంక్షను రాధా కొయిరాలా,నవల్ కిషోర్ యాదవ్ వ్యక్తం చేశారు. తెలంగాణలో తాము గమనించిన విషయాలను నేపాల్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అక్కడ కూడా తెలంగాణ తరహాలో విద్యావ్యవస్థ పటిష్టతకు కార్యక్రమాలు అమలు చేయాలని కోరుతామన్నారు. చైర్మన్ స్వామిగౌడ్,చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డిలతో విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ తదితరులు నేపాల్ పర్యటకు రావాల్సిందిగా ఆస్సాన్ నేపాల్ సంస్థ ప్రతినిధులు ఆహ్వానించారు. నేపాల్ ప్రతినిధి బృందంలో నావల్ కిషోర్ యాదవ్, రాధా కొయిరాలతో పాటు నార్వేయిన్ ఎంబసీ సీనియర్ పొలిటికల్ అడ్వయిజరీ కమ్లా బిస్తా, ప్రోగ్రామ్ మేనేజర్ దిలీప్ కుమార్ యాదవ్, కమ్యూనికేషన్ ఆఫీసర్ స్వేతా శ్రేష్ట, పిఏసి నేపాల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సునీల్ కుమార్ యాదవ్, ఎడ్యుకేషనల్ జర్నలిస్టు గ్రూప్ ప్రెసిడెంట్ దీపక్ దాహల్, కోఆర్డినేటర్ ధనశ్రీ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

మందకృష్ణకు బెయిలు

చంచల్‌గూడ జైలు నుంచి విడుదల

సైదాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు న్యాయస్థానం బెయిలు మంజూరు చేయడంతో చంచల్‌గూడ జైలు నుంచి విడుదల య్యారు. ఈ నెల 2వ తేదీన చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసుకు సంబంధించి సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు న్యాయమూర్తి షరతులతో కూడిన బెయిలును మ ంజూరు చేశారు. అనుమతి లేకుండా పార్సిగుట్టలోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో మందకృష్ణ ఉపవాస దీక్షకు దిగడంతో ఆయనను పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. అనుమతి లేకుండా దీక్ష చేసినందుకు, ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేసినందుకు పలు సెక్షన్ల క్రింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 2వ తేదీ నుంచి చంచల్‌గూడ జైలులో ఉన్న మందకృష్ణ గతంలో కూడా బెయిలు కోసం ప్రయత్నించినప్పటికీ న్యాయస్థానం తిరస్కరించింది. అయితే ఎట్టకేలకు మంగళవార ం న్యాయస్థానం ఆయనకు బెయిలు మంజూరు చేయడంతో మంగళవారం సాయంత్రం జైలు నుంచి విడుదలయ్యారు. కాగా మందకృష్ణతో పాటు అరెస్టయిన ఆయన అనుచరులు అయిదుగురు ఇప్పటికే బెయిలుపై విడుదలయ్యారు. కాగా మందకృష్ణమాదిగ విడుదల సందర్భంగా ఆయనకు స్వాగతం పలకడానికి ఎంఆర్‌పిఎస్ కార్యాకర్తలు, నాయకులు భారీ ఎత్తున చంచల్‌గూడ జైలు వద్దకు తరలివచ్చారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా జైలు వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎంఆర్‌పిఎస్ కార్యకర్త భారతి సంస్మరణ సభ అనంతరం ట్యాంక్‌బండ్‌వైపు వెళ్తున్న మందకృష్ణను మొదటి సారి అరెస్టు చేసిన పోలీసులు పార్సీగుట్టలోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఉపవాస దీక్షకు దిగిన మందకృష్ణను రెండవ సారి అరెస్టు చేసారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణాలో ప్రజాస్వామ్యం ఖూని: మందకృష్ణ మాదిగ

పోరాడి సాధించుకున్న తెలంగాణాలో ప్రజాస్వామ్యం ఖూని అయిందని, పౌరహక్కులు లేవని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అనంతర ం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం కంటే ఘోరమైన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంతటి నిర్భంధం, వివక్షత లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పౌరహక్కులను అణచివేస్తుందన్నారు. శాంతియుత పద్దతిలో నిరాహార దీక్షలు చేయడమే చట్టవిరుద్ధమని కెసిఆర్ భావిస్తున్నారని, ఇదే భావన ఉద్యమ సమయంలో అప్పటి ముఖ్యమంత్రులు రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిలకు ఉంటే తెలంగాణా వచ్చేదే కాదన్నారు. తెలంగాణాలో దొరలకు ఒక న్యాయం దళితులకు ఒక న్యాయం ఉందన్నారు. ఉద్యమ సమయంలో జరిగిన విధ్వంసాల గురించి కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదయినప్పటికీ వారిని అరెస్టు చేయలేదన్నారు. అయితే ఇప్పుడు తాను మాత్రం శాంతియుతంగా పోరాటం, ప్రదర్శనలు చేస్తే నెలరోజుల్లోనే రెండుసార్లు జైలులో పెట్టడం జరిగిందన్నారు. అందరికి చట్టాలు సమానం కావా అని ఆయన ప్రశ్నించారు. నలుగురు జడ్జిలు ఇటీవల కొలిజియంలో జరుగుతున్న అవకతవకలపై మాట్లాడారు. గతంలో పశ్చిమబెంగాల్‌కు చెందిన దళితుడైన కన్నన్ మాట్లాడితే కోర్టు ధికా ్కరమై జైలు పాలయ్యారని అయితే నలుగురు జడ్జిలు మాట్లాడితే మాత్రం సంక్షోభం అయిందని, కోర్టు ధిక్కారం మాత్రం కాలేదన్నారు. దళితుడే రాజ్యంగాన్ని రాసినప్పటికీ నేడు మనుధర్మమే ఈ దేశాన్ని పరిపాలిస్తుందన్నారు. ఎస్‌సి వర్గీకరణపై కే ంద్రం బిల్లు పెట్టేవరకు, కెసిఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లేటంత వరకు తాము పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటానికి స్పూర్తి మహాత్మాగాంధీ అయితే లక్ష్యాన్ని సాధించడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ మార్గాన్ని తీసుకుంటామని అని మందకృష్ణ అన్నారు. గతంలో తాను పలు మార్లు శాంతియుతంగా దీక్షలు, ఆమరణ దీక్షలు చేశానని అయితే ఎన్నడూ జైలుకు పంపించలేదన్నారు. నిర్భందానికి తాను భయపడడం లేదని అయితే ఇక్కడ ప్రజాస్వామ్యం ఖూని అయిందని, పౌరహక్కులు లేవని అన్నారు.

వార్తాఫలం

మేషం: వృధాకాలక్షేపములు చేస్తారు. కుటుంబ సౌఖ్యాన్ని పొందుతారు. దుర్మార్గులతో కలహానికి అవకాశం మాత్రమే కాదు, కొన్ని నష్టాలకు కూడా అవకాశం.

వృషభం: దూరప్రయాణాలు చేస్తారు. కొత్త సామాగ్రిని కొనుగోలు చేస్తారు. ధనలాభాలను పొందుతారు. కుటుంబ సమస్యలు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు.

మిథునం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందురు. మనోవ్యధలకు అవకాశం. అధికార సందర్శనం చేస్తారు. వ్యాపారం తగ్గుట. ఋణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం.

కర్కాటకం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. ప్రమోషన్స్ పొందుతారు. ధనలాభాలను పొందుతారు.

సింహం: యత్నకార్యసిద్ధి. వాహనయోగం, ధనలాభాలను పొందుతారు. కార్యసిద్ధి యోగ్యతలు, వ్యతిరేకతలకు అవకాశం. విశేషారోగ్యం, ప్రమోషన్స్ కొన్ని శారీరక సమస్యలకు అవకాశం.

కన్య: యత్నకార్యసిద్ధి, మనోవేదనలకు అవకాశం. వృత్తిఉద్యోగులకు లాభాలుంటాయి. యాత్రాసందర్శనం చేస్తారు. భోజనసౌఖ్యంతో ఆనందంగా గడుపుతారు.

తుల: ఉద్యోగభంగానికి అవకాశం. వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలతోపాటు, సంతోషాన్ని అనుభవిస్తారు. బంధువుల యోగక్షేమాలను అడిగితెలుసుకుంటూ వుండడం మంచిది.

వృశ్చికం: వృత్తివ్యాపారంలో సామాన్యఫలాలను పొందుతారు. శారీరక బాధలకు అవకాశం. తొందరపాటు చర్యలు వద్దు. బంధుమిత్ర వైరానికి అవకాశం.

ధనుస్సు: దైవచింతనతో గడుపుతారు. విద్యార్థులకు అధిక శ్రమకు అవకాశం. ఆరోగ్యదాయకం. సంతాన విషయ చర్చలకు అవకాశం. ఋణాలు చేస్తారు.

మకరం: భోజనసౌఖ్యాన్ని పొందుతారు. విశేష ఆరోగ్యాన్ని పొందుతారు. వస్తుసముదాయం. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

కుంభం: అధికార ప్రాప్తి, ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. దారిద్రసమస్యలకు అవకా శం. శత్రువులపై విజయాన్ని పొందుతారు. సంతానాభివృద్ధి.

మీనం: విశేష వస్తులాభాలను పొందుతారు. మానసిక ఆందోళనలకు అవకాశం. వాహనయోగం, ఋణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

పులకించిన మేడారం

≫ సిబ్బంది తీరు సంతృప్తి కరంగా ఉందని వారికి అప్పగించిన పనులు చేస్తున్నారని దేవాదాయ శాఖామంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో సంబందిత అధికారులను సమన్వయ పరిచి వారితో సకాలంలో పనులు చేపిస్తున్నారని ఆయన అభినందించారు. అమ్మవార్లకు భక్తులు బంగారాన్ని(బెల్లం), సమర్పించుకునే సమయంలో క్యాలైన్లలో ఎక్కువ సేపు ఉంచకుండా దర్శనం చేసుకున్న భక్తులు వెంటనే బయటకు పంపించడం ధ్వారా ఎక్కువ మంది భక్తులు తక్కువ సమయంలో దర్శనం చేసుకుంటారని క్యూలైన్లలో భక్తులకు కొంత ఇబ్బంది తప్పుతుందని పేర్కొన్నారు. జాతరకు అధికారులు, ప్రభుత్వం ఊహించిన దానికన్నా ఎక్కువ మంది వస్తుండటంతో వారికి సౌకర్యాలు కల్పిచాలని వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అదికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే బక్తులకు త్రాగు నీరు అందుబాటులో ఉండేవిధంగా ర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఉచిత ప్రసాదం ఇస్తామని గత జాతరకు ప్రకటించడం జరిగిందని అయితే భక్తులు ఎక్కువగా రావడం వల్ల ఉచిత ప్రసాదం కోసం భక్తులు తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని అందుకే ఆవిధంగా చేయటం లేదని ఆయన పేర్కొన్నారు దీనిని కూడా సిపీ సుధీర్‌బాబు, జిల్లా ఎస్పీ భాస్కరణ్ లకు చెప్పామని తెలిపారు.

మేడారం గిరిజన జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి. చందూలాల్

మేడారంలో రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే గిరిజన జాతరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గురించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈపండుగకు జిఎం కెసిఆర్‌ను రావాలని ప్రత్యక్ష ంగా వెళ్ళి ఆహ్వానించడం జరిగిందని ఆయన ఫిబ్రవరి 2న జాతరకు వస్తానన్నారని ఆయనతో పాటే ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు కూడా వస్తారని తెలిపారు. ఆయన వచ్చిన సమయంలోనైనా మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మేడారం జాతర రెండు సంవత్సరాలకు ఒక్క సారి జరిగే పండుగ కాదని సంవత్సరం పాటు జరిగే ప ండుగ అని దీనితో పాటుగా రామప్ప, లక్నవరం, పాకాల, మల్లూరు పుణ్య క్షేత్రాలను కలుపుకుని పర్యాటకంగా అభివృద్ధి చేయడం వల్ల భక్తులకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. అందుకే మేడారంలో భక్తుల సౌకర్యార్థం హరితా హోటల్‌ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కేంద్రం జాతీయపండుగగా ప్రకటిస్తే ఎక్కువ నిధులు వస్తాయని అప్పుడు పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అధికారులు గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని జాతరకు విజయ వంత ం చేయాలని ఎటువంటి అసౌకర్యాలను భక్తులకు కల్గించ వద్దని వారు తల్లుల వద్దకు వచ్చి ప్రశాంతంగా మొక్కులు చెల్లించు కోవడానికి పోలీసు సిబ్బంది సహకరించాలని ఆయన సూచించారు. పోలీసులు పెంబర్తి నుండి మేడారం వరకు రెండు వందల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మేడారంలో కూడా 2వందల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు కూడా జాతరకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.


మంగళవారం మేడారంలో మంత్రులు కడియం, ఇంద్రకరణ్, చందూలాల్

జాతరకు 42వందల ఆర్టీసీ బస్సులు. రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

తెలంగాణా కుంభమేళాగా ఏడారం జాతరను పిలుస్తారు ఈజాతరకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా 42వందల బస్సులను వేయడం జరుగుతుందని ఇప్పటికే కొన్ని బస్సులను నడుపుతున్నామని 28వ తేదినుండి పూర్తి స్థాయిలో బస్సులను నడపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బస్సులు ప్రయానించే మార్గం మధ్యలో పార్కింగ్ స్థలాలు, త్రాగు నీరు వసతులు కల్పించడం జరిగిందని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అమ్మవారి గద్దెలకు కిలో మీటర్ దూరంలో వరకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అక్కడ నుండి జంపన్న వాగులో భక్తులు పుణ్య స్నానాలు చేసి అక్కడి నుండి కాలి నడకన గద్దెల వరకు చేరుకుంటారని అన్నారు. జంపన్నవాగు నుండి భక్తులు కాలి నడకన గద్దెల వరకు రావాలంటే ఇబ్బందులు పడతారని ఈక్రమంలో మినీ బస్సులు నడపాలని కడియం శ్రీహరి సూచించారు. దీనికి ఆయన అధికారులను పరిశీలించాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలనే ఉద్దేశంతోనే సింగరేణి కాలరీస్ వారు 10వేల వాటర్ బాటిళ్ళు, విధ్యుత్ అధికారులు 10వేల వాటర్ బాటిళ్ళు, ఆర్టీసి నుండి 5వేల బాటిళ్ళు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మంత్రుల బృధం అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీ సీతారాంనాయక్, జెడ్పీ చైర్మెన్ గంపల పద్మ, వరంగల్ మేయర్ నన్నపునేని నరేందర్, ఎస్పీ భాస్కరణ్ అన్ని విబాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:137 DrawDate on:23/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 195937
2nd Prize Rs.7000/- 78578
3rd Prize Rs.3500/-
10866 25642 31272 37337 42150
50969 51339 71536 75910 91598
4th Prize Rs.200/-
2820 2884 2927 5173 5415 5550 5828
6572 7270 8684
5th Prize Rs.100/-
1137 1623 2755 2843 4485 5129 5182
6269 9643 9675
6th Prize Rs.50/-
0128 1110 2868 4591 6634 7725 9333
0221 1185 2906 4718 6729 7817 9545
0303 1309 3117 4726 6762 7853 9613
0373 1417 3126 4795 6817 7970 9622
0556 1432 3161 4926 6943 8058 9624
0607 1549 3170 5152 7075 8250 9692
0624 1583 3230 5192 7213 8389 9737
0768 1596 3647 5377 7243 8432 9808
0799 1665 3820 5388 7292 8717 9861
0812 2005 4004 5830 7324 8765 9964
0909 2177 4055 5832 7376 8868
0924 2408 4074 5863 7391 8888
1038 2508 4080 5990 7519 9116
1043 2668 4347 6142 7673 9205
1052 2687 4512 6201 7711 9262

KUIL SERIES
1st Prize Rs.50000/- 898679
2nd Prize Rs.7000/- 27304
3rd Prize Rs.3500/-
04515 09816 10561 17048 19031
39304 51227 82594 87645 95965
4th Prize Rs.200/-
2343 3797 4298 5130 5369 7631 7768
8866 8956 9999
5th Prize Rs.100/-
0078 1161 1244 4861 5847 7023 7149
7250 7514 9654
6th Prize Rs.50/-
0062 1215 3066 4089 5108 6357 8544
0075 1314 3082 4376 5252 6784 8803
0198 1410 3099 4407 5256 6871 8996
0398 1487 3141 4486 5396 7110 9028
0478 1554 3244 4517 5499 7414 9142
0521 1714 3246 4524 5560 7488 9421
0746 2096 3575 4544 5580 7846 9433
0958 2383 3605 4558 5835 7952 9602
0980 2414 3853 4571 5852 7985 9731
1066 2457 3869 4646 5945 8051 9865
1069 2539 3920 4784 6005 8112
1107 2559 3951 4858 6008 8239
1144 2681 4022 4953 6082 8243
1157 2800 4036 5067 6131 8333
1209 2842 4048 5090 6350 8439

ROSA DEER SUPER TUESDAY
Draw No:137 DrawDate on:23/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 176054
2nd Prize Rs.7000/- 68933
3rd Prize Rs.3500/-
22259 25332 37361 46419 56943
65675 67868 72350 81926 95584
4th Prize Rs.200/-
0629 1774 3104 3669 4071 4150 4545
5480 7546 8265
5th Prize Rs.100/-
0197 2037 2831 3338 4119 4133 4188
7300 8961 9190
6th Prize Rs.50/-
0015 1399 3260 4315 6163 7881 9371
0138 1483 3311 4456 6373 8014 9396
0253 1577 3353 4616 6475 8284 9490
0287 1614 3418 4658 6567 8370 9621
0301 1956 3461 4705 6630 8419 9653
0535 2024 3542 4824 6837 8504 9758
0585 2050 3569 5094 7139 8579 9769
0720 2429 3636 5209 7148 8628 9792
0825 2567 3749 5352 7272 8700 9826
0936 2666 3764 5385 7381 8752 9850
1050 2824 3818 5462 7473 8921
1081 2946 3893 5595 7529 9024
1194 3026 3917 5665 7702 9036
1245 3052 3993 5920 7740 9169
1335 3123 4179 5999 7781 9231

DEER SERIES
1st Prize Rs.50000/- 541707
2nd Prize Rs.7000/- 30268
3rd Prize Rs.3500/-
09598 14255 23519 27555 62805
74092 75108 85842 93071 97453
4th Prize Rs.200/-
0352 0501 1292 4975 6186 6275 6629
7696 8283 9540
5th Prize Rs.100/-
0044 0124 0667 1257 3973 4657 4924
5624 5717 8513
6th Prize Rs.50/-
0050 1216 2557 4740 6097 7810 9188
0077 1447 2756 4974 6231 8046 9277
0254 1452 2979 5016 6289 8268 9299
0378 1470 3034 5120 6399 8273 9387
0466 1497 3275 5287 6478 8305 9404
0584 1581 3362 5301 6548 8368 9542
0852 1681 3397 5468 6695 8375 9554
0855 1705 3409 5596 6728 8441 9918
0947 1991 4178 5641 6757 8515 9930
1009 2055 4249 5783 7177 8689 9993
1028 2071 4341 5831 7327 8712
1049 2078 4506 5868 7333 8751
1057 2337 4507 5894 7558 8796
1153 2491 4527 6046 7717 9050
1204 2506 4552 6060 7755 9082

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:137 DrawDate on:23/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 211263
2nd Prize Rs.7000/- 76404
3rd Prize Rs.3500/-
07533 33288 45013 47959 55453
62017 64123 66624 80046 89323
4th Prize Rs.200/-
0408 2250 2271 2496 4021 5381 5674
5904 8685 9524
5th Prize Rs.100/-
1996 2231 3127 4002 5800 6324 7014
7565 7958 8687
6th Prize Rs.50/-
0038 1350 2995 4661 6411 7601 9445
0203 1465 3219 4891 6518 7754 9525
0205 1656 3224 4914 6568 7867 9604
0391 1731 3328 5065 6674 7953 9627
0444 2155 3664 5428 6699 8026 9638
0506 2256 3687 5458 6851 8068 9656
0536 2431 3782 5464 6977 8217 9893
0598 2488 3984 5479 7044 8343 9917
0771 2510 4029 5732 7101 8609 9942
0906 2560 4260 5821 7114 8682 9970
0930 2712 4274 5848 7167 8732
0956 2764 4309 5865 7242 8747
1010 2875 4335 5895 7245 8908
1015 2886 4439 5913 7383 8978
1323 2953 4474 6081 7448 9292

NALLANERAM SERIES
1st orize Rs.50.000/- 224881
2nd Prize Rs.7000/- 00411
3rd Prize Rs.3500/-
05744 06694 34202 44175 45649
62352 64722 67400 82571 90350
4th Prize Rs.200/-
0445 1098 1253 3346 3545 6367 7169
8327 9704 9983
5th Prize Rs.100/-
1355 1512 1828 3307 4030 5801 5855
6485 7357 8867
6th Prize Rs.50/-
0150 2016 3866 5099 6366 7214 8608
0688 2116 3882 5284 6451 7248 8731
0734 2281 3952 5353 6463 7256 8853
0879 2501 3979 5358 6549 7375 9087
1067 2773 4020 5424 6563 7461 9285
1097 2845 4063 5452 6609 7468 9410
1254 3003 4246 5526 6788 7487 9444
1301 3057 4367 5538 6805 7784 9544
1425 3399 4549 5621 6845 7911 9561
1616 3410 4640 5671 6865 7944 9756
1659 3417 4697 5785 6875 7975
1744 3574 4765 5983 7003 8045
1822 3640 4899 5994 7043 8082
1839 3643 4913 6161 7116 8236
1925 3822 4963 6239 7186 8369

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:137 DrawDate on:23/01/18

KUMARAN SERIES
1st orize Rs.50.000/- 953528
2nd Prize Rs.7000/- 94915
3rd Prize Rs.3500/-
22113 25879 26534 30714 41075
56643 61368 64483 65378 98630
4th Prize Rs.200/-
0527 0995 1533 1882 1908 2477 2522
3828 9735 9832
5th Prize Rs.100/-
2216 2219 3906 5372 5670 6258 7282
9250 9751 9801
6th Prize Rs.50/-
0032 2136 3229 4715 6625 7922 9204
0279 2217 3318 5021 6636 7936 9245
0716 2358 3361 5168 6647 8179 9327
0736 2392 3498 5185 6759 8240 9332
0782 2425 3536 5241 6890 8514 9351
0809 2511 3564 5718 6972 8585 9361
0844 2578 3613 5749 7061 8594 9687
1203 2723 4006 5789 7121 8650 9717
1305 2758 4134 5792 7297 8699 9763
1379 2804 4212 5849 7454 8718 9803
1407 2806 4218 6065 7464 8789
1409 2917 4229 6096 7539 8955
1459 3085 4351 6362 7543 9068
1633 3120 4679 6434 7681 9173
1901 3125 4710 6507 7913 9180

VISHNU SERIES
1st orize Rs.50.000/- 785821
2nd Prize Rs.7000/- 35002
3rd Prize Rs.3500/-
04256 21842 32765 38594 39157
40009 78383 79028 84821 99597
4th Prize Rs.200/-
0884 1210 1537 2677 3425 3907 6668
7586 7606 9102
5th Prize Rs.100/-
0739 1330 3658 4262 4522 7748 7980
8702 9195 9935
6th Prize Rs.50/-
0113 1993 3103 5389 6584 7779 9300
0710 2080 3105 5502 6611 7890 9566
0772 2090 3401 5548 6754 8011 9626
0779 2144 3446 5599 6823 8024 9691
0785 2245 3487 5739 6834 8044 9749
1073 2382 3816 5881 6987 8379 9773
1319 2401 3824 6024 7058 8404 9783
1344 2518 3865 6033 7092 8620 9784
1384 2628 3945 6074 7181 8792 9800
1406 2760 4308 6157 7378 8885 9915
1455 2836 4380 6182 7494 8895
1830 2947 4609 6223 7587 9010
1867 2952 4790 6375 7642 9060
1870 3015 4884 6494 7684 9186
1933 3095 5150 6576 7710 9223

పెద్దపల్లి జిల్లాలో వేడెక్కిన సాగునీటి ఉద్యమం

- రైతులకు అండగా బిజెపి, కాంగ్రెస్ - బిజెపి శ్రేణుల అరెస్టులు - 144 సెక్షన్ విధించిన సిపి దుగ్గల్



నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా చేస్తున్న విజయరమణరావు

ప్రభాత వార్త,పెద్దపల్లి ప్రతినిధి , జనవరి 23: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించింది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లక్ష్యంతో ప్రాజెక్టులను రీడిజైన్ చేస్తూ ఆనకట్టల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కోటి ఎకరాలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగునీరు అందిస్తామని వాగ్దానం చేసింది. ఇచ్చిన హామీలను విస్మరించారని పెద్దపల్లి జిల్లాలో రైతులు ఆందోళనకు శ్రీకారం చుట్టారు. రైతులకు అండగా బీజేపి, కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఒక అడుగుముందటికి వేసిన మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు చింతకుంట విజయరమణ రావు రైతులకు అండగా ఉండడమే కాకుండా వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించి రాస్తారోకో నిర్వహించారు. ఇంతటితో ఆగకుండా రైతులకు ఎక్కడ ఆపద జరిగితే అక్కడికి వెళ్లి వారికి అండగా ఉండి ప్రభుత్వం పై పోరాటం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో భారీ మహాధర్నాకు శ్రీకారం చుట్టారు. ముందస్తు అరెస్టు పరంపర కొనసాగించి విజయరమణరావుతో సహా కాంగ్రెస్ శ్రేణులను, రైతులను అదుపులోకి తీసుకున్నారు. అయినప్పటికి సాగునీరు విడుదలయ్యేంతవరకు పెద్దపల్లి జిల్లా రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆపేది లేదనిస్పష్టం చేశారు. దీనికి టిఆర్ఎస్ శ్రేణులతో పాటు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సైతం, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చేస్తున్న పనుల మూలంగానే పెద్దపల్లి జిల్లా రైతులకు నీరు సక్రమంగా అందడం లేదని వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. అయినప్పటికి రైతులు ఏ మాత్రం తగ్గకుండా ఓదెల, కాల్వశ్రీరాంపూర్, ఎలిగేడ్, జూలపల్లి, అప్పన్నపేట, రంగాపూర్ గ్రామాలలో ఆందోళన ఉదృతం చేయడమే కాకుండా ఎమ్మెల్యేను ఘెరావ్ చేసి తరిమారు. ఇది ఇలా ఉండగా మంగళవారం బీజేపి జిల్లా అధ్యక్షులు కాసిపేట లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జుల రామకృష్ణారెడ్డి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి శ్రీకారం చుట్టారు. డి83,86 ద్వారా ఎస్ఆర్ఎస్పీ నుండి పెద్దపల్లి జిల్లా రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపి ఇచ్చిన కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులకు శ్రీకారం చుట్టారు. పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని, మంథని, జూలపల్లి, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ఓదెల,ఎలిగేడు, ధర్మారం తదితర మండలాల్లో 144 సెక్షన్ విధించడం మూలంగా బీజేపి శ్రేణులను అదుపులోకి తీసుకొని ఆయా పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఏది ఏమైన పెద్దపల్లి జిల్లాలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా బీజేపి, కాంగ్రెస్ శ్రేణులు నిలవడంతో సాగునీటి ఉద్యమం ఉదృతమైంది. ఇది ఏవైపుకు దారితీస్తుందో తెలియని పరిస్థితిగా మారిందని పలువురు భావిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పై తిరగబడడంతో రానున్న ఎన్నికలు టిఆర్ఎస్ పార్టీకి సవాలుగా మారనున్నాయి.

బకాయిలు చెల్లింపునకు 29 కటాఫ్ డేట్

బీమా కంపెనీలతో వ్యవసాయ కార్యదర్శి భేటీ

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: బీమా నిమిత్తం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను 29 లోగా పూర్తిచేయాలని వ్యవసాయశాఖ కార్యదర్శి సి పార్థసారధి స్పష్టం చేశారు. సచివాలయంలో బీమా కంపెనీల ప్రతినిధులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటనష్టాల నిమిత్తం 2016-17 ఆర్థిక సంవత్సరంలోని ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన బీమా పరిహార క్లైములను పరిష్కరించాల్సి ఉందన్నారు. రైతులను సంప్రదించి వారి బ్యాంకు ఖాతాలు, ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లతో కూడిన వాస్తవ వివరాలను సేకరించి వారికి చెల్లించాల్సిన 40 లక్షల రూపాయలను వాటికి బదిలీ చేయాలని తెలిపారు. రైతులకు క్లైముల మొత్తాన్ని బదలీ చేసేందుకు బ్యాంకులు సమర్పించిన వినియోగ ధృవపత్రాలను సమర్పించాలన్నారు. రుణాల నిమిత్తం వ్యవసాయ పెట్టుబడి కింద బ్యాంకుల్లో నమోదు చేసిన పంటలకు, వాటికి చేసిన బీమాకు, వాస్తంగా పొలాల్లో వేసిన పంటకు ఎక్కడా పొంతన లేకపోవడంతో నష్టపరిహారం కింద బీమా క్లైములను పరిష్కరించే విషయంలో సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. పంట వారీగా నిర్ణయించిన రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) మేరకు ఏ పంటకు ఎక్కువ రుణం మంజూరు చేస్తారో ఆ పంటను సాగు చేస్తున్నట్లుగా బ్యాంకు రికార్డుల్లో నమోదు చేయిస్తున్నారని, వాటికే బీమా చేయిస్తున్నారని, ఇందువల్ల వారి భూముల్లో వాస్తవంగా పండించిన పంట దెబ్బతిన్న సమయాల్లో నష్టపరిహారం ఇవ్వడంలో సమస్యలు ఏర్పడుతున్నాయని ఆయన చెప్పారు. ఈనేపథ్యంలో వాస్తవంగా సాగుచేస్తున్న పంటలకు మాత్రమే రుణాలు తీసుకుని, వాటికే బీమా చేసేలా రైతులకు తగిన సలహాలు, సూచలను ఇవ్వాలని సూచించారు. జిల్లాల నుండి పూర్తి స్థాయిలో మాస్టర్స్ డేటా మ్యాపింగ్‌లను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఈనెలాఖరుకు బీమా రైతుల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి చెందిన పోర్టర్‌లో పొందుపరచాలని బ్యాంకర్లకు స్పష్టంచేశారు. ఈ సమా వేశంలో వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ ఎం జగన్మోహన్, బీమీకంపెనీల ప్రతినిధులుపాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ రాజకీయ నాయకుడే కాదు

కోదండరామ్, మంద కృష్ణను ఎందుకు తిరుగనివ్వరు

పవన్ పర్యటనపై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు విహెచ్, జీవన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: తెలంగాణలో కెసిఆర్ పాలన బాగుంటే పవన్ కల్యాణ్ తిరుగుడు ఎందుకు అని కాంగ్రెస్ సీనియర్‌నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ నియంతలా పాలన కొనసాగిస్తుంటే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌మాత్రం ఆ పాలన బాగుందని అంటున్నారని విమర్శించారు. అప్పట్లో కెసిఆర్‌పై విమర్శలు చేసిన పవన్ కల్యాణ్ ఇపుడుమాత్రం ఆయనను పొగుడుతున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కల్యాణ్ అసలు రాజకీయ నాయకుడే కాదని విహెచ్ అన్నారు. కత్తి మహేష్ చేసిన ఆరోపణలకు పవన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్‌కు దళితులంటే కూడా తెలియదని ఎద్దేవా చేశారు. పవన్‌కు కమిట్‌మెంట్ లేదని, ఆయనకు దమ్ముంటే ఆంధ్రలో తిరగాలన్నారు. తెలంగాణలో కెసిఆర్‌కు ఎపిలో చంద్రబాబుకు పవన్ కల్యాణ్ తొత్తుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందని విమర్శించారు. తెలంగాణకోసం జైళ్లపాలైన వాళ్లను ఉద్యమించిన వారిని సభలు పెట్టుకోనీయరు, తిరుగనివ్వరు తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసి కెసిఆర్ తాట తీస్తానంటూ వ్యాఖ్యలు చేసిన పవన్ కల్యాణ్ పర్యటనకు అనుమతించారని విమర్శించారు. ప్రొఫెసర్ కోదండరామ్‌ను, మందకృష్ణ మాదిగను ఎందుకు తిరుగనివ్వరని ప్రశ్నించారు. వీళ్లు తిరిగితే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ అంటారు పవన్ తిరిగితే సమస్య రాదా? అని ప్రశ్నించారు.

టిఆర్ఎస్‌కు పవన్ భజన:

సిఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి

తెలంగాణకోసం ఆత్మహత్యలు చేసుకున్న వారిని పరామర్శిస్తానంటే టిజెఎసినేత ప్రొఫెసర్ కోదండరామ్‌కు అనుమతులు ఇవ్వరు, ఎస్సీ వర్గీకరణకోసం మందకృష్ణ దీక్షచేస్తే అనుమతించరు కానీ పవన్ కల్యాణ్‌కు ఎలా అనుమతిస్తారని సిఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. పవన్ సినిమాలకు అదనపు షోలకు అనుమితిస్తే కృతజ్ఞతగా పవన్ టిఆర్ఎస్‌కు భజన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన కెసిఆర్ గురించి పవన్‌కు ఏంతెలుసని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ, బిసిలకు సంబంధించిన బడ్జెట్ నిధులను ఖర్చు చేయలేదని, సంక్షేమం ఎక్కడ కనబడుతుందని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పాలన అంతబాగుంటే జనసేన పార్టీని టిఆర్ఎస్ పార్టీలో విలీనం చేసుకోవాలని సూచించారు.

ఉత్తరాంధ్ర సమస్యలపై జన'సేనాని' దృష్టి

ఉత్తరాంధ్ర ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని ఎన్నికల బరిలో దిగాలని నిర్ణయించిన జనసేన అధ్యక్షుడు, సినీనటుడు పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్రపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఉన్న 35 శాసనసభ స్థానాలనుంచి పార్టీ తరపున పోటీకి దించేందుకు అభ్యర్థులను ఇప్పటినుంచే ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో పవన్‌కళ్యాణ్ ఉన్నారు. ఉత్తరాంధ్రా జిల్లా రాజకీయ నేపథ్యం ప్రస్తుతం ఈ జిల్లాల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులు తన పార్టీకి అనుకూలంగా ఉంటాయన్న అభిప్రాయంతో ఆయన ఉన్నారు. ఇప్పటికే ఈ దిశలో ప్రయత్నాలు ప్రారంభించిన పవన్ కళ్యాణ్ మూడు జిల్లాలకు చెందిన తెలుగుదేశం, కాంగ్రెస్, వైసీపీ నాయకులతో పాటు తటస్థంగా ఉన్న సీనియర్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికే గుర్తించిన పవన్ వీటి పరిష్కారానికి కృషి చేస్తూ తన రాజకీయ మనోగతాన్ని పరోక్షంగా వెల్లడిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ బాధితులకు పవన్ కళ్యాణ్ అండగా నిలిచారు. ఉద్దానం ప్రాంతంలో పవన్ పర్యటించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పవన్‌కు ఆ జిల్లాలో మంచి మైలేజీ వచ్చింది. ఇదే తరహాలో ఇటీవల విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థ డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళన కార్యక్రమానికి ఆయన తన సంఘీభావం ప్రకటించారు. ఇదేకాకుండా శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రజాందోళనకు మద్దతు ప్రకటించాలని పవన్ నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారానికి ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని చెబుతున్న పవన్ ఈ దిశలో సాగుతున్న ప్రయత్నాలకు మద్దతు ప్రకటించారు. ఇటీవల ఉత్తరాంధ్ర సమస్యలపై మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి హాజరుకాలేకపోయిన పవన్ తన సందేశాన్ని ప్రత్యేకంగా దూత ద్వారా పంపారు. ఈ ప్రయత్నాలతో పాటు

నాయకులతో లోపాయికారీ చర్చలు షురూ

ఉత్తరాంధ్ర జిల్లాలో బలంగా వున్న తన సామాజిక వర్గం మద్దతు తనకు ఉంటుందన్న ఆశాభావంతో పవన్ ఉన్నారు. 2009 ఎన్నికల్లో సినీనటుడు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ విశాఖ జిల్లాలో నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకుంది. పోటీచేసి ఓటమిపాలైన నియోజకవర్గాల్లో కూడా చెప్పుకోదగ్గ ఓట్లను సాధించి తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలకు గట్టి పోటీ ఇచ్చింది. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరపున భీమిలి నుంచి అవంతి శ్రీనివాస్, అనకాపల్లి నుంచి గంటా శ్రీనివాస్, గాజువాక నుంచి చింతలపూడి వెంకటరామయ్య, పెందుర్తి నుంచి పంచకర్ల రమేష్‌బాబు ఎన్నికయ్యారు. తదనంతర రాజకీయ సమీకరణల కారణంగా 2014 ఎన్నికల నాటికి అవంతి, గంటా, పంచకర్ల, చింతలపూడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో చింతలపూడికి మినహా మిగిలినవారు టికెట్లు పొంది విజయం సాధించారు. 2019లో కూడా ఇదే తరహా రాజకీయ వాతావరణం నెలకొని ఉంటుందని, దీని వల్ల జనసేనకు రాజకీయంగా లబ్ధి కలుగుతుందన్న అంచనాలతో ముందుకు వెళ్లాలన్న అభిప్రాయంతో పవన్ కళ్యాణ్ ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ మూడు జిల్లాల్లో పార్టీ అభిమానులతో సమావేశాలు నిర్వహించి గెలుపు గుర్రాలను గుర్తించాలని పార్టీ పార్టీలకు సూచించినట్టు తెలుస్తోంది. తెలుగుదేశం, వైఎస్ఆర్‌సీపీల్లో ప్రస్తుతం ఉన్న పవన్ సామాజికవర్గానికి చెందిన నేతలు 2019 నాటికి పార్టీలు మారే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే జోరుగా ప్రచారం సాగుతోంది. గతంలో జిల్లా రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర వహించి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న కొంతమంది నేతల అండదండలు కూడా తనకు లభిస్తాయని పవన్ లెక్కలు వేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో రాజకీయంగా స్పష్టమైన వైఖరి ఖరారు చేసుకున్న తరువాతనే పూర్తిస్థాయిలో ఉత్తరా ంధ్రపై దృష్టిసారించే అవకాశాలు ఉన్నాయి.

కులాల మధ్య ఐక్యతకు కృషి

- జనససేన అంటే 7 సిద్ధాంతాల మిశ్రమం

- తెలంగాణ అంటే నాకు ప్రాణం: పవన్‌కల్యాన్



సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కళ్యాన్

కరీంనగర్, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన పార్టీ ముఖ్యంగా ఎడు సిద్ధాతాల మిశ్రమం. కులాల మధ్య ఐక్యత తీసుకురావడం మొదట ప్రమాణికమని మంగళవారం ఉదయం కిక్కిరిసిన కార్యకర్తల సదస్సులో ఆ పార్టి అధినేత పవన్‌కళ్యాన్ ప్రకటించారు. కొన్ని కులాలే అధికారం పరిమితం అయ్యింది. బిసి కులాల్లో అసమానతలున్నాయి. అనగారిన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించాలనేది జనసేన ఆలోచన. పర్యావరణ పరిరక్షణకు జనసేన శక్తి వంచనలేకుండా కృషి చేస్తుంది. ప్రాంతీయత పేరుతో జాతీయతను విస్మరించరాదు, జనసేన పూర్తి స్థాయి ప్రణాళిక మార్చి 14న వెల్లడిస్తా. ఆంధ్ర నాకు జన్మనిస్తే తెలంగాణ పూనర్ జన్మనించింది. రుణం తీర్చు కునేందుకు సైనికుడిలాగా పోరాడుతా. వందేమాతరం అంటే ఎంత ప్రవితమైయిందో జై తెలంగాణ అంటే అంతే ప్రవితమైయింది. కెసిఆర్ అంటే నాకు గౌవరం. తెలంగాణ నాలుగు ఏళ్ల పసిబిడ్డ మతాల ప్రస్తవణ లేకుండా అభివృద్ధి జరుగాలి. కాపాడ్సిలిన బాధ్యత కాంగ్రెస్ ఉంది. నా జీవితం ఎక్కువగా తెలందాణతో ముడిపడిఉంది. తెలంగాణ అంటే ఇష్టం ప్రేమ మాత్రమే కాదు శ్వాస విడిచెంత వరకు రుణపడి ఉంటా. తెలంగాణ బాగోద్వేగం తనకు చాల దగ్గరగా ఉంటుంది. యాస, భాష, సంస్కృతిని నేను చేసే ప్రతి సినిమాలో ప్రోత్సహించడం మీరందరు చేసే ఉంటారు. తెలంగాణ తల్లికి అఖరి శ్వాస విడిచేంతవరకు రుణపడి ఉంటాను. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును తను ఏనాడు వ్యతిరేకించలేదని 2009లో సామాజిక తెలంగాణకు మద్దతు పలికానని అన్నారు. పవన్‌కళ్యాన్ రెండు రోజుల పర్యటన ముగించారు.

జగన్ ప్రజా సంకల్పయాత్ర చారిత్రాత్మకం: ఎమ్మెల్యే చెవిరెడ్డి

తిరుపతి రూరల్, జనవరి 23, ప్రభాతవార్త: వైఎస్సార్సీ అధినేత జగన్ చేస్తున్న 'ప్రజా సంకల్ప యాత్ర' ఓ చారిత్రాత్మకమని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. సంకల్పయాత్రలో జగన్‌కు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 6రాత్రులు, 7 పగల్లు జగన్ ఉన్నారని, నియాజకవర్గంలో 43 కిలోమీటర్ల మేరా పాదయాత్ర కొనసాగిందని తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పండగను జగనన్న, జగనన్న కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం మరుపురాని విషయమన్నారు

అగ్రిగోల్డ్, అభయ గోల్డ్, అక్షయ గోల్డ్

గోల్‌మాల్‌పై బాధితులకు సిఐడి చేయూత

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: అగ్రిగోల్డ్, అభయగోల్డ్, అక్షయగోల్డ్‌కు సంబంధించిన కేసుల్లో బాధితులకు చేయూత నందించాలని సిఐడి నిర్ణయం తీసుకుంది. ఈ విషయమై బాధితులకు న్యాయం చేసేందుకు సిఐడి పోలీసుశాఖ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌పోలీస్.జిఒవి.ఇన్ డాష్ బోర్డు పేరిట ఒక పోర్టల్‌ను ప్రారంభించిందని సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు సంస్థలో పెట్టుబడులుపెట్టి మోసపోయిన బాధితులు సిఐడి పోర్టల్‌ను ఓపెన్‌చేసి అందులో వచ్చే వెబ్‌పేజిలో తమ వివరాలను వుంచాలని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు నంబర్ ఇతర వివరాలను పొందుపరచాలని ఆయన వెల్లడించారు. ఈ వివరాలు సిఐడి అధికారులకు ఉపయోగపడుతుందని గోవింద్‌సింగ్ చెప్పారు. ఈ కేసును విచారిస్తున్న హైకోర్టు తీర్పు వెల్లడించిన తరువాత తదుపరి చర్యలుంటాయని ఆయన వివరించారు.

ఎసిబికి చిక్కిన ఆర్మూర్ ఆర్‌డిఓ

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్‌డిఓ ఎసిబి అధికారులకు 40 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. మంగళవారం ఉదయం ఆర్‌డిఓ ఇంట్లో జరిగిన ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. ఆర్మూర్ ప్రాంతంలో బాదం రాజ్‌కుమార్ అనే వ్యక్తి నీటిశుద్ధి ప్లాంట్‌ను ఇటీవలే ఏర్పాటు చేశాడు. అయితే ఈ ప్లాంట్‌కు ఐఎస్ఐ ప్రమాణాలు లేవు. ఈ కారణంగా స్థానిక రెవెన్యూ అధికారులు ఈ ప్లాంట్‌కు అనుమతి ఇవ్వలేదు. ఈ విషయమై ప్లాంట్ యజమాని రాజ్‌కుమార్ ఆర్‌డిఓ బాలే శ్రీనివాస్‌ను సంప్రదించగా 40 వేల రూపాయలు లంచం ఇస్తే అనుమతి ఇస్తానని అన్నారు. ఈ డబ్బులు చెల్లించేందుకు అంగీకరించిన రాజ్‌కుమార్ ఇదే సమయంలో దీనిపై ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై నిఘా వుంచిన ఎసిబి అధికారులు మంగళవారం ఉదయం పక్కా వ్యూహం రచించారు. ఎసిబి అధికారుల వ్యూహం ప్రకారం రాజ్‌కుమార్ లంచం డబ్బులను ఆర్‌డిఓ శ్రీనివాస్‌కు ఇచ్చేందుకు ఉదయం తొమ్మిది గంటల 15 నిమిషాలకు ఆయన ఇంటికి వెళ్లాడు. అనంతరం లంచం డబ్బులు రాజ్‌కుమార్ నుంచి ఆర్‌డిఓ శ్రీనివాస్ తీసుకుని తన జేబులో పెట్టుకున్నారు. అనంతరం ఇంటి సమీపంలోనే వున్న ఎసిబి అధికారులు రెప్పపాటులో దాడిచేసి ఆర్‌డిఓను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన జేబులో వున్న లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కరీంనగర్ ఎసిబి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ఆర్‌డిఓ శ్రీనివాస్‌కు రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం ఆయన్ను స్థానిక జైలుకు తరలించారు. కాగా ప్రభుత్వ అధికారులు లంచం అడిగిన సమయంలో ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు వెంటనే ఫిర్యాదు చేయాలని ఎసిబి డిజి డాక్టర్ పూర్ణచంద్రరావు కోరారు.

కుట్రతోనే ట్రిపుల్ తలాక్ బిల్లు: ఎంపి అసదుద్దీన్

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: కుట్రతోనే కేంద్రప్రభుత్వం ట్రిపుల్ తలాక్ బిల్లును తీసుకొచ్చిందని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఎవరైతే తలాక్ ద్వారా విడాకులు కోరుకుంటారో వారిని సామాజిక బహిష్కరణ చేయాలని సూచించారు. సోమవారం రాత్రి ఔరంగాబాద్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఈ బిల్లుపై ఆయన మరోసారి కేంద్రంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ముస్లిం మతానికి చెందిన పురుషులను శిక్షించే వ్యూహంలో భాగంగానే ట్రిపుల్ తలాక్ బిల్లును తీసుకొచ్చారని కేంద్రంపై మండిపడ్డారు. ముస్లిం మహిళలను రోడ్లెక్కించాలని, పురుషులను మాత్రం జైలుకు పంపాలనే కుట్రతోనే కేంద్రం ఈ బిల్లును తెచ్చిందన్నారు. పద్మావత్ సినిమా వివాదం పరిష్కారానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారని, అయితే ట్రిపుల్ తలాక్ బిల్లు విషయంలో మాత్రం ఎటువంటి కమిటీని వేయకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. ముస్లిం వర్గానికి వ్యతిరేకంగా చేసిన కుట్రే ట్రిపుల్ తలాక్ బిలు అని వ్యాఖ్యానించారు. ముస్లిం మహిళల అభివృద్ధికి రెండు వేల కోట్ల రూపాయలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెండవ రాజధాని ఎవరికి లాభం?

ఫ్రిబవరి 4న జెసి భేటీ: చైర్మన్ కోదాండరామ్



సమావేశంలో మాట్లాడుతున్న కొదండరామ్

కరీంనగర్, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి: దేశానికి రెండవ రాజధాని తెలంగాణలో ఏర్పాటు చేస్తామని ఊవ్విలురడం శోచనీచం. తద్వారా ఏవరికి లాభం జరగుతుందో అందరికి తెలుసని రాష్ట్ర రాజకీయ జేఏసి చైర్మన్ కోదండరాం అన్నారు. మంగళవారం సాయత్రం రైతాంగ కార్యచరణ సదస్సు జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర వాళ్లకు లాభం చేకూరే పనులు ప్రభుత్వం చేస్తుందని అభిప్రాయపడ్డారు. పవన్ కళ్యాన్ గురించి మాట్లాడి తన స్థాయిని తగ్గించుకోదల్చుకోలేదు. తెలంగాణ ఉద్యమ కారులను పక్కకు నెట్టేసీ ద్రోహులను దగ్గరకు చేసుకున్న ప్రభుత్వం గురించి ప్రజలకు ఇప్పటికైనా అర్థమై ఉంటుదన్నారు. ప్రతి నియోజవర్గంలోని ఎంపిక చేసిన గ్రామంలో రైతన్న సమస్యలపై అధ్యయనం చేస్తాం, వాటి అనింటినీ జనవరి 31లోగా క్రోడికరించి ప్రిభవరి 4న జేఏసి విస్తృత స్థాయి సమావేశంలో చర్చించి రైతంగా సమస్యలను పరిష్కరించే దిశగా జేఏసి కార్యచరణ చేపడుతుందన్నారు. ఆయన వెంట జక్కోజు వెంకటేశ్వరు తదితరుల పాల్గొన్నారు.

నర్గీస్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులు, కేన్సర్ రోగులకు చేయూత: ప్రియాదత్

హిందూపురం, జనవరి 23, ప్రభాతవార్త: భారతదేశంలో మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యాభివృద్ధి చేయడం, కేన్సర్ వ్యాధి బాధితులకు చేయూతనందించాలన్న సంకల్పంతో నర్గీస్ ట్రస్టు స్థాపించినట్లు బాలీవుడ్ నటుడు దివంగత సునీత్‌దత్ కుమార్తె, ప్రముఖ నటుడు సంజయ్‌దత్ సోదరి మాజీ రాజ్యసభ సభ్యురాలు, ట్రస్టు ఛైర్మన్ ప్రియాదత్ వెల్లడించారు. ఆమె ముంబయి నుంచి బెంగళూరు విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అనంతపురం జిల్లా హిందూపురం సమీపంలోని పరిగి మండలం ధనాపురం పాఠశాలకు బుధవారం విచ్చేశారు.

వార్త

పగసాధింపు చర్యలు ఆపితే నిన్నటి శత్రువులు నేటి స్నేహితులు కాగలరు.

-మహాత్మాగాంధీ


సంపన్నుల గుప్పెట్లోనే సంపద

పేదలు, సంపన్నుల మధ్య ఆర్థిక వ్యత్యాసం తగ్గించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా మరెన్నో లక్షల కోట్లరూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడంలేదు. పేదలు మరింత పేదలుగా మిగిలిపోతుండగా లక్ష్మీసంపన్నులు మరింత సంపాదన కూడగట్టుకొని అపరకుబేరులుగా మారిపోతున్నారు. ప్రజల మధ్య ఆదాయ అసమానతలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ విషయంలో సమగ్ర అధ్యయనం చేసిన ఆక్స్‌ఫామ్ సంస్థ నివేదికలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి. భారతదేశంలో ఒక్కశాతం ఉన్న అత్యధిక ధనవంతుల చేతుల్లోకి నాల్గింట మూడువంతుల సంపద చేరిపోయిందని ఆ నివేదిక స్పష్టం చేసింది. పేదల పెరుగుదల మాత్రం నామమాత్రంగా ఉంది. కడుపేదరికంలో అష్టకష్టాలుపడుతుంటే ఈ కుబేరులు సంపద వెనుకవేసుకునేందుకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కూడా ఎంతో తోడ్పడినట్లు ఆ నివేదికలో ఆక్సాఫామ్ సంస్థ అభిప్రాయపడింది. అన్నిటికంటే ఆశ్చర్యకరంగా ఎనభైశాతం ప్రపంచ సంపద కేవలం ఒక్కశాతం ధనిక వర్గ చేతుల్లోకి వెళ్లగా దాదాపు మూడువందల డెబ్బైకోట్లకు పైగా నిరుపేదజనాభా ఆదాయం ఏమాత్రం పురోభివృద్ధి లేకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా పెరగలేదని వెల్లడించింది. ఏడాదికేడాది సంపన్నుల సంపద గణనీయంగా పెరిగిపోతుంటే నిరుపేదల పరిస్థితి అంతకంతకు దిగజారిపోతుంది. భారత్‌లోని ఓవస్త్రసముదాయ సంస్థలోని అత్యున్నతస్థాయి ఉద్యోగికి ఏడాది సంపదను ఒక కార్మికుడు సంపాదించాలనుకుంటే తొమ్మిదివందల నలభైఒక్కరోజు కష్టపడాలని నివేదికలో స్పష్టం చేసింది. ఆక్స్‌ఫామ్ హక్కుల సంస్థ ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష సహా అనేక అంశాలపై ప్రపంచవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తుంది. మొత్తం పది దేశాల్లో లక్షా ఇరవైవేల మందిని సర్వే చేసిన తర్వాత ఈ నివేదికను వెల్లడించింది. 2017 లో ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్య ఊహించని రీతిలో పెరిగింది. ప్రతి రెండు రోజులకు ఒక బిలియనీర్ తయారవుతున్నట్లుగా ఆ నివేదికలో వెల్లడించింది. అన్నిటికంటే ముఖ్యంగా 2010 నుంచి ఏటా బిలియనీర్ల సంపద కార్మికుల వేతనాల కంటే ఆరురెట్లు ఎక్కువగా పెరుగుతున్నది. భారత ఆర్థికవ్యవస్థ ఫలాలు అందరికి దక్కేలా చూడాలని ఆక్స్‌ఫామ్ ఈ సందర్భంగా అభ్యర్థించింది. ప్రధానంగా కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉండే రంగాలను ప్రోత్సహిస్తూ సమ్మిళిత అభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరింది. వ్యవసాయరంగంలో మరిన్నిపెట్టుబడులు, ఉద్యోగాల సృష్టి వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చి అదే సమయంలో పన్నుఎగవేతదారులను తప్పించుకోకుండా అత్యధిక ధనవంతులపై ఎక్కువ పన్నులు వేయాలని సూచించింది. కార్పొరేట్ పన్ను రాయితీలను కూడా కొనసాగించే విషయం కూడా ఆలోచించాలని అభిప్రాయపడింది. వాస్తవంగా పేదరిక నిర్మూలనకు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వ్యయంచేస్తూనే ఉన్నారు. వేలాది పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెడుతూనే ఉన్నారు. కానీ అంతకంతకు పేదరికం పెరిగిపోతూనే ఉన్నది. అర్ధాకలితో అల్లాడే వారి సంఖ్య అంచనాలకు అందకుండా వృద్ధి చెందుతున్నది. అయితే పేదరిక నిర్మూలన కోసం కొన్నిదేశాల్లో నిర్మాణాత్మకంగా చేపడుతున్న పథకాలు ఆశించిన ఫలితా లనే ఇస్తున్నాయి. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే అది కేవలం భ్రమ మాత్రమే. దీని నిర్మూలనకు ఎంతో వ్యూహాత్మకంగా క్రియాశీలకమైన పాత్రపోషించాలి. ఆఫ్రికా దేశాల్లోని ప్రభుత్వాలు కీలక పాత్ర పోషిస్తేనే పేద రికం నిర్మూలన సాధ్యమవుతుందనే విషయం ఆయా రంగనిపుణులు స్పష్టం చేస్తున్నారు. టాంజానియాలో చాలా వరకు నిర్మాణాత్మక కార్యక్రమాలు అమలు చేశారు. 2004-14 మధ్యకాలంలో సగటున ఆరున్నర శాతం వార్షిక వృద్ధిని ఆదేశం నమోదు చేసుకోగలిగింది. ఫలితంగా పేదరికం అక్కడ తగ్గుముఖంపట్టింది. 2007లో టాంజానియాలో పేదలు అరవై శాతంమందికాగా, 2012 నాటికి అది యాభై శాతం కంటే తగ్గింది. ప్రభుత్వ విధానా లు, కృషి ఇందుకు కారణాలు అని చెప్పొచ్చు. ఆర్థికాభివృద్ధి తోపాటు సంపద, పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కర ణలు వైద్యసేవల విస్తరణ, విద్య, తదితర కార్యక్రమాలు ఇందుకు దోహదపడ్డాయని ఆర్థికరంగనిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా పేదరికాన్ని నిర్మూలించాలంటే అభివృద్ధిచెందుతున్న దేశాల్లో ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నది. అభివృద్ధి ఫలాలు ధనికులతోపాటు పేదలకు అందాలి. అప్పుడే వృద్ధిబాట కొనసాగుతుంది. అసమానతలు పెరిగిపోయేందుకు అవకాశాలు కల్పిస్తే పేదరికం అనేది అత్యంత క్లిష్టంగా మారుతుంది. ప్రపంచ వ్యాప్తంగా పేదరికాన్ని 2030 నాటికి మూడు శాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచబ్యాంకు లక్ష్యంగా నిర్దేశించింది. ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేవైపు కృషి జరగాలని ఐక్యరాజ్యసమితి ప్రగాఢంగా వాంఛిస్తున్నది. సంపదను సమాజంలో సరైన పద్ధతిలో పంపిణీ అయ్యే విధానాలను అమలు చేయడమే దీనికి ఏకైక పరిష్కార మనేదిఆర్థికరంగ నిపుణుల ఏకాభిప్రాయం. పేదరికం, ఆర్థిక అసమానతలపై భారతదేశం ఎన్నోఏళ్లుగా పోరాటం చేస్తున్నది. ఎన్నో పథకాలను రూపొందించింది. ప్రతి సంవత్సరం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నది. కానీ ఆ ఫలితా లు అంతంత మాత్రంగానే కన్పిస్తున్నాయి. స్వల్పవృద్ధిరేటు సాధిస్తున్నారే తప్ప పేదరికాన్ని సమూలంగా నిర్మూలించ లేకపోతున్నారు. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. ఆహార భద్రతా పథకాల్లో అవినీతి రాజ్యమేలుతుండడంతో లక్ష్యా నికి చేరువకాలేకపోతున్నారు. ఆకలిని, ఆర్థికవ్యత్యాసాన్ని భారత్ నుంచి తరిమికొట్టాలన్న పట్టుదల పాలకుల్లో ఉం డాలి. దురదృష్టవశాత్తు దానికే దారిద్ర్యం దాపురించిందేమో.



తొలిదశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తే పూర్తి స్వస్థత చేకూర్చటం సాధ్యమే. ఒక నిర్ణీత వయస్సులో ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయాలి.

ఎం.వెంకయ్యనాయుడు
ఉపరాష్ట్రపతి



స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే నిష్పక్షపాతమైన, సర్వస్వతంత్రమైన న్యాయవ్యవస్థ ప్రధానం.

జస్టిస్ జాస్తి చలమేశ్వర్
సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజావాక్కు



ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్షలు

రెండు తెలుగు రాష్ట్రాలులో నిర్వహించబోవు అన్ని ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నామని ప్రకటించాయి. మారుతున్న కాలంతోపాటు పరీక్షల నిర్వహణలోనూ మార్పులను స్వాగతించాల్సిందే. హైటెక్ కాపీని కూడా అరికట్టడానికి ఇది ఉపయోగపడవచ్చు. ఎమ్‌సెట్, ఎడ్‌సెట్, లాసెట్, ఐసెట్ తదితర సెట్‌లతో పాటు జాతీయస్థాయి ప్రవేశపరీక్షలనూ ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామని ఆయా ప్రభుత్వాలు ప్రకటించాయి. చాలా మంది అభ్యర్థులకు ఇలాంటి పరీక్షల గురించిసరైన అవగాహన లేదు. అలాంటి అభ్యర్థులు నేరుగా పరీక్షలు రాసి సమయాన్ని వృధా చేసుకునే ప్రమాదం ఉంది. కనుక ఆయా ప్రవేశపరీక్షలకు అప్లయి చేసుకునే అభ్యర్థులందరికీ ఆన్‌లైన్ మాక్‌టెస్టులు నిర్వహించి, వారి సందేహాలు తీర్చాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

బలవన్మరణాలను నిరోధించాలి

పలు ఇంటర్మీడియేట్ కళాశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఆత్మహత్యలు శోచనీయం. విద్యార్థుల సామర్థ్యం ఎంత ఉంటే అంత చదవగలరు. మరింతగా చదవాలంటే పొగడ్తలు, ప్రోత్సాహాలతో ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేయాలి కాని మితిమీరిన దండనలు, దూషణలు సరికాదు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు తెలుసుకోవాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి అభిరుచిని గౌరవించాలి. కాని మితిమీరిన ఆశలు పెంచుకొని విద్యార్థులను బలి చేయవద్దు. ప్రభుత్వం జోక్యం చేసుకొని కళాశాలల్లో ఒత్తిడిని నివారించాలి. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నివ్వాలి.

-కె.విమలాదేవి, హైదరాబాద్

వృద్ధులను ఆదుకోండి

వృద్ధులకు గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా ఫించను పథకం అమలులో దారుణంగా విఫలమవుతోంది. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఫించన్లు మంజూరు కావడం లేదు. కొంత మందికి ఆధార్‌కార్డు, ఓటరు కార్డులలో తక్కువ వయస్సు నమోదు అయ్యిందన్న కారణం చేత ఫించను చెల్లింపులు నిలిపివేసారు. ఇటువంటి సందర్భాలలో సరైన ధృవీకరణ పత్రాలు చూపిస్తే రికార్డులు సరిచేసి ఫించనులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

విద్యుత్ కోతలు వద్దు

పదవ తరగతి ఇంటర్మీడియేట్ పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థులు ప్రతీక్షణం సద్వినియోగం చేసుకుంటూ బహుశ్రద్ధగా పాఠ్యాంశాలను పునర్విమర్శ చేసుకొనే సమయం ఇది. సమయం తక్కువగా పునర్విమర్శ చేసుకునే అంశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి రాష్ట్రంలో పట్టణాలు, గ్రామాలు అంతటా వారి పరీక్షలు ముగిసే దాకా విద్యుత్ కోతలు విధించవద్దని అధికారులకు మనవి. అలా ఎడాపెడా కోతలు ఉండటం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి అంతటా 24 గంటలు విద్యుదుత్పత్తి జరగాలి.

-సరికొండశ్రీనివాసరాజు, వనస్థలిపురం

ఎన్నికల సంఘం జోక్యం అవసరం

తెలుగు రాష్ట్రాల్లో నానాటికీ పెరుగుతున్న రాజకీయ వలసలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయి. అధికార పార్టీ చూపే పదవుల తాయిలాలకు ఆశపడి స్వంత నియోజకవర్గాల ప్రజలమనోభావాలతో సంబంధంలేకుండా పార్టీలు ఫిరాయించే అవకాశవాదుల వలన ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతోంది. ఫిరాయింపులకు పాల్పడితే సభ్యత్వం రద్దవడం, వచ్చే అయిదేళ్ల వరకు ఎన్నికలలో పాల్గొనకుండా నిషేధించాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

పన్ను ఎగవేతదారులను శిక్షించాలి

దేశంలో కొందరు నల్ల వ్యాపారులు అమ్మకం పన్ను అధికారులకు తప్పుడు లెక్కలు చూపించి లంచాలను ఇవ్వజూపి ఏడాదికి నలభైవేలకోట్ల వరకు పన్నులు ఎగ్గొడుతున్నారని స్వయంగా ఆర్థిక మంత్రిత్వశాఖ అంగీకరించింది. జియస్‌టి అమలు తర్వాత బిల్లు ఇచ్చే విధానాన్ని స్పష్టంగా వస్తుసేవల చట్టం తెలియచేస్తున్నా వాటిని అమలులో చాలా కంపెనీలు తిలోదకాలిస్తున్నాయి. రశీదు ఇవ్వాలని చట్టం చెబుతుండగా చాలా సందర్భాలలో షాపు యజమానులు రశీదు ఇవ్వడం లేదు.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలు

పలుప్రాంతాల్లో మాదక ద్రవ్యాల విక్రయాలు పెరిగిపోతున్నాయి. డ్రగ్స్ బారిన పడి అనేక మంది యువకులు ఆరోగ్యం కోల్పోతున్నారు. ఒళ్లు తెలియని స్థితిలో అనేక నేరాలకు పాల్పడుతున్నారు. ధూమపానం, మద్యపానం, కొకైన్, హెరాయిన్ వంటి పదార్థాల వాడకంతో ఎంతో నష్టం జరుగుతుంది.

-వి.రామకృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఉద్యోగాల కల్పనపై అంకెల గారడీ

పి.వెంకటేశం

ఇటీవలనే ఒక నివేదిక వెలుగులోకి వచ్చింది. ఈ నివేదిక ప్రధాన అంశం దేశంలో ఎంత మంది సరైన ఉద్యోగాలు పొందుతున్నారో ఆ వ్యవస్థను ప్రముఖంగా చూపించడం, ఇదిలా వెల్లడించడం న్యాయం, అవసరం. కానీ ఇందులో చాలా అసాధారణ విషయాలు కనిపిస్తున్నాయి. దేశంలో ఏటా కొత్తగా 55లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నట్టు ఈ నివేదికలో పేర్కొనడమయింది. దీనికి ప్రధాని ఏమీ ఆశ్చర్యపడలేదు. చక్కగా ఉద్యోగాలు కల్పించడం ఎలాసాధ్యమో ఆయన పట్టించుకోలేదు. కానీ 55 లక్షల కొత్త ఉద్యోగాలు కల్పించినట్టు పదేపదే ప్రస్తావిస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో కొత్తగా ఉద్యోగాలు కల్పించడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తున్నట్టు కితాబు ఇచ్చారు. దురదృష్టవశాత్తు ఇది అకస్మాత్తుగా పుట్టుకొచ్చిన గణాంకవివరాలు.

విశ్లేషణలో లోపాలు కొత్తగా 55 లక్షల ఉద్యోగాలు కల్పించినట్టు ఎలా ఈ నివేదిక వెలువడింది? ఇది ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) నుంచి వివరాలు తీసుకొంది. సంఘటిత రంగంలో ప్రావిడెంట్ ఫండ్ లబ్ధిదారులకు సంబంధించిన గణాంకాలు. దీన్ని బట్టి 2017 నవంబర్ నాటికి 18-25 సంవత్సరాల వయస్సు కలిగిన కొత్త సభ్యులు 36.8 లక్షల మంది ఇపిఎఫ్ఒలో నమోదు చేసుకుని ఉన్నారు. అలాగే అంతకుముందు సంవత్సరం కూడా 18-25 సంవత్సరాలు కలిగిన ఏ అభ్యర్థి అయినా ఇపిఎఫ్ఒలో నమోదు చేసుకున్నట్లయితే అతడు లేదా ఆమె సంఘటిత రంగంలో ఉద్యోగం పొందినట్టే భావిస్తుంటారు. 2017 నవంబర్ వివరాలు 2018 ఆర్థిక సంవత్సరం వివరాలతో కలిపి నిబ్బరంగా 2018 ఆర్థిక సంవత్సరానికి 55.2 లక్షల ఉద్యోగాలు కల్పించినట్టు వెల్లడించారు. ఈ విశ్లేషణలో లోపాలు వాస్తవంగా భావించరాదు. 18-25 సంవత్సరాల వయస్సుగల ఇపిఎఫ్ఒ కొత్త సభ్యులు ఒక్కసారి అకస్మాత్తుగా ఉద్యోగాలు సంపాదించారని అనుకోడానికి వీల్లేదు. ఇపిఎఫ్ఒలో సభ్యత్వంతో అసంఘటిత రంగ ఉద్యోగం సంఘటిత రంగ ఉద్యోగంగా మారిపోతుంది. అంతేకాని కొత్తగా ఉద్యోగం వచ్చినట్టు అనుకోరాదు. ఇపిఎఫ్ఒ డేటా పాయింట్, డిమోనిటైజేషన్ (పెద్దనోట్ల రద్దు) తరువాత, జిఎస్‌టి గడువు విధింపులు ఇవన్నీ తప్పుదారి పట్టించాయి. దేశ ఆర్థిక వ్యవస్థపై 2017 ఆర్థిక సంవత్సరంలో నోట్ల రద్దు 2018 ఆర్థికసంవత్సరంలో జిఎస్‌టి విపరీత ప్రభావాన్ని చూపించాయి. పెద్దనోట్ల రద్దు కారణంగా అసంఘటిత రంగంలోని కార్మికులకు నగదు చెల్లించలేక భారీ ఎత్తున వారిని ఉద్యోగాల ఉంచి వేలాది మంది యజమానులు తొలగించివేసినట్టు అనేక సర్వేల ద్వారా బయటపడిన సంగతి మనకు తెలిసిందే. తొలగించగా మిగిలిన వారికే ప్రావిడెంట్ ఫండ్ వంటి ప్రయోజనాలు కల్పించడానికి వారిని సంఘటిత కార్మికులుగా నమోదు చేయించుకుంటున్నారు. ఈ అల్లకల్లోలం ద్వారానే ఇపిఎఫ్ఒ డేటాలో నమోదయిన వారిని కొత్తగా ఉద్యోగాలు పొందినట్టు చూపించడం పరిపాటి అయింది. కానీ వాస్తవానికి వీరందరికీ ఉద్యోగాలు కొత్తగా వచ్చినట్టు లెక్కచూపకూడదు. ఈ పరిణామాలను నివేదికలో ఎక్కడా పొందుపరచలేదు. ఇదీ 2017 ఆర్థిక సంవత్సరంలో కొనసాగిన ప్రహసనం. 2018 ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టిన జిఎస్‌టిని పరిశీలిస్తే నెట్‌వర్క్ వ్యవస్థ ద్వారా వ్యాపార పన్నుల వసూలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపర్చడం. అయితే ఏ వ్యాపారమయినా ప్రాథ మికంగా జిఎస్‌టి కింద నమోదుకావలసి ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించడానికే ఈ విధానాన్ని అమలులోకి తెచ్చారు. చిన్న, మధ్య తరహా వ్యాపారాలను బలవంతంగా దీని పరిధిలోకి తెచ్చారు. ఆయా సంస్థకు చెందిన కార్మిక బలగంలో కొంత భాగమైనా అసంఘటిత రంగం నుంచి సంఘటిత రంగంలోకి ఈ విధానంలో మార్పు చేయక తప్పదు. ఈ విధానాల మార్పుకు జరిగే వ్యయంలో చాలా వరకు చాలా సంస్థల్లో కోతపడడం కానీ లేదా ఆయాసంస్థలు మూసివేసే పరిస్థితి కానీ ఏర్పడుతోంది. ఈ మార్పుల్లో ఇపిఎఫ్ఒను ఎవరూ పాటించడం లేదు. కేవలం మొక్కుబడిగా కొత్త కార్మికులు ఎలాంటి ప్రయోజనాలు లేకుండా పనిచేయవలసి వస్తోంది. మరో విధంగా చెప్పాల్సి వస్తే ప్రతి అసంఘటిత అయిదు గురు ఉద్యోగుల్లో నలుగురు నోట్ల రద్దు జిఎస్‌టి ప్రభావం వల్లనే ఉద్యోగాలు కోల్పోవలసి వస్తోంది. మిగిలిన ఆ ఒక్కరే సంఘటిత కార్మికునిగా నమోదవుతున్నారు. ఈ మేరకు అధ్యయనంలో ఒకరికి కొత్తగాఉద్యోగం కల్పించినట్టు భావించడమవుతోంది. ఇందులో సత్యం నలుగురికి ఉద్యోగాలు పోగా ఒకరికే ఉద్యోగం నిలబడిందని తెలుసుకోవచ్చు. అదికూడా కొత్త ఉద్యోగ కల్పనకాదు. అసంఘటిత ఉద్యోగిని సంఘటిత ఉద్యోగిగా మార్చినట్టు చెప్పక తప్పదు. కొత్త ఉద్యోగాలతో నిబంధనలు ఏం అమలయినట్టు? ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోయినా లేదా పనిచేయడం మానేసినా ఇపిఎఫ్ఒలో ఆ ఉద్యోగి సభ్యత్వం వెంటనే తొలగించడం జరగ దన్న సంగతి బాగా తెలిసిందే. అందువల్ల ఇపిఎఫ్ఒడేటా కచ్చితంగా కొత్త సభ్యత్వాలను ప్రతిబింబిస్తుంది తప్ప తొలగింపులను చూపించదు. ఆర్థికంగా కొత్త ఉద్యోగాల గురించి మాట్లాడవలసి వస్తే సాధారణంగా పక్కా కొత్తఉద్యోగాలే ఉండాలి తప్ప లెక్కాజమ లేని అనామక ఉద్యోగాల గురించి కాదు. అందువల్ల ఆర్థిక వ్యవస్థలో కొత్తగా 55లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పడం తప్పుదారి పట్టిస్తున్నట్టే. వాస్తవంగా జిఎస్‌టి, పెద్దనోట్ల రద్దు ప్రభావాలను వేర్వేరుగా చూస్తే అప్పుడు 2015, 2016 ఆర్థిక సంవత్సరాల్లో ఇపిఎఫ్ఒ సభ్యులు ఎంత మందో పోల్చి చూడాలి. అప్పుడు 2015లో ఇపిఎఫ్ఒ సభ్యులు ఏడు శాతం, 2016లో ఎనిమిది శాతం వరకు పెరిగారని చెప్పవచ్చు. కానీ పెద్దనోట్ల రద్దు తరువాత 2017 ఆర్థిక సంవత్సరంలో 20 శాతం, 2017 డిసెంబర్ నాటికి23శాతం వరకు పెరిగిందని తెలుస్తోంది. దీన్నిబట్టి మోడీ ప్రభుత్వం మొదటి రెండేళ్లలో తగిన విధంగా ఉద్యోగాలు కల్పించలేదని తెలుతోంది. కానీ విచిత్రంగా పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి అమలులోకి వచ్చిన తరువాత అదే ఇపిఎఫ్ఒ డేటా ప్రకారం ఉద్యోగాల జాతర వచ్చిందా? అదేం లేదు. అంతా అభూత కల్పనజరిగింది. గణాంకాల గారడీ జరిగింది.

బ్యాంకుల్లో అపార డిపాజిట్లు

బ్యాంకుల్లో అపారంగా డిపాజిట్లుపేరుకుపోవడం ఆర్థికంగా బాగా పటిష్టం కావడానికి సంకేతం అన్నది సాధారణంగా అంగీకరించవలసిందే. 2016 ఆర్థిక సంవత్సరం ఆఖరులో దేశంలోని అన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు 6.22 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2017 ఆర్థికసంవత్సరం అంతానికి డిపాజిట్లు 76 శాతం అంటే 11 లక్షల కోట్ల వరకు పెరిగాయి. అంటే ఏడాదిలో 4.8 లక్షల కోట్ల వరకు పెరిగాయి. దీన్ని బట్టి 2017లో భారతీయులు ఆర్థికంగా బాగా ఎదిగారని చెప్పవచ్చా? మొత్తం మీద ఆర్థిక ప్రగతి ఇతోధికంగా పెరిగిందని భావించవచ్చా? పెద్దనోట్ల రద్దు ప్రజలను తమ కరెన్సీ నోట్లను భారీగా బ్యాంకుల్లో డిపాజిట్ చేసేలా ఒత్తిడి తెచ్చింది. దీనికి బదులుగా కరెన్సీ నోట్ల విలువను, బ్యాంకు డిపాజిట్లు కలిపి విలువ లెక్క గట్టి పోల్చి చూస్తే 2017లో ఐదు శాతం క్షీణత తప్ప 76 శాతం పెరుగుదల కాదని కనుక్కోగలం. భారతదేశ ఉద్యోగాల పరిస్థితి చూస్తే కఠినమైన సవాళ్లు ఎదుర్కోక తప్పదు. అందుకే దీనికి పరిష్కార మార్గాలను అన్వేషించాలి. మిలియన్ల మంది యువతకు ఉద్యోగాలు లేకపోవడం అనేది తప్పుడు లెక్కలు చూపించి మభ్యపెట్టవలసిన అగత్యం లేదు.

ఆడబిడ్డలపై కొనసాగుతున్న వివక్షత

కె.అమర్

తరాలు మారుతున్నాయి. ఆలోచనలు మారుతున్నాయి. బరువు బాధ్యతల్లో తేడా వస్తోంది. జీవన విధానాలు, నైతిక ప్రమాణాలు విచిత్రంగా మారి కొత్త అర్థాలను వివరిస్తున్నాయి. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రుల సంరక్షణ కొడుకులకు కష్టంగా తోస్తోంది. ఈ విచిత్ర పరిస్థితి గత ఇరవై ఏళ్లుగా రానురాను వికృతమవుతోంది. ఈ నేపథ్యంలో ఆడపిల్లల ఆప్యాయతలే వృద్ధ తల్లిదండ్రులకు పెద్దగా ఆసరా అవుతోందనడంలో ఎలాంటి సంశయం అవసరం లేదు. ఎక్కడ చూసినా తల్లిదండ్రులకు కొడుకుల నుంచి నిరాదరణే ఎదురవుతోంది. తల్లిదండ్రులు శ్రీమంతులైతే వారిని ఎలాగోలా మంచి చేసుకుని కొడుకులునటించి మసలుతున్నారు. కానీ ఆడపిల్లల విషయంలో అలాంటి అవమానాలు సాధారణంగా ఎదురు కావు. తల్లిదండ్రులు కాలం తీరినవరకూ వారిపై ఆడపిల్లలకు ప్రేమాభిమానాలకు లోటుండదు. అయినా ఆడబిడ్డ పుడుతుందంటే ఎందుకో భారంగా భావించడం పరిపాటి అయింది. ఆడశిశువులను రక్షిద్దాం' రెండక్షరాల నినాదం. ప్రపంచాన్ని నిర్మించడానికి మూలకారణం. మానవుని మనుగడకు, భవిష్యత్తుకు కేంద్ర బిందువు 'బాలిక'. యావత్ ప్రపంచం 'సేవ్ గర్ల్ చైల్డ్' అంటూ గొంతెత్తి నినదిస్తున్నది. రోజు రోజుకు ప్రపంచవ్యాప్తంగా ఆడశిశువుల జననమరణాల లెక్కలు చూసి ఆందోళన చెందుతున్నది. క్షణక్షణం 'ఆడపిల్ల'ను రక్షించుకోడానికి తపనపడుతున్నది నేటి సమాజం. ఇంతగా ఆరా టపడే ఈ సమాజంలోనే బాలిక పుట్టగానే చెత్తకుప్పలలో, మురికి గుంటలలో పారేసేవారు, ఆర్థికంగా కుంగిపోయి అమ్మాయిలను అమ్ము'కొంటున్న'వారు ఉండడం శోచనీయం. అదేవిధంగా బాలికలను యువతులను, ఆడవారిని చులకనగా చూస్తూ మనోవేదనకు గురి చేస్తూ, చిత్రహింసలు పెడుతూ, చివరకు దుర్మార్గమైన పనులకు పూను కుంటూ వారి జీవితాలకు అర్థాంతరంగా ముగింపు పలుకుతున్న దాష్టికదుష్టులు కూడా మనం జీవిస్తున్న ఈ సమాజంలోనే బతుకు తుండడం అత్యంత బాధాకరం. ఉదయం లేవగానే అమ్మా అంటూరోజును ప్రారంభిస్తాం. రాఖీపండుగ వచ్చిందంటే అక్క చెల్లెళ్ల ముందు చేయిచాచి రాఖీ కట్టమని అంటూ ఎల్లవేళల నీకు రక్షణగా ఉంటానంటాం. చిన్నతనంలో కథలు చెప్పమంటూ అమ్మమ్మ, నాన్నమ్మ వద్దకు వెళ్తాం. స్నేహానికైనా, జీవితాన్ని పంచుకొనుట కైనా అమ్మాయిని వెతుక్కుంటాం. పాఠశాల జీవితంలో దాదాపు పది సంవత్సరాలు రోజూ ఉదయం ప్రార్థనా సమయంలో భారతీయులందరు నా సహోదరులు (మై బ్రదర్స్ అండ్ సిస్టర్స్) అంటూ మాతృభూమిపై ప్రమాణం చేస్తుంటాం. మరి ఇన్ని గొప్ప పనులకు ఆహ్వానం పలుకుతూనే పుట్టబోయే వారు ఆడనా? మగనా? అనే విషయాన్ని తెలుసుకోడానికి ఆరాటపడడం ఎందుకో? పుట్టిన శిశువు ఆడ అని తెలియగానే ఆమడ దూరంలో పారేయడం ఎందుకో? చివరకు కుళ్లిపోయిన వాసనలతో, చెత్తచెదారంలో వందల దోమల మధ్య పందుల, కుక్కల మధ్య వదిలివెళ్లడం ఎలా చేయగలుగుతు న్నారో? అలా



చేయడానికి వారికి హృదయం ఎలా వస్తుందో? అలా బాలికా శిశువును చెత్తకుండీలో వేయబోయే ముందు ఒకగంట సేపు అందులో మనం ఉండి చూస్తే తెలుస్తుంది. ఆ ప్రదేశంలో ఉండే భూమిపై నరకం. ఆ తదుపరి, పిల్లలను పారేయడానికి చేతు లెలా వస్తాయో చూద్దాం. దయచేసి పరిస్థితులు ఏ స్థాయికి మిమ ల్ని తీసుకువెళ్లినా సరే ఈ అమానవీయ పనులకు పూనుకోకండి ప్లీజ్. ఎందుకంటే ఆ అమ్మాయి మరో కల్పనా ఛావ్లానో, మరో రుద్రమదేవినో కావచ్చునేమో. అంతర్జాతీయంగా బాలిక సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్ర మాలను గురించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేస్తున్న కృషి ని తెలియపరచడానికి వాటి లక్ష్యాలను ఏ విధంగా విజయవంతంగా చేరుకోగలమో చర్చించడానికి ఐక్యరాజ్యసమితి ప్రతిసంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని అక్టోబర్ 11వ తేదీన జర పాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం 2011వసంవత్సరం డిసెంబర్ 19నచేశారు. అంతర్జాతీయ స్థాయిలో బాలికాభివృద్ధికోసం, పిల్లల అభివృద్ధికోసం (యుఎన్ఐసిఇఎఫ్) యునిసెఫ్ ది యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్, యునెస్కో (యుఎన్ఇఎస్‌సిఒ) యునైటెడ్ నేషన్స్ఎకనామిక్స్ అండ్ సోషల్ కౌన్సిల్, యునైటెడ్‌నేషన్స్ గర్ల్స్ ఎడ్యుకేషన్(యుఎన్‌జిఇఐ), యునైటెడ్ నేషన్స్ ఫౌండేషన్ (యు ఎన్ఎఫ్) వీటన్నింటితోపాటు బాలికలపైజరిగే అఘాయిత్యాలకు చరమగీతం పాడడానికి యునైట్ టూఎండ్ వాయిలెన్స్ అగైనెస్ట్ వుమెన్ కాంపేన్‌ను ప్రారం భించింది. అంతర్జాతీయ బాలికలదినోత్సవం అక్టోబరు11వ తేదీ అయిననూ మన భారతదేశంలోని బాలిక విద్యా అవకాశాలు, వీరి ఆరోగ్యం, బాలికల హక్కులు, సమాజంలో వీరిరక్షణ మొద లగు అంశాలపై అవగాహన కల్పించడానికి, బాలికా సంరక్షణ కోసం 2008వ సంవత్సరం నుండి మనదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీనాడు జాతీయబాలికలదినోత్సవం నిర్వహిస్తున్నది ప్రభుత్వం. పది సంవత్సరాల కొకసారి నిర్వహించే జనాభా లెక్కలలో భాగంగా 2011లో సేకరించిన జనాభా లెక్కలలో బాలబాలికల నిష్పత్తిని పరిశీలిస్తే చాలా ఆందోళనకరంగా ఉన్నది. ఆరు సంవత్సరాల లోపు ప్రతివెయ్యి మందిబాలురకు ఆడపిల్లలు 914 మంది మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఈ పరిస్థితే ఆందోళన కలిగించేలా ఉందంటే మనదే శంలో ఆడపిల్లలను బతకనిచ్చే పరిస్థితి చాలాదయనీయంగా ఉన్నది. ఒక దగ్గర చదువు చెప్పవలసిన అధ్యాపకుడే విద్యార్థిని వేధిస్తాడు. దేశ రాజధాని అయిన ఢిల్లీలో ఇద్దరు అభంశుభం తెలియని చిన్నారులపై సామూహిక లైంగిక దాడి (17-10-2015), మరోదగ్గర కంటికి రెప్పలా కాపాడు కోవలసిన తల్లిదండ్రులే కూతురిని వ్యభిచారం రొంపిలోకి తోయడం, ప్రభుత్వ ఉద్యోగాల పేరు చెప్పి యువతులకు గాలం వేసి బ్లాక్ మెయిల్ చేయడం ఏంటి ఇవన్ని? ఏవైపుకు వెళ్లతున్నాం.

కొత్త పంచాయతీరాజ్‌చట్టం పటిష్టమేనా?



రావుల రాజేశం

గ్రామాలే ప్రగతికి పట్టుగొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. గాంధీ మహాత్ముడు కలలుగన్న గ్రామస్వరాజ్యం ఇప్పటికీ రాలేదు. రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలను బలోపేతం చేసి ప్రజలకు మేలు చేసే నూతన పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయవలసి ఉంది. ఇంతకాలంగా నిధులు లేక అస్తవ్యస్తమైన పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. కాని పంచాయతీరాజ్ వ్యవస్థను సమూలంగా మార్చుతూ పరోక్షపద్ధతిలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన మీద తెలంగాణాలో పెద్దఎత్తున చర్చ సాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొని రావడం సంతోషం 1981 దాకా సర్పంచ్ ఎన్నిక వార్డు మెంబర్ల ద్వారా ఉండేది. వార్డుమెంబర్ల నుండి పరోక్షంగా సర్పంచ్ ఎన్నికైనప్పటికి గ్రామాల్లో రాజకీయ గందరగోళాలు జరిగేవి. 1981 తర్వాత గ్రామసర్పంచ్‌ను ప్రజల నుండి ప్రత్యక్షంగా ఎన్నిక విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రత్యక్షవిధానం వల్ల యోగ్యులు, అర్హులైన వారు ఓటర్ల నుండి ఎన్నికకాబడి పరిపాలనను అందిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో లోపాలున్నాయి. సర్పంచ్‌లు తమవిధులను సక్రమంగా నిర్వహించడం లేదు. గ్రామాలకు మంజూరైన నిధులు సక్రమంగా వాడటం లేదు. గ్రామపంచాయతీ నిర్వహణ సిబ్బందికి జవాబుదారీతనం లేదు. విద్యఅర్హత లేనివారు వార్డుమెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడ్‌పిసిగా ఎన్నికై ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారు. చదువురాని వారిని సర్పంచ్‌లుగా గెలిపిస్తే వారు పంచాయతీరాజ్‌చట్టం గురించి ఎలా అవగాహన చేసుకుంటారు? ఎలా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారు. తెలివిలేని, పరిజ్ఞానంలేని గ్రామసర్పంచ్‌లను మోసం చేసి పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సమాంతర పాలన చేస్తున్నారు. గ్రామసభలను ఆరునెలలకు ఒకసారి కాకుండా నెలకు ఒకసారి నిర్వహించడం మంచిది. గ్రామ ప్రథమ పౌరుడైన గ్రామ సర్పంచ్ ఇంటర్ లేదా డిగ్రీ పాసై ఉండాలి. ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఎన్నిక జరపాలి. పరోక్షంగా అంటే వార్డుమెంబర్ల నుండి సర్పంచ్‌ను ఎంపిక చేస్తే ధనవంతులు, ఫ్యూడలిస్టులు లిక్కర్ మాఫియా, రియల్‌ఎస్టేట్ మాఫియా గ్రామసర్పంచ్ సీట్లో కూర్చుంటున్నారు. భారత రాజ్యాంగం 73,74 అధికరణ ప్రకారం పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాలి. బల్వంతరాయ్ మెహతా, జీవికే సింగ్ వంటి నివేదికలను ప్రభుత్వం అధ్యయనం చేయాలి. గ్రామ సర్పంచ్‌లను చెప్పుచేతుల్లో ఉంచుకోడానికి ప్రతిపక్షాలను గ్రామసర్పంచి ఎన్నికల్లో అడ్రస్సు లేకుండా చేయడానికి గ్రామసర్పంచి పదవికి పరోక్ష ఎన్నికల విధానం తెరమీదకు తెచ్చారని విపక్షపార్టీలు దుమ్మెత్తిపోస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిధులు ఇచ్చినా, ఏ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయాలని తలపెట్టినా గ్రామస్థాయిలో గ్రామప్రథమపౌరుడు సర్పంచ్ ఆధ్వర్యంలోనే సాగుతోంది. కాని పరోక్ష సర్పంచి ఎన్నికల వల్ల పెట్టుబడిదారులు సర్పంచి పోస్టులను వేలంవేసి దక్కించుకునే అవకాశాలుఎక్కువ.

ఇంతకాలం ఉత్సవ విగ్రహం వలె నామమాత్రంగా ఉన్న వార్డు మెంబర్ పదవి పవర్‌ఫుల్ కానుంది. నెలకొకసారి జరిగే గ్రామసభ, గ్రామపంచాయతీ సమావేశాలకు హాజరయ్యే గౌరవ సభ్యులకు సిట్టింగ్ ఫీజు ఇవ్వాలన్నది టిఆర్‌ఎస్ ఎన్నికల తాయిలమే. గ్రామ పంచాయితీ పాలక వర్గాల పదవీకాలం ఐదేళ్లు. వచ్చే జూలై 31 నాటికి ప్రస్తుత గ్రామపంచాయితీపాలక వర్గాలకు పాలించే హక్కు ఉంది. ఎన్నికలు జూలై కన్న మూడు నెలల ముందు నిర్వహించుకోవచ్చు. కాని గ్రామసర్పంచి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? ఎలా నిర్వహిస్తారు? ప్రత్యక్షంగా? పరోక్ష పద్ధతా? కొత్తపంచాయతీల సంగతి ఏమిటి? 200ఓటర్లు ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుతున్నారు. దాని సంగతి ఏమిటో తెలియడం లేదు. ప్రభుత్వం ప్రతి గ్రామసర్పంచ్‌కు నెలకు ఐదువేల గౌరవ వేతనం ఇవ్వడంతో గ్రామసర్పంచి పోస్టుకి ఎక్కడ లేని డిమాండ్ ఏర్పడింది. క్రేజీ వచ్చింది. గతంలో సర్పంచ్ జీతం నెలకు రూ. 750 ఇచ్చేది. అది కూడా గ్రామపంచాయతీ ఇంటి పన్ను వసూలు చేసి తీసుకోవల్సి వచ్చేది. ప్రస్తుత ప్రభుత్వం నెలకు ఐదువేల చొప్పున ఐదుఏళ్లలో మూడు లక్షల రూపాయలు బంగారు పళ్లెంలో పెట్టి సర్పంచ్‌లకు ఇస్తుంది. గల్లీస్థాయి లీడర్లను 'జోష్' పెంచడానికి సర్పంచ్ గౌరవ వేతనం నెలకు 15వేలకు పెంచుతారనే ప్రచారం ఉంది. ఒక వేళ పెంచితే ఐదుఏళ్లలో జీతం ద్వారా తొమ్మిది లక్షలు పొందే అవకాశం వస్తుంది. గ్రామపంచాయతీకి అన్నిపవర్స్ ఇచ్చి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలి. వార్డుమెంబర్ సర్పంచి పోస్టుకు విద్య అర్హతను ప్రవేశపెట్టాలి. పనిచేయని సర్పంచ్‌లను రీకాల్ చేసి గౌరవ వేతనం నిలిపివేయాలి.

ఇదిలావుండగా ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసిలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉత్సవ విగ్రహం వలె ఉన్నారు. అధికారాలు, బాధ్యతలు లేవు. కనీస ప్రోటోకాల్ వీరికి లేదు. గ్రామ పంచాయతీలో ఎమ్‌పిటిసికి కుర్చీలేదు. లేని ఎమ్‌పిటిసి పోస్టు తమకు ఎందుకని ఎమ్‌పిటిసిలు ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారు. మండల పరిషత్తు కార్యాలయాల్లో జెడ్‌పిటిసి సభ్యులకు ఛాంబర్ లేదు. కనీసం కుర్చీకూడా లేదు. జెడ్‌పిటిసి మీటింగులో మాట్లాడే అధికారం ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసిలకు ఇద్దరికి ఉంది. ఒక్క డ్యూటీకి రెండు పోస్టులు ఎందుకనే ప్రశ్న వస్తుంది. మండల పరిషత్తు సర్వసభ్యసమావేశానికి సర్పంచ్ ఎమ్‌పిటిసి, సింగిల్ విండో ఛైర్మెన్లు ముగ్గురు హాజరై అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఒక పనికి ముగ్గురు ప్రశ్నలు అడగడం అవసరమా? అనే చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఉన్న ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసి పోస్టులను రద్దు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి ఏనాడో బాంబులాంటి ప్రకటన చేశారు.

ప్రతినెల ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసిలకు ఇస్తున్న గౌరవవేతనాలు దుబారా కాకుండ చూడటానికే ముఖ్యమంత్రి ఇలా అన్నారని అనుకున్నారు. 2018 ఎన్నికల నాటికి ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసి పోస్టులు రద్దు చేయబడి నేరుగా ఎమ్‌పిపి అధ్యక్షులు, జెడ్‌పి అధ్యక్షులు ఎన్నిక అవుతారని గ్రామ, మండల, జిల్లాస్థాయి లీడర్లలో చర్చసాగింది. కాని ఇప్పటికి ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసిలు ఉంటాయా? రదు చేస్తారా? ఒకవేళ ఉంటే ఎమ్‌పిటిసిలనుండి మండల ప్రజాపరిషత్ అధ్యక్షున్ని జెడ్‌పిటిసి నుండి జెడ్పిఛైర్మన్‌ను ఎన్నుకుంటారా? అన్నదిక్లారిటి లేదు. నూతన పంచాయతీరాజ్ చట్టానికి సంబంధించి ముసాయిదా కూడా సిద్ధం అయింది. ఇందులో ఏముందో ఎవరికి తెలియదు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలసంఖ్య 10 నుండి 31కి పెరగడం వల్ల సర్పంచ్ ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసిల పోస్టుల స్థాయి ఘోరంగా మారింది. జిల్లాల పునర్విభజన వల్ల మండల పరిషత్తు అధ్యక్షులు, జెడ్పిఛైర్మన్ పదవులు రిజర్వేషన్ వారికిసులభంగా లభించవచ్చు. 56 మండలాలు ఉన్న కరీంనగర్‌జిల్లా ఐదు జిల్లాలుగా మారటంతో జెడ్‌పిటిసి స్థానాలు తగ్గిపోయాయి. కొన్ని జిల్లాల్లో ఆరు జెడ్‌పిటి సిలు ఉండగా మరికొన్ని జిల్లాల్లో 16 దాక జెడ్‌పిటిసిస్థానాలు ఉన్నాయి. 16 జెడ్‌పిటిసి స్థానాల నుండి జెడ్‌పిటిసి ఛైర్మన్‌ను ఎన్నుకోవటం చాలా ఈజీ. తెలంగాణాలో ఉన్న 463 మండలాలు, జిల్లాపరిషత్‌ల రిజర్వేషన్లు మారనున్నాయి. నూతన పంచాయ తీరాజ్‌చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు, గ్రామ, మండల, జిల్లా పరిషత్ సభల్లో డ్రాఫ్టును ప్రవేశపెట్టి సభ్యులు, వివిధపార్టీల, విషయనిపుణుల సలహాలు తీసుకోవాలి. హడావిడిగా చట్టం చేస్తే అనర్థమే.

బాబుపై మరోమారు గళంవిప్పిన బిజెపి నేతలు

- నన్ను కట్‌చేస్తే టిడిపిని కట్‌చేస్తా: మంత్రి మాణిక్యాల
- కేంద్రం కావాల్సిన నిధులను ఇస్తోంది: పురందేశ్వరి
- బాబుపై కోర్టు కెళతా: వీర్రాజు
- బిజెపిపై నిందలు వేయడం మానాలి: విష్ణు

అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: మిత్రపక్షమైన టిడిపిపై రాష్ట్ర బిజెపినేతలు మరోమారు గళం విప్పి బాబుపై తలకోమాట మాట్లాడుతుండడంతో రెండు పార్టీలు బంధాలు తెంచుకొనేవిధంగా సంకేతాలు వస్తున్నాయి. తొలినుంచి బాబుతో విభేదించే రాష్ట్ర బిజెపి సీనియర్ నేతలే గత మూడురోజులుగా బాబు పాలనను తప్పుపడుతూ తెదేపాపై ప్రతిపక్షాల విమర్శలకు ఊతమిస్తున్నట్లు తేటతెల్లమవుతోంది. ప్రతిపక్షాలు ఏవైతే బాబుపై ఆరోపణలు చేస్తున్నారో బిజెపి నేతలు కూడా బాబుపై అదే ఆరోపణలను చేస్తున్నారు. కేంద్రంలో బిజెపికి బద్ధశత్రువైన కాంగ్రెస్ పార్టీతో ఢీఅంటే ఢీగా పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో అందుకు భిన్నంగా రాష్ట్రవిభజనకు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలకు కారణమైన కాంగ్రెస్‌పార్టీ నేతలను వదిలి రాష్ట్ర బిజెపి నేతలు తెదేపానే టార్గెట్ చేసుకొన్నారు. ఇటీవల జన్మభూమి-మావూరు కార్యక్రమంలో బిజెపికి చెందిన రాష్ట్రమంత్రి పి.మాణిక్యాలరావు స్థానికంగా తెదేపా నేతలతో ఉన్న స్పర్థలతో మంత్రి ఏకంగా తనను రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాల విస్మరిస్తోందని తనను కట్ చేయాలని ప్రయత్నిస్తే తాను ప్రభుత్వాన్నే కట్‌చేస్తానని హెచ్చరించారు. తొలినుంచి మంత్రి ప్రభుత్వ కార్యక్రమాల పట్ల అంటీఅంటనట్లుగా వ్యవహరిస్తూ తెదేపా నేతల పట్ల చీటికి, మాటికి అసంతృప్తి వ్యక్తంచేస్తుండడం పాఠకులకు విధితమే. మంత్రి తరచూ ఇచ్చే ప్రకటనలతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ వస్తున్నారు. ఆయన తెలిసి ప్రకటనలు ఇస్తున్నారో, తెలియనితనంతో ప్రకటనలు ఇస్తున్నారో అర్థంకావడం లేదని తెదేపా అధిష్టానమే తలపట్టుకొంటుంది. జనవరి 1న నూతన సంవత్సరం తెలుగు వారికి కాదని ఉగాది పండుగ తెలుగువారిదని దేవాలయాలను జనవరి 1న అలంకరించడం నూతన సంవత్సరం శోభ తీసుకొని రావద్దని మంత్రి ఇచ్చిన ఆదేశాలతో ప్రభుత్వంపై చాలామంది అసంతృప్తిని వ్యక్తంచేశారు. అయితే మంత్రి ప్రభుత్వాన్ని టార్గెట్‌గా చేసుకొని ఆరోపణలను కొనసాగిస్తూ వస్తున్నారు. ఇక కేంద్ర మాజీమంత్రి, బిజెపి నాయకురాలు దగ్గుపాటి పురందేశ్వరీ బాబుకు వదిన అయినా మరి ఇరువురి కుటుంబాలమధ్యస్పర్థలు రాష్ట్రరాజకీయాలపై ముఖ్యంగా బాబుపై బాగా పనిచేస్తున్నాయి. పురంధేశ్వరీ కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో కొనసాగుతూ తెదేపా మిత్రపక్షమైన పురంధేశ్వరీ బాబునే టార్గెట్‌గా చేసుకొని తరచూ బాబు పాలనపై విమర్శలు చేస్తూ కేంద్ర పెద్దలకు ప్రతినిత్యం బాబుపై ఫిర్యాదులు చేస్తూ ఆమె ఫిర్యాదులే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్రంతో బాబుకు తలెత్తిన వివాదానికి కారణమని ప్రచారం కొనసాగుతుంది. తొలినుంచి బిజెపి, తెదేపాతో అంతంతమాత్రంగానే మైత్రి కొనసాగుతున్న పురంధేశ్వరీ బిజెపిలో ప్రవేశంతోపాటు ఆమె తెదేపాకి వివాదాలకు కేంద్రబిందువుగా మారిందనే ఆరోపణలున్నాయి. రెండురోజుల క్రితమే ఆమె తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రం ఇస్తున్న నిధులను దుర్వినియోగం చేస్తోందని, కేంద్రం ఇచ్చే నిదులపై రాష్ట్రం లెక్కచెప్పడంలేదని ఆమె ఘాటుగా విమర్శించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కేంద్రానికి అప్పగిస్తే గడువులోపే పూర్తిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపి పుంజుకొందని ప్రధాని మోదీ పాలనపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందని అంటూ తెదేపా వలన బిజెపికి ఒరిగిందేమి లేదని పరోక్షంగా ఆరోపణ చేశారు. అయితే ఆమె భర్త మాజీమంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై సమగ్ర నివేదికను కేంద్రంకు పంపడం వలనే నిధులు విడుదల కాలేదని ఆరోపణలున్నాయి. ఇక ఎమ్మెల్సీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షపదవి ఆశిస్తున్న సోమువీర్రాజు తెదేపాపై తొలినుంచి కస్సుబుస్సులంటూ తెదేపాపొత్తుతోనే రాష్ట్రంలో బిజెపి క్యాడర్‌కు అన్యాయం జరుగుతోందని, 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అభ్యర్థుల ఓటమికి ఆపార్టీ నేతలు పనిచేశారని ధ్వజమెత్తుతున్నారు. పొత్తులేకుండా పోటీచేసి ఉంటే తెదేపా అధికారంలోనికి వచ్చేదికాదని పదేపదే చెబుతున్నారు. తాజాగా మంగళవారం సీఎం బాబుపై కోర్టుకు వెళతామని సంచలన ప్రకటన చేశారు. కేంద్రం విభజన చట్టం అమలుచేయడం లేదని బాబు కోర్టుకు వెళ్ళతామని ప్రకటించడం వీర్రాజు వ్యాఖ్యలు చేశారు. అయితే బాబు తాను కేంద్రంపై కోర్టుకు కాదని విభజన చట్టాలు, హామీలపైనేనని నాలుగురోజుల క్రితమే వివరణ ఇచ్చినా వీర్రాజు బాబుపై కోర్టుకు వెళతానని ప్రకటన చేశారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణమాఫీ హామీలను నిలుపుకోలేకపోయారని వాటిపై కోర్టుకు వెళతానని ఆయన స్పష్టంచేశారు. తెదేపాతో 2014లో మిత్రపక్షంగా ఉండి నష్టపోయామని 2019కి పొత్తు ఉంటే తమ పార్టీ అభ్యర్థులను అణగదొక్కుతారని ఆరోపించారు. వీర్రాజు ఆరోపణలతో తెదేపా వర్గాల్లో భగ్గుమంటున్న బాబు ఆదేశాలతో ఎవరూ ప్రతివిమర్శలకు దిగలేదు. వీర్రాజు మాటలను బట్టి చూస్తుంటే వచ్చే ఎన్నికలకు తెదేపాతో బిజెపి తెగతెంపులు చేసుకునే పరిస్థితులు స్పష్టమవుతున్నాయి. ఇక బిజెపి శాసనపక్షనేత విష్ణుకుమార్‌రాజు కూడా వారంరోజుల ముందు కేంద్రం ఇచ్చిన ఏపి హామీలను అమలు చేయలేదో బాబు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్‌చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులకు గణాంకాలు ఎందుకు చెప్పడం లేదని శ్వేతపత్రంపై ప్రతిపక్షాలు డిమాండ్‌కు బాబు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. విష్ణుకుమార్‌రాజు మిత్రపక్షం అనుకోకుండా తెదేపానేతలపై ప్రత్యక్షంగా ఆరోపణలు చేయడం ప్రభుత్వాన్ని తరచూ ఇరుకున పెడుతూవస్తున్నారు. రాష్ట్రంలో బిజెపికి అనుకూల పవనాలున్నాయని ఆయన పరోక్షంగా తెదేపాపై విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా తరచూ ఆయన ప్రశ్నలకు సరైన సమాధానం లభించడంలేదు. గత రెండురోజులుగా రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలతో తెదేపా, బిజెపిల పొత్తును తెగతెంపులు చేసుకునే విధంగా స్పష్టమవుతోంది. వైసీపీతో బిజెపి చేతులు కలిపే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యమంత్రిపై రాష్ట్ర బిజెపి నేతలు విమర్శలు చేస్తున్నా కేంద్రం వాటిని ఖండిండంకాని, వారిని విమర్శించకుండా నివారించడం కానిలేదు. దీంతో వైసీపీతో బిజెపి మైత్రి కొనసాగించే అవకాశాలు కన్పిస్తోన్నాయి. మొత్తంమీద రాష్ట్రంలో తెదేపా, బిజెపిల మధ్య అఘాదం రోజు రోజుకు పెరుగుతోంది.

2019 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి

ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతను ప్రధాని మోడీ తీసుకున్నారు: పురందేశ్వరి



మంగళవారం నందిగామలో మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి

నందిగామ, జనవరి 23, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్నారని మాజీ కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్ట్ నిర్మాణం 2019 నాటికి పూర్తిచేసి తీరుతామని దీమాను వ్యక్తం చేశారు. నందిగామ గాంధీ సెంటర్లో మంగళవారం జరిగిన బందరు కేదారినాథ్ శర్మ అధ్యక్షతన జరిగిన బిజెపి భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్రం జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి తదనుగుణంగా నిధులు కేటాయిస్తుందన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ చాలా స్పష్టమయిన వైఖరితో వ్యవహరిస్తున్నారన్నారు. కేంద్రం సహకరించలేదని, ఈ విషయంలో కేంద్రాన్ని రాష్ట్రంలో ఓ రాజకీయ పార్టీ వ్యాఖ్యానించటం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, భారత రత్నం వాజ్‌పాయ్ సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయిలో నిలిచారన్నారు. వారి కృషికి బిజెపి అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. పురందేశ్వరి సమక్షంలో నందిగామ ప్రాంతానికి చెందిన ప్రత్యేకాంధ్ర ఉద్యమనేత మండవ భవానీశంకర్(నాని) భారతీయ జనతాపార్టీలో వందలమంది అనుచరులతో కలిసి చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పిన పురంధేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న కార్యక్రమాల ద్వారా బాగా బలపడిందన్నారు. పార్టీ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను గమనించి నాని లాంటి యువకులు బిజెపిలో చేరుతున్నారన్నారు. పట్టణంలో నాని బిజెపిలో చేరుతున్న సందర్భంగా గతంలో ఎన్నడులేని రీతిలో భారీ కార్యకర్తలు సందడి వాతావరణం సృష్టించారు. పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అగ్రహారం నిలిచిన పురంద్రేశ్వరి బహిరంగ సభలో ప్రసంగించడానికి ముందు సభా స్థలికి పక్కగా వున్న దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మాధవ్, పార్టీ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌నాయుడు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు బాజీ, కోశాధికారి షేక్ సైదా, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి నరసింహారావు, మాజీ ఇన్‌చార్జి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకుడు ముక్కపాటి నరసింహారావు, ఆర్ఎస్ఎస్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి: డాక్టర్ మూర్తి



ఎంవివిఎస్ మూర్తి

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త: రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశించి తాత ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తండ్రి చంద్రబాబు నాయుడు ద్వారా పేద ప్రజలకు అందేవిధంగా మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారని ఎంఎల్‌సి డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి అన్నారు. మంగళవారం ఎంఎల్‌సి డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి బంగ్లా వద్ద సిఎం చంద్రబాబు నాయుడు తనయుడు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ పసుపురంగు లోకేష్ చిత్రపటం, పార్టీలోగో కలిగియున్న కేకును డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ మూర్తి మాట్లాడుతూ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అనేక దేశాల్లో పారిశ్రామికవేత్తలతో చర్చించి కంపెనీలు మన రాష్ట్రంలో ఏర్పాటు చేయ్యడానికి కృషి చేస్తున్న యువతనేత లోకేష్ జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు, త్రిమూర్తులు, పేడాడ సత్యనారాయణ, గొర్లె అప్పారావు, మాజీ మేయరు కె.దొరబాబు, మాజీ కార్పొరేటర్ ఆళ్ల శ్రీనివాసరావు, ఇతరనాయకులు కీర్తిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో నేడు సూర్య జయంతి

తిరుమల, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి: సూర్యజయంతి పురస్కరించుకుని తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామివారికి బుధవారం ఉదయం రథసప్తమివేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఒకేరోజు శ్రీవారు ఏడు వాహనాలను అధిరోహించి భక్తులకు కటాక్షిస్తారు. రథసప్తమి సందర్భంగా తిరుమలకు విచ్చేసే భక్తులసంఖ్యను దృష్టిలో వుంచుకుని, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, తిరుమల సుందరీకరణ అంశాలపై మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు వివిధ విభాగాధిపతులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. టిటిడి సివిఎస్‌వో ఆకేరవికృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సమావేశంలో తిరుమలలో వాహనసేవలను వీక్షించే భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలపై సమీక్షించారు. సూర్యజయంతిన శ్రీనివాసుడు సూర్యప్రభవాహనంతో మొదలయ్యే వాహనసేవల్లో రాత్రి చంద్రప్రభవాహనంతో వాహనసేవలు ముగుస్తాయన్నారు. ఈ వాహనాలను వీక్షించడానికి పెద్దసంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకుంటారని, ప్రతి భక్తునికి సంతృప్తికరంగా స్వామివారి వాహనసేవలను వీక్షించేలా ఏర్పాట్లుచేయడం జరిగిందన్నారు. ఉదయం నుంచి రాత్రివరకు వాహనాలను వీక్షించే భక్తులకు నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు, టీ, కాఫీ, మజ్జిగ, తాగునీరు ప్యాకెట్లు సరఫరాచేస్తామన్నారు. రథసప్తమి దృష్ట్యా తిరుమలలో శ్రీవారికి అన్ని ఆర్జిత సేవలను రద్దుచేశామన్నారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనం, 9గంటలకు చిన్న శేష వాహనం, 11గంటలకు గరుడవాహనం, మద్యాహ్నం 1గంటకు హనుమంతవాహనం, 2గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4గంటలకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటలకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహనాలపై శ్రీవారు ఊరేగుతారన్నారు. ఈ సమావేశంలో టిటిడి సివిఎస్‌వో ఆకేరవికృష్ణ, ఎస్ఇ2 రామచంద్రారెడ్డి, ఆలయడిప్యూటీ ఇవో కోదండరామారావు, రిసెప్షన్ డిప్యూటీ ఇవో పి.హరీంధ్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ పక్కన జగన్‌ను చూడటం మనస్కరించదు

మోడీ, జగన్‌ను ఒకేచోట ఊహించలేం: మంత్రి కామినేని



మంగళవారం ఏలూరులో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

ఏలూరు, జనవరి 23, ప్రభాతవార్త: ప్రధాన మంత్రి మోడీ ప్రక్కన వైఎస్సార్సీ అధినేత జగన్‌ని ఒకే వేదికపై చూడటానికి మనస్కరించడం లేదని మంత్రి కామినేని శ్రీనివాస్ విమర్శించారు. మంచికి, నిజాయితీకి మారుపేరైన మోదీ ప్రక్కన అవినీతికి, అరాచకానికి, అహంకారానికి మారుపేరైన జగన్‌లు ఒకచోట కలిస్తే ఊహించలేమని ఎద్దేవా చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు నగరంలోని తంగెళ్ళమూడి అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. ప్రతీ దానిపై స్పందించాల్సిన అవసరం తమకు లేదన్నారు. వైద్యం, ఆరోగ్యం గురించి అయితే తప్పకుండా స్పందిస్తామన్నారు. పొత్తు అనేది తమ స్థాయిలో తాము చేసేది కాదన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ, బిజెపి అధ్యక్షులు అమిత్‌షా స్థాయిలో తీసుకునే నిర్ణయంపై పొత్తులు ఆధారపడి వుంటాయన్నారు. బిజెపి, టిడిపికి ఐదేళ్ళ వరకు మ్యాండెంట్ ఇచ్చారని, ఇంకా ఏడాదిన్నర సమయం వుందన్నారు. వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి అనుకున్నంత మాత్రాన తామేమి పొత్తులకు సిద్దంగా లేమని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రీ మోదీ నీతి, నిజాయితీతో ప్రజలకు సేవ చేస్తారనే పేరుందన్నారు. జగన్మోహనరెడ్డికి అవినీతికి మారుపేరుగా ప్రజలకు దక్కాల్సింది ఆయన స్వలాభానికి చూసుకుంటారనే పేరుందన్నారు. అందువల్ల మోదీ ప్రక్కన జగన్‌ను ఒకే వేదికపై చూడటానికి కూడా మనస్కరించడం లేదని తెగేసి చెప్పారు. అంతేకాకుండా మంచికి, నిజాయితీకి మారుపేరును అవినీతికి, అరాచకానికి, అహంకారానికి మారుపేరును ఒకే చోట కలవడం ఊహించలేమన్నారు. ఇది జగన్మోహనరెడ్డి ఉద్దేశ్యమని, అందుకు సమాధానం ఆయనే చెప్పాలన్నారు. బిజెపి తరుపున అటువంటి ఆలోచన వున్నట్లు తనకు తెలియదని, పొత్తులు నిర్ణయించేది తాను కాదని, కేంద్రమని చెప్పుకొచ్చారు. కొల్లేరు ప్రాంత సమస్యలపై మంత్రి స్పందిస్తూ కొల్లేరు ప్రజలకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని ఫిబ్రవరి 6,7 తేదీల్లో కొంత మేలు జరిగే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. మంత్రి వెంట ఎమ్మెల్యే బడేటి బుజ్జి, నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.మోహనరావు, ఏఎంసి ఛైర్మన్ పూజారి నిరంజన్, కార్పొరేటర్లు దాకారపు రాజేశ్వరరావు, టిడిపి నాయకులు ఆర్ఎన్ఆర్.నాగేశ్వరరావు, దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపోలమాంబ అమ్మవారి సిరిమానోత్సవం

బొబ్బిలి/మక్కువ జనవరి 23, ప్రభాతవార్త: విజయనగరం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో మంగళవారం శ్రీపోలమాంబ అమ్మవారి సిరిమానోత్సవం చాలా వైభవోపేతంగా జరిగింది. ప్రతీ ఏటా సంక్రాంతి పండుగ తరువాత వారం నిర్వహించే ఈ గిరి జన దేవత జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు విచ్చేసి తమ మొక్కులను సమర్పించుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రి ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అధికారులు, వేదపండితులు స్వాగతం పలికారు. ఆయన వెంట పార్వతీపురం ఎమ్మెల్యే చిరంజీవులు, సాలూరు ఆర్‌పి భంజ్‌దేవ్, స్థానిక నాయకులు ఉన్నారు. ప్రభుత్వ మాజీ విప్ వెంకట చిన అప్పలనాయుడు, బొబ్బిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ అచ్యుతవల్లి, భాస్కరరావు దంపతులు, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

35 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంద్వారా పౌష్టికాహారం: పుష్పరాజ్



మంగళవారం విశాఖలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ పుష్పరాజ్

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ ప్రోజెక్టుల ద్వారా 35 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని, ఒక కోటి 42వేల రేషన్‌కార్డుల ద్వారా 29వేల రేషన్‌షాపుల ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ జె.ఆర్.పుష్పరాజ్ తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన ఐటిడిఎ పిఒలు, జాయింట్ కలెక్టర్-2లు డిఎస్ఒలు, డిఎంలు, ఐసిడిఎస్, విద్య, వైద్య, ఆరోగ్య, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, శాఖల అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌తో పాటు మెంబరు సెక్రటరీ, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జి.రవిబాబు, సభ్యులు ఎస్.విజయకుమార్, ఎన్.శ్రీనివాసరావు, ఎల్.బి.వెంకటరావు, జి.కృష్ణమ్మ, డాక్టర్ స్వర్ణగీత తదితరులు సమీక్షించారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ రేషన్‌షాపులు ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15 వరకు తెరిచి వుంచి నిత్యావసర సరకులను పంపిణీ చేయాలన్నారు. డిఆర్ డిపోలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. విజిలెన్సు, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు చేసి అవకతవకలు జరిగితే కేసులు బుక్ చేయాలన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు మాల్స్, థియేటర్లలో తనిఖీలు చేపట్టి అక్కడ వస్తువుల విక్రయాలు ఖరీదులను పరిశీలించి అన్నిచోట్ల ఒకే రేటు వుండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోటల్స్‌లో ఆహార ప్రదార్థాలను తనిఖీ చేయడం, కల్తీ ఆహారాలను గుర్తించి సంబంధితులపై కేసులు నమోదు చేయాల్సిందిగా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సివిల్ కోర్టులా పనిచేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా 5 కోట్ల మంది ప్రజలకు పౌష్టికాహారం శత శాతం అందించడమే కమిషన్ లక్ష్యామన్నారు. పిడిఎస్ రైస్ అక్రమంగా ఎగుమతి చేస్తున్న మూడు కేసులను సుమోటోగా తీసుకోవడం జరిగిందన్నారు. అయిదు సంవత్సరాల లోపు చిన్నారులకు పౌష్టికాహారం లోపం లేకుండా బలవర్ధకమైన ఆహారాన్ని అందించడానికి పలు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 255 ఐసిడిఎస్‌ల ప్రోజెక్టులు, 55 వేల అంగన్ వాణి కేంద్రాలు పని చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి పౌష్టికాహారాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే కమిషన్ లక్ష్యామని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డాక్టర్ సిరి, పీతంపేట ఐటిడిఎ పిఒ లోతేటి శివశంకర్, పలు జిల్లాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

విదేశ పర్యటనలవల్ల ఎపికి ఎలాంటి ప్రయోజనం లేదు: బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలతో ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి ప్రయోజనం లేదని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి బత్తుల బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏపి ముఖ్యమంత్రినని చెప్పుకోవడానికే చాంద్రబాబు నాయుడు సంవత్సరానికి యేడాదికి నాలుగైదుసార్లు విదేశీ యాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు వెంట సిఎం రమేష్, మంత్రి నారా లోకేష్ వెళుతున్నారన్నారు. వారికి ఏమాత్రం పరిజ్ఞానం లేదన్నారు. మనీ ల్యాండరింగ్‌కోసమే విదేశీ పర్యటనలు చేస్తున్నారన్నారు. ఢిల్లీ పర్యటనలతో ఒక్క రూపాయి అయినా తెచ్చారా? అంటూ ప్రశ్నించారు. రావాల్సిన నిధులు కూడా రాబట్టలేకపోయారన్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్క శాతం కూడా అమలు చేయలేకపోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని ఊదరగొడుతున్నారని, వాస్తవ పరిస్థితి దీనికి భిన్నంగా ఉందన్నారు. నాలుగు సంవత్సరాల పాలనలతో యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఏంచూసి రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని ఆయన నిలదీశారు.

జోరుగా సాగుతున్న బాల్యవివాహాలు

(గట్టుపల్లి శ్రీనివాసరావు, గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధి)

- పలుపుతాడుగా పసుపుతాడు
- దెబ్బతింటున్న మానవ సంబంధాలు

కష్టం నుంచి గట్టెక్కామని, కట్నం తక్కువ ఇచ్చామని, కుంపటి దిగిపోయిందని కూరుతు వెళ్లి అయిపోయిందని అనుకుంటున్నారు కొందరు తల్లి దండ్రులు. తెలిసీ తెలియని బాల్యం అత్తమామలతో ఏగలేక, భర్తతో ఉండలేక. బాల్యాన్ని బంధించలేక, ఊడిగం చేయలేక, బతుకే భారంగా బలవన్మరణం చెందుతున్నారు మరి కొందరు. పుట్టింటికి బాట పడుతున్నారు ఇలా ఎందరో. ఇది నేడు గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బాల్యవివాహాలు కనిపిస్తునే ఉన్నాయి. అయితే వివాహంలో బంధం, బాధ్యత భరోసా ఉంటాయి. బాల్య వివాహంలో నష్టాలు, కష్టాలు, కన్నీళ్లు ఉంటాయి. చావలేని బతుకుంటుంది. చేవలేని జీవితం ఉంటుంది. ఆలోచించండి.. అమ్మలూ... నాన్నలూ.. "ఆడ"బిడ్డగా చూడకండి.. ఈడ బిడ్డగా ఆదరించండి.. శివుడు కూడా బాలిక పెళ్లి చేయమని చెప్పలేదు... శివపార్వతుల కల్యాణం బాలికల పాలిట శాపం కాకూడదు. "నేడు ఎటు చూసినా సాంకేతిక రంగం అభివృద్ధి చెందింది. కంప్యూటర్ యుగంలో ముందుకు దూసుకుపోతున్నాం.. కాని కొన్ని పల్లెటూళ్లలో నాగరికత మాత్రం మారటం లేదు. తరతరాలు మారినా, కొత్త చట్టాలు వస్తున్నా.. వాటిని పక్కనబెట్టి పాతబడిన తరాలలోని ఆచారాలనే ఇంకా కొనసాగిస్తున్నారు. అందులో బాల్య వివాహాలు మన నాగరికత అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయి. బాల్య వివాహ నిషేద చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసిన తల్లి దండ్రులతో పాటు పురోహితుడు తెలిసి ఆ వివాహానికి హాజరైన వారు, మేజర్ అయితే పెళ్లికొడుకు, తెలిసి సమాచారం ఇవ్వని చుట్టుపక్కల వాళ్లు అందరూ శిక్షార్హులే. బెయిల్ పొందడం కూడా కష్టమే"పుస్తకాల బరువుతో... ఆడుతూ పాడుతూ ఆనందంతో జీవితం గడపాల్సిన బాలికలు పుస్తెల భారంతో జీవితాంతం విషాదాన్ని భరించాల్సి వస్తోంది. కుమార్తె బతుకు బుగ్గిపాలవుతుందని తెలిసినా అవగాహనా రాహిత్యంతో తలిదండ్రులు చేసిన తప్పిదాలతో వారి జీవితం నరకప్రాయంగా మారుతోంది. ఇలా తెలిసి చేసే తప్పుతో ఇప్పటికే ఎందరో పుత్తడి బొమ్మల జీవితం విషాదాంతంగా మారుతోంది. నేడు బాల్య వివాహం ఒక సాంఘిక దురాచారం. చిన్న వయస్సులో వివాహాలు చేసి ఎంతో మంది జీవితాలతో



ఆడుకుంటున్నారు. చట్టం ఉందని తెలిసినా గుట్టచప్పుడు కాకుండా జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇలాంటి వివాహాలు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఐసిడిఎస్ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసినా వారు పట్టించుకోవటం లేదు. బాల్య వివాహాలు జరిపించిన అమ్మాయి, అబ్బాయి తల్లి దండ్రులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా ఈ దిశలో అధికార యంత్రాంగం పని చేయటం లేదు. దీంతో గతం కన్నా ఇప్పుడు ఈ వివాహాలు బాగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఇలా పెళ్లి చేయిటంతో పాటు సంసార జీవితాన్ని చేపట్టటం కూడా క్షమించరాని నేరమని, నిర్భయచట్టం కంటే దీనికి శిక్ష కఠినమనే విషయాన్ని ప్రజల్లో అధికారులు విస్తృతంగా ప్రచారం చేయక పోవటంతో ఇలాంటి తప్పులు జరిగిపోతున్నాయి. ఇలాంటి వారికి అండగా ఉండి చేయూతనిచ్చి చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులు చూసి చూడకుండా మిన్నకుండి పోతున్నారు. బాల్య వివాహాలను నియంత్రించటం అంటే వివాహాలకు సిద్దమైన బాలికలను తీసుకురావటం, కౌన్సిలింగ్ ఇవ్వటం, వాళ్ల తల్లిదండ్రులకు హెచ్చరికలు చేయటం కాదు.. వీటితో పాటు ఎవరైనా బాలికలను వివాహం చేసుకునేందుకు ముందుకు వచ్చారో వారిపై కేసులు నమోదు చేయాలి. అలా చేస్తే అతను మరో బాలికను వివాహం చేసుకునే అవకాశం ఉండదు. దీని నివారణకు ఉన్న చట్టాలపై కూడా అధికారులు అవగాహన కల్పించటం లేదు. నేడు జిల్లాలో ఎటు చూసినా అంగన్ వాడీలు, ఐకెపి మహిళా సంఘాలు ఉన్నాయి. కాని వీరు వీటిగురించి పట్టించుకున్న దాఖలాలు మాత్రం లేవు. కొన్ని ప్రాంతాల్లో వీరుంటున్న సమీపాల్లో బాల్య వివాహాలు జరిగినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇలా వివాహాలు చేసుకున్న వారు ఎక్కువ మంది తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నారు. అవగాహన లేక కాపురాన్ని నడపలేక కుటుంబాన్ని పోషించుకునేందుకు అప్పులు చేసి ఊబిలో కూరుకుపోతున్నారు. బయటపడలేక ఆత్మహత్యలతో బతుకుచాలిస్తున్న వారు కూడా అనేక మంది ఉన్నారు. వివాహ వయసు అబ్బాయికి 21, అమ్మాయికి 18 సంవత్సరాలు తప్పని సరిగా ఉండాలి. ఎందుకుంటే అవస్సు వచ్చే నాటికి ఇద్దరిలోనూ మానసిక పరిపక్వత పెరుగుతుంది. అందుకే ఆ వయసులోనే వివాహాలు జరిపించాలని చట్టాలు చెబుతున్నాయి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో ఇలాంటివి అధికంగా జరుగుతున్నాయి. ప్రధానంగా పూట గడవటం కష్టంగా ఉన్న కుటుంబాల్లో ఈ తరహా పెళ్లిళ్ల ఎక్కువగా జరుగుతున్నాయని ఇటీవల ఒక సర్వేద్వారా తెలుసుకున్నారు. ఈ పెళ్లిళ్లతో ఎంతో మంది ఆడపిల్లలు చిన్న వయస్సులోనే వితంతువులుగా మారుతున్నారు. ఈ పరిస్థితుల్లో పుట్టింట్లో ఉండలేక, అత్తింటి ఆరళ్ల భరించలేక పసిహృదయాలు పండంటి జీవితాన్ని కడతేర్చుకుంటున్నారు

మూడు 'ముళ్ల'బంధం

పేదరికం, అవిద్య, వెనుకబాటుతనం, ఆర్థిక అసమానతలు, ఆచార, అవగాహన లేమి, అమ్మాయిల భారాన్ని దించుకోవాలనే ఆరాటంతో అభం, శుభం తెలియని బాల్యానికి మూడు ముళ్ల బంధంతో ముడివేస్తున్నారు. మహిళా సంక్షేమం, రాబడి, పోలీస్, పంచాయతీ, పురపాలక, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య సమన్వయం లేదు. క్షేత్రస్థాయిలో చైతన్యం బాగా తగ్గిపోయింది. అధికారుల పర్యవేక్షణ కూడా లేదు. పలితంగా ఆడుకునే వయస్సులో పసుసపుతాడు బంధీలో చిక్కుకుని కౌమారం కంట కన్నీటి ధార వుబికి వస్తోంది. అమ్మ కొంగు వదలక మునుపే, చుట్టూ ఉన్న సమాజాన్ని అర్థం చేసుకోలేని చిన్నారులు నవ వధువుగా మారి తల్లులుగా మారుతున్నారు. మూఢ నమ్మకాలు, దురాచారాలు బాల్య వివాహాలతో బతుకు ఛిద్రం అవుతోంది. బాల్య వివాహాల నిషేధానికి బ్రిటీష్ పాలకులు 1929లో చట్టాని రూపొందించారు. ఆ తరువాత 1979లో భారత ప్రభుత్వం మరో చట్టాన్ని తెర పైకి తెచ్చింది. 2006లో బాల్య వివాహాలను నిషేధిస్తు కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ రక్షణ చట్టం కూడా చట్టుబండలైంది. దీంతో తాళి ఎగ తాళీగా మారింది. చట్టానికి విరుద్ధంగా పెళ్లి చేస్తున్న ఉదంతాలు ఎన్నో మనం చూస్తున్నాం. అందమైన బా భారతానికి సంకెళ్లు వేస్తున్నారు. తల్లి దండ్రులు తప్పిదం ఎంతో ఉంది. సమాజంలో జరుగుతున్న అనాగరిక దురాచారాలను సంపూర్ణంగా అడ్డకోలేని అచేతనావస్థలో మనం ఉన్నామంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

ఇలా ఫిర్యాదు చేయవచ్చు

19 ఏళ్లలోపు అమ్మాయిలకు వివాహం జరుగుతుంటే సంబందిత అధికారులకు రాతపూర్వకంగా లేదా ఫోన్, ఫాక్సు, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. బాల్య వివాహ చట్టం 2006ని ఉల్లంఘిస్తే నేరంగా పరిగణించి రెండేళ్ల పాటు కఠిన కారాగార శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. ఇందుకు బాధ్యులైన వారి పై కేసు నమోదు చేసే అవకాశం ఉంది. విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో స్థిరపడాల్సిన బాలికలను పెళ్లిపేరుతో నిర్బంధించటాన్ని నేరంగా భావించిన ప్రభుత్వం వాటిని నిషేధించేందుకు ప్రత్యేక చట్టాలను తయారు చేసింది. స్త్రీశిశు సంక్షేమ అభివృద్ధి సంస్థ పరిధిలో సమగ్రబాలల పరిరక్షణ పథకం రూపొందింది. ఇది ఐసీడిఎస్‌కు అనుబంధంగా పని చేస్తుంది. దేశ వ్యాప్తంగా ప్రపంచ బ్యాంకు నిధులతో ఈ పథకం అమల్లోకి వచ్చింది. ప్రజలు, స్వచ్ఛంధ సంస్థల సహకారంతో గ్రామాల్లో, బాలికల పాఠశాల, ఉన్నతపాంశాల, ఉన్నత పాఠశాల, కళాశాలల్లో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తారు. నగరాల్లో డివిజన్ స్థాయిల్లో, పట్టణాల్లో వార్డుస్థాయిలో, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశారు. గ్రామీణ బాల్య వివాహ నిరోధక, పర్యవేక్షక మండలికి అధ్యక్షులుగా సర్పంచ్ ఉంటారు. ప్రత్యేకంగా 1098 నంబరును ఏర్పాటు చేసింది. ఇలాంటి వాటికి ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుంది.

తెలంగాణ ప్రభుత్వం

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము:: వనపర్తి

లేఖ సంఖ్య: భ/260/2016 తేది: 20.11.2017

[illegible] 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) ననుసరించి)

ఫారం.VII, రూడి ప్రకటన (డిక్లరేషన్ ఆఫ్ డిక్లరేషన్)

వనపర్తి జిల్లా - రేవల్లి మండలము కొంకలపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన 5,38,889.475 చదరపు అడుగుల విస్తీర్ణములో [illegible] 30/2013)లో [illegible]

షెడ్యూలు

గ్రామము: కొంకలపల్లి మండలము: రేవల్లి జిల్లా: వనపర్తి

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	సరిహద్దులు				[illegible]	[illegible]	[illegible]
1	1-1	1-1	376	1537	1913	[illegible]	రాతి గోడలు, ఆర్.సి.సి. పై కప్పు, సిమెంటు తో ప్లాస్టరింగ్	[illegible]	ఇంటి నెం. 1-2	[illegible]	ఇంటి నెం. 1-3	[illegible]	జామ (1) సీతా ఫలము (6) కొబ్బరి (1) వేప (1)	మిడిగె నర్సమ్మ భర్త మిడిగె నాగయ్య

2019 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి

ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యతను ప్రధాని మోడీ తీసుకున్నారు: పురందేశ్వరి



మంగళవారం నందిగామలో మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి

నందిగామ, జనవరి 23, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం బాధ్యతను ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్నారని మాజీ కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు దగ్గుపాటి పురంద్రేశ్వరి స్పష్టం చేసారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్ట్ నిర్మాణం 2019 నాటికి పూర్తిచేసి తీరుతామని దీమాను వ్యక్తం చేసారు. నందిగామ గాంధీ సెంటరుల్లో మంగళవారం జరిగిన బండారు కేథార్‌నాధ్ శర్మ అధ్యక్షతన జరిగిన బిజెపి భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్రం జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి తదనుగుణంగా నిధులు కేటాయిస్తుందన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ చాలా స్పష్టమయిన వైఖరితో వ్యవహరిస్తున్నారన్నారు. కేంద్రం సహకరించలేదని, ఈ విషయంలో కోర్టుకు వెళ్తామని రాష్ట్రంలో ఓ రాజకీయ పార్టీ వ్యాఖ్యానించటం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, భారత రత్నం వాజ్‌పాయ్ సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయిలో నిలిచారన్నారు. వారి కృషికి బిజెపి అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. పురందేశ్వరి సమక్షంలో నందిగామ ప్రాంతానికి చెందిన ప్రత్యేకాంధ్ర ఉద్యమనేత మండవ భవానీశంకర్(నాని) భారతీయ జనతాపార్టీలో వందలమంది అనుచరలుతో కలిసి చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పిన పురంద్రేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ప్రధాన నరేంద్రమోడీ చేపడుతున్న కార్యక్రమాల ద్వారా బాగా బలపడిందన్నారు. పార్టీ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను గమనించి నాని లాంటి యువకులు బిజెపిలో చేరుతున్నారన్నారు. పట్టణంలో నాని బిజెపిలో చేరుతున్న సందర్భంగా గతంలో ఎన్నడులేని రీతిలో బిజెపి కార్యకర్తలు సందడి వాతావరణం సృష్టించారు. పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అగ్రభాగన నిలిచిన పురం ద్రేశ్వరి బహిరంగ సభలో ప్రసంగించటానికి ముందు సభా స్థలికి పక్కగా వున్న దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మాధవ్, పార్టీ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారాస్వామి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌నాయుడు, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు బాజీ, కోశాధికారి షేక్‌సైదా, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి నరసింహారావు. మాజీ ఇన్‌చార్జి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకుడు ముక్కపాటి నరసింహారావు, ఆర్ఎస్ఎస్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

35 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంద్వారా పౌష్టికాహారం: పుష్పరాజ్



మంగళవారం విశాఖలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ పుష్పరాజ్

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ ప్రోజెక్టుల ద్వారా 35 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని, ఒక కోటి 42వేల రేషన్‌కార్డుల ద్వారా 29వేల రేషన్‌షాపుల ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ జె.ఆర్.పుష్పరాజ్ తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన ఐటిడిఎ పిఒలు, జాయింట్ కలెక్టర్-2లు డిఎస్ఒలు, డిఎంలు, ఐసిడిఎస్, విద్య, వైద్య, ఆరోగ్య, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, శాఖల అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌తో పాటు మెంబరు సెక్రటరీ, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జి.రవిబాబు, సభ్యులు ఎస్.విజయకుమార్, ఎన్.శ్రీనివాసరావు, ఎల్.బి.వెంకటరావు, జి.కృష్ణమ్మ, డాక్టర్ స్వర్ణగీత తదితరులు సమీక్షించారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ రేషన్‌షాపులు ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15 వరకు తెరిచి వుంచి నిత్యావసర సరకులను పంపిణీ చేయాలన్నారు. డిఆర్ డిపోలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. విజిలెన్సు, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు చేసి అవకతవకలు జరిగితే కేసులు బుక్ చేయాలన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు మాల్ ్స, థియేటర్లులో తనిఖీలు చేపట్టి అక్కడ వస్తువుల విక్రయాలు ఖరీదులను పరిశలించి అన్నిచోట్ల ఒకే రేటు వుండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోటల్స్‌లో ఆహార ప్రదార్ధాలను తనిఖీ చేయడం, కల్తీ ఆహారాలను గుర్తించి సంబంధితులపై కేసులు నమోదు చేయాల్సిందిగా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సివిల్ కోర్టులా పనిచేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా 5 కోట్ల మంది ప్రజలకు పౌష్టికాహారం శత శాతం అందించడమే కమిషన్ లక్ష్యామన్నారు. పిడిఎస్ రైస్ అక్రమంగా ఎగుమతి చేస్తున్న మూడు కేసులను సుమోటోగా తీసుకోవడం జరిగిందన్నారు. అయిదు సంవత్సరాల లోపు చిన్నారులకు పౌష్టికాహారం లోపం లేకుండా బలవర్ధకమైన ఆహారాన్ని అందించడానికి పలు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 255 ఐసిడిఎస్‌ల ప్రోజెక్టులు, 55 వేల అంగన్ వాణి కేంద్రాలు పని చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి పౌష్టికాహారాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే కమిషన్ లక్ష్యామని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డాక్టర్ సిరి, పీతంపేట ఐటిడిఎ పిఒ లోతేటి శివశంకర్, పలు జిల్లాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

విదేశ పర్యటనలవల్ల ఎపికి ఎలాంటి ప్రయోజనం లేదు: బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలతో ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి ప్రయోజనం లేదని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి బత్తుల బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏపి ముఖ్యమంత్రినని చెప్పుకోవడానికే చాంద్రబాబు నాయుడు సంవత్సరానికి యేడాదికి నాలుగైదుసార్లు విదేశీ యాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు వెంట సిఎం రమేష్, మంత్రి నారా లోకేష్ వెళుతున్నారన్నారు. వారికి ఏమాత్రం పరిజ్ఞానం లేదన్నారు. మనీ ల్యాండరింగ్‌కోసమే విదేశీ పర్యటనలు చేస్తున్నారన్నారు. ఢిల్లీ పర్యటనలతో ఒక్క రూపాయి అయినా తెచ్చారా? అంటూ ప్రశ్నించారు. రావాల్సిన నిధులు కూడా రాబట్టలేకపోయారన్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్క శాతం కూడా అమలు చేయలేకపోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని ఊదరగొడుతున్నారని, వాస్తవ పరిస్థితి దీనికి భిన్నంగా ఉందన్నారు. నాలుగు సంవత్సరాల పాలనలతో యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఏంచూసి రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని ఆయన నిలదీశారు.

రాజకీయ భవిష్యత్ లేకనే ప్రతిపక్షాల ఆరోపణలు

మూడేళ్లలో 3వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణం

రైతులకు అనుకున్న సమయానికి సాగునీరు అందిస్తాం: మంత్రులు తుమ్మల, ఈటల



మంగళవారం రామగుండంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల. చిత్రంలో మంత్రి తుమ్మల

గోదావరిఖని, జనవరి 23, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి ఇక తమకు రాజకీయ భవిష్యత్ లేదని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నాయని రాష్ట్ర రోడ్లు రవాణ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలోని నూతనంగా నిర్మించిన రైల్వేఓవర్ బ్రిడ్జిని వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడారు...తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆహర్నిశలు కృషి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తూ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. గత పాలకుల హయంలో మూసివేసిన రామగుండం ఎఫ్‌సిఐని తిరిగి ప్రారంభించామని, వచ్చే సంవత్సరం రైతులకు ఈ కర్మాగారం నుండి ఎరువులను అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 2 వేల కిలోమీటర్ల రహదారులు మాత్రమే నిర్మించారని, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల కాలంలో 3 వెల కిలోమీటర్ల రహదారులు నిర్మించి దేశంలో తెలంగాణను అగ్రభాగంలో ఉంచేందుకు పాటుపడుతున్నామని అన్నారు. సింగరేణికి తిరిగి పూర్వ వైభవం తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ది చేస్తామని తెలిపారు. రైతన్నకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే ప్రతిపక్షాలు తమకు ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని 197 కేసులు వేశారని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అనుకున్న సమయానికి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. సింగరేణిలో వారసులకు కారుణ్య నియమాకాలు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మిషన్ భగీరథ పూర్తి చేసి కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎంపి బాల్క సుమన్, ఎం ఎల్ సి నారదాసు లక్ష్మణ్‌రావు,జెడ్పి చైర్పర్సన్ తుల ఉమ,జిల్లా కలెక్టర్ దేవసేన, మేయర్ కొంకటి లక్ష్మినారాయణ,డిప్యూటి మేయర్ సాగంటి శంకర్, ఎంపిపి ఆడెపు రాజేశం, జడ్పిటిసి కందుల సంధ్యారాణి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్‌కుమార్, ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, డిప్యూటి ఫ్లోర్ లీడర్ కొంకటి ప్రవీణ్, కార్పొరేటర్లు సోమారపు లావణ్య, షమీమ్ సుల్తానా, జక్కి రాజకుమారి,న స్రీంబేగం, నాయకులు అవ్వాద్‌బాబు, జక్కి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పని తీరును గవర్నర్ ప్రశంసిస్తే.... రాజకీయం చేస్తారా...?: మంత్రి తుమ్మల సూటి ప్రశ్న

జమ్మికుంట (కరీంనగర్ జిల్లా),జనవరి.23 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య దేశంలో రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా గవర్నర్ విధి నిర్వహణ చాలా ప్రతిష్టాత్మకమైనది. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన విధానాలు ... ప్రజా సంక్షేమం .. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా రంజక పథకాలు అభివృద్ధి పథంలో నడుస్తున్న తీరును శాంతి భద్రతల పరిరక్షణను ఎప్పటికప్పుడు గవర్నర్ తన విధులలో భాగంగా నిశితంగా పరిశీలిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తూ ఉంటారు. అలాంటిది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గత మూడున్నర సంవత్సరాలుగా ప్రజల సహకారంతో బంగారు తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా తెలంగాణ సర్కార్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారధ్యంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్న గవర్నర్ నరసింహన్ భాధ్యత గల గవర్నర్‌గా కాళేశ్వరం పనులను పరిశీలిస్తూ నిర్వహిస్తున్న ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల వేగవంతాన్ని చూసి 37 లక్షల ఎకరాల పంట పొలాలకు నీరు అందించేందుకు చేపట్టిన పనులను ప్రభుత్వ ఆశయాన్ని గవర్నర్ నరసింహన్ ప్రశంసిస్తే కాంగ్రెస్ నేతలు, ఇతర రాజకీయ పక్షాల నేతలు గవర్నర్ మాటలను తప్పుపట్టడం అవివేకమని వారి దిగజారుడు తనానికి నిదర్శనమని రాష్ట్ర రోడ్ల, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌లు తీవ్రంగా దుయ్యబట్టారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం కోరపల్లి అంబేద్కర్ చౌరస్తా నుండి వీణవంక జమ్మికుంట మండలాల్లోని 8 గ్రామాలకు 2వరుసల రోడ్ల నిర్మాణం పనులకు 52 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్ల పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, పార్లమెంటు సభ్యులు బోయిన పల్లి వినోద్‌కుమార్, బాల్క సుమన్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, రాష్ట్ర కోఆపరేటివ్ సంఘాల చైర్మన్ తక్కళ్ళపెల్లి రాజేశ్వర్‌రావుల చేతుల మీదుగా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రోడ్ల భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆనాడు సమైక్య పాలనలో గవర్నర్‌గా పని చేసిన డాక్టర్ నరసింహన్, ఈనాడు రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా పని చేస్తున్నది. గవర్నర్ డాక్టర్ నరసింహన్‌నేని కాంగ్రెస్ నేతలు గుర్తించాలి. పాలక ప్రభుత్వాల తీరు తెన్నులను ఎప్పటికప్పుడు పరిశీలించే గవర్నర్ అసెంబ్లీ సమావేశాలలో నా ప్రభుత్వం అని సంబోధించి మాట్లాడినప్పుడు తాను గవర్నర్‌గా పని చేస్తున్న జరుగుతున్న అభివృద్ధిపై మంచిని మంచిగా అభివృద్ధి సంక్షేమాన్ని అభివృద్ధిగా నిజాన్ని నిర్భయంగా మాట్లాడాల్సిన అవసరం గవర్నర్‌కు ఉంటున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 14 సంవత్సరాల పాటు మాట తప్పకుండా, మడమ తిప్పకుండా ఏ విధంగానైతే ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు తీసుకెళ్లి పోరాడిందో... అంతకు రెట్టింపు ఉత్సాహంతో రాష్ట్ర అభివృద్ధి కోసం మూడున్నర సంవత్సరాలుగా భారత దేశ చరిత్రలో ఎక్కడ జరగని రీతిలో అభివృద్ధిని చేపట్టిందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, సిఎం చంద్రశేఖర్‌రావు పరిపాలన దక్షతను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సర్పరాజ్ అహ్మద్, నగర పంచాయతీ చైర్మన్ పోడేటి రామస్వామి, వడ్లూరి విజయ్‌కుమార్, ఎంపిపి గంగారపు లత, జడ్‌పిటిసి ఆరుకాల వీరేశలింగం వలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు ప్రజలు తరలివచ్చారు.

పెట్టుబడి పథకానికే భూ ప్రక్షాళన

విడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ కార్యదర్శి పార్థసారధి



మంగళవారం హైదరాబాద్‌లో విడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ కార్యదర్శి పార్థసారధి

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: రైతులకు పంట పెట్టుబడి పథకాన్ని అమలు చేయడమే భూ ప్రక్షాళన ముఖ్య ఉద్దేశ్యమని వ్యవసాయ శాఖ కార్య దర్శి సి.పార్థసారధి తెలిపారు. రెవెన్యూ శాఖ ఇచ్చే భూమి వివరాలను అనుసరించే రైతులకు పాస్ పుస్త కాలు, సాగుకు పెట్టుబడి సహకారాన్ని అమలు చేయ నున్నట్లు చెప్పారు. పంట పెట్టుబడి పథకం అమ లుపై సచివాలయంలో కార్యదర్శి మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా జాయింట్ కలెక్టర్లు, ఆర్‌డి ఓలు, వ్యవసాయ అధికారులతో విడియో కాన్ఫ రెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో రైతులకు అందచేయనున్న ఎటువంటి కార్య క్రమాలు, పథకాలనైనా భూములకు సంబంధించిన డాటా ఆధారంగా అమలు చేస్తామ న్నారు. రైతులకు చెక్కుల రూపంలో పెట్టు బడి సాయాన్ని అందిచనున్నట్లు వివరించారు. పాస్ పుస్తకాల్లో సమాచారం, రైతులకు ఇచ్చే చెక్కుల్లో పేర్కొనే సమాచారానికి ఎక్కడా తేడా లేకుండా డాటాను పక్కాగా పొందుపరచాలని ఆదేశించారు. రెవెన్యూ అందచేసే భూమి వివరాలే అన్నింటికి కీలకం కానుందన్నారు. మండలాలు, గ్రామాలు, రైతుల ఖాతాల సంఖ్య, భూ విస్తీర్ణం తదితర సమా చారాన్ని పగడ్బందీగా ఉంచాలని సూచించారు. గ్రామ సభలు త్వరగా పూర్తి చేసి కచ్చితమైన డేటాను పొందుపరచాలని స్పష్టం చేశారు. ఈ డేటా ఆధారంగానే చివరకు బడ్జెట్‌కు రూపొంద నుందని తెలిపారు. రైతుల పేర్లతో సహా భూమి విస్తీర్ణం ఎవరు అసలు యజమానులు అనే వివరాలు సక్ర మంగా ఉన్నప్పుడే చెక్కుల పంపిణీ సులభమవుతుం దని చెప్పారు. ఏఇఓ నుండి డిఎఓ స్థాయ వరకూ వ్యవసాయ, రెవెన్యూ అధికారుల భాగ స్వామ్యం అయ్యేలా చూడాలని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భూ పరిపాలన డైరక్టర్ వికరుణ, వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ ఎం జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయ... మీడియా అవార్డులు

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: మిషన్ కాకతీయ మీడియా అవార్డులకు ఎంట్రీలను పంపించేందుకు ఈనెల 31వ తేది చివరి తేది అని ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు కార్యాలయం మంగళవారం తెలిపింది. విజయవంతంగా మూడేళ్లు పూర్తిచేసుకున్న తరుణంలో ఈ పథకం గురించి ఎంతో సహకరించిన జర్నలిస్టులను సత్కరించేందుకు అవార్డులను ప్రకటించనున్నట్లు మంత్రి హరీష్‌రావు ఓఎస్‌డి శ్రీధర్‌రావు దేశపాండే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ కాకతీయ గురించి అద్భుతంగా కథనాలు రాసిన పత్రికా జర్నలిస్టులు, ప్రసారం చేసిన టివి జర్నలిస్టులను, వార్త సంస్థలను తగిన రీతిలో అవార్డులు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ జన జీవితంపై మిషన్ కాకతీయ పథకం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశాలపై ఎంట్రీలను పంపించాల్సిందిగా ఆయన కోరారు. 2017 జనవరి 1వ తేది నుంచి 2017 డిసెంబర్ 31వ తేది వరకు పత్రికలలో అచ్చయిన, టీవి న్యూస్ ఛానెళ్లలో ప్రసారమైన కథనాలు స్వీకరిస్తామని ఆయన వెల్లడించారు. జర్నలిస్టులు తమ ఎంట్రీలను పంపించేందుకు చివరి తేది జనవరి 31తేది అని ఓఎస్‌డి తెలిపారు. ఎంట్రీలు పంపిచేవారు కేటగిరీల వారీగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, ఆన్‌లైన్ మీడియా, వీడియో జర్నలిస్టులు, ఫోటో గ్రాఫర్లు, ఫ్రీలాన్సింగ్, విశేషణాత్మక పరిశోధనాత్మక, డాక్యుమెంటరీ షార్ట్‌ఫిల్స్ పంపించాలి. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు మూడు విభాగాలుగా మూడు బహుమతులు ఇస్తున్నట్లు వెల్లడించారు. మొదటి బహుమతి రూ.1లక్ష రెండు బహుమతి రూ.75వేలు, మూడో బహుమతి రూ.50వేల చొప్పున ప్రధానం చేస్తామని వివరించారు. మిగిలిన కేటగిరిలకు విడిగా బహుమతులు ఉంటాయని వివరించారు. ఎంట్రీలతో పాటు ఆయా వార్తలు, విశ్లేషణలు క్లిప్లింగ్‌లను తప్పనిసరిగా పంపించాలని తెలిపారు. ఎంట్రీలను ఓఎస్‌డి శ్రీదర్‌రావు దేశపాండే, డి బ్లాకు, గ్రౌండ్‌ఫ్లోర్, సచివాలయం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం అని పంపించాలన్నారు.

సింగరేణిలో రక్షణ చర్యలపై మరింత అవగాహన అవసరం

మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎస్‌కె దత్తా

గోదావరిఖని, జనవరి 23, ప్రభాతవార్త: సింగరేణి బొగ్గు పరిశ్రమలో రక్షణ చర్యలపై మరింత అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎస్‌కె దత్తా అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో మంగళవారం రాత్రి సింగరేణి 50వ వార్షిక రక్షణ ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గని కార్మికులు రక్షణ చర్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అన్నారు. గత సంవత్సరం కంటే ప్రస్తుతం సింగ రేణిలో ప్రమాదాల సంఖ్య పెరిగిందని అన్నారు. రక్షణ విషయంలో మైన్స్ అండ్ సేఫ్టీతో సింగరేణి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పా) పవిత్రన్ కుమార్, డైరెక్టర్లు శంకర్, భాస్కర్ రావు, చంద్రశేఖర్, విజయ్ కుమార్, సర్వయ్య, క్రిష్ణ ప్రసాద్, వసంత్ కుమార్, జీఎంలు విజయపాల్ రెడ్డి, విజయబాబు, రాజేందర్ రెడ్డి, నాయకులు వెంకట్రావ్, గట్టయ్య తదితరులున్నారు.

తెలంగాణలో టిడిపికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ ఎన్నో కుట్రలు

మోత్కుపల్లి విలీనం మాటను విరమించుకోవాల్సిందే..లేకపోతే జాతీయ పార్టీకి నివేదిస్తాం!

పేదోళ్ల గొంతుక టిడిపి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ..

4వ బ్యాచ్ శిక్షణ తరగతుల ప్రారంభ సమావేశంలో టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ఈనెల 18వ తేదీన మోత్కుపల్లి నర్సింహులు తెలుగుదేశం పార్టీని టిఆర్ఎస్‌లో విలీనం చేయాలన్న మాటలను విరమించుకోవాల్సిందేనని స్పష్టం చేస్తూ..లేదంటే ఈసంఘటనపై జాతీయ పార్టీకి నివేదిక పంపిస్తామని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ ప్రకటించారు. తెలంగాణలో టిడిపి ఉండకూడదని టిఆర్ఎస్ పార్టీ ఎన్నో కుట్రలు చేస్తుందని, గతంలో కాంగ్రెస్ రామ్‌లాల్‌ను అడ్డంపెట్టుకొని టిడిపి ప్రభుత్వాన్ని తొలగించగా ప్రజా ఉద్యమాల వల్ల తిరిగి అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన గుర్తు చేశారు. పేదోళ్ల గొంతుక తెలుగుదేశం పార్టీని నెలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రమణ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్‌భవన్‌లో టిడిపి-టిఎస్ 4వ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభమైనాయి. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను పార్టీ అధ్యక్షులు రమణ ఆవిష్కరించి ఈశిక్షణా తరగతులను ప్రారంభించారు. తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు నివాళులర్పించారు. శిక్షణా తరగతుల్లో పాల్గొన్న శ్రేణుల పరిచయ కార్యక్రమం తర్వాత శిక్షణా శిభిరంలో శ్రేణులు పాటించాల్సిన నియమ నిబంధనలను పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి. బుచ్చిలింగం వివరించారు. తర్వాత జాతీయ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటి కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ 35వ జన్మదిన సందర్భంగా టిడిపి-టిఎస్ నాయకులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.

అనంతరం శిక్షణ తరగతుల్లో ఎల్. రమణ పారంభోపన్యాసం చేస్తూ పార్టీ శ్రేణులకు అన్ని అంశాలపై అవగాహన ఉండటం కోసం ఎన్టీఆర్ శిక్షణా తరగతులను ప్రారంభించారన్నారు. పార్టీ శ్రేణులను కుటుంబ సభ్యులుగా దేశంలోనే మొదటిసారిగా ప్రకటించిన గొప్ప నాయకుడు చంద్రబాబునాయుడున్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి సృష్టికర్త నారా లోకేష్ జన్మదినం రోజు 4వ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభం కావడం శుభసూచకమన్నారు. లోకేష్ వందేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని భగవంతున్ని కోరుతూ ఆయనకు తెలంగాణ పార్టీ శ్రేణుల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి రాజకీయ అవకాశాలు కల్పించాలని ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారని, దీంతో రాజకీయ నేపథ్యం లేని బడుగు, బలహీనవర్గాల యువకులెందరో తెలుగుదేశం మహావృక్షంలో ఎదిగి ఉన్నత పదవులను అధిష్టించారని రమణ గుర్తు చేశారు. పార్టీని బలోపేతం చేయడానికి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఈశిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామనీ..మొక్కవేని ధైర యంతో ముందుకు వెళ్లడం వల్లే ఏపిలో పార్టీ అధికారంలోకి రావడంతోపాటు..తెలంగాణలో 2014 ఎన్నికల్లో అంత సెంటిమెంట్‌లోనూ 15 సీట్లు తెలుగుదేశం పార్టీకి వచ్చాయన్నారు. తెలుగుదేశం స్థాపించకముందు రాజకీయ గుత్తాధిపత్యం ఒకట్రేండు సామాజికవర్గాల చేతుల్లో ఉండేదని, దాన్ని టిడిపి బద్దలుకొట్టి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిందని రమణ పేర్కొన్నారు. 1983 నాటి పరిస్థితులే నేడు టిఆర్ఎస్ పాలనలో ఉన్నాయనీ, తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడటానికి కారణమైన తెలుగుదేశం పార్టీ పదికాలాలపాటు రాష్ట్రంలో ఉండాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. దీనికోసం అందరం శ్రమిద్దామని..పోరాటాలు చేద్దామని పార్టీ శ్రేణులకు రమణ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాకు చెందిన నెన్నెల మండల పార్టీ అధ్యక్షుడు రంగు రామగౌడ్ టిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తున్నాడని అతనిపై అక్రమ కేసులుపెట్టి హింసిస్తుండటంతో ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయనకుటుంబాన్ని పార్టీ ఆదుకుంటుందన్నారు. ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. ఒంటేరు ప్రతాప్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌పై కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలుస్తున్నామన్నారు. ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని..నియంతలా వ్యవహరిస్తే కేసిఆర్ కూడా కాలగర్భంలో కలిసిపోక తప్పదని రమణ హెచ్చరించారు శిక్షణ తరగతులను ఉపయోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలను చైతన్యం పరిచి నాయకులుగా ఎదగాలని శ్రేణులకు రమణ పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోంది: విహెచ్



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న విహెచ్

హైదరాబాద్ (సైదాబాద్), జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో నియంతల పాలన కొనసాగుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హన మంతరావు అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న మందకృష్ణ మాదిగను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ కోసం శాంతియుత పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టిందన్నారు. ప్రజల కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణను జైలులో పెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణాలో నియంతల పాలన కొనసాగుతుంటే పవన్ కళ్యాణ్ కెసిఆర్‌ను పొగడడం బాధాకరమన్నారు. అప్పట్లో కెసిఆర్ తాటా తీస్తా అని చెప్పిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఆయనను మంచి పరిపాలకుడు అనడం హాస్యాస్పదమన్నారు. నిజానికి సినీ విమర్శకుడు కత్తి మహేష్ నిజమైన హీరో అని అన్నారు. పవన్ కళ్యాణ్ అసలు రాజకీయ నాయకుడే కాదని, ఆయనకు దళితులంటే ఎవరో కూడా తెలియదన్నారు. కెసిఆర్, చంద్రబాబు నాయుడులతో ఒప్పందం మేరకే పవన్ యాత్ర చేస్తున్నారని, జనసేన ప్యాకేజి పార్టీ అని హన్మంతరావు విమర్శించారు.

మందకృష్ణ అరెస్టు అక్రమం: ఎమ్మెల్యే ఎన్.వి.వి.ఎస్.ప్రభాకర్

ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణను అరెస్టు చేయడం అక్రమమని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్.వి.వి.ఎస్.ప్రభాకర్ అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులను నిర్భంధించడం ప్రజాస్వామ్య విరుద్దమని అన్నారు. ప్రధాన మంత్రిని కలిసి పార్లమెంటులో ఎస్‌సి వర్గీకరణ బిల్లును వేగవంతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంపై పోరాటానికి జెఎసి ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్‌తో ఉపాధ్యాయ, ఉద్యోగుల జేఏసీ ఏర్పాటైంది. ఇందులో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఐక్య ఉద్యమం ఆధ్వర్యంలో ఫిబ్రవరి చివరి వారంలో అన్ని మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రాలకు ర్యాలీలు నిర్వహించి శాసనసభ్యులతో ముఖాముఃి చర్చ నిర్వహించాలని నిర్ణయించారు. తద్వారా సీపీఎస్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగించాలని తీర్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఈ విషయంపై ప్రధానంగా చర్చించడంపై ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెంచనున్నారు. జూలై 2018 నుంచి నూతన వేతనాలు అమలు జరిపే విధంగా పీఆర్సీని వెంటనే నియమించాలన్నారు.

27న ఇంటర్ ఫస్టు ఇయర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యుస్

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ఈనెల 27వ తేదీన ఇంటర్మీడియట్ ఫస్టు ఇయర్ విద్యార్థులకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాలు ్యస్..29న ఎన్విరాన్‌మెంట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ ఇంటర్ బోర్డు తెలిపింది. ఈపరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లను సంప్రదించి విద్యార్థులు పొందవచ్చని కోరారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈపరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొంది.



మంగళవారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం జరుపుతున్న సిఎస్ ఎస్పీ సింగ్

ప్రజల భాగస్వామ్యంతోనే సమర్థవతంగా మిషన్ భగీరథ నిర్వహణ: సిఎస్ ఎస్పీ సింగ్

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ప్రజలను క్రియాశీల భాగస్వామ్యంతో మిషన్ భగీరథను సమర్థవంతంగా నిర్వహించినవచ్చునని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ అన్నారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక, సామాజిక వ్యవస్థలో మిషన్ భగీరథతో విప్లవాత్మక మార్పు రావడం ఖాయమన్నారు. భగీరథలో ప్రజల భాగస్వామ్యంపై ఎర్రమంజిల్‌లోని ఆర్‌డబ్లుఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన ఒకరోజు వర్క్‌షాప్‌ను ఎస్‌పి సింగ్ ప్రారంభించారు. సర్పంచులు, జిల్లా పంచాయితీ అధికారులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో ప్రారంభోపన్యాసం చేసిన ఎస్పీసింగ్, రెండు నదులు మధ్య ఉన్న కూడా తెలంగాణలో తీవ్రమైన నీటి కొరత ఉంటుందన్నారు. భౌగోళిక స్వరూపంతో పాటు ఇతర అంశాలు ఇందుకు కారణమన్నారు. ఫలితంగా లక్షలాది మందికి తాగునీరు అందడం లేదన్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథను ప్రారంభించిందన్నారు. ఈ ప్రాజెక్టు ఫలాలు మొదటి ఎస్సీ, ఎస్టీలకే అందుతాయన్నారు. కుల, మత, వర్గ, పేద, ధనిక భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా సురక్షిత మంచినీటిని అందించాలన్న భగీరథ సంకల్పం దేశానికి రోల్‌మోడల్‌గా మారిందన్నారు.

ఇలాంటి ప్రాజెక్టులో భాగం కావడాన్ని గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు 20 లీటర్ల మంచినీరు సరఫరా చేయడం గొప్ప విషయమని, కానీ భగీరథతో గ్రామాల్లో ప్రతి ఒక్కరికి రోజుకు 100 లీటర్ల ఇవ్వబోతున్నామన్నారు. ఇందుకోసం ప్రపంచంలోని అత్యాధునిక నీటి సరఫరా వ్యవస్తను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నో వ్యవప్రయసాల కోర్చి తాగునీటిని ప్రభుత్వం అందిస్తుందన్నారు. వృధా చేయకుండా వాడుకునే బాధ్యత ప్రజల మీదనే ఉందన్నారు. నీటి వృధాతో పారిశుధ్య సమస్యలు వస్తాయని అలా కాకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటికే భగీరథ పనులు దాదాపుగా పూర్తికావోచ్చనన్నారు. 19 ఇంటెక్‌వెల్స్‌లో అన్నింటి నిర్మాణం పూర్తయిందని, 50 నీటి శుద్ధి కేంద్రాల్లో 46 నిర్మాణం పూర్తయిందని, పైప్‌లైన్ వేయడం 91శాతం పూర్తయిందన్నారు. వారం పది రోజుల్లో మిగితా పైప్‌లైన్ వేయడం కూడా పూర్తవుతుందన్నారు. ఆ తరువాత రాష్ట్రంలోని 24,225 గ్రామాలకు దశల వారీగా బల్క్ నీటిని అందిస్తామన్నారు. మార్చి 15వ తేది నాటికి రాష్ట్రంలోని చివరి నాటికి గ్రామానికి నీళ్లు అందుతాయన్నారు.

ఆ తరువాత గ్రామాల్లో అంతర్గత నీటి సరఫరా వ్యవస్థ పనులపై దృష్టి పెడతామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఈ పనులు జోరుగా అవుతున్నాయని, ఈ సంవత్సరం చివరి నాటికి ప్రతి ఒక్క ఇంటికి నల్లాతో నీటిని సరఫరా చేస్తామన్నారు. ఆ తరువాత మాట్లాడిన యునిసెఫ్ హైదరాబాద్ చీఫ్ రస్డియా, ప్రతి ఒక్కరికి సురక్షిత మంచినీరు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వం నిర్ణయాన్ని యునిసెఫ్ ఇప్పటికే అభినందించిందన్నారు. సురక్షిత మంచినీటితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. క్వాలిటీ ఆఫ్ వాటర్ ఈజీ క్వాలిటీ ఆఫ్ లైఫ్ అన్నారు. తెలంగాణ సమాజంపై మిషన్ భగీరథ కలిగించే సానుకూల ప్రభావంపైచాలా తక్కువ మందికే అవగాహన ఉందన్నారు. అందుకే సెస్‌తో కలిసి తాము సర్వే చేస్తునా ్నమన్నారు. ఇప్పటికే బేస్‌లైన్ సర్వే పూర్తయిందన్నారు. త్వరలోనే ఫలితాలను చెపుతామన్నారు. ఆ తరువాత సెస్ డైరక్టర్ గాలెబ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తెలంగాణ సమాజానికి చాలా అవసరం అవసరం అన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న తాగునీటి సౌకర్యాలు, ప్రజల స్థితిగతులను తెలుసుకునేందుకు చేసిన బేస్‌లైన్ సర్వే ఫలితాలు చూశాక తాను ఈ మాటను అంటున్నట్లు తెలిపారు. బేస్‌లైన్ సర్వే కోసం 30జిల్లాలోని 12వేల ఇండ్ల నుంచి శాంపిల్స్ సేకరించామన్నారు.

వీటితో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయితీల్లో కూడ సర్వే నిర్వహించామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఆవాసాలతో పాటు పేదలు ఉండే ప్రాంతాల్లో సరైన తాగునీటి సరఫరా వ్యవస్థ లేదని బేస్‌లైన్ సర్వేలో తేలిందన్నారు. దీంతో పాటు డయేరియాతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యలన్నింటికి మిషన్ భగీరథనే పరిష్కరమన్నారు.

'పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు'

హైదరాబాద్, జనవరి 23, ప్రభాత వార్త: ఒక సిఐతో వివాహేతర సంబంధం పెట్టుకుని రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన ఎసిబి అదనపు ఎస్పీ సునితా రెడ్డి వ్యవహారంలో హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి ఘాటైన హెచ్చరిక చేశారు. ఈ కేసులో సిఐ మల్లిఖార్జున్ రెడ్డిని పశ్చిమ మండల ఐజి స్టీఫెన్ రవీంద్ర మంగళవారం ఉదయం సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇదే కేసులో నిందితురాలుగా వున్న ఎసిబి అదనపు ఎస్పీ సునితా రెడ్డిని హోం శాఖ నిబంధనల మేరకు హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి మంగళవారం సాయంత్రం సస్పెండ్ చేశారు. సునితా రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డిల వ్యవహారంపై విచారణ జరిపిన ఐజి స్టీఫెన్ రవీంద్ర డిజిపి మహేందర్ రెడ్డికి నివేదిక అందించగా దీని తరువాత ఆ నివేదిక హోం మంత్రి నాయినికి అందింది. ఈ నివేదకలో సిఐ మల్లి ఖార్జున్ రెడ్డి, అదనపు ఎస్పీ సునితా రెడ్డిల వ్యవహారం పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చిందని వుంది.

గజల్ శ్రీనివాస్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: మహిళలను లైంగికంగా వేధించిన కేసులో అరెస్టుయిన గజల్ శ్రీనివాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణను నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. బెయిల్ మంజూరు చేయాలంటూ గజల్ తరఫు న్యాయవాది ఈనెల 12న న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ ఇవాళ విచారణకు రావడంతో ఇరు వర్గాల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. నిందితుడి బారిన మరికొంత మంది మహిళలు పడ్డారనీ, ఆయన బెయిల్‌పై బయటకు వస్తే బాధితులు, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసుల తరఫు న్యాయవాదులు వాదిం చారు. గజల్ శ్రీనివాస్ విషయంలో పోలీసులుఅదనపు కేసులు బనాయించారనీ, ఇప్పటికే శ్రీనివాస్ 20రోజులకు పైగా జైలులో ఉన్నారని ఇప్పటికైనా బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టునుకోరారు. కాగా, ఇదే కేసులో ఎ2 నిందితురాలిగా ఉన్న పార్వతి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా వాదనలు జరిగాయి. ఇరు వర్గాల వాదనలువిన్న న్యాయస్థానం గజల్ శ్రీనివాస్, పార్వతి పిటి షన్‌కు సంబంధించిన నిర్ణయాన్ని బుధవారానికి వాయిదా వేసింది.

'9మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి'

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: పార్లమెంటరీ కార్యదర్శుల పదవులు లాభదాయకత కిందకే వస్తాయని, ఢిల్లీకి చెందిన ఆప్ ఎమ్మెల్యే తరహాలోనే తొమ్మిదిమంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి మంగళవారం కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో చట్ట విరుద్ధంగా నియమించబడిన పార్లమెంటరీ కార్యదర్శులను, ఉండాల్సిన దానికన్నా అదనంగా కేబినెట్ హోదా కల్పించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని రేవంత్‌రెడ్డి కోరారు. గతంలో పార్లమెంట్ కార్యదర్శిర్శులుగా నియమితులైన టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే దాస్యం వినయబాస్కర్, తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్‌కుమార్, కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకట్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వి.సతీష్‌కుమార్ ఆరుగురు ఉమ్మెల్యేలను గత 2014డిసెంబరు 29న జీవో 173ద్వారా పార్లమెంట్ కార్యదర్శులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. రాజ్యాగం విరుద్ధమని సవాల్ చేస్తూ తాను కోర్టుకు వెళితే హైకోర్టు 2015 మే1న నియామకాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. ఈ తీర్పు వచ్చినపుడు ఇకపై కోర్టుకు తెలియకుండా ఇలాంటి రాజ్యాంగ విరుద్దమైన నియామకాలు చేపట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. అయితే ఈ వ్యవహారం అయిన తరువాత కూడా మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు కేబినెట్ హోదా ఇచ్చి కొత్త పదవుల్లో నియమించిందని వెల్లడించారు. జీవో నెంబర 613 ద్వారా మానకొండూరు ఎమ్మెల్యే ఈర్పుల(రసమయి) బాలకిషన్‌కు సాంస్కృతిక సారధిగా, జీవనక్ష 32 ద్వారా రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు ఆర్టీసి చూర్మన్‌గా , బాల్కొండ ఎమె మ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి పంచాయితీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా ముగ్గురు ఎమ్మెల్యేలను లాభదాయక పదవుల్లో కట్టబెట్టారని రేవంత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆదిత్యుని ఆరాధ్య సమయం

నేడు రథసప్తమి

ఆది దేవా నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కరా
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే...!

హిందువులు సూర్యుడిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగలలో రథసప్తమి ముఖ్యమైనది. సూర్య జయంతిగా కూడా నిర్వహించే ఈ పండుగను మేఘ సప్తమి లేదా మహా సప్తమి అని కూడా వ్యవహరిస్తారు. సూర్యుడిని జగత్తుకు వెలుగునిచ్చే దైవంగా హిందువులు ఆరాధిస్తారు. మాఘమాసంలోని శుక్ల పక్షంలో ఏడవ రోజున రథసప్తమిగా పాటిస్తారు. సూర్యుడి రథాన్ని ఏడు గుర్రాలు లాగుతుంటాయని, ఆ గుర్రాల గమనం ఈ రోజు దక్షిణం నుంచి ఉత్తరానికి మళ్లుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ విధంగా సూర్యుడి గమనం దక్షిణం నుంచి ఉత్తరానికి మారేది రథ సప్తమి రోజునే అని పేర్కొంటారు. రథసప్తమి రోజు నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఇది హిందూ పురాణ గాథలయితే ఖగోళ శాస్త్ర పరంగా రథసప్తమికి ఉన్న విశిష్ఠత ఏమిటంటే... పురాణాలలో సూచించిన సూర్య గమన గాథను సమర్థించే విధంగా ఖగోళ శాస్త్ర వివరణ కూడా ఉన్నది. కాగా రథసప్తమి రోజు నుండే సూర్యుడి గమనం దక్షిణ దిశ నుంచి ఉత్తర దిశకు మళ్లుతుందని ఖగోళశాస్త్రం కూడా చెబుతుంది. ఈ విధంగా సూర్యుడి గమనం మారడం వల్ల రుతువులు ఏర్పడుతున్నాయని మనకు తెలుసు. భూమధ్యరేఖకు ఉత్తరంగా ఉన్న భారతదేశంలో రథసప్తమి రోజు నుంచి చలి క్రమంగా తగ్గి ఎండ పెరుగుతుంది. ఈ విధంగా ఎండ పెరగడం అనేది వ్యవసాయానికి కూడా కొంత ఉపయోగకరంగా వాతావరణం ఏర్పడుతుంది. కాబట్టి రైతులు కూడా రథసప్తమిని పాటిస్తారు. ఈ విధంగా వ్యవసాయంతో సంబంధం ఉన్న హిందువులు పండుగలు రెండే. ఒకటి సంక్రాతి, మరొకటి ఈ రథసప్తమి. రథసప్తమిని సూర్యుడి జన్మదినంగా కూడా హిందువులు పాటిస్తారు. రథసప్తమి రోజు సూర్యుడి దేవాలయాలున్న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో, ఒరిస్సాలోని కోణార్క్‌లోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అరసవల్లిలోని సూర్యుడి ఆలయంలో రథసప్తమి రోజు ఒక అద్భుత దృశ్యం కానవస్తుంది. కాగా సూర్యకిరణాలు అరసవల్లిలోని సూర్యుడి విగ్రహం పాదాలను స్పృశిస్తాయి. సంవత్సరంలో రెండు రోజులు ఈ విధంగా జరుగుతుంది. కాగా దేశంలో ఒడిశాలోని బిరంచి నారాయణ దేవాలయం. ఈ దేవాలయం గంజాం జిల్లాలోని బుగుడలో కలదు. గుజరాత్‌లోని మొదేరాలో సూర్యదేవాలయాన్ని బీందేవ్,సొలంకి వంశానికి చెందిన రాజులు నిర్మించినట్లు చరిత్ర పేర్కొంటుంది. తమిళనాడు, అస్సోంలలో కూడా సూర్యదేవాలయాలు కలవు. జమ్ము అండ్ కాశ్మీర్‌లో మార్తాండ దేవాలయం కూడా సూర్యదేవాలయాలలో ప్రసిద్ధి చెందింది.

ధనుర్మాసం ప్రారంభం శుభ దినం నుంచి వరుసగా వాకిట్లో గొబ్బెమ్మలను పెడతారు. కొన్ని ప్రాంతాలలో కేవలం ఉదయాన తులసికోట దగ్గర పెడతారు. సాయంకాలంలో ఒక్కొక్కరి ఇంట్లో ఒక్క రోజుగా సందె గొబ్బెమ్మలు పెట్టి, దీపాలు వెలిగించి, బాలికలు, కన్నెపిల్లలు గొబ్బెమ్మ ఆడతారు. గొబ్బెమ్మల చుట్టూ అడుగులో అడుగు వేసు కుంటూ తిరుగుతూ ఏకకంఠంతో చప్పట్లు, తాళాలతో సాగే జానపద గీతాలు మదిని పులకింపచేస్తాయి. నందగోపాలుడు వచ్చి నిలుచున్న భావనకు గురి చేస్తాయి. లక్ష్మీకళ ఉట్టిపడుతుంది. ఆ ప్రాంగణమంతా ముగ్గులతో శోభాయమానంగా ఉంటుంది. రథసప్తమి రోజు ఉదయం స్నానమాచరించి దేవాలయాలను సందర్శిస్తారు. ప్రత్యక్ష దైవమైన ఆ సూర్యనారాయణ మూర్తిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ విశిష్టత పరమ పవిత్రమైనది. ఈరోజున మహిళలు తలకు స్నానం చేసి పసుపు రంగు చీరను కట్టుకుని పొంగలిని తయారుచేస్తారు. కొందరు సూర్యుడు కిరణాలు పడేచోట కట్టెల పొయ్యిలా తయారుచేసి ఆ వెలుగులోనే పొంగలి చేస్తారు. భోగిరోజున పెట్టిన గొబ్బెమ్మలను వెలిగించి ఆ మంటమీద పొంగలి తయారుచేసి స్వామికి నైవేద్యం నివేదన చేస్తారు.

పవిత్ర స్నానమాచరించే వేళ పఠించే శ్లోకం...

యద్యజ్జన్మ కృతం పాపం మయా సప్తసు జన్మసు
తస్య రోగంచ శోకంచ సమస్తం హంతు సప్తమీ

రథసప్తమి నాడు స్నానం చేసే వేళ జిల్లేడు ఆకు,రేగి పండు తల మీద ఉంచుకుని ఈ శ్లోకం పఠిస్తే ఏడు జన్మల నుంచి వెన్నంటి వస్తున్న సమస్త పాపాలు నశిస్తాయనే విశ్వాసాన్ని గమనించాలి. ❒









కటి చక్రాసనంతో అదనపు కొవ్వు మాయం

కటి అంటే కృశోధరము లేదా నడుము. కటిని తిప్పే ఈ ఆసనాన్ని కటి చక్రాసనం అంటారు. దీనివలన శరీరానికి చాలా మేలు జరుగుతుంది.

ఆసనం వేసే పద్ధతి

చదునైన నేలపై నిటారుగా నిలబడాలి

తల వెనుకభాగం సమాంతరంగా ఉండేలా చూడాలి.

చూపు ఎదురుగా ఉండాలి. చేతులను ముందుకు చాపాలి.

అలాగే కాళ్ల మధ్య కనీసం అరమీటరు దూరం ఉండేలా చూడాలి.

ఎడమ చేతిని కుడి భుజంపైకి తీసుకురావాలి. కుడిభుజాన్ని వెనుకకు మడవాలి. అలాగే కుడిచేతిని ఎడమ భుజంపైకి తీసుకువస్తూ ఎడమభుజాన్ని వెనుకకు మడవాలి. కుడిభుజంపై నుంచి వీలైనంత వరకు చూడాలి. ఈ స్థితిలో కొన్ని సెకనులు నిలబడాలి. ఇలాగే కొద్దిసేపు నిలబడిన తరువాత పూర్వస్థితికి రావాలి. ఇదేవిధంగా రెండోవైపు చేయాలి. ఇలా కనీసం 5సార్లు చేయాలి.

జాగ్రత్తలు

భుజం, కృశోధరం నొప్పి ఉన్నవారు ఈ ఆసనాన్ని వేయకపోవడం మంచిది.

ఉపయోగాలు

ఈ ఆసనం వలన తొడలు, నడుము, తుంటలలోని అదనపు కొవ్వును తొలగిస్తుంది. ❒



శృంగవరపు రచన

చట్టాలపై సంపూర్ణ అవగాహనే రక్షణ

ఎన్నికల్లో తన భార్యకు మద్దతు ఇవ్వలేదని ఓ వ్యక్తి ఒక కుటుంబంపై పగ పెంచుకుని దాష్టికానికి పాల్పడ్డాడు. ఆ కుటుంబంలోని 13 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడి కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘటన జార్ఖండ్‌లో సంచలనంగా మారింది. అసలేం జరిగిందంటే పాకూరు జిల్లా లిట్టిపారా గ్రామ పంచాయితీలో 'ముఖియా' పదవి కోసం కొన్నాళ్ల క్రితం ఎన్నికలు జరిగాయి. ప్రేమ్‌లాల్ హంసద అనే వ్యక్తి భార్య ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే బాధిత కుటుంబ సభ్యులు మాత్రం ఆమెకు ఓటు వేయలేదు. దీంతో వారి మూలంగానే తన భార్య ఓడిపోయిందన్న కోపంతో ప్రేమ్‌లాల్ రగిలిపోయాడు. జనవరి 8వ తేదీన బహిర్భూమికని వెళ్లిన బాలికను తన సోదరుల సహకారంతో అపహరించాడు. ఆపై వారంతా కలిసి, ఆ బాలికపై అత్యాచారానికి పాల్పడి, ప్రాణాలు తీశారు. చివరకు బాలిక మృతదేహాన్ని సమీపంలోని బ్లెవాన్ అటవీ ప్రాంతంలో వేసారు. ఈ ఘటన అత్యాచారాల్లోని పైశాచికత్వం కోణానికి ఓవైపు సంక్రాంతి పండుగకు ఇంటికి వస్తాదని చెప్పిన కుమార్తె అంతలోనే తిరిగిరాని లోకానికి చేరిందనే సమాచారం కన్నవారిని కుదిపేసింది. ప్రమోన్మాది తన కూతురిని బలి తీసుకున్నాడని తెలిసి తల్లడిల్లిపోయారు. చేదోడువాదోడుగా ఉంటుందనుకున్న కూతురు ఇకలేదని తెలిసి కుప్పకూలిపోయారు. శ్రీకాకుళం జిల్లా రాజాం మండలం శ్యాంపురం పంచాయితీ గుయ్యాన వలసకి చెందిన బోను జానకి (24) మూసాపేట ప్రాంతంలో జనవరి తొమ్మిదవ తేదీన రాత్రి ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైంది. ప్రేమ పేరుతో ఆమెను వేధిస్తున్న ఆనంద్ ఆమె గొంతు నులిమి, కత్తితో పొడిచి దారుణంగా హత్యచేశాడు. ఈ రెండు ఉదంతాలు నెలరోజుల వ్యవధిలో జరిగినవే. బాలికలు, పెళ్లికాని యువతులపై దారుణాలు రోజురోజుకీ పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. అలా అని పెళ్లి అయిన స్త్రీలు, వయసు పైబడ్డ స్త్రీలు భద్రంగా ఉన్నారని కాదు.

భర్త ఇంటిముందు ఆమె 54 రోజులు న్యాయపోరాటం చేసి చివరికి విజయం సాధించింది. గృహహింస చట్టం కింద నమోదైన కేసు కొట్టేసేంత వరకు భర్త ఇంట్లో ఆమె ఉండేందుకు, న్యాయస్థానం అవకాశం కల్పించింది. ఐదేళ్ల క్రితమే తనను ఇంటి నుండి గెంటేస్తే న్యాయంగా పోరాడి కొంతవరకు గెలిచింది ఆమె. ఆమె పేరు సంగీత. ఇది హైదరాబాద్‌లో చోటు చేసుకున్న ఘటన. ప్రేమోన్మాదానికి 20 రోజుల్లోనే ఒకే రాష్ట్రంలో ఇద్దరు బలి అయ్యారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అరాచాకాలకు అంతేలేదు. లాలాగూడ ప్రాంతంలో సంధ్యారాణి, మూసాపేటలో జానకి, అలాగే దేశవ్యాప్తంగా అతివలపై ఇప్పటికి ఆగని ఎన్నో అరాచకాలు వాటి మానాన అవి లెక్కల్లో కనబడుతూ జెడ్‌స్పీడ్‌తో దూసుకుపోతూ ఉన్నాయి. 'నిర్భయ' లాంటి చట్టాలు అమలులోకి వచ్చినా ఇప్పటికీ అతివలు బలవుతూనే ఉన్నారు. అవగాహన లోపమే ఇందుకు ప్రధాన కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు. చట్టాలు చేసిన యంత్రాంగం తమ పని అయిపోయిందన్నట్ల చేతులు దులుపుకొన్నాయి. ఫలితంగా 'నిర్భయ' అంటే ఏమిటి? అందులో ఏముంది? ఏ రకంగా రక్షణ ఇస్తుంది? ఎలాంటి పరిస్థితుల్లో ఈ చట్టాన్ని ప్రయోగించాలి? అనే అంశాలు మహిళలకే కాదు. చివరకు దర్యాప్తు అధికారులు, పోలీసులకూ స్పష్టమైన అవగాహన ఏ మేరకు ఉన్నదో తరచూ వెలుగులోకి వస్తున్న ఈ ఉదంతాలు చెప్పకనే చెపుతున్నాయి. ఈ అవగాహనా రాహిత్యమే తరచూ ఘోరాలు, ఘాతుకాలు చోటు చేసుకునేందుకు ఊతమిస్తున్నాయి. 2012 డిసెంబరులో ఢిల్లీలో చోటు చేసుకున్న నిర్భయ ఉదంతంతో యావత్ భారతావనీ గళం విప్పింది. ఈ ఉద్యమంతో కంగుతిన్న కేంద్ర ప్రభుత్వం ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు వర్మ కమిటీ 'ఏర్పాటు' చేసింది. ఆపై దీనిని పట్టించుకొని కేంద్రం ఆ కమిటీ సిఫార్సులను పొందుపరచకుండా 'ఉరి'తో కూడిన ఆర్డినెన్స్‌ను అమలులోకి తెచ్చింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో పార్లమెంట్‌లో చర్చించి నిర్భయ చట్టం తీసుకువచ్చింది. 2013 ఏప్రిల్ 2 నుంచి అమలులోకి వచ్చిన ఈ యాక్ట్‌లో ప్రత్యేకించి ఏర్పాటు చేసినవంటూ పెద్దగా లేవు. అప్పటికే ఐపిసిలో ఉన్న యాసిడ్ దాడులు, ఆత్మగౌరవానికి, స్త్రీ తత్వానికి భంగం కలిగించడం, అత్యాచారం, లైంగిక వేధింపులు తదితర మహిళా సంబంధిత నేరాలను క్రోడీకరించి ఒకే గొడుగు కిందికి తెస్తూ విస్తృతం చేశారు. ఒక్కో సెక్షనుకు క్లాజ్‌లు చేరుస్తూ విపులీకరించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి, నిందితుల్ని కఠినంగా శిక్షించడానికి ఇది ఉపకరిస్తుందని కేంద్రం ప్రకటించింది. నిర్భయ చట్టంలోని కీలకాంశాలపై సాక్షాత్తు పోలీసు అధికారులకే అవగాహన ఉండట్లేదు. ఫలితంగా దీని పరిధిలోకి వచ్చే కేసుల్ని సైతం మూసధోరణిలోనే పాతసెక్షన్ల కిందే నమోదు చేస్తున్నారు.

'నిర్భయ'లలో ఉన్న మూడు అత్యంత సున్నితాంశాల కారణంగా దీని కింద నమోదయ్యే కేసుల్లో శిక్షలు పడే అవకాశం అధికంగా ఉంటుంది. ఈ చట్టం కింద నమోదయ్యే కేసుల్లో వైద్యుల నివేదిక సైతం న్యాయస్థానంలో ఆధారంగా మారుతుంది. ఈ కేసుల దర్యాప్తును రెండు నెలల్లోనే పూర్తి చేసి అభియోగపత్రం దాఖలు చేయాల్సి ఉంటుంది. న్యాయస్థానం సైతం దీని విచారణను ఆరునెలల్లో పూర్తి చేసి తీర్పు ఇవ్వాలి. సాధారణ కేసుల్లో నిందితులకు 'బెనిఫిట్ ఆఫ్ డౌట్' అనే అంశం కలిసి వచ్చి నిర్దోషులుగా బయటపడుతుంటారు. అంటే సదరు నేరం నిందితుడు చేశాడో? లేదో? అని న్యాయమూర్తి భావించడం. అయితే నిర్భయ చట్టం కింద

మగువ మనసు

నమోదైన కేసులకు మాత్రం ఇది వర్తించదు. బాధితురాలు చెప్తోంది కాబట్టి కచ్చితంగా నేరం చేసి ఉంటారనే అంశం పరిగణనలోకి వస్తుంది. సాంకేతికంగా దీన్ని ప్రిజెమ్షన్ అంటారు. వీటివల్ల ఈ కేసుల్లో శిక్షల శాతం పెరిగి మరొకరు నేరం చేయడానికి భయపడే పరిస్థితి ఉత్పన్నమవుతోంది. ఇన్ని అవకాశాలు ఉన్నా అవగాహన లేమి కారణంగా అనేక కేసులు 'నిర్భయ' కింద నమోదు కావట్లేదు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, విదేశీ సంస్కృతి మోజులో యువత దారితప్పడం, తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సరైన సత్సంబంధాలు లేకపోవడం, మత్తుమందులు, వ్యసనాలకు బానిసలు అవుతున్న యువత, సినిమా, మాస్ మీడియాల్లో మితిమీరుతున్న అశ్లీల ప్రభావం, మహిళల్ని వ్యాపార వస్తువుగా చిత్రీకరిస్తున్న ప్రకటనలు, చదువుకునే వయస్సులో తల్లిదండ్రుల నిర్లక్ష్యం కారణంగా ఆకర్షణ, ప్రలోభాలకు లోను కావడం, విపత్కర పరిస్థితుల్లో యువతులు, మహిళలు ఆత్మవిశ్వాసం కోల్పోవడం వంటి అంశాలే అఘాయిత్యాలకు ప్రధాన కారణాలు. మహిళలపై జరుగుతున్న దారుణాల్లో సగం కూడా పోలీసు వరకు రావడం, రికార్డుల్లోకి ఎక్కడం జరగట్లేదు. దీనికి పరువు, కుటుంబ నేపథ్యం వంటి ఎన్నో కారణాలు ఉంటున్నాయి. బాధితుల మౌనంతో వస్తున్న ఈ ఉదాసీనత ముష్కరులు మరింత రెచ్చిపోవడానికి ఊతం అవుతుంది. ఈ అంశానికి సంబంధించి చట్టం, పోలీసులు బాధితులకు కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పించారు. మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి పరిధితో సమస్య లేకుండా ఎక్కడైనా ఫిర్యాదు చేయవచ్చు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాధితుల పేర్లు బయటకు రాకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటారు. అవసరమైతే నిందితుల అరెస్టు సంబంధించిన అంశాన్ని మీడియాకు తెలుపరు. ఇలాంటి కేసుల్లో వీలున్నంతవరకు మహిళా అధికారిణులకే దర్యాప్తు బాధ్యతలు అప్పగిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా దర్యాప్తు అధికారులే బాధితుల వద్దకు వస్తారు. న్యాయస్థానం కూడా బాధితుల్ని ప్రత్యేకంగా పరిగణిస్తుంది. వాదోపవాదానలన్నీ ఇన్ కెమెరాలోనే జరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం అత్యంత శక్తివంతమైనదని చెప్పుకున్న నిర్భయ చట్టం అమలులోకి వచ్చిన్పటికీ రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతూనే ఉన్నాయి. 'నిర్భయ'పై అవగాహన కల్పించడంలో సర్కారు విఫలం కావడమే ఇందుకు కారణం మరో కారణం మిగిలిన అంశాలను పట్టించుకోకపోవడం సమస్యను లోతుగా అధ్యయనం చేసి అది పునరావృతం కావడానికి కారణాలను గుర్తించాలి. వాటిని సాధ్యమైనంత వరకు కూకటివేళ్లతో సహా పెకిలించడానికి ప్రయత్నం చేయాలి. చట్టం తీసుకువచ్చి చేతులు దులుపుకున్న యంత్రాంగాలు ఈ కీలకాంశాలను పట్టించుకుని మార్పుకోసం ప్రయత్నం చేయాలి. చట్టం తీసుకువచ్చి చేతులు దులుపుకున్న యంత్రాంగాలు ఈ కీలకాంశాలను పట్టించుకుని మార్పుకోసం ప్రయత్నం చేయకపోవడం కూడా నిర్భయ తర్వాత కూడా అనేకమంది బలికావడానికి కారణమవుతున్నాయి. ❒



సలహా

➧ పచ్చికాకరకాయల రసాన్ని తేనె, ఉప్పు కొద్దిగా నీరు కలిపి బాగా రుబ్బి ఆరెంజ్ పీల్ పొడి కలిపి ముఖానికి ఫేస్ ప్యాక్ వేస్తే చర్మం కాంతులీనుతుంది.

➧ కొబ్బరి, బాదంనూనెల్ని సమపాళ్లలో కలిపి ఉంచుకుని ఓ అరచెంచా కళ్ల కింద, పెదవులు చుట్టూ మసాజ్ చేసి ఇరవై నిమిషాలాగి పాలతో కడిగేస్తుంటే కంటి కింద పెదవుల చుట్టూ ఉన్న నలుపు తగ్గుతుంది. రోజు మార్చి రోజు మోచేతులు, మోకాళ్లపై తాజా మీగడరాసి, నిమ్మచెక్క తీసుకొని, ఒక టేబుల్‌స్పూన్ పంచదార జల్లి, అది కరిగే వరకు స్క్రబ్ చేస్తుంటే శీతాకాలంలో చర్మం మృదువుగా ఉంటుంది. ❒



గోళ్లతో ఇంపు

కొందరికి గోళ్లు పెంచుకుని అందంగా తీర్చిదిద్దుకోవడ ఇష్టమైతే మరికొందరికి ఖాళీగా ఉన్నాం కదా అని ఎక్కడపడితే అక్కడ గోళ్లు కొరికేస్తుంటారు. దానివలన అనర్థాలు తెలుసుకోరు. మరి కొందరికి గోళ్లు పెంచుకోవడమంటే చాలా మక్కువ. వారు ఏకంగా గిన్నీస్ బుక్‌లోకి ఎక్కాలని గోళ్లను విపరీతంగా పెంచేస్తుంటారు. మరికొందరు సినీతారలు అందమైన రీతిలో తమ గోళ్లకు నెయిల్‌పాలిష్ వేసి మనకు అప్పుడప్పుడు సినిమాలలో కనిపిస్తుంటారు. అది వృత్తిపరంగా అయితేనే ఓకె. కానీ కొందరికి తాముచేసే పనికి ఆటంకాలవుతుంటాయి. ఉదాహరణకు కంప్యూటర్‌పై పనిచేసేవారికి, టైపింగ్ పనిచేసేవారికి ఈ గోళ్లు పెద్ద ఆటంకంగా తయారవుతాయి.

గోళ్లను ఎలా సంరక్షించుకోవాలి...

గోళ్లను అదేపనిగా కొరుకుతూ కూర్చోనవసరం లేదు. వారానికో లేక రెండు వారాలకో ఒకసారి కట్ చేసుకోవాలి. అంతేకాదు అందులో మట్టి పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలి. ఒక్కొక్కసారి చుట్టూ వాపు ఏర్పడి భరించలేని నొప్పి వస్తుంది.

అలాంటప్పుడు ఇంట్లోనే బియ్యపుపిండిని తయారుచేసుకుని అందులో పాలు, అలోవీరా పేస్ట్ (కలబంద గుజ్జు)ను కలిపి మెత్తగా చేసుకుని అందులో రెండు చుక్కల నిమ్మరసాన్ని వేసిన మిశ్రమాన్ని గోరుపై వాపు వున్న భాగంలో రాయాలి.

మార్కెట్లో దొరికే చౌక నెయిల్ పాలిష్‌ల జోలికి వెళ్లవద్దు. గోళ్లరంగును వేసుకునే ముందు దానికి ముందర హార్డ్‌నర్‌ను తప్పక వాడవలెను. చిన్నప్పటి నుంచే బలవర్థక ఆహారం తీసుకోవడం, విటమిన్ శాతం అధికంగా ఉండే పండ్లు, ఆకుకూరలు తింటే మన ఆరోగ్యంతో పాటే ఆరోగ్యవంతమైన గోళ్లు తయారవుతాయి. కొందరు షూస్‌ని బాగా టైట్‌గా తొడుగుతారు. ఈరకంగా కూడా కాలిగోళ్లు బాగా నలిగిపోయి గోళ్లలో నీరు ఏర్పడి దాని వెంబడే వేళ్లపై కూడా ప్రభావం చూపిస్తుంది. ❒



థైరాయిడ్ లోపానికి మష్రూమ్స్‌తో చెక్

పెట్టవచ్చునని ఆరోగ్యనిపుణులు అంటున్నారు. థైరాయిడ్ లోపానికి కారణాలలో ఒకటి శరీరంలో సెలీనియం తగ్గుదల లేదా సెలీనియం హీనతకు గురికావడం, మృదువైన పుట్టగొడుగులలో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. అందుచేత వారానికి రెండు లేదా మూడుసార్లు మష్రూమ్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్యనిపుణులు సూచిస్తున్నారు. మధుమేహగ్రస్తు లకు, హృద్రోగ వ్యాధిగ్రస్థులకు ఎంతో మేలు చేస్తుంది. ఇకపోతే ఆకుపచ్చని క్యాలీఫ్లవర్ టైపులో ఉండే గ్రీన్ లీఫీ వెజిటేబుల్ బ్రోకోలీని తీసుకోవడం ద్వారా థైరాయిడ్‌ను నయం చేసుకోవచ్చు. కోడిగుడ్లు, స్ట్రాబెర్రీ,మీట్ లివర్, టమాట, కొబ్బరి, గోధుమలు, గుడ్డు, రెడ్‌మీట్ వంటివి తీసుకోవడం ద్వారా థైరాయిడ్ సమస్య ఉండదని ఆరోగ్యనిపుణులు అంటున్నారు. ❒



• ఫొటో లుక్: రాశిఖన్నా

కొత్తవాళ్లతోనే



దర్శకుడు తేజ చేస్తున్న రెండు చిత్రాల్లో ఒకటి విక్టరీ వెంకటేష్ చిత్రం కూడ ఉంది.. సురేష్ ప్రొడక్షన్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రంలో వెంకటేష్ ప్రొఫెసర్‌గా కన్పించనున్నారు.. ఫ్యామిలీ థ్రిల్లర్‌గా ఉండనున్న ఈచిత్రంలో ప్రధాన తారాగణం మినహా మిగతా నటీనటులందరూ కొత్తవాళ్లే ఉండేలా చూసుకుంటున్నారు.. ఇందులో ఒక కీరోల్ కోసం నారా రోహిత్‌ను ఇంతకు ముందే ఫైనల్ చేసిన సంగతి తెలిసిందే.. రెగ్యులర్ కథలను దూరం పెట్టి భిన్నత్వం ఉన్న స్క్రిప్టులను మాత్రమే ఒప్పుకుంటున్న వెంకటేష్ చేస్తున్న చిత్రం కావటంతో ఇందులో ఎలాంటి కొత్తదనం ఉంటుందో చూడాలని ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.. త్వరలోనే ఈచిత్రం రెగ్యులర్‌షూటింగ్ మొదలు కానుంది.



ఇండస్ట్రీ బాగుండాలి: బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ, నయనతార, హరిప్రియ,నటాషా దోషి నటించిన చిత్రం జై సింహా.. కెఎస్ రవికుమార్ దర్శకత్వం వహించనగా సి.కల్యాణ్ నిర్మాత సంక్రాంతికికానుకగా జనవరి 12న విడుదలైన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సక్సెస్‌మీట్‌లో డిస్ట్రిబ్యూటర్స్ పార్ధసారధిరెడ్డి, శివారెడ్డి, శక్తిపిక్చర్స్ రమేష్, విజయ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొని సినిమా సక్సెస్ పట్ల తమ సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా హీరో బాలకృష్ణ మాట్లాడారు.. మన సి.కల్యాణ్ సివిరావు గారు నిర్మించి జైసింహా సినిమా రూ.90 కోట్ల క్లబ్‌లో చేరింది.. నేను మద్రాసులో ఉన్నపుడుసినిమా కొన్నవాళ్ల మధ్య ఫంక్షన్లు ఎక్కువగా జరిగేవి.. అలాంటి సిట్యూవేషన ఈ రోజు కనపడుతోందన్నారు.. ఇవాళ నిర్మాతల పరిస్థితి మనకు తెలుసు. కానీ నేను భిన్నంగా నా సినిమాలకు నిర్మాతలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తానని అన్నారు. గతంలో నేను కల్యాణ్‌గారితో కలిసి పరమవీర చక్ర చేశాను ఆ సినిమాకు నేషనల్ ఇంటిగ్రిటీ అవార్డు కూడ వచ్చిందన్నారు. ఇపుడు జైసింహా మంచి సక్సెస్‌ను సాధించిందన్నారు. ఈ సక్సెస్‌తో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు.. నాకు రికార్డులు ముఖ్యం కాదు. ఇండస్ట్రీ బాగుండాలి.. అందరి సినిమాలు బాగుండాలని కోరుకునేవాడినని అన్నారు. అందరిబాగోగులు దృష్టిలోపెట్టుకుని సినిమాలు చేస్తానన్నారు.. కెఎస్ రవికుమార్‌గారితో సినిమా చేయాలనే కోరిక ఎనిమిదేళ్లకు నెరవేరిందన్నారు..



స్కెచ్..అందరికీ నచ్చుతుంది



విక్రమ్, తమన్నా జంటగా రూపొందిన చిత్రం స్కెచ్.. తమిళలో, కన్నడ, భాషల్లో పెద్ద హిట్ అయ్యింది ఈచిత్రాన్ని తెలుగులో నిర్మాత డి.సురేష్ బాబు విడు దల చేయనున్నారు. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడారు.. తొలుత డి.సురేష్ బాబు మాట్లాడుతూ,ఇండస్ట్రీకి మంచి సినిమాలు అవసరం అన్నారు. విక్రమ్ తనకు చాలా మంచి సేన్నహితుడని, తను చిన్న రేంజ్ నుంచి పెద్ద స్టార్‌గా ఎదిగారని, 25 ఏళ్ల క్రితం తనని కలిసినపుడు ఎలా ఉన్నారో ఇపుడుఅలాగే ఉన్నారన్నారు.. సెన్సార్ పూర్తికాగానే చిత్రం రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారని తెలిపారు. విజయ్ చందర్ మాట్లాడుతూ తమిళంలో విడుదలైన స్కెచ్ చిత్రం పెద్దసక్సెస్ అయ్యిందని తెలుగులో కూడ పెద్ద సక్సెస్ సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. తమన్నా మాట్లాడుతూ, విక్రమ్‌గారితో పనిచేయాలని కెరీర్ ప్రారంభం నుంచి అనుకున్నానని, 10 ఏళ్ల తర్వాత ఆయన తో కలిసి నటించే అవకాశం కలిగిందన్నారు.. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు.. కమర్షియల్ అభిమానులకు నేను పెద్ద ఫ్యాన్‌అని, అలాంటి కమర్షియల్‌ఎలిమెంట్‌ను ఆధారంగా ఈసినిమా చేశార న్నారు.. విక్రమ్ మాట్లాడుతూ, తమిళం, కేరళ, కన్నడలో సినిమా పెద్దహిట్ అయ్యిందన్నారు .తెలుగులో తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. డి.సురేష్‌బాబుగారు సినిమాను విడుదల చేస్తుండటం ఆనందంగా ఉందన్నారు.. నిజఘటనలతో తెరకెక్కిన మూవీ అన్నారు.. తమన్నాతో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. తను మంచి నటి కాదు. బెస్ట్ డ్యానర్స్ కూడ అని కమర్షియల్ సినిమానే అయినా రొమాన్స్ సీన్స్ అందరినీ ఆకట్టుకుంటాయన్నారు.. అంతేకాకుండా చిన్న మెసేజ్ కూడ ఉంటుందన్నారు.

వచ్చేనెల నుంచి కొత్త సినిమా



నేనే రాజు నేనే మంత్రి విజయం తర్వాత రానా తెలుగలో చేయబోతున్న సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ సినిమాను నిర్మించబోతోంది.. దొంగాట, కిట్టుగాడు ఉన్నాడు జాగ్రత్త సినిమాలకు దర్శకత్వం వహించిన వంశీ కృష్ణ ఈసినిమాకు దర్శకత్వం వహించను న్నారు.. ఈసినిమా టైగర్ నాగేశ్వర్‌రావు జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్క బోతోంది.. టైగర్ నాగేశ్వర్‌రావ్ ఓ గజదొంగ.. ఆంగ్లేయుల చేత రాబిన్‌హుడ్ అన్పించుకున్న ఆయన పాత్రలోరానా కన్పించనున్నారు.. గత నెలలోనే రానా ఈసినిమానుచేయటానికి అంగీకరించారు.. ప్రస్తుత ప్రీ ప్రొడక్షన్ పనులుజరుపుకుంటున్న ఈసినిమా వచ్చే నెలలో ప్రారంభం కానుంది.. ఈసినిమాలో నటించబోయే ఇతర నటీనటులు సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడి కానున్నాయి.

ఆ నిర్మాతలతోనే



నితిన్ ప్రస్తుతం కృష్ణ చైతన్య దర్శకత్వంలో గుర్తుందా శీతాకాలం.. సినిమాలో నటిస్తున్నారు. మేఘా ఆకాష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సినిమా షూటింగ్ దాదాపు పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. ఈసినిమా తర్వాత నితిన్ శ్రీనివాస కల్యాణం సినిమాలో నటిస్తున్నారు.. సతీష్ వేగ్నేష్ దర్శకత్వం వహిస్తుండగా, దిల్‌రాజు నిర్మిస్తున్నారు.. పూజాహెగ్డే ఈసినిమాలో హీరోయిన్.. ఈసినిమా తర్వాత నితిన్ 14 రీల్స్ సంస్థలో సినిమా చేయబోతున్నారు. దర్శకుడు ఎవరనేది త్వరలో తెలియనుంది.. ప్రస్తుతం ఈనిర్మాతలు నితిన్ మూవీ కోసం కథలు వింటున్నారని సమాచారం.. ఈ ప్రాజెక్టుపై స్పష్టమైన ప్రకటనకోసం వేచిచూడాల్సిందే.

అడవిశేష్, శివాజీ జంటగా



లక్ష్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అడివి శేష్ హీరోగా ఓ కొత్త చిత్రం షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది.. వెంకట్‌రెడ్డి దర్శకత్వంలో ఎంఎల్‌వి సత్యనారాయణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. హిందీలో ఘనవిజయం సాధించిన 2 స్టేట్స్ చిత్రానికి తెలుగు రీమేక్ ఇది.. రాజశేఖర్ జీవిత తన శివాని ఈచిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. శివాని తొలిచిత్రం కోసం ఎన్నో కథలు విన్నప్పటికీ నటనకు ఎంతో ఆస్కారం ఉన్న ఈ కథను ఎంచుకోవటం విశేషం.. బ్యూటిఫుల్ లవ్ అండ్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా తెరకెక్కనుంది. దర్శకుడు వెంకట్‌రెడ్డి వివి వినాయక్‌తో అసోసియేట్ గా చాలా చిత్రాలకు పనిచేశారు.. ఈసినిమాకు సంబంధించిన మిగతా నటీనటుల వివరాలు త్వరలోనే నిర్మాతలు ప్రకటిస్తారు.. ఈచిత్రానికి సంగీతం అనూప్ రూబెన్స్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎంఎస్ కుమార్

మహానటిని గుర్తుచేస్తూ

కీర్తిసురేష్ ప్రధాన పాత్రలో యువ దర్శకుడు నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్న చిత్రం మహానటి.. చివరి దశ షూటింగ్‌లో ఉంది.. అలనాటి నటి సావిత్రి జీవితం ఆధారంగా రూపొందుతున్నసినిమా కావటంతో దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. ఇకపోతే తాజాగా సెట్‌సలో కీర్తిసురేష్ టీం సభ్యులందరికీ బంగారు కాయిన్స్ బహూకరించిందట.. సావిత్రి కూడ అప్పట్లో సినిమా సెట్స్‌లో మెంబర్స్ అందరికీ ఇలాగే గోల్డ్ కాయిన్స్ ఇచ్చేవారని, కీర్తిసురేష్ ఆమె పాత్రలో నటించటం మాత్రమే కాక నిజజీవితంలో ఆమెను గుర్తుచేశారని టీం మొత్తం అంటున్నారట.. దుల్కర సల్మాన్, మోహన బాబు,సమంత వంటి స్టార్ నటీనటులు నటిస్తున్న ఈచిత్రాన్ని మార్చి 29న విడుదల చేయనున్నారు.

పాత్రికేయురాలిగా



డాక్టర్ మోహన్‌బాబు ప్రధానపాత్రలో నటిస్తున్న గాయత్రి చిత్రం వచ్చేనెల 9న విడుదల కానుంది.. సంక్రాంతికి విడుదలైన టీజర్‌కు స్పందన లభించింది.. మోహన్ బాబు ఓ పవర్‌పుల్ రోల్‌లో కన్పించనుం డటంతో చిత్రంపై అంచనాలు భారీగా పెరిగాయి. విష్ణు మంచు, శ్రియలు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. వారి లుక్స్‌కు కూడ విశేష స్పందన లభించి ంది. తాజాగా అనసూయ పాత్ర పరిచ య పోస్టర్‌ను విడుదల చేశారు.. అనసూయ శ్రేష్ట జయ రాం అనే ఇన్వెస్టిగేషన్ రిపోర్టర్‌గా కన్పిం చనుంది.. పోస్టంపై ఆమె తీక్షణ చూపులు పాత్రపై ఆసక్తి రేపుతోంది.. కథలో ప్రాధాన్యత ఉండే పాత్ర అని తెలుస్తోంది. ఫిబ్రవరి 9న గాయత్రి చిత్రాన్ని డాక్టర్ ఎం. మోహన్‌బాబు శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్‌పై నిర్మించగా, విని యానా, విద్యా నిర్వాణ సమర్పిస్తున్నారు.

పెట్టిన ప్రతిపైసా స్క్రీన్‌పై కన్పిస్తుంది

లేడీ సూపర్‌స్టార్ అనుష్క నటించిన 'భాగమతి' చిత్రం ఈనెల 26న విడుదల కానుంది.. ఈ సందర్భగా ఈసినిమాకు అద్భుతమైన సెట్స్ వేసిన ఆర్ట్ డైరెక్టర్ రవీందర్ మీడియాతో మాట్లాడారు.



సినిమా కోసం చేసిన బంగ్లా సెట్ గురించి చెప్పండి?

కథ పరంగా సినిమాకు 300 ఏళ్ల క్రితం నాటి బంగళా కావాలి.. దాని కోసం ఎంతో రీసెర్చ్ చేసి కొత్త టెక్నాలజీని ఉపయోగించి డిజైన్ తయారు చేసి కేవలం 29 రోజుల్లో బంగళా సెట్‌నువేశాం.

వర్క్ మొత్తం పూర్తయ్యాక దాన్ని చూసి టీం ఎలా రియార్ట్ అయ్యింది?

సెట్‌చూసి అందరూ ఆశ్చర్యపోయారు.. నిజానికి సెట్‌భారీతనం, లుక్ ఇంకాస్త ఎక్కువ కష్టపడి బెటర్ అవుట్‌పుట్ ఇచ్చేలా దోహదపడింది

బంగళా డ్యాక్‌డ్రాప్‌లో జరిగే హార్రర్ సినిమాను ఇదివరకే చూశాం.. మరి భాగమతిలో కొత్తగా ఏముంటుంది?

భాగమతి పూర్తిస్థాయి హారర్ చిత్రంకాదు.. హారర్ కంటెంట్ కొంత మాత్రమే ఉంటుంది.. ఇతర సినిమాలకి దీనికి పోలీక ఉండదు. సుమారు 45 రోజులపాటు బంగళా లో షూటింగ్ జరిపాం.. అక్కడ షూట్ చేసిన సన్నివేశాలు సినిమాకే హైలెట్‌గా నిలుస్తాయి

పరిశ్రమలోనే ఇదొక కాస్ట్లీ సెట్ అనే టాక్ ఉంది.. దానికి మీ కామెంట్?

అవును నిజమే. ఈ సెట్ మీద ఎక్కువ ఖర్చుచేశాం.. పెట్టిన ప్రతిపైసా స్క్రీన్‌పై కనబడుతుంది.. ఇప్పటి వరకు నేను చేసిన వర్క్‌లో ఇదే బెస్ట్ అని చెప్పగలను.

ఇంతకీ సినిమా ఎలా ఉండబోతోంది?

మంచి సినిమా చేశామని అంటున్నారు. అందరినీ మెప్పిస్తుందని నా నమ్మకం.

వర్క్ మొదలుపెట్టేముందే మొత్తం స్క్రిప్టు విన్నారా?

అవును విన్నాను. ఏసినిమాకైనా అలాగే వింటాను.. అపుడే సినిమా యొక్క కాన్సెప్ట్ అర్ధమై ఎలాంటి సెట్స్ కావాలో అలాంటివి ఇవ్వగలం.

మీ తదుపరి ప్రాజెక్టులు ఏంటి?

ప్రస్తుతం మారుతి, నాగచైతన్యల సినిమా, మోహన్‌కృష్ణ ఇంద్రగంటి సినిమా చేస్తున్నాను.. ఈ మధ్యే సుధీర్‌వర్మ ప్రాజెక్టు ఒప్పుకున్నాను. ఒక తమిళ సినిమా కూడ చేస్తున్నాను.

కార్పొరేట్, వ్యక్తిగత పన్నుపరిమితులపైనే అన్ని ఆశలు!

అరుణ్‌జైట్లీ కొత్త బడ్జెట్‌పై కార్పొరేట్ మేనేజర్ల అంచనాలు



న్యూఢిల్లీ, జనవరి 23: కేంద్ర బడ్జెట్ మరో వారం రోజుల్లో ప్రవేశపెడుతున్న తరుణంలో వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితుల తగ్గింపుతోపాటు ఆర్థికసంవత్సరాన్ని కేలండర్ సంవత్సరానికి తీసుకురావాలని ఎక్కువ మంది పన్నులరంగనిపుణులు కోరుతున్నారు. ఆర్థికసంవత్సరం మార్చి-ఏప్రిల్‌తో ముగిస్తే కేలండర్ సంవత్సరం జనవరి డిసెంబరుగా కొనసాగుతున్నది. ప్రస్తుతం ఆర్థికసంవత్సరాన్ని సైతం మార్చేలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నందున పన్ను సంవత్సరాన్ని కేలండర్ సంవత్సరంగా మార్చాలన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. వ్యక్తిగత పన్ను, కార్పొరేట్‌పన్ను తగ్గింపులతోపాటు పన్నుబ్రేకులలో కూడా సడలింపులు ఇవ్వాలనికోరుతున్నారు. పిల్లలకు విద్య వంటి వాటిలో కూడా పన్ను మినహాయింపులు కోరుతున్నారు. దేశవ్యాప్తంగానే కాకుండా వివిధ సంస్థల్లో పనిచేసే 700 మందికిపైగా పనిచేస్తున్న మేనేజర్లను సర్వేచేస్తే అత్యధికశాతం అంటే 84శాతం మంది పన్నుసంవత్సరాన్ని కేలండర్ సంవత్సరానికి మార్చాలని సూచించారు. 52శాతం మంది మాత్రం వ్యవసాయ ఆదాయాన్ని సైతం పన్నుపరిధిలోనికి తీసుకురావాలని సూచించారు. ఆసక్తికరంగా మరో మూడోవంతు మేనేజర్లు అంటే 33శాతం మంది వ్యవసాయ ఆదాయంపై పన్ను విధింపును వ్యతిరేకించారు. సర్వేలో 64 మంది మేనేజర్లు అవధుల్లేని స్వేచ్ఛాయుత ఇ-మదింపులకు ప్రాధాన్యతనిచ్చారు. పన్నులశాఖ ఇటీవలే ఇ-అసెస్‌మెంట్లను జారీచేస్తోంది. పన్నుచెల్లింపుల దారులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించి అవినీతిని నిర్మూలించేందుకు ఇఅసెస్‌మెంట్ తోడ్పడుతుందని అంచనా. అయితే 20శాతంమంది ఇది ఎంత మాత్రం ప్రయోజనకారి కాదని అంటే మరో 16 శాతం మంది ఈ విధానం ఎంతవరకూ ఉపకరిస్తుందో చెప్పలేమన్నారు. కార్పొరేషన్ పన్నుల పరంగా చూస్తే దేశీయ కంపెనీలు 30శాతంనుంచి 25శాతానికి తగ్గించాలని సూచించారు. అదేస్థాయిలో వ్యక్తిగత పన్నుచెల్లింపుదారులకు సైతం ఉండాలని 86శాతంమంది సూచించారు. పన్నురేట్లను తగ్గించడం వల్ల మరింతగా నగదు వినియోగదారులకు చేరుతుందని వెల్లడించారు. దీనివల్ల దేశీయంగా డిమాండ్ పెరుగుతుందని అంచనావేసారు. వేతన ఉద్యోగులకు సెక్షన్ 80సిని మరింతగా పరిమితి పెంచాలని నిర్దిష్టమైన చెల్లింపులు, పెట్టుబడులకు ఈ మినహాయింపు పెరగాల్సి ఉందన్నారు. ప్రస్తుతం 1.50లక్షలవరకూ పరిమితి ఉందని, 80శాతం మంది 80సి మినహాయింపును 2.50 లక్షలకు పెంచాలనికోరారు. మరో20శాతం మంది రెండులక్షలు ఉండాలన్నారు. దీనివల్ల వ్యక్తిగత పన్నుచెల్లింపు దారులు మరింతగా పొదుపుచేస్తారని అన్నారు. పన్నులు ఆదాచేయగలిగే ఇన్‌ఫ్రా బాండ్లను మళ్లీ ప్రవేశపెట్టాలని కోరారు. 50వేల పరిమితికి వీటిని జారీచేయాలని కోరారు. 21శాతం మంది వీటిపై ఆదాయపుపన్ను తగ్గింపుపరిమితిని రూ.35 వేలుగా ఉంచాలని సూచించారు. ఇక విద్యారంగ పరంగా చూస్తే ఎక్కువ మంది సర్వేలో పాల్గొన్న ఆర్థికరంగ నిపుణులు 94శాతం మంది అదనపు తగ్గింపులు కూడా ఉండాలని కోరారు. తమపిల్లలకు విద్యాఖర్చుల్లో కనీసం పన్ను తగ్గింపుపరిమితిని రూ.50 వేలకు కుదించాలని సూచించారు. 55 శాతం మంది లక్ష రూపాయలుగా ఉంచాలని, 39 శాతం మంది సాలీనా 50వేలకు పరిమితి విధించాలని సూచించారు. ఇక ప్రాథమికంగా వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని 2.5 లక్షల నుంచి మూడు లక్షలకు పెంచాలని సూచించారు. 29శాతం మంది నాలుగు లక్షల వరకూ ఆదాయపుపన్నుమినహాయింపు ఉండాలన్నారు. మిగిలినవారు మినహాయింపు పరిమితి ఐదు లక్షలకు పెంచాలని సూచించారు. ఇక వైద్యఖర్చుల పరంగా పన్ను మినహాయింపు పరిమితి రూ.15 వేలుగా ఉందని, వీటిని 40వేలకు పెంచాలని కొందరు కోరితే మరికొందరు 30వేలకుపెంచాలని సూచించారు. ప్రస్తుతం వేతన ఉద్యోగులు విద్యాభత్యం కింద నెలకు రూ.100 మినహాయింపు ఉందని, ఇద్దరు పిల్లలవరకూ మినహాయింపు ఉందని తేలింది. ఎక్కువశాతం మంది ఈపరిమితిని రూ.5వేలకు పెంచాలని ఒకొక్కర్కరికి ఐదువేలుగా ఉండాలని సూచించారు. 20శాతం మంది పిల్లల్లో ఒక్కొక్కరికీ రెండువేలు చొప్పున నెలసరి ఉండాలని చెపితే మరికొందరు నెలసరి మూడువేలుగా ఉండాలని సూచించారు. కంపెనీయాజమాన్యంఏదైనా ఉద్యోగులకు ఉచిత భోజనం కేటాయిస్తే రూ.50దాటితే పన్నుపరిధిలోకివస్తుంది. ఈపరిమితిని రూ.100 కు పెంచాలని కొందరు, రూ.200కు పెంచాలని మరికొందరు కోరారు. స్వయం సంపాదిత ఆస్తులపరంగా చూస్తే 50శాతం మందిమేనేజర్లు ఎవరికైతే సొంత ఇల్లు ఉందో వారికి గృహరుణాలతగ్గింపు పరిమితిని రూ.2 లక్షలనుంచి ఐదులక్షలకు పెంచాలని కోరారు. 38శాతం మంది ఈ తగ్గింపు పరిమితిని రూ.3.50లక్షలకు పెంచాలని కోరారు. ప్రత్యేకించి వ్యక్తిగతఆదాయపుపన్నుపరిమితిపెంపుపైపే ఎక్కువ మంది మూడు లక్షలకు మొగ్గుచూపించడం విశేషం.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జిందాల్‌స్టీల్	290.75	10.28
బయోకాన్	641.80	6.42
ఇన్ఫోసిస్	1175.20	2.16
ప్రెస్టీజ్	318.05	1.92
హిండాల్కో	264.80	3.80
ఐటిసి	389.20	1.78
ఎన్ఎండిసి	149.45	3.68
జెట్‌ఎయిర్‌వేస్	795.50	1.65
ఓఎన్‌జిసి	207.15	3.60
టెక్‌మహీంద్ర	587.85	3.21
అపోలోటైర్స్	265.00	1.57

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

క్రిసిల్	1968.35	-1.20
గ్రాసిమ్	1223.15	-1.18
ఇన్‌ఫ్రాటెల్	339.25	-1.15
డిసిబిబ్యాంకు	185.00	-1.10
అంబుజాసిమెంట్స్	263.00	-2.16
ఎసిసి	1793.95	-1.92
టాటామోటార్స్	418.05	-0.83
నెస్లేఇండియా	7595.00	-0.83
ఏసియన్‌పెయింట్స్	1167.85	-0.75
కోల్‌పాల్	1154.70	-1.42
అజంతాఫార్మా	1565.40	-1.32

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (24- 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	412	Vijayawada
గోదావరి	412	Godavari
విశాఖపట్నం	412	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	447	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	464	Kolkata
బెంగళూరు	408	Bangalore
నమక్కల్	390	Namakkal

బులియన్ ధరలు

	23 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30700	30600
22 క్యారెట్లు (10గ్రా)99.5	28820	28720
వెండి .999 (కేజి)	41952	42446
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30680	30580
22 క్యారెట్లు (10గ్రా)99.5	28800	28700
వెండి .999 (కేజి)	41943	42464
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30720	30610
22 క్యారెట్లు	28840	28730
వెండి బార్ (కేజి)	41964	42456
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30770	30650
22 క్యారెట్లు (10గ్రా)	28890	28770
వెండి (కేజి)	41983	42482
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30720	30610
22 క్యారెట్లు (10గ్రా)99.5	28840	28730
వెండి .999 (కేజి)	41952	42446
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30720	30610
22 క్యారెట్లు	28840	28730
వెండి బార్ (కేజి)	41952	42446

రూ.3లక్షలకు ఆదాయపు పన్నుపరిమితి పెంపు!

ఎస్‌బిఐ అంచనాలు

న్యూఢిల్లీ, జనవరి 23: ఆర్థిక బడ్జెట్ మరికొన్ని రోజుల్లో పార్లమెంటు ముందుకు రానున్న నేపథ్యంలో అంచనాలు భారీగా నెలకొంటున్నాయి. తాజాగా ఎస్‌బిఐ ఆకర్షణీయమైన నివేదికను వెల్లడించింది. ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని 3లక్షల రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉందని నివేదించింది. ముఖ్యంగా ఏడోవేతన కమిషన్ తర్వాత ఉద్యోగుల ఆదాయాలు పెరిగిపోయాయని, ఈ నేపథ్యంలో ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత 2.50లక్షల రూపాయల నుంచి మూడు లక్షల రూపాయలకు పెంచాలని ఎస్‌బిఐ తన తాజా నివేదికలో పేర్కొంది. తద్వారా దాదాపు 75 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని నివేదించింది. దీని మూలంగా ప్రభుత్వానికి కేవలం 7,500కోట్ల మేర భారం పడుతుందని పేర్కొంది. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న తరుణంలో ఎస్‌బిఐ ఇకోరాప్ నివేదిక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆదాయపన్ను మినహాయింపు పెంపుతోపాటు, గృహ రుణంపై చెల్లించే వడ్డీకి సంబంధించిన మినహాయింపు పరిమితిని ప్రస్తుతమున్న 2 లక్షల రూపాయల నుంచి 2.50లక్షల రూపాయలకు పెంచాలని కోరింది. దీంతో హోంలోన్ గ్రహీతలు సుమారు 75లక్షల మందికి లబ్ధి చేకూరుతుదని వెల్లడించింది. అంతేకాకుండా బ్యాంకుల్లో సేవింగ్స్ డిపాజిట్లు పెరిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నివేదిక సూచించింది. దీంతోపాటు సేవింగ్స్ టర్మ్ డిపాజిట్ల కాలపరిమితిని ఐదేళ్ల నుంచి మూడేళ్లకు తగ్గించాలని సూచించింది. ఈ డిపాజిట్లను మిన



హాయింపు లభించే ఇఇఇ పన్ను విధానంలోకి తీసుకురావాలని కోరింది. అంతేకాకుండా వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, మౌలిక సదుపాయాలు, అందుబాటు ధరల్లో గృహ సదుపాయ కల్పనకు తగిన ప్రాధాన్యం కల్పించాలని సూచించింది. మౌలిక సదుపాయాలకు మద్దతు అందించడం, కార్మికుల నైపుణ్య శిక్షణ లాంటి ఇతర చర్యలు తీసుకోవాలని ఎస్‌బిఐ నివేదిక పేర్కొంది.

అపోలో మైక్రోసిస్టమ్స్ మెరుపులు

న్యూఢిల్లీ, జనవరి 23: హైదరాబాద్‌కు చెందిన అపోలో మైక్రో సిస్టమ్స్ కంపెనీ స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌లో మెరుపులు మెరిపించింది. ఈ కంపెనీ షేరు బిఎస్ఇలో ఇష్యూ ధర రూ.275లో పోలిస్తే 74శాతం లాభంతో రూ.478వద్ద లిస్టైంది. ఇష్యూ ధరతో పోలిస్తే 65శాతం లాభంతో రూ.454వద్ద ముగిసింది. ఇంట్రాడేలో రూ.480 గరిష్టస్థాయిని తాకింది. ఎన్ఎస్ఇలో రూ.465వద్ద లిస్టైన ఈ షేర్ ఇంట్రాడేలో రూ.480గరిష్టస్థాయిని తాకి చివరకు రూ.442వద్ద ముగిసింది. బిఎస్ఇలో 1.7 లక్షలు,ఎన్ఎస్ఇలో1038లక్షలషేర్లు ట్రేడయ్యాయి.

రికార్డులు తిరగరాస్తున్న స్టాక్ మార్కెట్లు

భారీస్థాయికి సెన్సెక్స్, నిఫ్టీల పెరుగుదల

ముంబయి,జనవరి 23: మార్కెట్లుమరోసారి రికార్డు స్థాయికి ఎగబాకాయి. ఎన్ఎస్ఇ సూచి నిఫ్టీ 11వేల మార్కును అధిగమిస్తే బిఎస్ఇ సూచి సెన్సెక్స్ 36వేల పాయింట్లను అధిగమించింది. 30షేర్ బిఎస్‌సి సూచి సెన్సెక్స్ 341.97పాయింట్లుపెరిగి 36,139.98 పాయింట్లకు చేరుకుంటే 50షేర్ ఎన్ఎస్‌సి నిఫ్టీ 117.50 పాయింట్లు పెరిగి 11,083.70 పాయింట్లను తాకింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో కూడా 36,170.83 పాయింట్లకు పెరిగింది. అంతకు ముందురోజు రికార్డు 35,798.01 పాయింట్లను అధిగమించింది. సెన్సెక్స్ ఐదు ట్రేడింగ్‌లలోనే చారిత్రక రికార్డుస్థాయిని దాటేసింది. 35 వేలనుంచి 36వేల పాయింట్లకు చేరుకుంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 11వేల మార్కును అంతకు ముందు పదివేల పాయింట్లనుంచి సునాయాసంగా అధిగమించింది. మంగళవారం ఇంట్రాడేలో కూడా నిఫ్టీ 11,092.90 పాయింట్లను అధిగమించింది. అంతకుముందు రోజు 10,966.20 పాయింట్ల స్థానంలోనే మరింతగా ముందుకు కదిలింది.ప్రపంచ ఆర్థికసంస్థ జిడిపి అంచనాలను 6.7శాతంగా ఉంటుందని ప్రకటించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులపై నివేదిక ఇస్తూ భారత్‌ఆర్థిక వ్యవస్థ 7.8శాతం 2019 నాటికి చేరుతుందని అంచనా వేసింది. భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఆర్థికవ్యవస్థ కూడా అదేస్థాయిలో వృద్ధి సాధిస్తుందని అంచనా వేసింది. అమెరికా సెనెట్ తాత్కాలిక వ్యయబిల్లుకు ఆమోదం పలికి షట్‌డౌన్‌కు తెరదించడంతో దేశీయంగా కూడా సెంటిమెంట్ బలపడింది. వినియోగరంగ ఉత్పత్తులకంపెనీలు మినహాయించి బిఎస్ఇలో అన్ని సూచీలు కూడా లాభాల్లోనే ముగిసాయి. వీటిలో మెటల్‌సూచి ఎక్కువ పెరిగింది. 4.29 శాతంగా ఉంది. ప్రభుత్వరంగసంస్థల సూచి 2.15 శాతం, చమురుగ్యాస్ 1.93శాతం, బ్యాంకింగ్ 1.63శాతం పెరిగితే వినియోగరంగ ఉత్పత్తులు మాత్రం 0.33శాతంగా నిలిచింది. సెన్సెక్స్‌లో టాప్ ఐదు లాభాలు పొందిన సంస్థల్లో భారతీయ స్టేట్‌బ్యాంకు 3.84శాతం, టాటాస్టీల్ 3.72శాతం, ఓఎన్‌జిసి 3.6శాతం, ఐసిఐసిఐబ్యాంకు 3.06 శాతం, కోల్ ఇండియా 3.04శాతం, పెరిగాయి. నష్టాల సంస్థల్లో విప్రో 1.78శాతం, టాటా మోటార్స్ 0.83శాతం, ఏసియన్ పెయింట్స్ 0.76శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.64శాతం, టిసిఎస్ 0.32శాతం చొప్పున దిగజారాయి. స్టాక్‌బ్రోకర్స్ అంచనాలను పరిశీలిస్తే అంతర్జాతీయ మార్కెట్ల సానుకూలధోరణులు, పటిష్టమైన నగదు లభ్యత వంటివి విదేశీ నిధుల రాకతో కూడా కొంత పెరిగాయని చెపుతున్నారు. ఇన్వెస్టర్లు బడ్జెట్ అంచనాలపై ఎక్కువ దృష్టిపెట్టారు. ఇక కార్పొరేట్ ఆర్థికఫలితాలపరంగా సానుకూలంగా ఉన్నాయి.



స్థూల ఆర్థికగణాంకాలు మార్కెట్ల కదలికను పర్యవేక్షిస్తున్నట్లు మార్కెట్ స్మిత్ హెడ్ సుధాకర్ పట్టాభిరామన్ వెల్లడించారు. విదేశీ పోర్టుఫోలియోఇన్వెస్టర్లు 1567.51 కోట్ల పెట్టుబడులు ముందు రోజు మార్కెట్లలో కుమ్మరించారు. ఆసియా మార్కెట్లు సైతం మంగళవారం ముందుకు కదిలాయి. మూడురోజుల ప్రభుత్వ షట్‌డౌన్ తర్వాత వాల్‌స్ట్రీట్ ప్రధాన సూచీలు రికార్డుస్థాయికి పెరిగాయి. డాలర్ కరెన్సీ ఇందుకు మద్దతు పలికింది. స్వల్పకాలిక ఫండింగ్ బిల్లుకు అమెరికా రెండుసభలు ఆమోదించడంతో మార్కెట్లకు ఊతం లభించింది. ఎంఎస్‌సిఐ సూచి ఆసియా పసిఫిక్‌లోని జపాన్ బైటప్రాంతషేర్లు 0.2శాతంపెరిగాయి. ఆస్ట్రేలియన్ షేర్లు 0.7శాతం,దక్షిణకొరియా కోస్పిషేర్లు 0.5శాతంపెరిగాయి. జపాన్‌నిక్కీ 0.45శాతం పెరిగింది. అమెరికా స్టాక్స్ సోమవారం వాల్‌స్ట్రీట్ ప్రధాన రికార్డులను తిరగరాసాయి. అమెరికాసెనేటర్లు ఫెడరల్‌ప్రభుత్వ షట్‌డౌన్‌కు తెరదించడమే ఇందుకుకీలకం. ప్రభుత్వం యధావిధిగా పనిచేసేందుకువీలుగా సెనెటర్లు వ్యయబిల్లుకు ఆమోదం తెలపడమే ఇందుకుమూలం అని నిపుణుల అంచనా.

జియోతో పోటీపడుతున్న ఎయిర్‌టెల్

ముంబై, జనవరి 23: రిలయన్స్ జియోను ఎదుర్కొనడానికి టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ డేటా రేట్లను తగ్గిస్తూనే ఉంది. అంతేకాకుండా తాను అందించే ప్యాక్‌ల వాలిడిటీ పెంచడం, డేటాను ఎక్కువగా ఆఫర్ చేయడం కూడా చేస్తూ ఉంది. తాజాగా మరో మూడు ప్రీపెయిడ్ ప్యాక్‌లను ఎయిర్‌టెల్ సమీక్షించింది. దీనిలో 199రూపాయల ప్యాక్, 448రూపాయల ప్యాక్, 509 రూపాయల ప్యాక్ ఉన్నాయి. ఈ మూడు ప్యాక్‌లపై ఇక నుంచి రోజుకు 1.4జిబి డేటాను ఆఫర్ చేయనున్నట్లు ఎయిర్‌టెల్ పేర్కొంది. అంతకుముందు ఈ ప్యాక్‌లపై రోజుకు కేవలం 1జిబి డేటాను మాత్రమే యూజర్లు పొందేవారు. రోజువారీ డేటా పరిమితిని పెంచడమే కాకుండా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజు 100ఎస్ఎంఎస్‌లను అందిస్తోంది. రూ.199 ప్యాక్ వాలిడిటీ 28 రోజులు కాగా, రూ.448ప్యాక్ వాలిడిటీ 82 రోజులు, రూ.509ప్యాక్ వాలిడిటీ 90రోజులుగా ఉంది. అప్‌డేట్ చేసిన ఈ మూడు ప్యాక్‌లు రిలయన్స జియోకు డైరెక్ట్ పోటీగా



ఉన్నాయి. ఎయిర్‌టెల్‌రూ.199,ప్రీపెయిడ్ ప్యాక్స్, డేటా ఆఫర్ రూపాయలప్యాక్, జియో 198 రూపాయల ప్యాక్‌కు గట్టిపోటీఇస్తోంది. జియో తన 198ప్యాక్‌పై రోజుకు 1.5జిబి డేటాను యూజర్లకు అందిస్తుండగా, ఎయిర్‌టెల్ 1.4జిబి డేటాను ఆఫర్ చేస్తోంది. అదేవిధంగా ఎయిర్‌టెల్ 448రూపాయల ప్యాక్, జియో 498రూపాయల ప్యాక్‌కు పోటీగా ఉంది. ఈ ప్యాక్‌పై కూడా రోజుకు 1.5జిబి హైస్పీడ్ డేటాను 84రోజుల పాటు ఆఫర్ చేస్తోంది. ఇక చివరిగా 509రూపాయల ప్యాక్, జియో 498రూపాయల ప్యాక్‌కు పోటీ ఇస్తుంది. ఈ మూడు ప్యాక్‌లు మాత్రమే కాక, ఎయిర్‌టెల్ 349 రూపాయల ప్యాక్‌ను అప్‌డేట్ చేసింది. దీని పై రోజుకు 2.5జిబి డేటాను ఆఫర్ చేయనున్నట్లు ఇటీవలే ప్రకటించింది. మిగతా ప్రయోజనాలన్నీ అదేవిధంగా ఉండనున్నాయి. ప్రస్తుతం సమీక్షించిన ప్యాక్‌లు, వెబ్‌సైట్‌లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇంకా మై ఎయిర్‌టెల్ యాప్‌లో కంపెనీ అప్‌డేట్ చేయలేదు. ఎయిర్‌టెల్ కూడా వీటిపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

క్యాటరింగ్ సేవల్లో ఎఫ్ఎస్‌టిసి

హైదరాబాద్, జనవరి 23: భారతదేశంతోపాటు ఇరుగుపొరుగు దేశాల్లోని యావత్ విమానయాన రంగంలో సేవలు అందించేందుకు నిర్వహణకు ఫైట్ స్టిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్ (ఎఫ్ఎస్‌టిసి) సిద్ధమైంది. ఈ సంస్థ ప్రధాన కేంద్రం గురుగావ్‌లో ఉంది. కానీ భారత పౌర విమానయాన రంగం వృద్ధి డిమాండ్లు మాత్రం అంచనాలకు మించి ఉన్నాయి. ఎఫ్ఎస్‌టిసి భారత్ సిఇఒ, డైరెక్టర్ కెప్టెన్ డిఎస్ బస్రాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ భారతం కేంద్రంగా పనిచేస్తున్న పౌర విమాన సంస్థలకు అవసరమైన సేవలందించేందుకు హైదరాబాద్‌లోని స్టిమ్యులేషన్ కేంద్రం ఏర్పాటైందన్నారు. వివిధ రకాల స్టిమ్యులేషన్ యంత్రాలు గల బోయింగ్, ఎయిర్‌బస్, ఎటిఆర్ అండ్ డాష్8 వంటి విభిన్నమైన బ్రాండ్ విమానాలకు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామని, తొలిదశలో, మూడోదశలో ఐదు స్టిమ్యులేర్లు అందిస్తూ విమానయాన రంగంలో డీ స్థాయి స్టిమ్యులేటర్ సర్వీసులు అందించే స్థాయికి చేరుకుంటామని ఆయనఅన్నారు. ఎఫ్ఎస్‌టిసి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్తమతరగతి బోధన అందిస్తోంది. ఈ సంస్థల్లో శిక్షణ పొందిన పైలట్లు దేశంలోని అని మేజర్ విమానయాన సంస్థలు ఇండిగో, విస్తారా, జెట్‌ఎయిర్‌వేస్, స్పైస్‌జెట్, ఎయిర్‌ఏసియా, గోఎయిర్, అలయన్స్ఎయిర్,ఎయిర్ ఇండియా వంటి సంస్థల్లో విధులు నిర్వహిస్తున్నారు.

భారత్‌కు వాట్సాప్ బిజినెస్ యాప్

ముంబై, జనవరి 23: సోషల్ మీడియా దిగ్గజం వాట్సాప్ తన యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల లాంచ్‌చేసిన వాట్సాప్ బిజినెస్ యాప్‌ను ఇకపై ఇండియాలో అద్భుతమైన ఆఫర్లతో అందుబాటులోకి తీసుకొచ్చింది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి దీన్ని ఉచితంగా డోన్‌లోడ్ చేసుకోవచ్చు. ముఖ్యంగా ఆండ్రాయిడ్ యూజర్లకు దీన్ని అందుబాటులోకి వచ్చింది. స్వంతంగా వ్యాపారాలు కలిగిన ఎవరైనా దీన్ని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకుని తమ ఖాతాదారులకి నేరుగా టచ్‌లో ఉండొచ్చు. తద్వారా సులభంగా వ్యాపార కార్యకలాపాలను నిర్వహించుకోవచ్చు. చిన్న వ్యాపారస్తులు తమ కస్టమర్లతో టచ్‌లో ఉండేలా వాట్సాప్ బిజినెస్ యాప్ పనిచేయనుంది. ఈ యాప్ ద్వారా షాప్, బిజినెస్, చిరునామా, వెబ్‌సైట్ తదితర వివరాలను అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా వినియోగదారులకందించే సేవలతోపాటు వారి అడిగే సందే



హాలకు తక్షణమే స్పందించవచ్చు. వాయిస్, వీడియో కాల్స్ చేయడానికి కూడా అనుమతిస్తుంది. అలాగే మీ కస్టమర్లకి గ్రీటింగ్స్ తెలిపే అవకాశం కూడా. అంతేకాకుండా మెసేజ్‌లను ఎంతమంది చదివారు అన్నది గణాంకాలు తెలుసుకోవచ్చు. వాట్సాప్ లాగానే ఈబిజినెస్ యాప్ కూడా కాల్స్, మెసేజ్‌లను థర్ట్‌పార్టీకి చేరకుండా ఎండ్ టూ ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను ఆఫర్ చేస్తోంది. ప్రొఫైల్ ఫోటో సెక్యూరిటీతోపాటు లైవ్ లొకేషన్ షేరింగ్‌ను కూడా అనుమతిస్తుంది. కాగా ఇటీవల ఇండోనేషియా, ఇటలీ, మెక్సికో, యుకె, యుఎస్ సహా కొన్ని మార్కెట్లలో వాట్సాప్ బిజినెస్ యాప్ మొదట లాంచ్‌చేసింది.అధికారికలాంచింగ్ ముందేఇండియా, బ్రెజిల్‌లో టెస్టింగ్ నిర్వహించింది. గతసంవత్సరం ఫిబ్రవరిలో అందించిన అధికారిక డేటా ప్రకారం, వాట్సాప్‌కు భారతదేశంలో 200మిలియన్ల మందికి పైగా క్రియాశీల వినియోగదారులను కలిగి ఉంది.


వినియోగరంగ ఉత్పత్తులకు గ్రామీణ మార్కెట్లే కీలకం!

న్యూఢిల్లీ,జనవరి 23: కేంద్ర బడ్జెట్‌మరికొద్దిరోజులో పార్లమెంటుకు వస్తున్న తరుణంలో ఎఫ్ఎంసిజి కంపెనీల యజామాన్యాలు గ్రామీణ మార్కెట్లను ప్రోత్సహించే విధానాలు అవసరమని అభిప్రాయపడుతున్నాయి. ఇందుకు అనుగుణంగానే మరింతగా ఉపాధి కల్పించి వారి వ్యక్తిగత పన్నుశ్లాబ్‌లను కూడా తగ్గించి మరింతగా వారిలో కొనుగోలుశక్తిని పెంచాలనిఆశిస్తున్నాయి. వీటితోపాటే ఈరంగానికి గోదాములు, శీతలగిడ్డంగుల నిర్మాణాలకు ప్రోత్సాహకాలు కల్పించాలని, అలాగే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మరింతగా ప్రోత్సహించాలని కోరారు. గ్రామీణ వేతనాలు ఇప్పటికీ తగ్గుముఖంలోనే ఉన్నాయని, అభివృద్ధి కూడా అంతంత మాత్రంగానే ఉందని, దీని కంతటికీ అరకొర ఉపాధి కల్పనే కీలకమని, ప్రజల్లో ఉన్న తాత్కాలిక ఆదాయ వనరులు తక్కువగా ఉండటమేనని గోద్రెజ్ కన్స్యూమర్ ఉత్పత్తుల విభాగం ఎండి సిఇఒ వివేక్ గంభీర్ పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచాల్సిన అవసరంఉందని, ఎండి వెల్లడించారు. ఇక ఉపాధికల్పనకు సంబంధించి గంభీర్ మాట్లాడుతూ కొత్త గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులు ప్రత్యేకించిమైలికవనరులరంగంలో ఎక్కువ రావాల్సి ఉంటుందని, అలాగే ఎంఎస్ఎంఇ రంగానికి ఇతోధికప్రోత్సాహం అవసరమని అభిప్రాయపడ్డారు. వ్యవసాయేతర ఉపాధికల్పనలో ఎంఎస్ఎంఇ కీలకమని ఆయన అన్నారు. ఎర్నెస్ట్ యంగ్ పన్నుల నిపుణుడు ప్రశాంత్‌ఖటోర్ మాట్లాడుతూ వినియోగశక్తిని పెంచేందుకు వ్యక్తిగత ఆదాయ పన్నును మరింత తగ్గించాలని, దీనివల్లప్రజలవద్ద ఉన్న తాత్కాలిక రాబడులు ఖర్చుచేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఇందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో సైతం గోదాములు, శీతలగిడ్డంగుల సౌకర్యాలు పెంచాలని కోరారు. పరిశ్రమరంగాలకు చెందిన నిపుణులు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికమార్కెట్లను మరింత ఆకర్షణీయంగా మార్చాల్సి ఉందన్నారు. స్తంభించిన మౌలిక వనరుల ప్రాజెక్టులను పునరుద్ధరించి మరింతగా ఉపాధి కల్పించాలని చెపుతున్నారు. వచ్చేనెల ఒకటవ తేదీనే బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా ప్రభుత్వం ఈ దిశగా గ్రామీణ వ్యక్తిగత పన్నులకు మరింత వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందని అప్పుడే వినియోగరంగ ఉత్పత్తులకు మార్కెట్ మరింత పెరుగుతుందని అన్నారు.



మండుతున్న చమురు ధరలు

న్యూఢిల్లీ, జనవరి 23: ముడిచమురు ధరలు మరింత మండుతున్నాయి. ఆయిల్ ఫ్యూచర్స్ 0.96శాతం పుంజుకుని బారెల్ ధర రూ.4084 ను తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చము రు ధరలు మండుతున్న నేపథ్యంలో దేశీయంగా ఈ ప్రభావం పడనుందన్న విశ్లేషకుల అంచనాలను బీట్‌చేస్తూ చమురు ధరలు పరుగు తీస్తున్నాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీలో ఫిబ్రవరిలో డెలివరీ ముడిచమురు ధర రూ.39 పెరిగి రూ.4,084 వద్ద ఉంది. అదేవిధంగా, మార్చి నెలలో డెలివరీ ధర రూ.38, 0.94శాతం ఎగిసి బ్యారెల్ ధర రూ.4,085వద్ద ఉంది. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 69.41డాలర్లవద్ద ఉంది. గత ముగింపుతో పోలిస్తే 0.55శాతం పుంజుకుంది. ప్రపంచ మార్కెట్ల స్థిరమైన వృద్ధి, డాలర్ బలహీన చమురు ధరలకు ఊతమిస్తోందని మార్కెట్ వర్గాల అంచనా. దీనికి తోడు ఐఎంఎఫ్ ఆరోగ్యకరమైన ఆర్థికాభివృద్ధి అంచనాలు, రష్యా, ఒపెక్‌దేశాల ఎగుమతిదారుల గ్రూప్‌లో కొనసాగుతున్న సరఫరానియంత్రణ చమురు ధరలుపెంచిందని ఎనలిస్టులు భావిస్తున్నారు.



ఎన్నికల సంఘం సిఫారసులను సవాల్ చేసిన ఆప్

ఢిల్లీ హైకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ, జనవరి 23: ఎన్నికల సంఘం అనర్హత వేటువేసిన 20మంది ఎమ్మెల్యేలు తమను లాభదాయక పోస్టుల్లో కొనసాగుతున్నందుకు అనర్హత వేటు వేయడంపై ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసారు. జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ ఎకె చావ్లాలు ఈ కేసు విచారణను బుధవారానికి వాయిదా వేసారు. అనర్హత పొందిన ఆప్ ఎమ్మెల్యేలు ముందుగా దాఖలుచేసిన తమ అభ్యర్ధనను ఉపసంహారించుకున్నారు. లాభదాయక పోస్టుల్లో కొనసాగుతున్నందుకు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యేలు హైకోర్టులో తొలుత పిటిషన్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే.జనవరి 19వ తేదీ ఎన్నికల సంఘం తన అభిప్రాయాన్ని సిఫారసులను రాష్ట్రపతికి నివేదించింది. పార్లమెంటరీ కార్యదర్శులుగా ఆప్ ఎమ్మెల్యేలు లాభదాయక పోస్టుల్లో కొనసాగుతున్నారని, వెంటనే వారిని ఢిల్లీ అసెంబ్లీ నుంచి అనర్హులుగా ప్రకటించాలని సిఫారసు చేసింది. ఇందుకు అనుగుణంగానే రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదివారం ఎమ్మెల్యేలపై ఎన్నికల సంఘం సిఫారసులను ఆమోదించారు. దీనిపై అప్పటికప్పుడు తొలి పిటిషన్ దాఖలుచేసిన సమయంలో ఉత్తర్వులు రాలేదు. సరికదా హైకోర్టు జోక్యం చేసుకునే అవకాశం కూడా ఉండదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి ఎన్నికల సంఘం సిఫారసులను ఆమోదించడంతో ఇపుడు ఎమ్మెల్యేలకు చిక్కిందని నిపుణులు చెపుతున్నారు. రాష్ట్రపతికి న్యాయస్థానంలో సవాల్ చేసేందుకు అవకాశం నేరుగా పిటిషన్ వస్తే ఆయన ఎన్నికల సంఘానికి బదిలీ చేస్తారు. ఎన్నికల సంఘమే నిర్ణయం తీసుకుని రాష్ట్రపతి భవన్‌కు పంపిస్తే తప్పకుండా ఆమోదం పొందుతుంది. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఢిల్లీ అసెంబ్లీ పార్లమెంటరీ సెక్రటరీలను ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు జతచేసి నియామకాలు చేసింది. 2015 ఫిబ్రవరిలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చర్యలు చేపట్టింది. అయితే రాజ్యాంగపరంగా ఎమ్మెల్యేలు లేదా ఎంపిలు ఒక పదవిలో ఉంటూ ప్రభుత్వ భత్యాలు తీసుకుంటూనే మరొక పదవిని చేపట్టి ప్రభుత్వ భత్యాలు పొందడం వీలుపడదని నిర్దేశిస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం సజావుగా పాలనసాగించేందుకు వీలుగా ఈ నియామకాలు చేసినట్లు వెల్లడిస్తోంది. పార్లమెంటరీ కార్యదర్శులు ఎలాంటి పరిహారం, భత్యాలు ప్రభుత్వం నుంచి తీసుకోరని అందువల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి అదనపు భారం ఉండబోదని ఆప్ ప్రభుత్వం స్పష్టంచేసినా ఎన్నికల సంఘం లాభదాయక పోస్టుల్లో ఉన్నారన్న అభియోగంపై అనర్హత వేటువేస్తూ రాష్ట్రపతికి పంపించడం రాష్ట్రపతి భవన్ వీటిని సత్వరమే ఆమోదించడం వెనువెంటనే జరిగిపోయాయి. అయితే ఆప్ ఎమ్మెల్యేలు మళ్లీ వీటిపై హైకోర్టులో సవాల్ చేయనున్నారు.




ఆమ్ ఆద్మీపార్టీ కార్యాలయం


3 నెలల్లోపు తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇవ్వాలి

రాజీవ్ హంతకుల శిక్ష తగ్గింపుపై సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 23: రాజీవ్‌గాంధీ హత్య కేసులో జైలుశిక్ష అనుబవిస్తున్న ఏడుగురు నిందితుల శిక్షను తగ్గించేందుకు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి ఏకపక్ష అధికారాలున్నాయా అన్న వాదన ఇపుడు విస్తృతంగా నడుస్తోంది. ఇందులో భాగంగానే సుప్రీంకోర్టుకు సంబంధించిన ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ తమిళనాడు ప్రభుత్వ ప్రతిపాదనపై స్పందించాలని మూడు నెలల వ్యవధి నిచ్చింది. 2014లో తమిళనాడు ప్రభుత్వం ఏడుగురు జీవిత ఖైదు నిందితుల శిక్షను రద్దు చేయడంపై వివరణ కోరింది. సిబిఐ వంటి అత్యున్నత దర్యాప్తు సంస్థలు విచారించిన కేసులో తమిళనాడు ప్రభుత్వానికున్న విస్తృత అధికారాలను సుప్రీం ప్రశ్నించింది. కేంద్రం ఈ విషయమై స్పందించేంతవరకూ ఈ కేసు విచారణను పెండింగ్‌లో ఉంచుతున్నట్లు మంగళవారం వెల్లడించింది. 2014 ఫిబ్రవరి 19వ తేదీ నాటి లేఖను ఉటంకిస్తూ కేంద్రాన్ని ప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ వంటి సంస్థలు దర్యాప్తు చేసిన కేసులో రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా తీసుకునే నిర్ణయాన్ని ప్రశ్నించింది. 2015 డిసెంబరు రెండవ తేదీ ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బెంచ్ హెచ్‌ఎల్ దత్తు ఈ విషయమై వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రాలు ఏకపక్షంగా జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న వారి శిక్షను తగ్గించడం లేదా రద్దుచేయడంవంటివి చేసే వీలు లేదని ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే అవకాశం లేదని అన్నారు. కేంద్ర చట్టాల ప్రకారం కేంద్ర దర్యాప్తు సంస్థ నిర్వహించిన కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఏకపక్ష నిర్ణయం ఇస్తుందని ప్రశ్నించింది. ఈ ఏడుగురు నిందితులకు శిక్ష తగ్గించేందుకు అర్హులేనా అన్న అంశాన్ని ముగ్గురు జడ్జిల బెంచ్‌కే వదిలివేసింది. జస్టిస్ రంజన్ గగోయ్, ఎఎం సప్రే, నవీన్ సిన్హా న్యాయమూర్తులుగా ఉన్న బెంచ్ 2014లో రాష్ట్రం విడుదలచేసిన లేఖ ఇప్పటికీ కేంద్రం వద్దనే పెండింగ్‌లో ఉందని, ఇపుడు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. కేంద్రం నిర్ణయం తీసకుంటే ఈ కేసులో ఒక కీలక నిర్ణయం వెలువడుతుందని జస్టస్ గగోయ్ మౌఖికంగా వెల్లడించారు. అదనపు సొలిసిటర్ జనరల్ పింకీ ఆనంద్ నుద్దేశించి గగోయ్ ఈ వ్యాఖ్యలు చేసారు. రాజ్యాంగ ధర్మాసన బెంచ్‌పై ఉన్న జస్టిస్ ఎఫ్‌ఎంఐ ఖలీఫుల్లా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 435వ సెక్షన్‌ను వివరిస్తూ జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీలకు శిక్ష తగ్గింపు లేదా రద్దును వివరిస్తోందని వెల్లడించారు. తన 200 పేజీల తీర్పులో జస్టిస్ ఖలీఫుల్లా అనేక అంశాలను ఉటంకించారు. తమిళనాడు ప్రభుత్వం రాసిన శిక్ష తగ్గింపు లేదా రద్దు విజ్ఞప్తిలోని కీలక అంశాలను పరిశీలించాల్సింది కేంద్రమేనని తేలింది. ఇపుడు ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ నేరస్తుల శిక్ష తగ్గింపును స్వతంత్రంగా నిర్ణయించవచ్చు. 2014 ఫిబ్రవరి 20వ తేదీన తమిళనాడు ప్రభుత్వం ముగ్గురు నిందితులను విడుదల చేయడంపై స్టే ఇచ్చింది. నిందితులు మురుగన్; సంతాన్, అరివులను విడుదల చేయాలన్న నిర్ణయాన్ని సుప్రీం స్టే విధించింది. వారి మరణ శిక్షలను జీవితఖైదుగా అదే ఏడాది ఫిబ్రవరిలో సుప్రీం మార్చింది. ఆ తర్వాత మరో నలుగురి విడుదలనుకూడా వ్యతిరేకించింది. నళిని, రాబర్ట్ పయస్, జయకుమార్, రవిచంద్రన్‌లను తమిళనాడు ప్రభుత్వం విడుదల చేయాలని నిర్ణయిస్తే.. వీటిపై కూడా సుప్రీంకోర్టు స్టే విధించింది.



పద్మావత్‌పై స్టే ఎత్తివేతకు సుప్రీం నిరాకరణ



న్యూఢిల్లీ, జనవరి 23: పద్మావత్ విడుదలపై విధించిన స్టే ఉత్తర్వులను రద్దుచేయాలని కోరుతూ రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ప్రభుత్వాలు దాఖలుచేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివాదాస్పద బాలివుడ్ చిత్రం పద్మావత్ విడుదలకు సంబంధించి శాంతిభద్రతలు నిర్వహించాల్సింది రాష్ట్రాలేనని కూడా స్పష్టంచేసింది. గత వారంలోనే సుప్రీంకోర్టు మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్‌ప్రభుత్వాలు విధించిన నిషేధంపై స్టేవిధించింది. సంజయల్‌లీలాభన్సాలి దర్శకత్వంలో వచ్చిన పద్మావత్ చిత్రంపై నిషేధం విధించడాన్ని సవాల్‌చేస్తూ చిత్రనిర్మాతలు సుప్రీంను ఆశ్రయించిన దరిమిలా సర్వోన్నత న్యాయస్థానంపై ఉత్తర్వులు జారీచేసింది. గత 18వ తేదీ జారీచేసిన ఉత్తర్వులను యధాతథంగా అమలుచేయాలని సుప్రీం ఆదేశాలుజారీచేసింది. అయితే కేసుల వారీగా పిటిషన్లవారిగా పరిస్థితులను బట్టి సుప్రీం ఈ ప్రదర్శనపై విచారణచేస్తుందని అన్నారు. సుప్రీం కోర్టు ఈ ఆదేశాలు జారీచేసిందని ప్రజలు అర్ధంచేసుకోవాలని, ప్రజలు ఈ ఉత్తర్వులకు కట్టుబడి ఉండాలని సూచించింది. శాంతిభద్రతలునిర్వహించేబాధ్యత రాష్ట్రప్రభుత్వాలదేనని చీఫ్‌జస్టిస్ దీపక్‌మిశ్రా ఆధ ్వర్యంలోని బెంచ్ సూచించింది. నిషేధాన్ని కొనసాగించాలన్న అభ్యర్ధలనను సుప్రీం తోసిపుచ్చింది. కొన్ని రాజ్‌పుత్‌గ్రూపులు బన్సాలిని చిత్రంలో చరిత్రను వక్రీకరించారని ఆరోపించారు. దీపికాపదుకోణె రాజ్‌పుత్ రాణి పద్మినిగా నటిస్తే రణ్‌వీర్‌సింగ్ ఒక ముస్లిం చక్రవర్తి అల్లావుద్దీన్ ఖిల్జిపాత్రలో జీవించారు. ఈ వార్తపై మధ్యప్రదేశ్ న్యాయమంత్రి రామ్‌పాల్‌సింగ్ మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, మరోసారి సుప్రీంను ఆశ్రయించేవీలును పరిశీలిస్తామని అన్నారు. రాజపుత్ కర్నిసేన పద్మిని పాత్రను మలిచిన తీరుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేసింది. పదుకోణే, రణ్‌వీర్‌లమధ్య ఒక స్వప్నం పాటను చిత్రీకరించిన తీరుపై భారీ విమర్శలుచేస్తే చిత్రదర్శకుడు వాటిని కొట్టివేసారు.గత ఏడాది జనవరిలో బన్సాలిపై దాడిచేసి చిత్రం యూనిట్ షూటింగ్‌ప్రాంతంలో విధ్వంసం సృష్టించారు. రాజస్థాన్ చిత్రీకరణలో మొత్త యూనిట్‌పై దాడికి దిగారు. ఈ గ్రూప్‌నాయకుడు దీపికా పదుకోణె, బన్సాలి తలలు నరికి తెచ్చినవారికి రూ.50 మిలియన్ల బహుమతి ఇస్తామని అన్నారు.

12 కొత్త ముఖాలతో సిపిఎం అభ్యర్ధుల జాబితా

త్రిపురలో ఊపందుకున్న ఎన్నికల రాజకీయం

అగర్తలా,జనవరి 23: ఈశాన్యరాష్ట్రం త్రిపురలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిసిపిఎం పార్టీ మంగళవారం 60 మంది అభ్యర్ధులను ప్రకటించింది. వీరిలో 12 వరకూ కొత్తముఖాలు దర్శనమిస్తున్నాయి. రాజ్యసభ ప్రతినిధి కూడా ఒకరున్నారు. వచ్చేనెలలో త్రిపురలోజరిగే ఎన్నికలకు సిపిఎం ఇప్పటినుంచే సన్నద్ధతను ప్రకించింది. బిజెపిపరంగా లెఫ్ట్‌ప్రభుత్వాన్ని గద్దెదించి లాక్కోవాలని విశ్వప్రయత్నాలుచేస్తోంది. 1993 నుంచి లెఫ్ట్ ప్రభుత్వం అధికారంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. పార్టీ రాష్ట్రకార్యదర్శి బిజన్‌ధర్ మాట్లాడుతూ ఝూర్నదాస్ బైద్య భాధర్‌ఘాట్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తారని, ఈ నియోజకవర్గాన్ని ఎస్‌సి అభ్యర్థికి కేటాయించినట్లు తెలిపారు. మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యేదిలీప్ సర్కార్ ముందు టిఎంసిలో చేరి ఆ తర్వాత బిజెపిలో చేరిన సర్కార్ ఇక్కడ ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎస్‌సి కావడంవల్ల ఈ స్థానంలో పోటీచేస్తారని, దీనికితోడు ఆమె సీనియర్‌వమిళా నేత అని ఆమె రెండు పర్యాయాలు రాజ్యసభ ఎంపిగా పనిచేసారు. పదవీకాలం కూడా పూర్తవుతున్నట్లు వెల్లడించారు. ఈపర్యాయం ఈస్థానం తామే దక్కించుకోగలమని ధర్ వెల్లడించారు. ఐదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ముగ్గురు ఎస్‌టి నియోజకవర్గాలకు చెందినవారిని ఈసారి జాబితానుంచి తప్పించామన్నారు. ఒక్కరుమినహా అందరు ఎమ్మెల్యేలను జాబితానుంచి తప్పించామని, వారి అనారోగ్యకారణాలే ఇందుకుకీలకమని ధర్ వెల్లడించారు. అంతేకాకుండా వారంతా పార్టీ సంస్థాగత కార్యకలాపాలపైమరింత సమయం వెచ్చిస్తారని అన్నారు. ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ తన సొంత నియోజకవర్గం సెఫాజిలా జిల్లాలోని ధన్‌పూర్ నియోజకవర్గంనుంచి పోటీచేస్తారు. 1998నుంచి ఆయన పదవిలో ఉన్నారు. సిపిఎంను నాలుగు పర్యాయాలు అధికారంలోకితెచ్చిన ఘనత ఆయనదే. అంతేకాకుండా జాబితాలో ఏడుగురు మహిళా అభ్యర్ధులు పోటీచేస్తున్నారు. ఫిబ్రవరి 18న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఐదుగురుమహిళలుగత ఎన్నికల్లోసైతం పోటీచేసారు. ఇతర వామపక్ష భాగస్వాములతో సీట్ల భాగస్వామ్యంపైమాట్లాడుతూ పార్టీ 57స్థానాల్లో పోటీచేస్తుందని, మిగిలిన మూడు స్థానాలు సిపిఐ, విప్లవ సోషలిస్టుపార్టీ, ఫార్వార్డ్‌బ్లాక్‌లకు కేటాయించడం జరుగుతుందని ధర్ వెల్లడించారు. జనవరి 29 నాటికి నామినేషన్లను పూర్తిచేస్తామని, 2రోజులముందే నామినేషన్లు దాఖలుచేస్తారని ధర్‌వివరించారు. శాంతి, సమైక్యత, అభివృద్ధి అంశాలపై ఆధారపడి తమ వామపక్షం ఈ ఎన్నికల్లో పోటీచేస్తుందని, ఖచ్చితంగా అన్ని స్థానాలను గెలుచుకుంటామని వెల్లడించారు. త్రిపురలో అధికారం కైవసంచేసుకునేందుకు వీలుగా బిజెపి కాంగ్రెస్‌ను అధిగమించి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. కాషాయం పార్టీ, దాని మిత్రపక్షాలు ఈశాన్యభారత్‌లోని ఎనిమిది రాష్ట్రాల్లో ఐదింట అధికారంలో ఉన్నాయియ. బిజెపి ఇప్పటికే అస్సామ్, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లో అధికారంలో ఉంది. ఇపుడు మేఘాలయ, మిజోరం, నాగాలాండ్‌లపై కన్నేసింది. మేఘాలయ, నాగాలాండ్‌లో ఎన్నికలు ఫిబ్రవరి 27న జరుగుతాయి. ఎన్నికల ఫలితాలు మార్చి 3న ప్రకటిస్తారు.

సుప్రీం చీఫ్ జస్టిస్ పదవీచ్యుతి ఒక్కటే పరిష్కారం

బడ్జెట్ సమావేశాల్లో సిపిఎం ప్రతిపాదన

న్యూఢిల్లీ, జనవరి 23: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాను పదవీచ్యుతిపై సిపిఎం తీవ్ర తర్జనభర్జనలు చేస్తోంది. నలుగురు సీనియర్ న్యాయమూర్తులు ఏకపక్షంగా కేసులు కేటాయింపుపై విమర్శలు చేసిన నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ప్రతిష్టను పరిరక్షించేందుకు దీపక్ మిశ్రాను తొలగించడమే మేలన్న భావనలో ఉంది. ఈదశలో సుప్రీం వ్యవస్థను పరిరక్షించేందుకు ప్రధాన న్యాయమూర్తి పదవీచ్యుతి మినహా మరో మార్గం లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి వెల్లడించారు. చీఫ్ జస్టిస్ పదవీచ్యుతితోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఏచూరి అన్నారు. ఈ అంశాన్ని ఇతర ప్రతిపక్ష పార్టీలతో చర్చించి వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే పదవీచ్యుతి తీర్మానం ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఆ దిశగా ముందుకు వెళుతున్నామని, 29 నుంచి పార్లమెంటు సమావేశాలుప్రారంభం అవుతాయని, సుప్రీం సమస్యలో తమకు స్పష్టత ఉందని, మేంమాత్రం సుప్రీం చీఫ్‌జస్టిస్ పదవీచ్యుతి తీర్మానంపై ముందుకు వెళతామని, కార్యనిర్వాహక వ్యవస్థపై పార్లమెంటు వ్యవస్థ తన పాత్రను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 12వ తేదీ నలుగురున్యాయమూర్తులు సుప్రీం కోర్టు ప్రధానన్యాయమూర్తి అనుసరిస్తున్న ధోరణులపై తీవ్రవిమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రోస్టర్‌ప్రకారం కేసుల కేటాయింపులో లోపాలు నెలకొంటున్నాయని, జూనియర్‌జడ్జిలకు సునిశిత కేసులు, తీవ్రస్థాయి పరిశీలనాత్మక కేసులను జూనియర్లకు కేటాయించడంపై నలుగురుక ూడా తీవ్ర విమర్శలుచేసారు.



సుప్రీంకోర్టు

సార్వత్రిక ఎన్నికల్లో మైత్రీబంధం కట్



ముంబయి, జనవరి 23: వచ్చేలోక్‌సభ ఎన్నికల్లో శివసేన ఎట్టిపరిస్థితుల్లోను బిజెపితో పొత్తు పెట్టుకోదని ఉద్దవ్‌థాకరే స్పష్టంచేసారు. ఉద్దవ్ థాకరే కుమారుడు ఆదిత్యథాకరేను పార్టీ కీలక టీమ్‌లో భాగస్వామినిచేసేందుకు నిర్ణయించారు. పార్టీ అధికారప్రతినిధి సంజయ్‌రౌట్ ఈప్రకటన వెలువరించారు. వరోలిలోని ఎన్‌ఎస్‌సిఐలో సమావేశమైన శివసేన జాతీయ కార్యవర్గ సమావేశం బాల్‌థాకరే జయంతి సందర్భంగా తీర్మానాన్ని ప్రతిపాదించింది. 019 లోక్‌సభ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎలాంటి పొత్తులు ఉండకూడదని నిర్ణయించింది. మిత్రపక్షం భారతీయ జనతాపార్టీతో పదేపదే అభిప్రాయయబేధాలు రావడంతో చివరకు వాటిపై ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవలికాలంలో సేనాఅధినేత బిజెపి, ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌లపై కూడా విమర్శలు, చురకలు వేస్తూనే ఉన్నారు. అయితే వీరిద్దరి మధ్యమంచి స్నేహం ఉందని సన్నిహితులు చెపుతుంటారు. మంగళవారం నాటిసమావేశంలో యువసేన ఛీఫ్ అదిత్యథాకరేను శివసేన నేతా టీమ్‌లోనికి తీసుకున్నారు. పార్టీ ఉద్ధవ్‌థాకరే టాప్ నేతగా ఉంటే ఇతరనేతలు, ఉపనేతలుగా ఉంటారు.

దీన్నిబట్టి ఆదిత్యథాకరే శివసేన ముఖ్యమైన నాయకత్వ టీమ్‌లో ఒకరిగా నియమితులయ్యారు. ఆదిత్యథాకరే ఇటీవలే మాట్లాడుతూ శివసేన బిజెపి ఆధ్వర్యంలోని మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి వైదొలుగుతుందని, ఏడాదిలోనే తెగతెంపులు చేసుకుంటామని వెల్లడించారు.యువసేన ఛీఫ్‌గా ఆదిత్య అనేక అంశాలను సమస్యలను ముంబైలో చేపట్టారు. 11 కిలోమీటర్ల సైక్లింగ్‌ట్రాక్ నిర్మించాలని ఆయనకు ఎప్పటినుంచో ఉంది. మహారాష్ట్రలో ప్లాస్టిక్‌ను నిషేదించాలని అంతేకాకుండా సేనా ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖను పర్యావరణ సహిత ప్రభుత్వ రవాణా వాహనాలుగా రూపొందించాలనినిర్ణయించారు.

సార్వత్రిక ఎన్నికలకు అఖిలేష్ శ్రీకారం



సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్

లక్నో, జనవరి 23: సమాజ్‌వాదీ పార్టీ అధినేత ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తన సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని శనివారం నుంచి ప్రారంభిస్తున్నారు. తొలివిడతగా సీతాపూర్ జిల్లాలో బహిరంగసభకు శ్రీకారం చుడుతున్నారు .సీతాపూర్‌జిల్లాలోని మహోలిలో అఖిలేష్ మొట్టమొదటి సమావేశం నిర్వహిస్తారు. బిజెపి గత అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదిపార్టీని భారీ ఆధిక్యతతో ఓడించిన సంగతి తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఎలాంటిపొరపాట్లు లేకుండా చూసుకునేందు అఖిలేష్ 2019 ఎన్నికలప్రచారం ముందునుంచే నిర్వహిస్తున్నారు. సమాజ్‌వాదిపార్టీ తన కేడర్‌ను మరింతపటిష్టంచేసుకునేందుకు వీలవుతుంది. సార్వత్రిక ఎన్నికలకు ముందునుంచే పార్టీని కాషాయం పార్టీకి వ్యతిరేకంగా సన్నద్ధం చేస్తున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాతనుంచి అఖిలేష్ పార్టీ కార్యకలాపాలపై మందగమనంతోనే ఉన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో కన్నౌజ్ నియోజకవర్గంనుంచి పోటీచేస్తామని, ములాయంసింగ్ యాదవ్ మైన్‌పురినుంచి పోటీచేస్తారని అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలు ఎస్‌పి, బిఎస్‌పి పార్టీలకు ప్రతిష్టాత్మకంకాగలవని నిపుణుల అంచనా. రెండు పార్టీలు కూడా తమ కేడర్‌ను పటిష్టంచేసుకుంటున్నాయి. ఈ రెండుపార్టీల పునరుద్ధరణతో ప్రత్యేకించి బిఎస్‌పి 2022 ఉత్తరప్రదేశ్ ఎన్నికల పరంగా సన్నద్ధంచేసేందుకు సార్వత్రిక ఎన్నికల నుంచే సంసిద్ధం అవుతోంది. గతంలో పార్టీలకు ఉన్న బేస్ మొత్తం 2014లో బిజెపికి బదిలీ అయింది. 2017 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే తీరు వ్యక్తం అయింది. మొత్తం 403 స్థానాల్లో బిజెపి 312 స్థానాలను గెలుచుకుంది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ కేవలం 47స్థానాలకే పరిమితం అయింది. బహుజన్‌సమాజ్‌వాదిపార్టీ 19 స్థానాలు మాత్రమే గెలిచింది.కాంగ్రెస్ రెండంకెల స్థాయిని కూడా దాటలేకపోయింది. ఏడుస్థానాలుమాత్రమే దక్కించుకుంది. అప్పటి లోక్‌సభ ఎన్నికల్లో కూడా 80స్థానాల్లో బిజెపని 71స్థానాలను గెలుచుకుంది. ఇప్పటికే బిజెపి ఎన్నికల ప్రచారానికి సిద్ధం అయింది. తన పార్టీ నాయకులను కూడా లోక్‌సభ ఎన్నికలవైపు కార్యోన్ముఖులను చేస్తోంది. గత వారంలోనే అధికార పార్టీ 2019 ఎన్నికలకు తన సన్నద్ధతపై సమీక్ష నిర్వహించింది. బిఎస్‌పి కూడా ఎన్నికలకు తన వ్యూహానికి తుదిరూపం ఇస్తోంది. ఇక కాంగ్రెస్ ప్రచార సరళిని చూస్తే ఈ విషయంలో కొంత వెనుకబడే ఉన్నట్లు కనిపిస్తోంది.

నేతాజీ రహస్యపత్రాలను కేంద్రం దాచిపెడుతోంది

కేంద్రంపై బెంగాల్ సిఎం మమత ధ్వజం



సుభాస్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

కోల్‌కత్తా, జనవరి 23: నేతాజీసుభాష్ చంద్రబోస్ జయంతిని జాతీయసెలవుదినంగా ప్రకటించడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని,అ లాగే బోస్‌మృతికి సంబంధించిన రహస్యపత్రాలను బహిర్గతం చేయడంలో ఎందుకు జాప్యంచేస్తోందని బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. సుభాస్‌చంద్రబోస్ 121వ జయంతి సందర్భంగా ఆమె నివాళులర్పించి అనంతరం ఆమె మాట్లాడారు. ఈ జాతీయనేతకు ఇప్పటికీ తగిన గౌరవం లభించడంలేదన్నారు. బెంగాల్‌ను వీడిన తర్వాత ఇప్పటికీ బోస్ గురించిన వాస్తవాలు బైటికి రాలేదని అంతేకాకుండా ఆయన జయంతినిసైతం జాతీయ శెలవుదినంగాప్రకటించలేదని మమతా బెనర్జీ ఎద్దేవాచేసారు. ఈపాటి గౌరవం కూడా మనం బోస్‌వంటి స్వాతంత్ర్య సమరయోధులకు ఇవ్వలేమా అని ప్రశ్నించారు. బోస్ కుటుంబ సభ్యుల వివరాలప్రకారం మొత్తం ఇంటిలిజెన్స్ బ్యూరోకు చెందిన 77 ఫైళ్లను కేంద్రం ఇప్పటికీ ప్రకటించలేదని అన్నారు. నేతాజీకి సంబంధించిన ఫైళ్లను మమతా బెనర్జీప్రభుత్వమే పురావస్తు శాలలో ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వం తనవద్ద ఉన్న 64 ఫైళ్లను బహిర్గతంచేసింది. కేంద్రప్రభుత్వంకూడా బోస్ మృతికి సంబంధించిన రహస్యఫైళ్లను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచేందుకు ప్రారంభించింది. 2016 జనవరి 23 నుంచి ఈ ప్రక్రియప్రారంభించింది. టిఎంసి రాజ్యసభ ఎంపి సుఖేందు శేఖర్‌రాయ్ కూడా కేంద్రంపై విమర్శలు గుప్పించారు. నేతాజీకి సంబంధించిన అత్యంత కీలకమైన ఫైళ్లను ఇప్పటికీ బహిరంగపరచలేదని, ఎన్నిసార్లు వాగ్దానంచేసినా వాటిని నెరవేర్చలేదని తన సోషల్‌మీడియా పోస్ట్‌లో విమర్శించారు. అలాగే ప్రణాళికా సంఘాన్ని రద్దుచేయడంపై కూడా బెనర్జీ మండిపడ్డారు. నేతాజీ ఆధ్వర్యంలోనే ప్రణాళికా సంఘం రూపకల్పనజరిగిందని, అయితే మోడీ ప్రభుత్వం ఆసంస్థను రద్దుచేసిందన్నారు. నేతాజీ రహస్యఫైళ్లను బహిర్గతం చేయడం ప్రారంభించామని, ఆయన అభిమానులు తమనేతకు ఏమిజరిగిందన్న వాస్తవం తెలుసుకోవాలని మోడీ తన ట్విట్టర్‌లో వ్యాఖ్యానించారు. ఇతరదేశాలు కూడా తమవద్ద ఉన్న నేతాజీ ఫైళ్లను తమకు అప్పగించాలని కోరినట్లు ట్విట్టర్ లో పేర్కొన్నారు. నేతాజీ మనవడు బెంగాల్ బిజెపి ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌బోస్ మాట్లాడుతూ మమతా సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. జాతీయసెలవు దినంగా ప్రకటించడంపై ఆమెతో విభేదిస్తున్నాట్లు వెల్లడించారు. ఆయన జయంతిని దేశ్‌ప్రేమ్‌దివస్‌గా కేంద్రం ప్రకటించిందని, కేంద్రం ఆదిశగా పనిచేస్తోందన్నారు. ప్రధాని మోడీ ఈ కార్యాన్ని హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు అప్పగించారని, ఐబివద్ద ఉన్న ఫైళ్లను బహిర్గతంచేసే పనిలో రాజ్‌నాధ్‌సింగ్ ఉన్నారన్నారు. వారితో ప్రతివారం చర్చిస్తున్నట్లుచంద్రబోస్ వెల్లడించారు. ఒకప్రత్యేకదర్యాప్తు టీమ్ (సిట్)ను ఏర్పాటుచేసేందుకు కేంద్రంయోచిస్తోందని, బోస్‌కుటుంబం డిమాండ్ చేసినట్లుగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించి బహిర్గతంచేసేందుకు ఈ టీమ్ పని చేస్తుందన్నారు.

రిపబ్లిక్.. రిహార్సల్స్



రిపబ్లిక్‌డే వేడుకల కోసం న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో మంగళవారం జరిగిన బ్రహ్మోస్ శకటం రిహార్సల్



రాజ్‌పథ్‌లో సైనికుల కవాతు దృశ్యం



గుజరాత్ శకటం రిహార్సల్ దృశ్యం

మేజర్ మహిళ ఇష్టాన్ని కోర్టులు నియంత్రించలేవు

-సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,జనవరి23,ప్రభాతవార్త: మైనారిటీ తీరిన యవతి స్వేచ్ఛగా తన జీవిత భాగస్వామిని ఎంచుకున్న సందర్భాలలో కోర్టులు జోక్యం చేసుకోలేవని, జోక్యం చేసుకోవటం చట్ట బద్ధం కాదని సుప్రీంకోర్టు హాదియా కేసులో మంగళవారం విచారణచేస్తూ వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు డివై, చంద్రచూడ్, ఎ.యం.ఖల్విన్కర్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారం హాదియా కేసును విచారిస్తూ... హాదియా సుప్రీం,కేరళ హైకోర్టు ఎదుట హాజరై తన వివాహంపై వివరణ ఇచ్చిందని తాను ఇష్టపూర్వకంగానే వివాహం చేసుకన్నందువల్ల ఆవిషయాన్ని విచారించలేమని బెంచ్‌స్పష్టం చేసింది.అయితే ఒత్తిడి లేదా బ్రైన్‌వాష్ చేసి వివాహం చేసుకున్నారు అనటానికి సాక్ష్యాలు లేవని అవి కేవలం అంచాలని బెంచ్‌వ్యాఖ్యానించింది.హాదియాతల్లిదండ్రుల తరపు న్యాయవాది స్పందిస్తూ.. వివాహంచేసుకొనే నాటికి ఆమె తల్లిదండ్రుల అధీనంలోలేనందున ఒత్తిడి,బ్రైన్ వాష్ వల్లనే వివాహం చేసుకొందని వాదించారు.

సాగుకు రూ.15 వేల కోట్లు

ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌పై కసరత్తు

పెట్టుబడి పథకానికే రూ.11 వేల కోట్లు



హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: వ్యవసాయానికి తెలంగణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఈనేపథ్యంలో 2018-19 ఆర్థిక సంవత్సరానికిగాను వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెడుతోంది. దాదాపు 15 వేల కోట్ల రూపాయల వరకూ వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ కింద కేటాయించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రధానంగా విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చు తదిత పెట్టుబడి నిమిత్తం రైతులకు మే 15వ తేదీ నుండి ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఎకరానికి నాలుగు వేల రూపాయల చొప్పున వానాకాలం, యాసంగి రెండు పంటలకు 8 వేల రూపాయల మేర ఆర్థిక సాయం అందించనుంది. ఒక్క ఈ పెట్టుబడి పథకానికే ఏటాదికి 11,370.26 కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ ప్రాథమికంగా నిర్ధారించి, ఆమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలియవచ్చింది. రైతు సమగ్ర సర్వే ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1.23 కోట్ల సాగు భూమి ఉన్నట్లు గుర్తించారు. పాత అంచనాల ప్రకారం 1.55 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంది. ఈ సాగు భూమిలో వ్యత్యాసం రావడంతో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ ప్రక్షాళన చేపట్టగా 1,42,12,816 ఎకరాల మేర సాగు భూమి ఉందని వెల్లడైంది. దీని ప్రకారం పంట పెట్టుబడి పథకానికి 11,370.26 కోట్ల రూపాయలు అవసరం ఉందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. ఇవి కాకుండా వివాదాలు లేని భూముల లెక్కలు కూడా తేలితే మరికొంత మొత్తం పెరుగుతుందని వ్యవసాయ అధికారవర్గాలు భావిస్తున్నాయి. విత్తనాలు, యాంత్రీకరణ తదితర వాటిని సబ్సిడీపై రైతులకు సరఫరా చేస్తోంది. కాగా రైతుల వ్యవసాయంతోపాటు, కూరగాయలు, పండ్ల తోటలు, పాలీహౌజ్‌లు, ఫాంపండ్స్, షేడ్‌నెట్స్, పాత తోటల పునరుద్ధరణ, కొత్త తోటల సాగులతోపాటు వివిధ రకాలైన విత్తనాలకు, పందిరి కూరగాయాల సాగుకు రాయితీలు ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తోంది. తోటల పెంపకం పథకం కింద మొత్తం తోటలను సాగు చేసుకునే వారికి 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఫాంమెకనైజేషన్ కింద స్ప్రేయర్లను 40 శాతం రాయితీ కల్పిస్తోంది. అంతేకాకుడా ప్రధానంగా అరటి, బొప్పాయి, మామిడి, బత్తాయి, జామ, దానిమ్మ, నిమ్మ, తదితర తోటలకు ఒకోక్క రకంగా సబ్సిడీ ఇస్తోంది. గ్రీన్ హౌజ్‌లకు 75 శాతం రాయితీ అమలు చేస్తోంది. ఈవిధంగా వ్యవసాయానికి ప్రభుత్వం భారీగా సబ్సిడీని సమకూర్చుతోంది. ఈనేపథ్యంలో అందుకు తగినట్లుగా ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌కు నిధులను కేటాయించనున్నట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడవుతోంది.

సుప్రీం ఛీఫ్ జస్టిస్‌ను తొలగించాల్సిందే

-సీతారాం యేచూరి

అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే దిశగా సిపిఎం

న్యూఢిల్లీ,జనవరి23,ప్రభాతవార్త: సుప్రీంకోర్టు సంక్షోభం క్రమంగా రాజకీయ రంగు పులుముకుంటోంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాను తొలగించేందుకు రాబోయే పార్లమెంటు సమావేశాలలో అభిసంశన తీర్మానాన్ని ప్రవేశపెట్టే దిశగా సిపిఐ(యం) ప్రయత్నాలు చేస్తోంది. సిపిఐ(యం) జనరల్ సెక్రెటరీ సీతారాం యేచూరి మంగళవారం వివిధ ప్రతిపక్ష నేతలతో మంతనాలు జరిపారు. ఎన్‌సిపి నేత తారిక్ అన్వర్, జనతాదళ్ (యు) అధిపతి శరత్ యాదవ్‌లతో చర్చలు జరిపిపారు.

జనవరి29న ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలలోనే సు ప్రీం ప్రధాన న్యాయమూర్తిపై అభిసంశన తీర్మానాన్ని(ఇంపీఛ్‌మెంట్ మోషన్) ప్రవేశపెట్టేందుకే తాను అన్వర్,శరత్ యాదవ్‌ను కలిసినట్లు సీతారాం యేచూరి మీడియాకు చెప్పారు. రాజ్యాంగంలోని మూల స్తంభాలైన న్యాయ వ్యవస్థ, చట్ట సభలు,ప్రభుత్వ యంత్రాంగంలలో ఏ ఒకటి సంక్షోభాన్ని ఎదుర్కొన్నా మిగతా రెండు చరుకుగా వ్యవహరించి సంక్షోభం సమసిపోయేలా పనిచేయాలని అన్నారు. అందుకే సుప్రీంకోర్టు సంక్షోభాన్ని అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంటులో పూర్తి స్థాయి చర్చ జరగాలని సీతారాం యేచూరి అన్నారు. తన సంక్షోభాన్ని న్యాయవ్యవస్థ తానే పరిష్కరించుకోలేదని చట్టసభలు, ప్రభుత్వాలు కల్పించుకోవాలని అన్నారు. కేసుల కేటాయింపు సక్రమంగా లేదని, న్యాయమూర్తుల మాట ప్రధాన న్యాయమూర్తి వినటంలేదని ఆరోపించటం సుప్రీంలో పాలనా పరమైన సంక్షోభం ఉన్నట్లు అయిందన్నారు.

న్యాయమూర్తుల స్వేచ్ఛపూ కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. నలుగురు న్యాయమూర్తులు మీడియా ముందుకు తెచ్చిన సమస్యలు చిన్నవికాదని ప్రధాన న్యాయమూరిని పదవినుండి తొలగించాలని అన్నారు. అందుకే ఈ విషయంలో పార్లమెంటులో పూర్తి స్థాయి చర్చ జరిగేలా దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఒక తాటిపై తెచ్చేందుకు సిపిఐ(యం) కృషి చేస్తోందని అన్నారు. జనవరి 29లోపుగా తమ కృషికి ఒక రూపం తప్పక ఏర్పడుతుందని చెప్పారు.



విద్యార్థులను మురిపిస్తున్న గురుకులాలు

ఇంటిని మరిపించేలా వంటకాలు.. మూడుపుటలా పౌష్టికాహారం

రోజూ గుడ్డు, పండ్లు.. విద్యార్థుల తల్లిదండ్రుల హర్షం

హైదరాబాద్,జనవరి 23 ప్రభాతవార్త: నగరంలో ప్రభుత్వం గురుకులాలకు పెద్దపీఠం వేస్తుంది. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నది. సన్నబియ్యం, రుచికరమైన కూరలతో విద్యార్థులు కడుపునిండా తినడానికి చర్యలు తీసుకుంటుంది. గతంలో గురుకుల పాఠశాలలకు తమపిల్లలను పంపించేందుకు వెనకడుగు వేసేవారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల నుంచి కూడా తీసికెళ్లి గురుకులాలకు పంపిస్తున్నారు.నెలలో ఆరు రోజులు భోజనంలో నాన్‌వెజ్ ఉంటుండగా,అందులో రెండు సార్లు మటన్,నాలుగు సార్లు చికెన్ వడిస్తున్నారు.ఆదివారం,రెండు బుధవారాల్లో సాయంత్రం పూట చికెన్‌తో వడ్డిస్తున్నారు.నగరంలో 17స్కూళ్లు ఏర్పాటు చేయగా,అందులో 3600మంది విద్యార్థులు చదువుకునేందుకు అవకాశం కల్పించారు.ఆదివారం మధ్యాహ్నం భోజనంలో బగారా అన్నం,మటన్‌తో పాటు,అలుగడ్డకూర,రాత్రి చామగడ్డ అందిస్తున్నారు.సోమవారం మధ్యాహ్నం పాలకూర పప్పు, అలుగడ్డ టమాట ,రాత్రి ఆలుకర్రీ,రసం వడ్డిస్తున్నారు. మంగళవారం బీట్‌రూట్,టమాట పప్పు, రసం,క్యాబేజి ,సాంబార్ అందజేస్తున్నారు. బుదవారం బెండకాయ,పాలకూర పప్పులతో పాటు సాయంత్రం బగారా అన్నం,టమాటతో పాటు చికెన్ కూర వడ్డిస్తున్నారు. గురువారం ఆలుగడ్డ, కాలిఫ్లవర్,సాయంత్రం బీన్స్,శుక్రవారం కాకరకాయ,పొట్లకాయల కూరలు,సాయంత్రం ఫ్రెంచ్‌బీన్స్ ఇస్తున్నారు. శనివారం మునగకాయ,చిక్కుడుకాయ కూరలు, సాయంత్రం మునగకాయ పప్పు ఉంటుంది. రెండుపుటలా సాంబార్,రసంలో ఏదో ఒకటి తప్పనిసరిగా భోజనం పెడుతున్నారు. అంతేగాకుండా చిక్కటి పెరుగుతో పాటు నిమ్మ,మామిడి,ఉసిరికాయ పచ్చడిలో ఏదో ఒకటి ఉంటుంది. విద్యార్థులు కావాలనుకుంటే నెయ్యి కూడా పోస్తున్నారు.

ప్రతిరోజు గుడ్డు,పండ్లు: ప్రతిరోజూ మధ్యాహ్నం భోజనంలో గుడ్డుతోపాటు సాయంత్రం భోజనం చేసిన తరువాత సీజనల్ పండ్లును విద్యార్థులక అందిస్తున్నారు.పడుకునే ముందు బటర్ మిల్క్ నిత్యం గ్లాస్ నిండా ఇస్తున్నారు. స్నాక్స్‌లో ఆదివారం పల్లిపట్టి, సోమవారం సేమియా, మంగళవారం ఉడుకపెట్టిన శనిగలు, బుధవారం క్యారెట్ అల్వా, గురువారం మిల్లెట్ కుక్కీస్, శుక్రవారం ఉడుకపెట్టిన పెసర్లు,శనివారం ఉల్లిగడ్డ పకోడి అందిస్తున్నారు.ప్రతిరోజుగ్లాస్‌నిండా బూస్ట్ ఇవ్వడంతో పాటు రోజుకో రకమైన అల్పహారం ఇస్తున్నారు. ఆదివారం చపాతి,బొండా, సోమవారం రవ్వకేసరి, మంగళవారం పులిహోర,బుధవారం కిచిడితో పాటురైతా,గురువారం అలుకర్రీతో పూరి,శుక్రవారం చట్నీతోఇడ్లీ, శనివారం పొంగళిఅన్నం వడ్డిస్తున్నారు.

పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

బొటానికల్ పాలపిట్ట సైక్లింగ్ పార్కును సందర్శించిన మంత్రి జోగు రామన్న



మంగళవారం బ్యాటరీ కారులో గార్డెన్‌లో పర్యటిస్తున్న మంత్రి జోగు రామన్న తదితరులు

గచ్చిబౌలి, జనవరి 23 ప్రభాతవార్త: పార్కుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఆటవీ శాఖమంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని బొటానికల్ గార్డెన్ సైక్లింగ్ పార్కును, గార్డెన్‌ను అధికారులతో కలిసి మంత్రి జోగు రామన్న సందర్శించారు. గార్డెన్‌లో కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చిన పాలపిట్ట సైక్లింగ్ పార్కులో సైకిల్ ట్రాక్‌ను, బొటానికల్ గార్డెన్‌లో 2కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. గార్డెన్‌లో అందుబాటులో ఉన్న బ్యాటరీ కారులో గార్డెన్‌ను మొత్తం పర్యటించారు. ఈ సందర్భంగా గార్డెన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవులు, పార్కుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. నగరవాసులకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు బొటానికల్ గార్డెన్‌లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో చెత్త కుప్పగా మారిన గార్డెన్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధతో అందంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కేవలం వాకింగ్ కోసం మాత్రమే కాకుండా చిన్నారుల కోసం ఆట,పాటల స్థలాలు, విజ్ఞానాన్ని అందించే లెర్నింగ్ సెంటర్, వ్యాయామశాల, ట్రీహౌజ్, బోటింగ్ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బొటానికల్ గార్డెన్ అభివృద్ధి కోసం మరిన్ని నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసితో కలిసి ఇప్పటికే నగరంలోని 23పార్కులను 30కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలోని మంచిర్యాల, నాగార్జుసాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అడవులను మరింత అభివృద్ధి చేస్తూ పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎండి చందన్‌మిత్రా, ఎడీ రవీందర్‌రెడ్డి, మేనేజర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం ద్వారా దళిత వర్గాల అభ్యున్నతి సాధ్యం: కుమారస్వామి

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: రాజ్యాధికారం ద్వారా దళిత వర్గాల అభ్యున్నతి సాధ్యమని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి అన్నారు. మంగళవారం కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు సాధించుకున్న ఎస్సీ,ఎస్టీ వర్గాలను అగ్రవర్ణాలు అణచివేస్తున్నారని ఆరోపించారు. ప్రమోషన్‌లో చిన్న చూపు చూస్తున్నారని, దళిత వర్గాలకు ఉన్నత పదవి వచ్చే అవకాశం ఉన్న సమయంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకే ఎక్స్‌టెన్షన్ ఇచ్చి తిరిగి పదవిలో కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కింది కులాల ఉద్యోగులను ఎసిబి కేసుల్లో ఇరికించి వారి ఎదగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. మున్సిపల్ కార్పొరేషన్‌లు, వాటర్ వర్క్స్, సీవరేజ్ విభాగాల్లో పారిశుధ్య కార్మికులుగా ఉన్న దళిత వర్గాలను ఎదగకుండా కాంట్రాక్టు కార్మికులుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందని ద్రాక్షగానే మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం అందించకుండా అన్నిప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీలను బానిసలుగానే చూస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్ ఆశయాలను తుంగలోకి తొక్కుతున్న నేపథ్యంలో దళిత, బహుజన వర్గాలు ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారం సాధించాలన్నారు. అప్పుడే అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ స్థాపన ద్వారా భారతదేశంలో అన్ని వర్గాలు అభివృద్ధి సాధిస్తుందని కుమారస్వామి అన్నారు.

చెత్త మహోత్సవాలు

బల్దియాలో మరో వినూత్న కార్యక్రమం

స్వచ్ఛతపై చైతన్య కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: హైదరాబాద నగరంలో నగర వాసుల్లో వ్యర్థపదార్థాల నిర్వహణపై మరింత చైతన్యం కల్పించేందుకు వినూత్నంగా మరో కార్యక్రమాన్ని చేపట్టారు. చెత్త మహోత్సవాలు పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే కుటుంబాలను కలుపుదాం, చెత్తను విడదీద్దాం, మన మారుదాం, మన నగరాన్ని మారుద్దాం, చాయ్‌పే చర్చ, చెత్త విడాకుల దినోత్సవం, చెత్తను విడదీస్తే లక్ష రూపాయల నగదు బహుమతి, దోమలపై సరైన సమాధానాలు అందిస్తే పదిమందికి పదివేల చొప్పున నగదు బహుమతుల తదితర వినూత్న కార్యక్రమాల ద్వారా స్వచ్ఛ నగరవాసులపై చైతన్య పరుస్తున్న జిహెచ్‌ఎంసి ఈనెల 26వ తేది నుంచి మరో వినూత్న చైతన్య కార్యక్రమం చెత్త మహోత్సవాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి ప్రకటించారు. చెత్తను తడి, పొడి చెత్తగా విడదీసి స్వచ్ఛ ఆటోలకు అందించడంపై ప్రత్యేకంగా నియమించిన మూడువేలకు పైగా మహిళా స్వచ్ఛ దూత్‌లు ఇంటింటికి వెళ్లి చైతన్యపరుస్తున్నారు. తాజాగా ప్రతి ఇంట్లో, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో స్వయంగా కంపోస్టింగ్ ఎరువల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడంపై ఈ చెత్త మహోత్సవాల్లో ప్రత్యేకంగా ప్రచారోద్యమాన్ని చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. మన ఇంటో ఉత్పత్తి అయ్యే చెత్త 80శాతం తిగిరి ఉపయోగించుకోవచ్చునని, ముఖ్యంగా హోం కంపోస్టింగ్, కమ్యునిటీ కంపోస్టింగ్, హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్‌హాళ్లు, మార్కెట్‌లలో కంపోస్టింగ్ యూనిట్ల ఏర్పాటు చేసేవిధంగా ప్రధానంగా అవగాహన కల్పించడానికి ప్రణాళిక సిద్దం చేశారు. అతి తక్కువ వ్యయం నుంచి భారీ పరిమాణంలో సేంద్రియ ఎరువుల తయారీ యంత్రాలను గురించిన సమాచారాన్ని అందించడంతో పాటు ఈ వివరాలను జిహెచ్‌ఎంసి వెబ్‌సైట్‌లో ప్రదర్శించనున్నారు. ఇప్పటికే జిహెచ్‌ఎంసిలోని అధికారులు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల ద్వారా కంపోస్టు ఎరువుల తయారు చేయడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ప్రత్యేకంగా రెండు కంపోస్టింగ్ బాక్సులను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. 27న ప్రారంభించే చెత్త మహోత్సవ కార్యక్రమంలో ఈ కంపోస్టింగ్ తయారీ బాక్సులను స్వచ్ఛ దూత్‌లు, ట్రైనర్లకు అందజేయనున్నారు. తడి, పొడి చెత్త విడదీసి స్వచ్ఛదూత యాప్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా లాటరీ గెలుపొందిన వారికి రూ.లక్ష రూపాయల నగదు బహుమతి అందించడం, మస్కిటోయాప్ విజేతలకు రూ.10వేల రూపాయాల చొప్పున పది మందికి అందజేయడం, ఇటీవల నిర్వహించిన స్వచ్ఛ్ స్లోగన్ నివాదాల పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేయడం, స్వచ్ఛ కార్యక్రమాలపై కళాజాత ప్రదర్శనలు తదితర కార్యక్రమాలను ఈ చెత్త మహోత్సవాల్లో భాగంగా నిర్వహించనున్నారు.

అక్రమకట్టడాల నియంత్రణ చర్యలు

వెబ్‌బేస్డ్ ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకురానున్న హెచ్‌ఎండిఎ

ఫిర్యాదు అందిన వెంటనే పర్యవేక్షణ... నోటీసులు

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాలలో విచ్చల విడిగా వెలుస్తున్న అక్రమ కట్టడాలపై హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ దృష్టి సారించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అక్రమ కట్టడాలను కూల్చివేయడంతో పాటు భవిష్యత్తులో నిర్మాణాలు జరగకుండా నియంత్రించేందుకు హెచ్‌ఎండిఎ ఒక ప్రత్యేక ఆన్‌లైన్ పర్యవేక్షణ వ్యవస్థను సిద్ధం చేస్తుంది. దీని కోసం హెచ్‌ఎండిఎ అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ లే అవుట్ ఇన్‌ఫర్‌మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం పేరిట ఒక వెబ్‌బేస్డ్ వ్యవస్థను తయారు చేస్తుంది. సామాన్యులు సైతం తమ వద్ద అక్రమ నిర్మాణాలకు సంబంధించిన సమాచారం ఉంటే హెచ్‌ఎండిఎ వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత కట్టడాలకు చెందిన ఫోటోను ఆన్‌లైన్‌లో ఉంచి ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ప్రతినిధులతో పాటు, సంబంధిత విభాగాధికారులతో సోమవారం తార్నాకాలోని కేంద్ర కార్యాలయంలో హెచ్‌ఎండిఎ కమిషనర్ టి.చిరంజీవులు సమావేశం అయ్యారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని శ్రేష్ట టెక్ సొల్యూషన్ అందిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ప్రజెంటేషన్‌లో అవసరమైన మార్పులను కమిషనర్ సూచించారు. సామాన్య మానవుడు ఫిర్యాదుచేసినా, వెంటనే అక్రమ కట్టడాన్ని తనిఖీ చేసి, నిర్మాణాలను పరిశీలించి పంచనామ కాపిని అక్కడి నుంచే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విధంగా వెబ్‌బేస్‌డ్ మానిటరింగ్ విధానాన్ని తయారుచేయాలని ఆదేశించారు. హెచ్‌ఎండిఎ అధికారులు స్వయంగాగానీ, మీడియా ద్వారా గానీ ఇతర మాధ్యమాల ద్వారా గానీ అక్రమ కట్టడాలున్నట్లుగా సమాచారం పొందిన వెంటనే, ఈ కట్టడాన్ని సందర్శించే అధికారి ఎవరూ? ఎప్పుడు పరిశీలించారు? పరిశీలనలతో బహిర్గమైన వివరాలు అంటే సదరు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? లేదా? స్థానికంగా ఉన్న ఇద్దరు ప్రజలు సమక్షంలో నిర్వహించి అక్కడిక్కడే అప్‌లోడ్ చేస్తారు.

ఆ తరువాత నిర్మాణాలను ఎందుకు కూల్చరాదో స్థానిక సంస్థలకు చెందిన అధికారుల, ఎందుకు కూల్చరాదో స్థానిక సంస్థలకు చెందిన అధికారులు, జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తారు. నియమ నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు చూపించకపోతే అక్రమ కట్టడాలను కూల్చివేస్తారు.

ఈ సమాచారం కూడా ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా సంబంధిత జిల్లా స్థాయి పర్యవేక్షాణాధికారులకు వెళ్తుంది. అంతేకాకుండా కూల్చివేసిన అక్రమ కట్టడాలపై తరువాత కూడా నిఘా ఏర్పాటు చేయడానికి స్థానిక సంస్థల అధికారులకు సమాచారం వెళుతుంది. అంతేకాకుండా కూల్చివేసిన కట్టడాలపై ఎవరైన న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే తరుపరి కేసు విచారణ విషయాలు సైతం మానిటరింగ్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు పొందుపరుస్తారు. అక్రమ కట్టడాలపై సామాన్య మానవుడు ఇచ్చే ఫిర్యాదులు సైతం హెచ్‌ఎండిఎ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు, దాని పరిస్థితి ఏమిటో కూడా ఆన్‌లైన్‌లో తెలుసుకునే వీలు కల్పించేవిధంగా ఉండాలని కమిషనర్ చిరంజీవులు తెలిపారు.

ఆ ఆన్‌లైన్ వ్యవస్థ పూర్తయిన తరువాత అధికారుల్లో జవాబుదారితనంతో పాటు, పారదర్శకత పెరుగుతుందని, అదేవిధంగా అక్రమ కట్టడాలను నియంత్రించడానికి పకడ్బందీ వ్యవస్త ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ప్లానింగ్ అధికారులు నరేందర్, శ్రీనివాస్, చీఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అధికారి సుబ్రమణ్యం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి ఎం.ఎఫ్.రహమాన్, శ్రేష్ట సొల్యూషన్ కంపెనీ సిఈఓ అమరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

బెజవాడ దుర్గగుడి కొత్త ఇఓగా పద్మ

విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 23, ప్రభాతవార్త: దుర్గమ్మ ఆలయానికి కొత్త ఇఓగా డా. ఎం పద్మను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఎండిగా వున్న డా ఎం పద్మ 2004 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి, ఆవిడ రెండు రోజుల్లో ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపటనున్నారని సమాచారం. ఇటీవల ఆలయంలో తాంత్రిక పరమైన పూజలు జరిగాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆలయ ఇఓ సూర్యకుమారిని బాధ్యతలనుండి తప్పించి, దేవాదాయ కమీషనర్ అనురాధకు ఇన్‌చార్జి ఇఓ బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఎం పద్మను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో ఆలయానికి మరో మహిళా ఐఏఎస్‌ను నియమించినట్లైంది.

సమాజంలో మార్పు తీసుకువచ్చే రచనలు రావాలి

సమాజం బాగుపడాలంటే విజ్ఞానం కావాలి అది పుస్తకంతోనే సాధ్యం

హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి



కవాడిగూడ, జనవరి 23 ప్రభాతవార్త:సమాజం బాగుపడాలంటే విజ్ఞానం కావాలని, అది కేవలం పుస్తకంతోనే సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర హోంశాఖామాత్యులు నాయిని నర్సింహారెడ్డి అన్నారు. పుస్తకాల ద్వారా మనం గ్రహించిన జ్ఞానాన్ని సమాజానికి పంచాలన్నారు. సమాజంలో మార్పు తీసుకుకువచ్చే రచనలు రావాలన్నారు. అటువంటి రచనలు, సాహిత్యంతో మన సమాజాన్ని బాగు చేసుకునే ప్రయత్నంలో ముందుకు సాగుదాని ఆయన పిలుపునిచ్చారు. నగరం నడిబొడ్డున ఉన్న తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో కొనసాగుతున్న 31 హైదరాబాద్ జాతీయ బుక ఫెయిర్‌కు మంగళవారం సాయంత్రం హోంశాకామాత్యులు నాయిని నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరాయ్యరు. ఈ సందర్భంగా ప్రముఖ దర్శకులు బి.నరసింగరావుపై ప్రముఖ సినీ రచయిత హెచ్ రమేష్‌బాబు తీసుకువచ్చిన తెలంగాణ తెరకు తొలివెలుగు పుస్తకాన్ని నాయిని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లోహియా రచనలు తనను చాలా ప్రభావితం చేశాయన్నారు. వాటిని చదివిన తర్వాతే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పుస్తకాలతో చాలమంది నాయకులయ్యారని చెప్పారు. ఈ రోజుల్లో పత్రికలు పూర్తిగా వ్యాపార ధోరణిలో మునిగిపోయి వార్తలు ప్రచురిస్తున్నాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలని, అందులో చరిత్ర ఉంటుందని, చేసిన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు సందేశానిస్తాయన్నారు. ఏ ఉద్యమ నాయకుడు ముఖ్యమంత్రి కాలేదని, కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఆయనకు భాషమీద పట్టుందన్నారు. ఆయన ఎన్నో పుస్తకాలు చదివారని, ఆయన ఏ పాటయినా, పద్యమయినా ఇట్టే చెబుతారన్నారు. చరిత్రలో తెలంగాణ సినిమాకు గొప్ప పేరుందన్నారు. సినీరంగం భాగుపడితే సమాజం బాగుపడుతుందన్నారు. కానీ సినీరంగం ధనవంతుల చేతుల్లోకి పోతోందని, ఇది చాలా ప్రమాదమన్నారు. ప్రజల్లో మార్పు తీసుకువచ్చేలా సినిమాలు రావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పాశ్చాత్య వ్యామోహానికి లోనవకుండా మన సంస్కృతిని కాపాడుకోవాలన్నారు.

తెలంగాణ తెరకు తొలి వెలుగు నరసింగరావు

తెలంగాణ తెరకు తొలివెలుగు బి.నరసింగరావు అని పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లోని సినారె సాహిత్యవేదికపై సాహిత్య సమాలోచన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి జరిగిన ఈ తరం తెలంగాణ సినీ దర్శకులు అన్న అంశంపై చర్చ జరిగింది. వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దర్శకులు ఎన్.శంకర్ హాజరవగా ప్రధాన వక్తగా హెచ్.రమేష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ దర్శకులు, నిర్మాత బి.నరసింగరావును ఘనంగా సత్కరించారు. అనంతరం దర్శకులు శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సినిమా సహజమైన జీవిత నేపథ్యాలను ఆవిష్కరించిందన్నారు. మాభూమి, దాసి, మట్టి మనుషులు ఆనేపథ్యంలో వచ్చినవేనన్నారు. ప్రయోగాలు చేయాలి అవి విజయం సాధించాలన్న నిజాయితీ మనలో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలని, ఎవరైనా తాము చిదివిన ఈ పుస్తకంలోని అంశం సినిమాకు ఉపయోగపడుతుందని సూచిస్తే అది తెరకెక్కిస్తానని చెప్పారు. ప్రముఖ దర్శకులు బి.నరసింగరావు మాట్లాడుతూ తెలంగాణకు పరిపూర్ణమైన వ్యక్తిత్వం, స్వతంత్రమైన వ్యక్తిత్వం ఉందని, తెలంగాణ సినిమా భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలన్నారు. తెలంగాణ సినిమా ఉన్నతికి తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తానన్నారు.

ఆధార్ నంబరును ఎక్కడెక్కడ వాడాలన్నదే కీలకం : సుప్రీం

-ప్రైవేటు సర్వర్లపై అభ్యంతరం ఏంటని ప్రశ్న

-ఆధార్ నంబరు వాడినంత మాత్రాన అభద్రతేనా?

-అసంఖ్యాకంగా ఏజెన్సీలు ఉండటమే అసలు సమస్య

-బుధవారం కూడా కొనసాగనున్న వాదనలు



న్యూఢిల్లీ,జనవరి23, ప్రభాతవార్త:అంతటా నెట్‌వర్క్ రాజ్యమేలుతున్న రోజులలో ఆధార్ కార్డు నెంబరును వినియోగించటాని ఉన్న అభ్యతంతరాలు, సమస్యలు తెలపని సుప్రీంకోర్టు పిటిషనర్లును ప్రశ్నించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం మంగళవారం ఆధార్ కార్డు వినియోగంపై దాఖలైన కేసులను విచారిస్తూ...ప్రజల వివరాలు ఆధార్ రూపంలో ప్రైవేటు సర్వర్లలో ఉన్నంత మాత్రాన వివిధ కార్యకలాపాలలో ఆధార్ కార్డు నెబరును పేర్కొంటే వచ్చే సమస్యలు తెలుపమని పిటిషనర్ల న్యాయవాదులను ఫ్రేమింగ్ ఆఫ్ ఇష్యూష్‌లో భాగంగా కోరింది. ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ కోర్టుకు వివరిస్తూ..ఆధార్ డేటాను వందలాది ప్రైవేటు ఎజెనీ స్ లు పొందటం సమస్యే అని అన్నారు. అలా కాక ఒకే ఒక డేటా అథారిటీ ఉన్నట్లైతే సమస్యలు ఉండవని ధర్మాసనానికి వివరించారు. పలు ఎజెన్సీల వల్ల ఆధార్ డేటా దుర్వినియోగం జరుగుతున్న కేసులు ఇప్పటికే ఉన్నాయని.. ఇప్పుడు చర్చలు చేపట్టకపోతే సమస్య తీవ్రంగా ఉంటుందని వివరించారు. ఇప్పుడున్న అభద్రతా పరిస్థితులలోనే అన్ని పథకాలకు,వివిధ ఆర్థిక కార్యకలాపాలకు ఆధార్ నంబరును వినియోగించటం వల్ల తీవ్ర సమస్యలు ఉత న్నమవుతాయని అన్నారు. వ్యక్తిగత వివరాలను సేకరించేటప్పుడే ఎందుకు సేకరిస్తున్నారో అందుకే ఉపయోగించే విధంగా మరింత కఠిన నిబంధనలను అమలు చేయవచ్చుగా అని ధర్మాసనం పిటిషనర్లను ప్రశ్నించింది. అసటు ఆధార్ కార్డు ఉపయోగించటానికే ప్రజలు భయపడే స్థితి ఉందని న్యాయవాదులు బదులు ఇచ్చారు. ఆధార్ కార్డు రాజ్యాంగ బద్ధమైనదేనా అన్న ప్రశ్నతో బాటు.. ఆధార్ కార్డును ఎక్కడెక్కడ భద్రంగా వినియోగించాలి వాటి పరిధి ఎంత అన్న విషయం చాలా ముఖ్యమని బెంచ్ వ్యాఖ్యానించింది. ఆధార్‌పై ప్రజలలో వ్యవతిరేకత ఉన్నా ఇబ్బంది పడుతున్నా, నష్టపోయినా ప్రజలు పోలీసు ఫిర్యాదు ఇచ్చే వీలు లేదని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని న్యాయవాదులు ధర్మాసనానికి పరిస్థితిని వివరించారు. ఆధార్‌కు బదులుగా పాన్ కార్డుల వంటి వివిధ కార్డులను వినియోగిస్తున్నారుగా అన్న ధర్మాసనం ప్రశ్నకు పిటిషనర్ల తరపున న్యాయవాదులు బదులిస్తూ..ఆధార్‌కార్డులను ప్రైవేటు ఎజెనీ స ల వద్ద డేటా భద్రత లేదని సమాచారం లీక్ వల్ల సమస్యలు వస్తున్నాయని వివరించారు. వాదనలు బుధవారం కూడా కొనసాగనున్నాయి.

సైబరాబాద్ పోలీసు కమీషనరేట్‌లో ఫ్యామిలీ కౌన్సెలింగ్

ప్రతీశనివారం కౌన్సెలింగ్ ఎఫ్‌సిసి

కౌన్సెలింగ్ ద్వారా ఒక్కటవుతున్న జంటలు

హైదరాబాద్,జనవరి 23, ప్రభాతవార్త:చిన్నచిన్న కారణాలతో కుటుంబవ్యవస్థ విచ్చినంకావ డం, చిన్నపాటి మనస్పర్థలతో భార్యభర్తలు విడిపోతున్నారు. అలాంటి వారికి అవగాహన కల్పించి ఆ కుటుంభాలను చక్కదిద్దాలనే లక్ష్యంతో సైబరాబాద్ సీపీ సందీప్‌శాండిల్య ఫ్యామిలి కౌన్సిలింగ్ కేంద్రాలను ప్రారంభించారు. సైబరాబాద్ సీపీ సందీప్‌శాండిల్యా ఆధ్వర్యంలో సైబరాబాద్ పరిధిలో ఏర్పాటు చేస్తున్నా కౌన్సిలింగ్ సెంటర్లను సైబరాబాద్ డిసిపిక్రైమ్స్ జానకిశర్మిలా పర్యావేక్షిస్తున్నారు.కాగా ప్రతీపోలీస్‌స్టేషన్‌ల్లో ఓ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రతీ శనివారం ఉదమం 10గంటలనుండి6గంటల వరకు జంటలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఒక్కోసెంటర్‌కు ఆరు నుంచి ఎనిమిది మంది సిబ్బందిని నియమించారు. సైబరాబాద్ పరిధిలోని బాలానగర్ డీసీపీ శేఖర్ మాదాపూర్ డీసీపీ పద్మజా కేసుల విషయంలో, సమన్వయంతో పని చేస్తున్నారు. ఒక్కోడివిజన్‌లో కనీసం ఏసిపిస్థాయి అధికారి పర్యావేక్షణలో ఈ కౌన్సిలింగ్‌సెంటర్లు పనిచేస్తున్నాయి.ప్రతీ సెంటర్లో ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు సైకాలిజిస్టులు, ఒక లీగల్ అడ్వైజర్ ఉంటారు. కేసు తీవ్రతను బట్టి అనుబవజ్ఞులైన నిపుణుల వద్దకు వెళ్లమని సలహాలు ఇస్తుంటారు. ఒకేసారి కాకుండా ఒక్కో జంటకు మూడునాలుగుసార్లు కౌన్సిలింగ్ ఇస్తున్నారు.ఈ కౌన్సిలింగ్‌కు భార్య, భర్తతోపాటు కుటుంబసభ్యులు కూడా హాజరు కావల్సి ఉంటుంది.కూకట్‌పల్లిజోన్‌లో ఇప్పటి వరకు మొత్తం 122 మందిజంటలు కౌన్సిలింగ్‌కు హాజరాయ్యారు.వారిలో 63జంటలను కలిపారు. అలాగే ఎఫ్‌ఐఆర్‌లు21,ఎంఒయూ2, పరిశీలనలో 36కేసులున్నాయి.సైబరాబాద్ పరిధిలోని బాలా నగర్ జోన్లో ఫ్యామిలి కౌన్సిలింగ్ సెంటర్లను మార్చ్ 22వతేదిన ప్రారంభించారు .ఫ్యామిలి కౌన్సిలర్లు ర్యాచల్,విజయ్‌బాస్కర్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 92పిటీషన్లు స్వీకరించారు. ఇందులో కౌన్సిలింగ్ తర్వాత 35జంటలను కలిపారు. ఎఫ్‌ఐఆర్‌లు3 మ్యూచువల్ డ్రైవర్స పరిశీలనలో 51కేసులు ఉన్నాయి.మాదాపూర్‌జోన్లో ఇప్పటి వరకూ మొత్తం 60ఫిటిషన్లు స్వీకరించారు.వారిలో కౌన్సిలింగ్ తర్వాత 26జంటలు కలిసి ఉండటానికి సంసిద్దత వ్యక్తం చేశాయి. ఎప్‌ఐఆర్‌లు రెండు, మ్యాచువల్‌డైవర్స్ 2 పరిశీలనలో 30కేసులున్నాయి.రాజెంద్రనగర్ డివిజన్‌లో ఇప్పటివరకూ 25కేసులు నమోదు చేశారు. అందులో ఏడుజంటలు కాంప్రమైజ్ అయ్యాయి. మిగిలిన 18జంటలు మళ్లీ కౌన్సిలింగ్‌కు హాజరుకానున్నారు.రాజెంద్రనగర్ శంషాబాద్, మొయినాబాద్ ఫ్యామిలికౌన్సిలింగ్ సెంటర్లో ఎం శరత్‌చంద్రమూర్తి,ఎస్‌ప్రబావతి, సాదత్‌ఆలీ, ఆయేషాసనా,పీ వేదప్రకాష్,కే రమేష్‌బాబు, సుబాషాణి కౌన్సిలర్లుగా ఉన్నారు.కాగా చిన్న చిన్న కారణాలతో దంపతులు విడాకులు తీసుకుంటున్నారు. దీంతోవారి పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. దీంతో ఒకరిపై ఒకరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసుకుంటు న్నారు. కాగా ఈ జంటలు పోలీసుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తే విడిపోయే అవకాశాలు తక్కువ. కాగా పని ఒత్తిడితో పోలీసులకు అన్ని వేళలా ఇది సాద్యమయ్యే పనికాదు. అందుకే నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నాం అని సైబరాబాద్ సీపి సందీప్‌శాండిల్య, డీసీపిక్రైమ్స్ జానకి షర్మిలా, తదితర పోలీసు ఉన్నతాదికారులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్‌పుస్తకాలపై యూనిక్ ఐడీ

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పంపిణీ చేయనున్న పట్టాదారు పాసుపుస్తకాలపై యూనిక్ ఐడీని (ప్రత్యేక కోడ్)ను ముద్రించనుంది. ఇప్పటి వరకు చెలామణిలో ఉన్న పాసు పుస్తకాల ఆధారంగా రైతులు బ్యాంకుల నుంచి రుణాలు పొందే అవకాశం ఉండేది. దీనిని అడ్డుపెట్టుకుని నకిలీ రైతులు సైతం ఎన్నో బ్యాంకుల నుంచి రుణాలు పొందారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం రెండేళ్ల కిందటి నుంచే పట్టాదారు పాసు పుస్తకాలకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడాన్ని నిరోధించింది. తాజాగా ప్రభుత్వం మార్చి నెలలో రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పింపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతంలో మాదిరిగా పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా నకిలీ రుణాలు పొందకుండా ఉండేందుకు వాటిపై ప్రత్యేక కోడ్ (యూనిక్ ఐడీ)ని ముద్రించాలని నిర్ణయించింది. ప్రతీ రైతుకూ విడివిడిగా యూనిక్ ఐడీని కేటాయించి దానిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ కోడ్ ద్వారా రైతు వివరాలన్నీ ఆన్‌లైన్‌లో కనిపిస్తాయి. కొత్త పాసు పుస్తకంపై ఈ విధమైన ప్రత్యేకమైన యూనిక్ ఐడీ ఉంటుందనే విషయాన్ని ఇప్పటికే రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖకు తెలిపింది. వచ్చే మార్చి 11 కల్లా కొత్త పాసు పుస్తకాలను సిద్ధం చేయాలని రెవెన్యూ శాఖను సీఎం కేసీఆర్ ఆదేశించిన దృష్టా ఆ దిశగా అ శాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు. వీటి ముద్రణకు కోడ్‌లను రెవెన్యూ ఖాతా వారీగా వచ్చే నెలలో నెలాఖరులో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. పాసు పుస్తకాల ముద్రణ పూర్తయ్యే వరకూ వేచి ఉండకుండా సీడీల్లో రైతుల యూనిక్ ఐడీలను బ్యాంకులకు అందజేయనున్నట్లు రెవెన్యూ శాఖ వెల్లడించింది. ఒక్కో రెవెన్యూ శాఖకు ఒక్కో చెక్‌ను పంపిణీ చేస్తారు. పెట్టుబడి పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాల జారీకి వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. సీఎం ఆమోదం తరువాత అధికారికంగా జారీ చేస్తారు. చెక్‌లను ముద్రించి మొత్తం 8684 గ్రామాలకు పంపడానికి కనీసం 3,4 నెలల సమయం పడుతుందని రెవెన్యూ అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూములపై సమగ్ర సర్వే నిర్వహించింది.

మార్కెట్‌లో పెట్రోడీజిల్ మంటలు



న్యూఢిల్లీ, జనవరి 23: పెట్రోల్, డీజిల్ ధరలు ఏ మాత్రం తగ్గకుండా భారీగా పెరుగుతూనే ఉన్నాయి. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మేర అత్యధిక స్థాయిలను నమోదు చేయడం ఇదే తొలిసారి. ఢిల్లీలో లీటరుపెట్రోల్ ధర రూ.72.38గా రికార్డైందని ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీల రోజువారీ జాబితాలో వెల్లడైంది. ఇది 2014మార్చి నాటి గరిష్టస్థాయి. అదేవిధంగా డీజిల్ ధర లీరుకు రికార్డు స్థాయిలో రూ.63.20ను తాకింది. ముంబైలో ఈ రేట్లు మరింత అధికంగా ఉన్నాయి. ముంబైలో పెట్రోల్ ధరలు 80 మార్కును దాటగా, డీజిల్ రూ.67.30వద్ద అమ్ముడు పోతుంది. ముంబైలో స్థానిక విక్రయపన్ను, వ్యాట్ రేట్లు అధికంగా ఉండటంతో, పెట్రోల్, డీజిల్ ధరలు అక్కడ మరింత ఎకు వగా ఉన్నట్లు తెలిసింది. డిసెంబరు మధ్య నుంచి డీజిల్ ధరలు లీటరుకు రూ.4.86పెరిగినట్లు ఆయిల్ కంపెనీల డేటాలో వెల్లడైంది. అంతర్జాతీయంగా ఆయిల్ ధరలు ఎక్కువగా పెరుగుతుండటంతో, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆయిల్ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ క్రమంలో వచ్చేవారంలో పార్లమెంట్‌కు సమర్పించనున్న 2018-19కేంద్ర బడ్జెట్‌లో ఎక్సైజ్ డ్యూటీని కోత పెట్టాలని ఆయిల్ మంత్రిత్వశాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖను కోరుతోంది. ప్రీ-బడ్జెట్‌కు ముందు సమర్పించిన మెమోరాండంలో ఈ ప్రతిపాదనను ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ముందు ఉంచినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధించే లెవీల్లో లీటరు పెట్రోల్‌పై రూ.19.48ఎక్సైజ్ డ్యూటీ ఉండగా, డీజిల్‌పై రూ.15.33ఎక్సైజ్ డ్యూటీ ఉంది. ఈ ఎక్సైజ్ డ్యూటీలను తగ్గించి, సాధారణ ప్రజలకు కొంత మేర అయినా ఉపశమనం కల్పించాలని అధికారులు తెలిపారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖంలో ఉన్నప్పుడు బిజెపి ప్రభుత్వం 2014 నవంబరు నుంచి 2016 జనవరి వరకు తొమ్మిది సార్లు ఎక్సైజ్ డ్యూటీలను పెంచింది. కేవలం ఒక్కసారి మాత్రమే ఈ డ్యూటీకి కోత పెట్టింది.

నవయుగ చేతికి పోలవరం!

మరో వారానికి పెంచిన టెండర్ షెడ్యూల్

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను మరో సబ్ కాంట్రాక్ట్ సంస్థ నవయుగ చేతికి అప్పగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. గతంలో పనులు చేసిన ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ గడువులోగా పనులు చేయకపోవడంతో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈనేపథ్యంలో కొత్తగా పోలవరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టర్‌గా నిర్మాణం పనులను చేపట్టేందుకు నవయుగ సంస్థ ముందుకుకొచ్చినట్లు తెలియవచ్చింది. ఈ నెలాఖరుకల్లా పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి కావచ్చని అంటున్నారు. తదుపరి ఫిబ్రవరి నెలలో ప్రాజక్టు పనులు ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ జెన్‌కో విద్యుత్ కేంద్రం పనులను సైతం నవయుగ సంస్థ దక్కించుకుంది. దీంతో జల విద్యుత్ పనుల్లో భాగంగా మట్టి పనులను కూడా ఈ సంస్థకే అప్పగించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులకు సంబంధించిన టెండరు జనవరి 18వ తేదీతో ముగియడంతో ఈ టెండర్ల ప్రక్రియను మరో వారం రోజులు వాయిదా వేస్తూ అధికారులు నిర్ణయిం తీసుకున్నారు. కాగా పాత ధరలకు అప్పగిస్తుందా లేక పెంచిన ధరలకు అప్పగిస్తుందా అనేది సందేహాస్పదంగానే మిగిలింది. ధరల సర్దుబాటు కింద అదనపు నిధులను కట్టబెట్టి కమీషన్లను అందుకోవాలన్నదే దీని ఎత్తుగడ అని, పోలవరం జలాశయంలో 60 సీ నిబంధన కింద కొంత భాగం పనులను విడదీస్తూ రాష్ట్ర ప్రభుత్వం 1,483.22 కోట్ల రూపాయలతో టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పీపీఏ అనుమతి లేకుండా జారీ చేశారని, టెండర్‌ను నిలిపివేయాలంటూ కేంద్ర జలవనరుల ఇప్పటికే లేఖ పంపినట్లు సమాచారం. పాత కాంట్రాక్టర్‌కు నెల రోజులు గడువు ఇవ్వాలని, నిర్దేశించిన మేరకు పనులు చేస్తే అదే కాంట్రాక్టు సంస్థను కొనసాగించాలని, లేని పక్షంలో కొత్త టెండర్ అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.



మంగళవారంఅశోక్‌నగర్‌లోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మికాంతారావు

24గంటల విద్యుత్తు సరఫరా దేశంలోనే చరిత్ర సృష్టించింది-కెప్టెన్ లక్ష్మికాంతరావు

ఫోటో రైటప్-ఫైల్‌నేమ్-కెపి)-చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 24గంటల పాటు విద్యుత్తు సరఫరా చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిందని మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మికాంతారావు అన్నారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకరరావును ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పర్యవేక్షణలో ఈ ఘనత సాధించిన ప్రభాకరరావు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకుడు, మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు సోదరుడు పీవీ.మనోహరరావు, ఆలయం చైర్మన్ వీరయ్య, ధర్మాధికారి కృష్ణయ్య, భక్తులు ధర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే వారిపైనే టిఆర్ఎస్ ప్రభుత్వం దమనకాండను కొనసాగిస్తోంది-గద్దర్

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: తెలంగాణలో కనీస మానవ హక్కులు లేకుండా ప్రశ్నించే వారిపైనే టిఆర్ఎస్ ప్రభుత్వం దమనకాండను కొనసాగిస్తోందని ప్రజాయుద్ధనౌక గద్దర్ విమర్శించారు. సామాజిక ఉద్యమనేత మందకృష్ణమాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ విద్యార్థి, మేధావుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మల్లు రవి, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో అతిపెద్ద కమ్యునిటీ అయిన మాదిగ కులానికి నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ మాదిగపై టిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. దానికి మూల్యం చెల్లించుకోవాల్సిన రోజులు ఎంతోదూరంలో లేవన్నారు.

అఖిలపక్షం పేరుతో జాతిని వంచకుం డా అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించే తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణమా దిగ నాయకుడు కాదని, ఆత్మగౌరవ, అస్తిత్వ పోరాటాల, మానవహక్కుల దిక్సూచిగా చూడా లన్నారు. ప్రొఫెసర్ కాశీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలివినోద్‌కుమార్, ప్రొఫెసర్ ముత్తయ్య, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేశ్, చిరంజీవి, టిడిపి నాయకులు బి.శ్రీశైలం, బిజెపి నాయకులు చింతా సాంబమూర్తి, సిపిఎం నేతలు జి.నాగయ్య, సిపిఐ నేత బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి

మేడ్చల్, జనవరి 23,ప్రభాతవార్త:రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మేడ్చల్ పోలీసుస్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. ఆర్మూర్‌కు చెందిన అసీస్ (24), సాయిలు (23)లు కొంపల్లి సినీ ప్లానెట్ వద్ద గద్దిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. అసీస్ సిఎంఆర్ కళాశాలలో బిటెక్ 2016లో పూర్తిచేయగా సాయిలు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. వీరిద్దరు మంగళవారంసాయంత్రం మోటార్ సైకిల్‌పై ఏదో పని నిమిత్తం మేడ్చల్‌కు వస్తుండగా కండ్లకొయ్య బస్టాపు సమీపంలోకి రాగానే అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని రోడ్డుపై పడిపో యారని తెలిపారు.

వెనుకనుంచి వస్తున్న ఆటో వీరిపైనుంచి వెళ్లడంతో అసీస్ అక్కడికక్కడే మరణించగా సాయిలుకు తీవ్ర గాయాలు కావడం తో అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

జాదవ్ కేసులో వాదనలకు సమయం ఇచ్చిన అంతర్జాతీయ న్యాయస్థానం

-ఇరుదేశాలకు రిటెన్ ఆర్యుమెంట్లకు అనుమతి ఐసిజె

-ఏప్రియల్17, జులై17లోగా సమర్పించాలి



మాజీ నౌకాదళం అధికారి కులభూషణ్ జాదవ్

న్యూఢిల్లీ,జనవరి23,ప్రభతవార్త:పాకిస్థాన్ ఉరిశిక్ష విధించిన భారత్‌కు చెందిన మాజీ నౌకాదళం అధికారి కులభూషణ్ జాదవ్ కేసులో నెదరాలండులోని అంతర్జాతీయ న్యాయస్థానం ఇరు దేశాలు తమ వాదనలను వినిపించేందుకు సమయాన్ని ఇచ్చింది. ఐక్యరాజ్య సమితి అధికార ప్రతితనిధులు అందించిన సమాచారం ప్రకారం.. ఏప్రియల్17, జులై17లోగా ఇరుదేశాలు తమ తమ వాదనలను వ్రాత పూర్వకంగా సమర్పించేందుకు సమయం ఇచ్చినట్టు తెలిపారు. పాక్ జాదవ్‌కు ఉరిశిక్ష విధించినందుకు వ్యవతిరేకంగా గత ఏడాది భారత్ అంతర్జాతీయ న్యాయస్థానంను ఆశ్రయించింది. గత ఏడాది మే18న పదిమంది న్యాయమూర్తులున్న ధర్మాసనం కేసును విచారించి.. పాక్ వేసిన ఉరిశిక్ష అమలును నిలిపివేసింది. ఇరుపక్షాల వాదనలను వినేందుకు మంగళవారం తాజాగా సమయాన్ని కేటాయించింది. భారత్‌కు గుఢచర్యం చేసేందుకు పాక్‌లో అక్రమంగా చొరబడినట్లు ఆరోపణలు చేస్తూ.. గత ఏడాది మార్చిలో జాదవ్‌ను అరెస్టు చేసింది. తర్వాత కేసును విచారించిన సైనిక న్యాయస్థానం జాదవ్‌కు ఉరిశిక్షను విధించింది. అయితే భారత్ మాత్రం జాదవ్ రిటైర్డు ఉద్యోగి అని, వ్యాపార నిమిత్తం ఇరాన్‌కు వెళ్లాడని పాక్ అతనిని ఎత్తుకొచ్చి నటకమాడుతోందని భారత్ పాక్‌పై ఆరోపిస్తోంది.

రెండువేలకు మించి నగదు చెల్లింపులు చేయవద్దు

పార్టీ విరాళాలపై ఆదాయపు పన్నుశాఖ హెచ్చరిక

న్యూఢిల్లీ,జనవరి 23: రాజకీయ పార్టీలకు రెండు వేల రూపాయలకుమించి ఇచ్చే విరాళాలు, అక్రమ నగదు లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని ఆదాయపు పన్నుశాఖ తీవ్రంగా హెచ్చరించింది. ఎన్నికల విరాళాల విధానాన్ని ప్రక్షాళనచేసేందుకుగాను ప్రభుత్వం ఈ ఏడాదిలోనే ఎన్నికల బాండ్లను ప్రవేశపెట్టింది. ఇందుకుసంబంధించి భారతీయస్టేట్‌బ్యాంకు అన్నిశాఖల్లోను ఈ బాండ్లు లభించేటట్లువీలు కల్పించింది. రెండువేల రూపాయలకుమించి ఏ ఒక్కరు కూడా నగదు రూపంలో విరాళాలు ఇవ్వకూడదని నిర్దేశించింది. పన్నులశాఖ ఇందుకు సంబంధించి అన్ని దిన పత్రికల్లోను వ్యాపారప్రకటనలు జారీచేసింది. ఒక రిజిస్టరు ట్రస్టుకు గాని, రాజకీయ పార్టీకి గాని విరాళాలను నగదురూపంలో ఇవ్వకూడదని నిర్దేశించింది. ఆదాయపుపన్నుశాఖపరంగా ఇదే మొదటిసారి హెచ్చరించడం అని నిపుణులు చెపుతున్నారు. సిబిడిటి కూడా ఇదేతరహాలో రాజకీయ విరాళాలపై మార్గదర్శకాలను జారీచేసింది. ఐటి పబ్లిక్ అడ్వయిజరీనుంచి ఖచ్చితంగా అమలవుతోంది. ప్రభుత్వం ఎన్నికల బాండ్ల స్కీంను సైతం నోటిపైచేసింది. ప్రజలకుచే యకూడని అంశాలపై మరికొన్నిమార్గదర్శకాలను నిర్దేశించింది. ఒకేరోజులో రూ.2 లక్షలకు మించి నగదును స్వీకరించచవద్దని ఒకే కార్యక్రమానికి సంబంధించి ఒక్కరోజులో బహుళ లావాదేవీలను సైతం అనుమతించకూడదనినిర్దేశించింది. స్థిరాస్థి బదిలీకి సంబంధించి రూ.20వేలకు మించి తిరిగి చెల్లింపులు, లేదా తీసుకోవడం వంటివి ఉండబోదు. ఐటిశాఖ ఏ ఒక్కరైనా సరే రూ.10వేల కు మించి నగదురూపంలో బిజినెస్, లేదా వృత్తిపరంగా చెల్లింపులు చేయకూడదని నిర్దేశించింది. ఈ తరహా లావాదేవీలకు నగదు లావాదేవీలు ఉండబోవని ఐటిశాఖ స్పష్టంచేసింది. వీటిని ఉల్లంఘించిన వారిపై జరిమానా విధిస్తామని వివరించింది. నగదురహితంగా వెళ్లాలని, స్వచ్ఛంగా కొనసాగాలని వ్యాపారప్రకటనలో ఐటిశాఖ వెల్లడించింది. ఇలాంటి ఉల్లంఘనలు ఎక్కడజరిగినా వెంటనే ఐటిశాఖ దృష్టికి తీసుకుని రావాలని ఆదేశించింది. నల్లధనం,బినామీ ఆస్తుల లావాదేవీలు వ్యవహారాలను ఇమెయిల్‌ద్వారా బ్లాక్‌మనీ ఇన్ఫోఎట్‌దిరేట్ ఆఫ్ ఇన్‌కమ్‌ట్యాక్స్ డాట్ జిఒవిడాట్‌ఇన్ లేదా ఎన్‌బ్లాక్‌మనీ ఇన్ఫో ఎట్‌దిరేట్‌ఆఫ్ ఇనకమ్‌ఇట్యాక్స్ డాట్ జిఒబిడాట్‌ఇన్‌కు మెయిల్‌చేయవచ్చని లేదా సంబంధిత ప్రాంతంలోని ఐటిశాఖ ప్రిన్సిపల్ కమిషనర్‌కు నివేదించాలని కోరింది. నగదు విరాళాలను రద్దుచేసి ఎన్నికల బాండ్లను తీసుకురావడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, ఎంపికచేసిన మాసాల్లో పదిరోజులపాటు ఎస్‌బిఐ ఈ బాండ్లుజారీచేస్తుందన్నారు.

దేశంలోనే రాష్ట్ర రహదారులను నం 1గా తీర్చి దిద్దుతాం

మంత్రి తుమ్మల

ప్రభాతవార్త ప్రతినిధి / పెద్దపల్లి



మంగళవారం రామగుండం పెద్దంపేటలో ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల. చిత్రంలో మంత్రి ఈటల రాజేందర్

దేశంలోనే రాష్ట్ర రహదారులను ప్రథమ స్థానంలో తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఆర్అండ్‌బి మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రామగుండం సమీపంలో పెద్దంపేట ఆర్ఓబి బ్రిడ్జ్‌ను ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్‌తో కలిసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలోమంత్రి మాట్లాడుతూ ఆర్ఓబి బ్రిడ్జిను స్థానిక పార్లమెంట్ సభ్యుల సహకారంతో అధికారులకు, ఏజెన్సీలకు, స్థానిక ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం తీసుకున్న విధానాల వలన ఆరు నెలల సమయంలోనే విద్యుత్ సమస్యను అధిగమించామని, తెలంగాణలో 2000కి.మీ జాతీయ రహదారులు కూడా లేవని, రాష్ట్రం సాధించిన తరువాత 3000కి.మీల రహదారులను కేంద్రం వద్ద సాధించి జాతీయ రహదారులలో సగటు కంటే మన రాష్ట్రంలోనే జాతీయ రహదారులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆర్థిక శాఖమంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిదని అన్నారు. 1,16,000 ఉదో గ్యాలతో, ఎరువుల కర్మాగారంలో వెలుగొందిన రామగుండం ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైందని రాష్ట్రం ఏర్పాటైనా రామగుండానికి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ మాట్లాడుతూ అధికారుల సహకారంతో అతి కాలంలోనే ఆర్ఓబి బ్రిడ్జ్ పూర్తి చేశామని రామగుండం అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి వివిధ శాఖల ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారని, రూ.5000కోట్లతో ఎరువుల కర్మాగారాన్ని పున:రుద్ధరించామని ఆటోనగర్ ఏర్పాటు చేశామని త్వరలోనే పెద్దపల్లిలో 4, మంచిర్యాలలో 3, ఆరోఓబిలు మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల గురించి నిరంతరం ఆలోచిస్తూ ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దేవసేన మాట్లాడుతూ ఆరోఓబి బ్రిడ్జ్‌ను పూర్తి చేసిన ఆర్అండ్‌బి శాఖ సిబ్బందిని అభినందించారు. మన రాష్ట్ర వృద్ధి రేటు దేశంలోనే మొదటి స్థానంలో ఉందని పెద్దపల్లి జిల్లా పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. సభ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 30,000కోట్లతో రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నామని ఆర్ఓబి బ్రిడ్జ్ నిర్మాణంలో కష్టపడి పనిచేసిన అధికారులను అభినందించారు. మంత్రికి 1.6కి.మీ రోడ్డును రూ.5.5కోట్లతో ఫోర్‌లైన్ రోడ్, సెంట్రల్ లైటింగ్‌తో మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జడ్‌పి చైర్ పర్సన్ తుల ఉమ, ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు,రామగుండం మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, గోదావరిఖని ఏసీపీ అపూర్వ రావు, స్త్రీ, శిశు సంక్షేమ శాక ఆర్గనైజర్ మూల విజయా రెడ్డి, ప్రజాప్రతినిధులుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం విజయవాడలో జరిగిన సిపిఐ కృష్ణాజిల్లా సమితి మహాసభలో మాట్లాడుతున్న ఆ పార్టీ జాతీయ కార్యదర్శి డా. నారాయణ

బిజెపి పాలనతో దేశానికి ముప్పు

సిపిఐ జాతీయ కార్యదర్శి డా. నారాయణ

నందిగామ,జనవరి 23, ప్రభాతవార్త: దేశానికి భారతీయ జనతాపార్టీ పాలనతోనే తీవ్ర నష్టం వాటిల్లుతుందని,ప్రజల్లో సామాజికవర్గ విద్వేషాలను రెచ్చగొట్టడ ద్వారా తన పదవిని కాపాడుకునేందుకు ప్రధాని నరేంద్రమోడీ ప్రయత్నిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కనకాల నారాయణ అన్నారు. నందిగామలో సిపిఐ 24వ జిల్లా మహా సభల్లో భాగంగా మంగళవారం కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు సమావేశ ప్రాంగణంలో జరిగిన ప్రతినిధుల సభలో ఆయన ఉద్వేగ పూరితంగా మాట్లాడుతూ హిందుత్వవాద దేశానికి అత్యంత ప్రమాదకరమయిన వాదమన్నారు. దేశానికి విదేశీపెట్టు బడిదారి శక్తులతో అత్యంత ప్రమాదముం దని భావించమని,అంతకన్నా విపత్కరమయిన పరిస్థితులకు బిజెపి అవకాశం కల్పిస్తుంద న్నారు. ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరించటంతో పాటుగా వారి జీవన విధానాన్ని, ఆహారపు అలవాట్లును తానే నిర్దేశిస్తుందన్నారు. ఇది ఎంత మాత్రం సహించటానికి వీలులేని విషయంగా ఆయన అభివర్ణించారు. దేశంలో మతత వ్యశక్తులను,వేర్పాటు వాద శక్తులను ప్రభుత్వం స్వయంగా పోషించటం దారుణమన్నారు. నరేంద్ర మోడీ పరిపాలనను ప్రజలు తిప్పికొడుతున్నా,ఆయా రాష్ట్రాల్లో అప్రజాసా వ్యమి విధానాల్లో అధికారాన్ని చేపట్టి అది తమ బలమని బిజెపి చెప్పుకోవటం దారుణమన్నారు. దేశంలో ప్రజల మనోభావాలను సైతం కబ్జా చేసే దిశలో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్ని కయిన ఆప్ ప్రభుత్వాన్ని దించేసేందుకు అనేక కుట్రలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే 20మంది ఆప్ ఎంఎల్ఎలను ఎన్నికల కమీషన్ అనుర్హులుగా ప్రకటించటం దానికి రాష్ట్రపతి కొవిద్ హడావిడిగా ఆమోదం తెలపటం తీవ్ర అభ్యంతరకర మయిన విషయమన్నారు. ఈ అంశం ఇంకా హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా 48గంటల్లో పదవి విరమణ చేయాల్సి న ఎన్నికల కమీషనర్ ఈ నిర్ణయం తీసుకోవటం దారుణమన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఈ తరహా కేసులున్నప్పటికి కేవలం ఆప్ ఎంఎల్ఎపై అనర్హత వేటు విధించటం దారుణమన్నారు. తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పిరాయింపు చట్టాన్ని అవహేళన చేస్తూ కొందరు ప్రజాప్రతినిధులు మంత్రి పదవులు అనుభవిస్తుంటే ఎన్నికల సంఘం నిద్రపోతుందా అన్నారు.ఎన్నికల కమిషన్‌ను మోడీ తన కనుసన్నల్లో నడిపిస్తున్నా రన్నారు. ఎన్నికల కమిషన్‌ను మోడీ తన కనుసన్నల్లో నడిపిస్తున్నారన్నారు.దేశంలో భారతీయ జనతాపార్టీ కప్పుతున్న కషాయం మాయ కందువాలో మునుగులో రాష్ట్రపతి,గవర్నరు, న్యాయ వ్యవస్థ, సిబిఐ పనిచేయటం దారుణమన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులే న్యాయం కోసం ప్రజల ముందుకు వచ్చిన ఘటన బిజెపి ప్రభుత్వ హయంలో చోటుచేసుకుందన్నారు. రాజ్యాంగాన్ని బిజెపి తన జేబు సంస్థగా మార్చి అమలు చేస్తుందన్నారు. అత్యున్నత గౌరవనీయ రాష్ట్రపతి పార్టీ ప్రయోజనాల కోసం తన పదవి తాకట్టు పెట్టడం చారిత్రక తప్పిదంగా అభివర్ణించారు. పెద్దనోట్ల రద్దు చేయటం ద్వారా 150మంది సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలు మరణించార న్నారు. కార్పోరేట్‌శక్తులతో కుమ్మక్కయి కేంద్రం ఈ దారుణానికి పాల్పడిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేసేందుకు సిపిఐ ప్రయత్నిస్తుంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి భయపడుతు న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి భయపడుతున్నారని ఇదే సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే విషయంలో కేంద్రం కప్పదాటు వైఖరిని అవలంభిస్తే, నిగ్గదీయలేని స్థితిలో ఆయనను న్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం తనకు తాను ప్రచారం చేసుకోవటం తప్పించి. జరిగిన అభివృద్ధి శూన్యమ న్నారు. రాజధాని నిర్మాణం,ఇతర ప్రయోజనాల కల్పనల వాగ్దానాలతో ముఖ్యమంత్రి జనాన్ని నమ్మించి మోసగిస్తున్నారన్నారు. కార్మిక ప్రయోజ నాలను పూర్తిగా హరిస్తున్నారన్నారు. నందిగామ కమ్యూనిస్టు పార్టీ కంచుకోటగా అభివర్ణించారు. జిల్లాలో అనేక జాతీయ మహాసభలు నిర్వహించిన ఘనత తమ పార్టీకి ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు,ప్లానింగ్ కమీషన్ రద్దు,రాయితీలో కోత. ప్రైవేటీకరణకు ప్రాధాన్యత వంటి ప్రజావ్యతిరేక విధానాలకు కేంద్రం పాల్పడుతుందన్నారు

తిరుమలలో చక్కటి ఏర్పాట్లు

భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాల పంపిణీ: టిటిడి జెఇఒ శ్రీనివాసరాజు



మంగళవారం తిరుమలలో భక్తుల సౌకర్యాలను తనిఖీ చేస్తున్న టిటిడి జెఇఒ శ్రీనివాసరాజు

తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: సూర్య జయంతిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి బుధవారం ఉదయం నుంచి రాత్రివరకు అత్యంతవైభవంగా జరగనున్న ఏడువాహనసేవలు వీక్షించేందుకు విచ్చేసే భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్యాలరీలు, ప్రవేశద్వారాలు ఏర్పాటుచేశామని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు వెల్లడించారు. నిర్ధేశించిన చోట్ల ఏర్పాటుచేసిన ఈ ప్రవేశద్వారాల నుంచి భక్తులు ఆలయమాఢ వీధుల్లోని గ్యాలరీలకు చేరుకోవాలన్నారు. గ్యాలరీల్లో భక్తులు ప్రశాంతంగా స్వామివారి వాహనసేవలను దర్శనం చేసుకోవాలన్నారు. వాహనసేవలో స్వామి దర్శనం ముగిసిన తరువాత భక్తులు సులభంగా వెలుపలకు చేరుకునేందుకు వీలుగా ద్వారాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రథసప్తమి పురస్కరించుకుని తిరుమల ఆలయమాఢవీధుల్లో ఏర్పాటు చేసిన గ్యాలరీలు,భక్తులకు కల్పించిన సౌకర్యాలపై మంగళవారం మధ్యాహ్నం టిటిడి అధికారులతో కలసి జెఇవో శ్రీనివాసరాజు తనిఖీలు చేశారు. మినీబ్రహ్మోత్స వాన ఒకేరోజు ఉదయం నుంచి రాత్రివరకు బుధవారం ఏడువాహనాలపై శ్రీవారు ఊరేగనుండటంతో భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవాల్సి న దారులు, వెలుపలకు రావలసిన మార్గాలు, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ తదితర అంశాలపై జెఇవో శ్రీనివాసరాజు తనిఖీలు చేసి పలుసూచనలు చేశారు.

రాష్ట్రప్రజలకు సేవచేసే శక్తిని ప్రసాదించాలి

మంత్రి లోకేశ్ జన్మదినాన టిఎన్ఎస్ఎఫ్ కొబ్బరికాయల మొక్కులు

తిరుమల,జనవరి 23 ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ప్రజలకు మరింత అవసరమైన సేవలందించేందుకు యువనేత ,రాష్ట్రమంత్రి నారాలోకేశ్‌కు పూరి_స్థాయిలో శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని,ఆరోగ్యవంతమైన జీవితం ఇవ్వాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆకాంక్షించారు. నారాలోకేశ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఉదయం టిఎన్ఎస్ఎఫ్ జాతీయనేత ఎ.రవినాయుడు ఆధ్వర్యంలో తిరుమలలో శ్రీవారి ఆలయం సమీపంలోని అఃలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులుతీర్చుకున్నారు. రాష్ట్రం అభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోబాటు యువనేత ,మంత్రి నారాలోకేశ్ కృషికి భగవంతుని ఆశీర్వాదం కోరారు. నారాలోకేశ్ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా వుండాలని ఆకాంక్షించారు.

రథసప్తమితో తిరుమల కిటకిట, శ్రీవారి దర్శనానికి 12గంటలు

తిరుమల,జనవరి 23 ప్రభాతవార్తప్రతినిధి: సూర్యజయంతి,రథసప్తమి సందర్భంగా ముందు రోజే కలియుగవైకుంఠం ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారింది. ఉదయం 11గంటలకు తిరుమలకు లక్షలమంది భక్తులు చేరుకున్నారు. దీంతో మధ్యాహ్నం 12గంటలకు తిరుమలలో గదులు కేటాయించే పద్మావతిఅతిథిగృహం, సిఆర్‌వో, టిబి కౌంటర్ తదితర ప్రాంతాల్లో గదులుఖాళీలేవనే బోర్డులు పెట్టేశారు. గదులకోసం బారులుతీరారు. రథసప్తమిన ఏడువాహనాల వీక్షణకు భక్తులు చేరుకోవడంతో రద్దీగా మారింది. శ్రీనివాసుడి వాహనాల సేవల దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తిరుమలకొండకు చేరుకున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో మంగళవారం సాయంత్రానికి కనీస సౌకర్యాలు పొందడం కోసం అవస్థలు పడుతున్నారు. వెంకన్న దర్శనానికి వైకుంఠం-2లో అన్నికంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 12గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 46,966వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. పెరిగినభక్తులతో తిరుమలకొండ కిటకిటలాడుతోంది.

భార్య కాపురానికి రాలేదని భర్త, కొడుకు ఆత్మహత్యాయత్నం

కడప, జనవరి 23, ప్రభాతవార్త: గత ఏడాది నుంచి భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపం చెందిన భర్త, కుమారుడు మంగళవారం కడప కలెక్టరేట్ ఆవరణంలో విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే... పులివెందుల మండలం కోమన్నూతల గ్రామానికి చెందిన గండి గంగరాజు భార్య అంజలి, వీరికి ముగ్గురు పిల్లలు. గత ఏడాది నుంచి భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో భార్య అంజలి ప్రొద్దుటూరు మండలం నాగనూనెపల్లె తల్లిదండ్రుల వద్ద ఉండిపోయింది. పెద్ద మనుషుల ద్వారా భర్త కాపురానికి పిలిచిన రాకపోవడంతో మనస్థాపం చెందిన భర్త మంగళవారం ఉదయం కడప కలెక్టర్ కార్యాలయంలో కుమారుడు రాజేష్ (10) కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సృహ తప్పి పడిపోవడంతో కలెక్టరేట్ ఎవో శ్రీనివాసులు హుటాహుటిన తండ్రి కొడుకులను తన వాహనంలో రిమ్స్‌కు తరలించారు. గంగరాజుకు కుమార్తె అమృత 8వ తరగతి పెద్దపసుపుల మండలం కస్తూరిభా పాఠశాలలో చదువుతోంది. చిన్న కుమారుడు తల్లిదగ్గర ఉంటూ చదువుకుంటున్నాడు. భార్య కాపురానికి రాలేదని ఈ ఘాతానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.



చికిత్స పొందుతున్న రాజేష్, గండి గంగరాజు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

పశ్చిమలో విగతజీవులైన తూర్పుగోదావరి జిల్లా వాసులు

తాడేపల్లిగూడెం,జనవరి 23,ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు మృతి చెందారు. తాడేపల్లిగూడెం రూరల్ సిఐ రాజశేఖర్ పర్యవేక్షణలో అనంతపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మంగళవారం అనంతపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడ నుండి వస్తున్న నానో కారును లారీ ఢీకొట్టింది. మార్గం మధ్యలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన తల్లి,కూతురు అక్కడికక్కడే దుర్మరణం పాలు కాగా గాయాలపాలైన ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతులు తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దోసకాలయపల్లి వాస్తవ్యులుగా పేర్కొంటున్నారు. మృతి చెందినవారిలో పొన్నా దేవి (30), నిత్య (2) గాయాలపాలైన సురేష్ అనే యువకుడు పెద్దాపురం గ్రామానికి చెందినవాడు వైద్యం కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు పోడూరి సురే ంద్రరఘునాధ కుమారశర్మ, సువర్చ (5) వీరు మెరుగైన వైద్యం కోసం తాడేపల్లిగూడెం నుండి ఏలూరుకు తరలించినట్లు తెలిపారు. మృత్యువాత పడ్డవారికి తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో శవ పంచనామా నిర్వహించారు. విజయవాడలో బంధువులను కాశీకి వెళ్లే రైలు ఎక్కించి తిరిగి నానో కారులో వస్తుండగా మార్గం మధ్యలో అనంతపల్లి వస్తున్న ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టిన నేపథ్యంలో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అనంతపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన పెన్షన్ విధానం రద్దుకై నిరంతర పోరాటం

గుంతకల్లు రైల్వే, జనవరి 23 ప్రభాతవార్త: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసేవరకు ఎన్ఎఫ్ఐఆర్ నిరంతరంగా పోరాడుతూనే ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికవర్గం అయోమయంలో ఉందని ఎన్ఎఫ్ఐఆర్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, దక్షిణమధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ జోనల్ సహాయ ప్రధాన కార్యదర్శి ఎం.భరణీభాను ప్రసాద్ పేర్కొన్నారు. న్యాయమైన కోర్కెల సాధనకు ఎంప్లాయీస్ సంఘ్ రైల్వే కార్మిక సంస్థ మంగళవారం స్థానిక డీఆర్ఎం కార్యాలయం ఎదుట మహాధర్నాను నిర్వహించింది. ఈ సంద ర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన భరణీభాను ప్రసాద్ తనదైన విశిష్ట శైలితో భూషణ, ధూష ణలతో కేంద్ర ప్రభుత వ్వంపై, వాస్తవాలను కప్పి పుచ్చి కార్మికులను పక్కదోవ పట్టిస్తున్న వైనంపై వివరించారు.

వ్యక్తిగత మనుగడ కోసమే కెవిపి ఆరోపణలు: ఎమ్మెల్సీ డా. ఎంవివిఎస్ మూర్తి

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ హాయంలో ప్రభుత్వానికి ప్రధాన సలహా దారునిగా ఉంటూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొం టున్న కె.వి.పి.రామచంద్రరావు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే ముందు తాము రాష్ట్రాన్ని ఎంతగా అధోగతిపాలు చేశారో గుర్తుకు తెచ్చుకోవాలని రాష్ట్ర శాసనమండలి సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కెవిపి విడుదల చేసిన లేఖపై డాక్టర్ మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో ఉంటూ పలు పథ కాల అమలుకు కృషి చేసిందని, గత ప్రభుత్వ హాయంలో సాధ్యం కాని ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తెచ్చి సకాలంలో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తోంద న్నారు. ప్రజా బ్యాలెట్ ద్వారా కాక కాంగ్రెస్ నేతలను ప్రసన్నం చేసుకొని రాజ్యసభకు చేరిన కెవిపి రాష్ట్ర ప్రగతికి సహకారించడం మాని బహిరంగ విమ ర్శలకు దిగ డాన్ని ప్రజలు గమని స్తున్నారని డాక్టర్ మూర్తి పేర్కొ న్నా రు. రాష్ట్ర ప్రతిష్ట దిగజార్చడంలో కెవి పి వంటి ఉద్దం డులు గత ప్రభు త్వంలో కీలకపాత్ర పోషిం చారని తిరిగి నవ్యాం ధ్రప్రదేశ్ నిర్మా ణంలో చంద్ర బాబు అహర్నిశలు శ్రమిస్తూ పెట్టు బడులను ఆకర్షించడానిన జీర్ణించుకోలేక పోతున్నారని డాక్టర్ మూర్తి విమర్శించారు. అతి తక్కువకాలంలో ప్రణాళికాయుతంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న చంద్రబాబు నాయుడుపై కెవిపి రామచంద్రరావు విమర్శలు మానకపోతే ఆయన పార్టీని రాష్ట్రంలో పునాదులు లేకుండా ప్రజలు బుద్ధి చెబుతారని డాక్టర్ మూర్తి హితవుపలికారు.

న్యాయం చేయాలని మృతదేహంతో ధర్నా

కలెక్టర్ కార్యాలయం ముట్టడి



మంగళవారం జగిత్యాల కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రభాతవార్త ప్రతినిధి / జగిత్యాల

తన భూ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో సోమవారం పిర్యాదు చేయడానికి వచ్చి క్రిమిసంహారక మందుతాగి రాత్రి మృతిచెందగా కుటుంబసభ్యులు దళిత సంఘాలు న్యాయం చేయాలంటూ మంగళవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా రాస్తారోకో నిర్వహించగా జిల్లా కలెక్టర్ శరత్ హామీతో ధర్నా విరమించారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపెల్లి గ్రామానికి చెందిన చిట్యాల గంగారాం అనే రైతు 1 ఎకరం 20 గుంటల భూమి 18 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తున్నారు. సాధాబైనామీలో భాగంగా తన పేరు రికార్డులో లేనందున 1 ఎకరం 20 గుంటల భూమి గతంలో భూమి అమ్మిన వ్యక్తులకు భూమి రికార్డులో నమోదు చేయించుకోవాలని రెవెన్యూ అధికారులు తెలిపారు. దీనితో గంగారాం ఆ భూమిని 18 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి వ్యవసాయం చేయించుకుంటున్న భూమి పహనిలో నమోదు కాలేదని ఇప్పుడు నమోదు చేయాలని అనేక మార్లు కారాలయాలు చుట్టు తిరిగాడు. పలువురు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సమస్యను పరిష్కరించాలంటూ జగిత్యాలలో ప్రజావాణిలో పిర్యాదు చేయడానికి వచ్చి క్రిమి సంహారక మందు త్రాగి కరీంనగర్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, దళిత సంఘాలు కలెక్టరేట్ కార్యాలయం ముందు న్యాయం చేయాలంటూ ధర్నా రాస్తారోకో చేయగా గంట సేపు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ధర్నా విరమించే ప్రయత్నం చేయగా సమేమిరా అన్నారు. జిల్లా కలెక్టర్ శరత్ మృతుని కుంటుబానికి న్యాయం చేస్తానని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు.

శివభక్తులకు సదుపాయాలు: శాఖల సమన్వయంతో శివరాత్రి

కలెక్టర్ ప్రద్యుమ్న

శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన చిత్తూరుజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చేనెల 8 నుంచి ప్రారంభమయ్యే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తుల మౌళిక సదుపాయాల కల్పన కోసం సమావేశమయ్యామని జిల్లా కలెక్టర్ ప్రద్యూమ్న తెలిపారు. మంగళవారం ఇక్కడి ఆలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆయన్ను కలసిన విలేకరులతో మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు కనీస సదుపాయాలు సుదర్శనం ఏర్పాటుకు సంబంధించి వివిధ శాఖలతోనూ దేవస్థానం అధికారులతో చర్చించామన్నారు. మహాశివరాత్రి పర్వదినాన గత ఏడాది సుమారు రెండు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డులు చెబుతున్నాయని అయితే ఈ సారి ఇంకా ఎక్కువ మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు.

కీలక నిర్ణయాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని 13 రోజుల పాటు నిర్వహించటం ఆనవాయితిగా పేర్కొన్నారన్నారు. ఇందులో ముఖ్యంగా ఒక్క మహాశివరాత్రి పర్వదినాన మాత్రమే ఆలయంలో దర్శనాలుం టాయని మిగిలిన రోజుల్లో ఉత్సవాలకే ప్రాధాన్యత అని వివరించారు. ఫిబ్రవరి 13న మహాశివరాత్రి పర్వదినం కాబట్టి ఆ రోజూ వేకువ జాము నుంచి మరుసటి రోజు ఉదయం 6గంటల వరకు లింగోద్భవం అభిషేకం పూర్తి అయ్యే వరకు గర్భగుడిలోని స్వామి అమ్మవార్ల దర్శనం కేవలం లఘు,మహాలఘు దర్శనాలు మాత్రమే అన్నారు. ఎవరైనా సరే విఐపిలు కానీ సామాన్య భక్తులు కాని ఒకే సూత్రం అన్నారు. గత ఏడాది శివరాత్రి పర్వదినాన అవలంభించిన దర్శనాలనే అమలు చేయటానికి నిర్ణయించినట్లు కలెక్టర్ వివరించారు. కాగా వచ్చే భక్తులకు పరిశుభ్రత వాతావరణం కల్పించుటకు 300 మంది కార్మికుల్ని నియమిస్తున్నట్లు వివరించారు. క ఆగా గత ఏడాది చిన్నపిల్లలు సుమారు 90 మంది తప్పిపోయారు. ఈ ఏడాది ఈ తప్పిదం జరగకుండా గట్టిచర్యలు తీసుకున్నట్లు వివరిం చారు. గతంలో కృష్ణాపుష్కరాలకు అనుసరించిన 'మిస్సింగ్ చైల్డ్ ట్యాగ్' విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఒక వేళ పిల్లలు తప్పిపోయినా వెంటనే గుర్తించటానికి వీలుగా ఉంటుందన్నారు. ఇక ఉత్సవాల్లో ముఖ్యంగా రథోత్సవం, కళ్యాణోత్సవం సందర్భంగా దొంగల భయం అధికంగా ఉంటుందని గత ఏడాది రెండు 'డ్రోన్ కెమెరాలతో' పర్యవేక్షించి పట్టుకోగల్గినామని ఈ సారి 10 'డ్రోన్ కెమెరాలు' ఏర్పాటుకు ఆదేశించినట్లు కలెక్టర్ వివరించారు.

భక్తుల సదుపాయాలకు ప్రాధన్యత: ఈ ఏడాది భక్తుల సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని తాను సూచించినట్లు కలెక్టర్ వివరిం చారు. రైళ్లలో, బస్సుల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను ఉచితంగా దేవాలయం వద్దకు చేర్చటానికి దేవస్థానం ప్రత్యేకంగా మినీ బస్సుల్ని ఉచితంగా నడుపుటకు ఆదేశించినట్లు వివరించారు. భక్తులకు ఆలస్యం లేకుండా ఆలయానికి చేర్చటం సుదర్శనం, సత్వర దర్శనం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇక ఆలయం వద్ద ప్రత్యేక వైద్యబృందాలు, అంబులెన్స్ సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల అవకాశం కల్పించినట్లు తెలిపారు. మొబైల్ మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.



మంగళవారం శ్రీకాళహస్తి ఆలయంలోని క్యూలైన్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

బాల్యవివాహాల కట్టడికి చర్యలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి అంటే భక్తుల్లో ఆనందోత్సాహాలు. అయితే ఇక్కడ గతంలో ఓ దురాచారం ఉండేదని ఇది దురదృష్టకరమన్నారు. అదే బాల్య వివాహాలని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఒక్క బాల్యవివాహం కూడా జరగకుండా చర్యలు తీసుకున్నామని ఈ ఏడాది కూడా అలాగే చర్యలు తీసుకుంటామన్నారు. బాల్యవివాహాలనే సంప్రదాయం ఎక్కడా లేదు. శాస్త్రాల్లో పొందుపరచలేదు. మరి ఎందుకో ఇక్కడ ఎవరో తప్పుడు ప్రచారం చేసి గందరగోళం సృష్టించారు. కాబట్టి ఆలయం గుర్తించి జనాన్ని చైతన్య వంతుల్ని చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. విలేకరుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ గిరిషా పాల్గొన్నారు.

ముక్కు పచ్చలారని పసి పిల్లలకు మూడు ముళ్లు

తెలుగు రాష్ట్రల్లో బాల్యవివాహాలు కొనసాగుతున్నా యి తప్ప అడ్డుకట్ట పడడం లేదు. వీటిని అరికట్ట డంలో అధికార యంత్రాంగం చొరవ తీసుకోలేక పోతోంది. అవగాహన కార్యక్రమలయినా చేర్చడం లేదు. కనీసం ఎన్ని వివాధాలు జరిగాయో ఇంతవరకు అధికారిక సమాచరం కూడా లేదు. కుటుంబాల పెద్దలు ఏదోలా ఆడపిల్ల భారం తగ్గించుకుందా మన్న తొందర పాటు నిర్ణయల వల్ల ఇవి సాగుతు న్నాయి. అనధికారిక అంచనాల ప్రకారం గత ఏడది కన్నా ఈ ఏడాది వీటి సంఖ్యరెట్టింపు పెరిగింది. అర్బన్ ప్రాంతాల నుంచి మాత్రం కొన్ని వివరాలు తెలుస్తున్నాయి. ఆంధ్రాలో 2017మే నెల నుంచి డిసెంబర్ వరకు 31 బాల్యవివాహాలు జరిగాయని, గత ఏడాది. 13 వివాహాలు జరిగా యని, విశాఖపట్నం జిల్లా స్త్రీ బాలల సంక్షేమ విభాగం వెల్లడించింది. 2012 నుంచి ఈ విభాగం 134 బాల్యవివాహాలను నివారించగలిగింది. జిల్లా అధికార యంత్రంగం గ్రామల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసింది. విదేశీ రెవిన్యు ఆఫిసర్లు (వి ఆర్ ఒ), పంచయితీ కార్యదర్శకులు ఈ కమిటీల్లో సభ్యులుగా చేర్చింది. వివాహాలు సరైనవి అయితే సర్టిఫికేట్లను జారి చేసే అధికారం ఆ కమిటీలకు అప్పగించింది. అయితే గ్రామల్లోని సామాజిక పరిస్థితులు, కులాల పట్టింపులు ఇతర కారణాలకు భయపడి విఆర్ఓ వద్ద రికార్డు పంచయితీ కార్యదర్శలు, ఎవరు ఈ వివాహాల గురించి నమోదు చేయడం లేదని తెలుస్తుంది. చిన్న గ్రామల్లో ప్రతి కుటుంబ వివారాలు విఆర్ఓ వద్ద రికార్డు పూర్వకంగా ఉంటాయి. కులాల కట్టుబాట్ల కు తలొగ్గి చాలా మంది అధికారులు ఈ వివాహాల విషయంలో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. చాలా గ్రామల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించినా ఫలితం కనిపించడం తేదు. నిరక్షరాస్యత, సామాజిక అంశాలు, బంధువుల నుంచి ఒత్తిడుల కారణంగా చాలా మంది తమ మైనర్ బాలలకు పెళ్లి ముడి వేయించడానికి వెనుకడుగు వేయడం లేదు. విశాఖ ఏజెన్సీలోని దాదాపు అన్ని మండాలాల్లో, గ్రామల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ గ్రామాలే కాదు విశాఖ నగరంలోని అక్కయ్యపాలెం ...పాత గాజువాక ప్రాంతాల్లో కూడా బాల్య వివాహాలు జరుగుతున్నాయని జిల్లా శిశుసంక్షేమ భాగం అధికార యంత్రాంగం చెబుతుంది. కొన్ని సంఘటనలు అదికార యాంత్రాంగం దృష్టికి రాగానే అక్కడకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సలింగ్ ఇవ్వడం, పెళ్లిళ్ల ఆపు చేయించడం కూడా జరిగింది. అయితే పక్క సమాచరం అందినప్పుడే అధికార యంత్రాంగం కదులుతోంది.

ఆధునికంగా ఎంత అభివృద్ధి చెందుతున్నా బాల్య వివాహాలు వంటి సామాజిక రుగ్మతలు దేశాన్ని వీడడం లేదు. ప్రపంచంలో 40 శాతం బాల్యవివాహాలు మనదేశంలోనే ఏటా 2.66కోట్లు బాల్య వివాహాలు జరుగుతున్నాయి. అన్ని రాష్ట్రల కన్న రాజస్థాన్ 3.7 శాతంతో బాల్యవివాహాల్లో మొదటి స్థానం ఆక్రమించింది. తెలంగాణలోని గ్రామిణ ప్రాంతాల్లో 35 శాతం పట్టణ ప్రాంతాల్లో 15.2 శాతం బాలికలకు 18 ఏల్లు నిండకుండానే వివాహాలు జరుగుతున్నాయిని ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ 2015-16 లో నిర్వహించిన సర్వేలో బయట పడింది. అబ్బాయిల సంగతి పరిశీలిస్తే గ్రామిణ ప్రాంతాల్లో 32.3 శాతం పట్టణాల్లో 14.5శాతం మందికి బాల్యవివాహాలు జరుగుతు న్నాయి. ఆంధ్రప్రదేశ్ లో 32.7 శాతం బాలికలు 23.5 శాతం బాలురకు వివాహాల వల్ల అమ్మాయి ల్లో ఆ సంఖ్య సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నా యి. గర్భస్రావాలు, రక్త హీనత, వంటివి అత్యధిక శాతం ఉంటున్నాయి. ఇవే సమస్యల వల్ల 15-19 సంవత్సరాల వయస్సు బాలికలు ఏటా 70 వేల మంది మరణిస్తున్నారని నివేదిక లు చెబుతున్నాయి. చిన్న వయస్సు లోనే పుట్టేబిడ్డలకు జన్యుసమస్యలు తలెత్తుతున్నాయని, శారీరక ఎదుగుదల లేక పోషకాహార లోపం తప్పడం లేదని వైద్యులు చెబుతున్నారు. ఇతర దేశాల్లోనూ బాల్య వివాహాలు సాగుతున్నాయి. ఏటా బంగ్లాదేశ్‌లో 39. 3 లక్షలు పాకిస్థాన్‌లో 18.9 లక్షలు, బ్రెజిల్‌లో 29.3 లక్షలు, మెక్సికోలో 12.8 లక్షల వివాహాలు జరుగుతున్నాయి. 1891 లో బ్రిటిష్ ప్రభుత్వం బాల్యవివాహాల నిరొధక అమలోకి తెచ్చింది.

-వార్త రీసెర్చ్ డెస్క్

ఆంధ్రాలో 2017మే నెల నుంచి డిసెంబర్ వరకు 31 బాల్యవివాహాలు జరిగాయని, గత ఏడాది. 13 వివాహాలు జరిగా యని, విశాఖపట్నం జిల్లా స్త్రీ బాలల సంక్షేమ విభాగం వెల్లడించింది. 2012 నుంచి ఈ విభాగం 134 బాల్యవివాహాలను నివారించగలిగింది.



వచ్చేసారి చాముండి క్షేత్రం నుంచే పోటీ చేస్తా : ప్రజల రుణం తీర్చుకుంటా

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య

బెంగళూరు, జనవరి 23, (ప్రభాతవార్త): తనకు రాజకీయంగా పునర్జన్మ ఇచ్చిన మైసూరు తాలూకా చాముండేశ్వరి విధానసభ సీటు నుంచి చివరిసారిగా పోటీచేసి ఇక్కడ ప్రజల రుణం తీర్చుకుంటామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు. ఆయన మంగళవారం మైసూరు తాలూకా డి.సాలుండి గ్రామంలో మూడల బసవేశ్వరుడి జాతర ఉత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడా రు. జనతాదళ్ ఎస్ పార్టీకు రాజీనామా చేసిన తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో చాముండేశ్వరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి అతికష్టంమీద గెలుపొందానని గుర్తు చేసుకున్నారు. ఆతరువాత జరిగిన రాజకీయపరిణామాల్లో కాంగ్రెస్‌పార్టీలో చేరి ముఖ్యమంత్రి పదవీ వరకు చేరుకున్నానని తెలిపారు. రాజకీయంగా పునర్జన్మ ఇచ్చిన చాముండేశ్వరి క్షేత్రం ప్రజల రుణాన్ని తీర్చుకు నేందుకు ఈసారి వరుణా నియోజకవర్గం నుంచి కాకుండా చాముండేశ్వరీ సీటు నుంచి బరిలోనికి దిగుతానని ప్రకటించారు. తాను ఇతర రాజకీయపార్టీలకు భయపడి ఇక్కడ నుంచి వైదొలగబోమని స్పష్టం చేశారు. ఇదే నా రాజకీయ చివరి ఎన్నికలు. ఈ పోటీలో గెలుస్తామన్న నమ్మకం ఉందని చెప్పారు. చిన్నతనంలో తనను పాఠశాలలో చేర్చేటపుడు నాపేరును సిద్దరామేగౌడ అని నమోదు చేయాలని తండ్రి స్కూలు ఉపాధ్యాయులకు తెలపగా రిజిస్టర్‌లో తన పేరును సిద్దరామయ్యగా నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. చిన్నతనంలో ఈ ప్రాంతంలో జరిగే చక్కభజనలు కార్యక్రమంలో తాను లయబద్ధంగా చిందు వేసేవాడినని సిఎం గుర్తు చేసుకున్నారు. తన చెక్కభజనలు, వీరంగం నాట్యాలను చూసి ఆనాటి ప్రజలు ముగ్దులయ్యేవారని చెప్పారు. ఇప్పటికి నాటి భజనలు ఇంకా గుర్తున్నాయి. ఆనాటి సహచరులను ఇంకా మర్చిపోలేదు అని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టవద్దనటానికి యడ్యూరప్ప ఎవరు : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చే మే నెలాఖరు వరకు ఉంది. 2018 రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే హక్కు సిఎంగా ఆర్థికశాఖ మంత్రిగా నాకు అధికారం ఉంది. దీనిని ప్రశ్నించేందుకు యడ్యూరప్ప ఎవరని నిలదీశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరిగితే జరగవచ్చు. దానికి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడానికి పొంతన లేదన్నారు. ముఖ్య మంత్రిగా మూడేళ్ల పాలించిన యడ్యూరప్పకు ఈ సంగతులు తెలియకపోవటం వింతగా ఉంది. రాష్ట్ర బడ్జెట్‌కు ఎన్నికల ప్రవర్తన నియమావళికు ఎలాంటి అడ్డంకులు లేవన్నారు. యడ్యూరప్ప ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తున్నారు. మాటెత్తితే సిఎం గురించి అక్రమాల చిట్టా విప్పుతామంటారు. ఆయన పాముబూరల స్వరానికి బుట్టలోంచి ఎలాంటి పాము బయటకు రావటంలేదని ఎద్దేవా చేశారు.

ఐఎస్ అధికారి రోహిణి సింధూరి బదిలీ సహజమే : హాసన్‌జిల్లాలోని శ్రావణబెళగొళ బాహుబలి మహామస్తకాభిషేకం ఉత్సవాల పర్యవేక్షకరాలుగా ఉన్న హాసన్ జిల్లాధికారి రోహిణి సింధూరిను బదిలీ చేయటం సహజమైన చర్య అని సిఎం స్పష్టం చేశారు. దీనికి ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఐదుగురు ఐఎస్ అధికారులను బదిలీ చేశాము. రోహిణితో పాటు, రామనగరం జిల్లాధికారి మమత ను బదిలీచేశాము. దీంట్లో రాజకీయకక్ష లేదన్నారు. వీటిని మాజీ ప్రధాని దేవెగౌడ రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.


చంచల్‌గూడ జైలులో ఉన్న మంద కృష్ణమాదిగను పరామర్శించేందుకు వెళుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

మంద కృష్ణమాదిగకు ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్ పరామర్శ

ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని, త్వరలోనే డిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్రమోడీకి చర్చిస్తానని మంద కృష్ణమాదిగకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న మంద కృష్ణను తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు.

ఉద్యమంలో పోరాటం చేసిన వారికి ప్రజలు అండగా ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుం టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎంఆర్‌పిఎస్ నాయకులు తోకట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతబ లింగాయత్ మహాసభ స్థాపన

కర్ణాటక జలవనరులశాఖ మంత్రి ఎంబి.పాటిల్

బెంగళూరు, జనవరి 23, (ప్రభాతవార్త): కర్ణాటకలో జనసంఖ్య రీత్యా రెండో పెద్ద కులంగా ఉన్న లింగా యతులు తమను ప్రత్యేకంగా లింగాయత మతస్తు లుగా గుర్తించి చట్ట ప్రకారం రిజర్వేషన్ల సౌకర్యాలు అమలుచేయాలంటూ వీరు మంగళవారం అంత ర్జాతీయ స్థాయిలో జాగతిక లింగాయత మహాస భను ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు అఃలభారత వీరశైవ మహాసభగా కొనసాగుతున్న వీరు ఇకమీదట తాము వేరుగా జాగతిక లింగాయత మహాసభ పేరిట ఏకమై పనిచేస్తామని ప్రకటిం చారు. వీటికి గదగజిల్లాలోని తొంటదార్యమఠం స్వామిజి, బీదర్ జిల్లా కూడలసంగమం లోని జయమృత్యుంజయస్వామి, భాల్కి పట్టదేవర హిరేమఠస్వామి నాయకత్వం వహిస్తున్నారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి ఎంబి.పాటిల్ మంగళ వారం విలేకరుల సమావేశంలో ప్రకటించారు. దేశంలో భాషా అల్పసంఖ్యాకులకు కేంద్ర ప్రభు త్వం ఎలాంటి సౌకర్యాలు రిజర్వేషన్లు అమలుచేస్తుందో అలాగే తమ మతానికి కూడా భాషా అల్పసంఖ్యాకుల మతంగా గుర్తింపు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేసే సిఫార్సు ఆధారంగా ఈ సౌకర్యం లభిస్తుందన్నారు. తాము ఎంతమాత్రం హిందూమతంలో భాగం కానేకాదన్నారు. కర్ణాటకలో అస్తిత్వంలో ఉన్న లింగాయత మతస్తులు 1871 సంవత్సరం నాటి బ్రిటీష్ ఇండియా పరిపాలనలో లింగాయత మతంగా నమోదు అయ్యారని ఆధారాలతో సమేతంగా వివరించారు. ఆ తరువాత పాత మైసూరు ప్రాంతం పరిపాలించిన రాజుల హాయాంలో తాము వీరశైవ మతస్తులుగా గుర్తింపు పొందామని తెలిపారు. ఈ ఒక్క కారణాన్ని అడ్డుగా చూపించి గతంలో కేంద్ర ప్రభుత్వం లింగాయత మతాన్ని ప్రత్యేక మతంగా గుర్తించేందుకు నిరాకరించిందని చెప్పారు. లింగాయత మతంలోని ఉపకులాలు అన్నిటిని ఒక్కచోటకు చేర్చి జాగతిక లింగాయత మహాసభలో సముచితరీతిలో విధివి ధానాల రూపకల్పనలో అవకాశం కల్పిస్తామని తెలి పారు. లింగాయత మతానికి ప్రత్యేక మతం గుర్తింపు లభిస్తే ఇపుడున్న అఃలభారత మహాసభ అస్తిత్వం పోతుందన్న భయంతో కొందరు వీరశైవ మఠాధిపతులు తమకు ప్రత్యేక మతం గుర్తింపు దొరకకుండా అడ్డుపుల్ల వేస్తున్నారని ఆరోపించారు. ఈ వర్గం కూడా మాతో కలసివస్తుందని ఇన్నాళ్ల ఎదురుచూశాము. ఇక వేచి ఉండే పరిస్థితి లేదు. బ్రిటీష్ పరిపాలనలో సర్ క్రిప్స్ హాయాంలో తామంతా లింగాయత మతంలోని భాగస్తులమని నమోదు చేయగా ఆ తరువాత పరిణామాలు తమ ను హిందూమతంలో భాగమని నమ్మజూపాయని ఆరోపించారు. తమ మతానికి జగజ్యోతి బసవేశ్వ రుడు ఆది గురువు అని చెప్పారు. ఈయన ప్రవచిం చిన వచనాల ఆధారంగానే లింగాయత మతం విస్తరించనుంది. 12వ శతాబ్దంలో బీదర్ ప్రాంతం కార్యక్షేత్రంగా విలసిల్లిన లింగాయత మతానికి మళ్లీ గత వైభవాన్ని తెప్పించేందుకు మంత్రులుగా ఉన్న తాము ఎంబి.పాటీల్, డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్, వినయ్‌కులకర్ణి, మాజీ ఐఎస్ అధికారి శివానంద జామదార్, జెడిఎస్ ఎంఎల్‌సి మాజీ విద్యామంత్రి బసవరాజ హొరట్టి తుదికంటా పోరాడతామని ప్రకటించారు. జాగతిక లింగాయత మహాసభ రాజకీయేతర సంస్థ. దీంట్లో లింగాయతులు సభ్యులుగా చేరవచ్చు. కాగా మంగళవారం నాటి లింగాయత పీఠాధిపతులు సమావేశంలో 500మందికి పైగా వివిధ మఠాల స్వాములు, ప్రముఖులు పాల్గొన్నారు. కొత్తగా ఏర్పాటైన జాగతిక లింగాయత మహాసభ జాతీయ అధ్య క్షుడిగా బసవరాజ హొరట్టి నియమించా ము. ఈ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడుగా రాష్ట్ర వైద్యవిద్యశాఖ మంత్రి డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్ ఎన్నికయ్యా రు. మహాసభ యువసేన అధ్యక్షుడుగా మరో మంత్రి వినయ్ కులకర్ణి ఎన్నికయ్యారు. జాతీయ సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎబి.మలకరెడ్డి, మంత్రి బసవరాజ రాయరెడ్డి, ఎబి.పాటిల్ పనిచేస్తారు. జాగతిక లింగాయత మహాసభ ఆధ్వర్యంలో మహిళా విభాగం, యువవిభాగం, వృత్తిపరుల విభా గం, ప్రవాసభారతీయుల విభాగం, పనిచేస్తాయి. తమతో కలసి పనిచేసేందుకు ఇప్పటికే అఃలభారత వీరశైవమహాసభకు చెందిన బెళగావి, దావణగెరె, శివమొగ్గ, మండ్య, బళ్లారి, జిల్లా అధ్యక్షులు రాజీ నామా చేసి జాగతిక లింగాయత మహాసభకు తోడ్పాటు ఇచ్చేందుకు వచ్చారని తెలిపారు. కాగా సమావేశంలో గదగ జిల్లా తొంటదార్య మఠాధి పతి, కూడలసంగమ మఠాధిపతి జయమృ త్యుంజయ స్వామి, భాల్కి పట్టదేవరమఠాధిపతి పాల్గొన్నారు. వచ్చే ఫిబ్రవరిలో దావణగెరెలో లింగాయత బృహత్ సమావేశాన్ని సాణేహళ్లి సిరిగేరి మఠాధిపతి నిర్వహిస్తారు. ఆతరువాత చిక్కమగళూరు, మైసూరు, శివమొగ్గ, బళ్లారి, చామరా జనగర జిల్లాలో బృహత్ లింగాయత మహా సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు.

ఉద్యమకారుల పై బనాయించిన అక్రమకేసులను ఎత్తివేయాలి

కళాకారులతో దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ పౌరహక్కుల సంఘం డిమాండ్


మంగళవారం హైదరార్‌గూడలోని ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పౌరహక్కుల నేత వరవరావు ప్రసంగిస్తున్న చిత్రం

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: గత డిసెంబర్ నెలలో వరంగల్ లోని కాలోజీ సెంట ర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పిం చడానికి వెళ్ళిన తెలంగాణ ప్రజా కార్యక ర్తలు, కళాకారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని, కళాకారులతో దురుసుగా ప్రవర్తిం చిన పోలీసులను చట్టబద్దంగా శిక్షించాలని తెలం గాణ పౌరహక్కుల సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం హైదరార్‌గూడలోని ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పౌరహక్కుల నేత వరవరావు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ ప్రభుత్వం పౌర ప్రజాస్వామిక హక్కులను అణచివేస్తుందని అప్రజాస్వామిక విధానాలను ప్రజలు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అన్నారు. గత డిసెంబర్ 27న తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆధ్వర్యంలో వరంగల్ లో తలపెట్టిన ర్యాలీ, బహిరంగ సభకు కాలేజీ గ్రౌండ్సకు డబ్బు లు చెల్లించి అనుమతి తీసున్నారని, పోలీసుల బెదిరించి అనుమతి పత్రాలను వెనక్కు తీసుకు నేలా చేశారని అన్నారు. ఆతర్వాత ఇస్లామియా కాలేజ్ ప్రిన్సిపల్ ను సంప్రదించి జనవరి 7కు కార్యక్రమాన్ని మార్చుకున్నా పోలీసులు వారిని కూడా బెదిరించి వెనక్కుతీసుకునేలా చేశారన్నారు. చివరికి ఓప్రైవేట్ గార్డేన్స్‌లో సభనిర్వహించారని తెలిపారు.

అయితే ఆరోజు మధ్యాహ్నం అమర వీరుల స్థూపానికి నివాళ్ళు అర్పించడానికి వచ్చిన ఉద్యమకారులు, కళాకారులను అడ్డుకొని వారితో దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసు కోవాలని, ఉద్యమకారులపై బనాయించిన కేసుల ను వెంటనే ఎత్తివేయాలని వరవరావు అన్నారు. ఈసమావేశంలో పౌరహక్కుల సంఘం తెలంగాణ అధ్యక్షులు లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ రఘునాథ్, నారాయణరావు, రవి, మదు, కుమారస్వామి, మమత, దీప, సామెల్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ వాహన దారుల చట్టాలకు పదును

-పటిష్ఠంగా మోటర్ రవాణా చట్టం 1961

-రోడ్డు భద్రత, డ్రైవర్ల సంక్షేమం ధ్యేయంగా నిర్ణయాలు

-అవగాహన లేక అయోమయంలో వాహన యజమానులు



హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త; ఇక నుంచి రాష్ట్రంలో ట్రాన్స్ ఫోర్ట్ వాహన దారుల చట్టాలు మరింత పటిష్టం కానున్నాయి. ప్రమాదాలను అరికట్టడం, రోడ్డు భద్రత, మోటర్ వాహనాలలో అక్రమ రవాణాను అరికట్టడం, డ్రైవర్ల సంక్షేమ చర్యలు పూర్తి స్థాయిలో అమలయ్యేందుకు రవాణా చట్టాలను మరింత పటిష్ఠం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అధిక సంఖ్యలో రవాణా వాహనాలు కలిగి, చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ వాహనాల యజమానులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకొనేందుకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతంలో ప్రవేశ పెట్టిన మోటర్ వాహన చట్టం 1961 ప్రకారం కార్మిక శాఖలో రిజిస్ట్రేషన్ చేసుకోని వాహనాల పర్మిట్లను ఫిబ్రవరి 1వ తేది నుంచి రెన్యూవల్స్ ఆపివేయాలని అధికారులు నిశ్చయించుకున్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కార్మిఖ శాఖలో రిజిస్ట్రేషన్ చేయించుకోని వాహన యజమానులకు రూ. 500 జరిమానతో పాటు 3 నెలలు జైలు శిక్ష కూడా ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో ఈ పద్ధతిని పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో దాదాపు 2 లక్షల పై చిలుకు రవాణా వాహనాలు ఉంటే, ఇప్పటి వరకు కార్మిక శాఖలో సుమారు 2000 మంది మాత్రమే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఇప్పటికే ఈ చట్టం అమలు విషయంలో జాప్యం జరుగుతుందని ప్రభుత్వం పై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దాంతో ప్రభుత్వం అప్రమత్తమై 'మోటర్ ట్రాన్స్ ఫోర్టు వర్కర్స్ యాక్ట్' 1961ను మరింత పటిష్ఠంగా అమలు చేయాలని రవాణ శాఖ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఈ చట్టాల గురించి వాహన యజమానులకు, డ్రైవర్లకు రవాణ, కార్మిక శాఖలు సంయుక్తంగా పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. వాస్తవంగా ఈ చట్టం ప్రకారం 8 గంటలకు మించి నడిచే ప్రైవేట్ బస్సులు, లారీలు, డిసిఎంలు, స్కూల్ బస్సులు, ప్రైవేట్ సర్విస్ వాహనాలు, టెంపో, మ్యాక్స్ క్యాబ్‌లు, తదితర ట్రావెల్స్ వాహనాల యజమానులు కార్మిక శాఖ వద్ద తప్పకుండా రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి. 8 గంటలకు మించి తిరిగే వాహనాలకు తప్పకుండా ఇద్దరు డ్రైవర్లు నడిపించాలి. పర్మిట్ కార్మికులకు సంబంధించి కార్మికులకు కనిష్ఠంగా ఐదుగురుకు రూ. 750, గరిష్ఠంగా వెయ్యిమందికి రూ. 25 వేల వరకు ఫీజులు చెల్లించాల్సి ఉంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలకు సంబంధించిన పత్రాలను రవాణ శాఖకు ఆన్‌లైన్‌లో ఫారం-1 దా ్వరా తెలియజేయాలి. ఒక వేళ ఆన్‌లైన్‌లో ఏదైనా సమస్యలు ఎదురైతే, మీసేవాలు దా ్వరా కూడా నమోదు చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఫిబ్రవరి 1 వ తేదినంతరం ఈ చట్టం అమలుపై ప్రత్యేక డ్రైవ్‌లు కూడా నిర్వహిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ చట్టంపై పలువురు వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం 1961లో అమలులోకి వస్తే, అధికారులు ఇప్పటికిప్పుడు హాడవుడి చేయటం వలన కొంత మంది రవాణా వాహనాల యజమానులు అయోమయంలో ఉన్నారని పలువురు వాహన యూనియన్ నాయకులు వాపోతున్నారు. ఇప్పటికే చాలా మంది వాహన యజమానులు ఈ విషయంపై పూర్తి అవగాహన లేక గందరగోళానికి గురవుతున్నారని యూనియన్ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే చాలా మంది వాహన యజమానులు ఈ విషయంపై పూర్తి అవగాహన లేక గందరగోళానికి గురవుతున్నారని యూనియన్ నాయకులు పేర్కొంటున్నారు.

కార్మిక శాఖతో నమోదు చేసుకొనే విధానం

-మోటర్ వాహన యజమాని తన వివరాలను కార్మిక శాఖ వెబ్‌సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ. డబ్ల్యూ. లేబర్.తెలంగాణ.గవ్.ఇన్ ద్వారా నేరుగా నమోదు చేసుకోవచ్చు

-నమోదు చేసుకోవడానకి అవసరమైన రుసుము కూడా వెబ్‌సైట్ దా ్వరానే చెల్లించవచ్చును.

-మొదటగా మీయూజర్‌ను రిజిస్టర్ చేసుకోవలెను.

-మీ యూజర్‌తో లాగిన్ అయిన తర్వాత సర్వీసెస్‌లోకి వెళ్లి చెక్ లిస్టు, ఫీజుల వివరములు చూడవచ్చును.

-ఫారము నంబరు-1 ఆన్‌లైన్‌లో వివరాలు నింపాలి.

-ప్రతి దశకు మీరు ఇచ్చిన మోబైల్ నంబరుకు సమాచారము వస్తుంది.

-మొదట వాహనం పర్మిట్ వివరాలు, గుర్తింపు కార్డు, చిరునామా రుజువు వివరాలు నింపాలి.

-మీ వాహనం తిరిగే మార్గ మూలం, గమ్యం, దూరం కిలో మీటర్ల వివరాలు నింపాలి. అయిదు మార్గముల కంటే ఎక్కువ ఉంటే, ఒక పేపరుపై టైపు చేయించి అప్లోడ్ చేయాలి.

ఎంఎల్‌ఏ పైళ్ళ శేఖర్‌రెడ్డికి స్వల్ప అస్వస్థత

పరామర్శించిన ఎంపి బూరనర్సయ్యగౌడ్, ఎంఎల్‌ఏ ప్రభాకర్‌రెడ్డిలు


మంగళవారం ఎంఎల్‌ఏ పైళ్ళ శేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎంపి బూరనర్సయ్యగౌడ్, ఎంఎల్‌ఏ ప్రభాకర్‌రెడ్డి

పంజాగుట్ట, జనవరి 23 ప్రభాతవార్త: స్వల్ప అస్వస్థకు గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంఎల్‌ఏ పైళ్ళ శేఖర్‌రెడ్డిని మంగళవారం ఎంపి బూరనర్సయ్యగౌడ్, ఎంఎల్‌ఏ ప్రభాకర్‌రెడ్డిలు పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం ఎంఎల్‌ఏ శేఖర్‌రెడ్డి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్యం గురించి వైదు ్యలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైదు ్యలకు సూచించారు. శేఖర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సంధర ్భంగా ఎంపి బూరనర్సయ్యగౌడ్, ఎంఎల్‌ఏ ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు. ఇది ఇలా ఉంటే ఎంఎల్‌ఏ శేఖర్‌రెడ్డి ఆరోగ్యం నిలకడగానే ఉందని, అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని నిమ్స్ వైదు ్యలు తెలిపారు.

రాష్ట్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు ప్రయత్నం చేస్తా

- వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో మంత్రి కె.తారకరామారావు
- తొలిసారి దావోస్ సదస్సులో తెలంగాణ రాష్ట్రం
- ప్రారంభ ప్లీనరీలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన మంత్రి



మంగళవారం దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన ప్లీనరీ సమావేశంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడితో పాటు పలుదేశాల అధినేతలు, ముఖ్యమంత్రులు, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీల సీఈఓలు పాల్గొన్నారు. ఈనెల 26వ తేది వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. 25వ తేదిన జరగనున్న సెషన్‌లో లీవరాజింగ్ డిజిటల్ టూ డెలివర్ వాల్యూ టూ సొసైటీ అనే అంశంపై మంత్రి ప్రసంగించనున్నారు. దీంతో పాటు అదే రోజు కేంద్ర మంత్రి సురేష్ ప్రభు పాల్గొనున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు సమావేశంలో ప్రమోటింగ్ డిజైన్ ఇన్ ఇండియా అనే అంశంపై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన మూడున్నర సంవత్సరాల్లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులకు ఆహ్వానం తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నప్పటికీ, ఈ సారి తొలిసారిగా దావోస్ సదస్సు రాష్ట్రం తరుపున హాజరవతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ ప్రభుత్వ విధానాలు, రాష్ట్రంలోని వ్యాపారానుకూల వాతావరణ ప్రపంచానికి పరిచయం చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ సదస్సులో భాగంగా పలు కంపెనీలతో సమావేశం అవనున్నట్లు మంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రారంభ ప్లీనరీ అనంతరం మంత్రి కెటిఆర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, ఎంపి గల్లా జయదేవ్, ముఖేష్ అంబానీతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలను కలిసారు. ప్లీనరీ సమావేశాల అనంతరం మంత్రి పలు కంపెనీలతో సమావేశం అయ్యారు. ప్రధానంగా ఇండోరమ వెంచర్స్ చైర్మన్ అలోక్ లోహియాతో సమావేశం అయ్యారు. థాయ్ లాండ్ దేశానికి చెందిన ఈ గ్రూపు తెలంగాణాలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని చైర్మన్ అలోక్ లోహియా తెలిపారు. బ్యాంకాక్ నగరం కేంద్రంగా పనిచేస్తున్న ఈ టెక్స్‌టైల్ యంఎస్‌సి కంపెనీ టెక్స్‌టైల్ అనుబంధ ఉత్పత్తులకు ప్రసిద్ది గాంచింది. తెలంగాణాలో ఉన్న టెక్స్‌టైల్ పరిశ్రమ అవకాశాలను వివరించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు దేశంలో అతి పెద్దది, ఫ్యాబ్రిక్ టూ ఫైబర్ పద్దతి ఈ పార్కు ఉందన్నారు. ఇప్పటికే కొరియా నుంచి ఈ పార్కులో పెట్టుబడులు పెడుతున్నాయని, ఇండోరమా సైతం ఈ పార్కులో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు

విద్యావ్యవస్థను నాశనం చేసిన కెసిఆర్

డిఎస్సీతాత్సారం..నిరుద్యోగులతో చెలగాటం

అసంతృప్తిలో ఉపాధ్యాయులు, ఎస్‌టిఎఫ్ డైరీ ఆవిష్కరణసభలో పిసిసి చీఫ్ ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో ద్యావ్యవస్థను సిఎం కెసిఆర్ సర్వనాశనం చేశారని టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కెసిఆర్ ఇచ్చిన కేజీ టు పీజీ ఏమైందని ప్రశ్నించారు. మంగళవారం గాంధీ భవన్‌లో తెలంగాణ స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టిఎఫ్) డైరీ, క్యాలెండర్‌లను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి వి క్రమార్క, సిఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి, మాజీమంత్రి సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగినసభలో ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వ్యవ హరించారని విమర్శించారు. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఆసంతృప్తితో ఉన్నారని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేంతవరకు కాంగ్రెస్ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉద్యోగులు హెల్త్ కార్డులు పని చేయకున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి ఉద్యోగికి కార్పొరేట్ వైద్యం అందిస్తామన్నారు. సిఎం కెసిఆర్ అసమర్థత వల్లే అప్పటికే ఖాళీలు భర్తీ కావడం లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేటు రంగంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు 3వేల నిరుద్యోగభృతి ప్రకటించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలకోసం నిరీక్షిస్తున్నా తెలంగాణ ఏర్పాటైన నాలుగేళ్లలో గడిచినా ఒక్క డిఎస్సీ వేయకుండా తత్సారం చేసి విఫలమైన ప్రభుత్వం టిఆర్ఎస్‌దేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో దాదాపు రెండులక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఇప్పటి వరకు కేవలం 7వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని విమర్శించారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు.

ఉత్తమ్‌ను కలిసిన డిఎడ్ అభ్యర్థులు, ఆటోసంఘాలు

డిఎడ్ అభ్యర్థులు మంగళవారం గాంధీభవన్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో డిఎడ్ అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు చర్చించాలని వారు కోరారు. ఒలా, ఊబర్ క్యాబ్ వల్ల తమ ఉపాధి పోతోందని పోలీసులు ప్రభుత్వం తమను వేధిస్తోందని, లైసెన్స్ ఫీజులను భారీగా పెంచారని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆటో వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు ఉత్తమ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

సీమ జిల్లాలపై నేతల దృష్టి

జగన్ పాదయాత్ర ముగింపు , పవన్ పర్యటనకు శ్రీకారం,బేరీజు వేస్తున్న దేశం

ప్రభాతవార్త ప్రతినిధి / అమరావతి

2019 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రచారంలో భాగంగా అన్నీ రాజకీయపార్టీలు సీమజిల్లాలపై దృష్టిసారించారు. ఈ నేపధ్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్పయాత్ర తన సొంత జిల్లా అయిన కడప, ఇడుపులపాయ నుంచి నవంబర్ 6నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టి సీమ జిల్లాలకు చెందిన కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో యాత్రను పూర్తిచేసుకొని మంగళవారంకు నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టారు. 68రోజులపాటు సీమ జిల్లాలపై ప్రత్యేకదృష్టి సారించి కొంతమేరకు యాత్రను విజయవంతం చేయగలిగారు. ఇక జనసేనపార్టీ అధినేత పవన్‌కల్యాణ్ సోమవారం తన పర్యటనకు శ్రీకారం చుట్టి తొలుత తెలంగాణా జిల్లాల్లో మొదలుపెట్టి సీమజిల్లాల్లో భాగంగా ఈనెల 27న అనంతపురం జిల్లా కరువుయాత్ర పేరిట పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అదేరోజు ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా పార్టీ కార్యాలయాన్ని కూడా అనంతపురంలో ప్రారంభించనున్నారు. జగన్ పర్యటన ముగియడంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇంటెలిజన్స్ శాఖతోపాటు, పార్టీపరంగా పాదయాత్రలకు ప్రజల్లో స్పందనను సర్వే చేయిస్తున్నారు. ఇక సీమజిల్లాల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పర్యటనకు సమాయత్తం చేయనున్నట్లు తెలిసింది. అలాగే పవన్‌కల్యాణ్ అనంతపురంలో రెండురోజుల పర్యటన అనంతరం దేశం అధిష్టానం పవన్ పర్యటనపై అంచానవేసి అవసరం అనుకుంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రంగప్రవేశం చేయనున్నారు. పవన్‌కల్యాణ్ మాత్రం తెలుగురాష్ట్రాల్లో ఒంటరిగా పోటీచేస్తానని ప్రకటించడంపై తెలుగుదేశం నేతలు సమాలోచనలో పడ్డారు. ఇప్పటివరకు సీమజిల్లాల్లో వైసీపీ పరిస్థితి మెరుగ్గా ఉన్నా, దేశంలోనికి వలసవచ్చిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలపైనే ఆపార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టిపెట్టారు. పాదయాత్ర అనంతరం సంబంధిత నియోజకవర్గాల్లో పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా నేతలకు అప్పగించినట్లు తెలిసింది. వైసీపీకి పట్టున్న ప్రాంతాల్లో ప్రభుత్వం సంక్షేమ పధకాలను ప్రజల్లోనికి తీసుకెళ్ళడానికి అధికారులకు ప్రభుత్వం బాధ్యతలను అప్పగించారు. ఇప్పటికే తెలుగుదేశం అధిష్టానం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా శాశ్వతగృహాలు, ఫించన్లు, రేషన్‌కార్డులు అవసరం ఉన్న వారందరి జాబితాలను సిద్ధం చేసి జన్మభూమి-మావూరు కార్యక్రమంలో వాటిని మంజూరు చేశారు. అంతేకాకుండా వైసీపీ ఓటర్లకే గాలం వేయడానికి దేశం నేతలు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అదేరీతిలో ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహనరెడ్డి తన పాదయాత్రలో నవరత్నాలను మించి 2014ఎన్నికల ప్రచారంలో ఇవ్వని హామీలను ఇస్తూ ప్రజల మనస్సులను దోచుకున్నారని ప్రచారం జరుగుతుంది. అయితే కొంతమంది ఓటర్లే స్వయంగా 2014ఎన్నికల ప్రచారంలో హామీలు ఇవ్వని ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలపై అనుమానం వ్యక్తంచేస్తూ కేవలం అధికారం కోసమే ఆ ప్రకటనలన్నీ అని చర్చించుకుంటున్నారు. ఇక జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ విషయంలో దేశం అధిష్టాన ఆచీతూచి అడుగులువేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సినీరంగ అభిమానులు, ఆయన సామాజికవర్గాలు ఉన్న రాజకీయాల్లో ఆయన ప్రసంగాలు ఎమోషనల్‌గా ఉండడంతో రాజకీయ పరిశీలకులకే పవన్ ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రసంగాలు చేయడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో పిఆర్‌పిని ఆయన సోదరుడు చిరంజీవి స్థాపించి ఆపార్టీ విలీనంపై రాష్ట్ర ప్రజలు మరిచిపోకమునుపే పవన్‌కల్యాణ్ పార్టీ తెరపైకి రావడంతో పవన్ తనపై ప్రజల్లో నమ్మకం కలిగేటట్లు తన సత్తా నిరూపించుకోవాల్సి ఉంది. వీటన్నింటిని తెలుగుదేశం పార్టీ అధిష్టానం బేరీజువేసుకొంటూ ప్రజల్లో మమేకమై 2019ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. జగన్ ఎత్తులను చిత్తుచేయడానికి తెదేపా నేతలు పావులు కదుపుతునా న్నరు. ఏది ఏమైనా సీమ జిల్లాలపైనే అన్నీ పార్టీల దృష్టిసారించి సీమ ప్రజలను ప్రసన్నం చేసుకొంటున్నారు. ఓటరు దేవుడు ఎటువైపు మొగ్గుచూపుతారో వేచిచూద్దాం.

మెట్రో రెండోదశపై విస్తరణ ప్రణాళికలు

ఏడాది చివరికల్లా మొదటి దశ పూర్తి

మెట్రో రైల్ సమీక్ష సమావేశంలో ఎస్.పి.సింగ్

హైదరాబాద్, జనవరి 23 హైదరాబాద్: మెట్రో రైల్ మియాపూర్, అమీర్‌పేట్, నాగోలు 30 కిలోమీటర్ల మార్గంలో ఫీడర్ సర్వీసుల కనెక్టివిటీపై ఎక్కువ శ్రద్ధ చూపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ఆయన మెట్రో రైల్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పర్యావరణ రహితంగా ఉంచేందుకుగాను విద్యుత్ వాహనాలను ఎక్కువ వినియోగించాలని, సత్వరమే వీటి అమలుకు ఉపక్రమించాలని కోరారు. టిఎస్ఆర్‌టిసి నుంచి ఫీడర్ సేవలు మరింత పెంచాలన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, జిహెచ్‌ఎంసి కమిషనర్ డా॥జనార్థన్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి కార్యదర్శి సునీల్‌శర్మ ఇతర సీనియర్ అధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు. అంతేకాకుండా బస్సులు, ఫీడర్ సర్వీసుల వివరాలను స్టేషన్ల వారీగా సేకరించి ప్రకటించాలని, ఆర్‌టిసి ఫీడర్ సర్వీసులను మెట్రో రైలుకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. దీనివల్ల ప్రతి చివరి పాయింట్ వరకూ కనెక్టివిటీని పెంచగలిగినవారం అవుతామన్నారు. ఈ ఏడాది చివరికల్లా మొదటి దశ మెట్రో రైల్ ప్రాజెక్టును పూర్తిచేయాలని ఎండి ఎన్‌విఎస్‌రెడ్డిని ఆదేశించారు. అలాగే మిగిలి ఉన్న నిర్మాణ దశలను కూడా పూర్తిచేసి ప్రారంభించాలని వెల్లడించారు. అమీర్‌పేట్-ఎల్‌బినగర్ 16 కిలోమీటర్లు, అమీర్‌పేట్-హైటెక్‌సిటీ 10 కిలోమీటర్లు, జెబిఎస్-ఎంజిబిఎస్ 9 కిలోమీటర్లు, దశలవారీగా ఈ ఏడాది జూన్ నుంచి ప్రారంభించాలని సూచించారు. ఇక మెట్రో రెండోదశపై అభిప్రాయసేకరణ జరగాలని, వెంటనే విస్తరణ ప్రణాళికలు ప్రారంభించాలని సూచించారు. ఇందుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సైతం రూపొందించాలని కోరారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి మెట్రో రెండోదశను మంజూరుకు ప్రయత్నించవచ్చన్నారు. ఇందుకు సంబంధించి సమన్వయంతో కూడిన ప్రణాళిక కార్యాచరణ అవసరమని జిహెచ్‌ఎంసి కమిషనర్, మెట్రో పాలిటన్ కమిషనర్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, ఇతర సీనియర్ అధికారులు ఎల్‌అండ్‌టి మెట్రోరైల్ హైదరాబాద్ సంస్థకు చెందిన సీనియర్ యాజమాన్యనిపుణులు, జిఎంఆర్ వంటి సంస్థలను కలుపుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఎస్‌పిసింగ్ ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి, మెట్రోపాలిటన్ హెచ్‌ఎండిఎ కమిషనర్ టి.చిరంజీవులు, హైదరాబాద్ కలెక్టర్ యోగితా రాణా, మేడ్చల్ కలెక్టర్ డా.ఎంవిరెడ్డి, ఎల అండ్‌టినుంచి ఛీఫ్ ఇంజనీర్ ఎండి కెవిబిరెడ్డి ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రథమంగా జక్కంపూడి ఎకనమిక్ సిటీ: మంత్రి దేవినేని

10వేల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

విజయవాడ సిటీ, జనవరి 23, ప్రభాతవార్త: రాష్ట్రంలోనే తొలిసారిగా జక్కంపూడిలో ఎకనమిక్ సిటీ నిర్మించనున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేవ్వరరావు అన్నారు. మంగళవారం విజయవాడ రూరల్ జక్కంపూడి- షాబాద్ బిసి కాలనీలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, గృహ నిర్మాణాలకు మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు శంకుస్థాపన చేశారు. గ్రామంలో సుమారు రు.1కోటి 57లక్షల 50 వేలతో పలు అభివృద్ధి పనులకు, పిఆర్ రోడ్డు నుండి టి మధుసూదన రావు పొలం మీదుగా షాబాద్ వరకు రోడ్డు అభివృద్ధిచేయడానికి పంచాయితీరాజ్ అసెట్స్ నిధుల నుండి రు.84.50లక్షల పనులకు శంకుస్థాపన, 14వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ నిదులు రు.73లక్షలతో షాబాద్ జక్కంపూడి బిసి కాలనీలో 5 పనులు సిసి రోడ్లు, డ్రైన్ల పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొలిసారిగా ఏర్పాటు చేసే ఈ సిటీలో పరిశ్రమలు, ఐటి కంపెనీలు స్థాపించి అక్కడి స్థానికులకు ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. మార్చి మాసాంతానికి అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లేకుంటే ముఖ్యమంత్రి చంద్ర చంద్రబాబు నాయుడు స్వయంగా వచ్చి గ్రామాల్లో కూర్చుని దీక్ష చేస్తారని అధికారులను హెచ్చరించారు. ఈ సంవత్సరంలో చింతల పూడి ఎత్తి పోతల పథకంపనులు పూర్తి చేస్తామని, వైకుంఠపురం నుండి పల్నాడుకు కూడా నీళ్లిస్తామని మంత్రి తెలిపారు. కులం, మతం, రాజకీయం పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని మంత్రి వివరించారు. 16వేల కోట్ల లోటు బడ్జెట్, లక్షకోట్లు అప్పున్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పబలంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారన్నారు. ఉపాధి హామీ నిధులు, పంచాయితీరాజ్ నిధులు, ప్రత్యేక నిదులు తీసుకొచ్చామని, పైడూరుపాడు- జక్కంపూడి రోడ్డును రు.4కోట్ల 18 లక్షలతో అభివృద్ధి చేసుకున్నామని, రు.15లక్షలతో నిర్మిస్తున్న పంచాయితీ భవనం మార్చికల్లా పూర్తవతుందన్నారు. గ్రామస్తులు మంచినీటి సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా, కృష్ణాజలాలు సంపులోకి వచ్చాయని త్వరలో నీళ్ళు అందజేస్తామన్నారు. 59 గ్రామాల్లో జక్కంపూడి గ్రామానికి ఒక ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. గ్రామంలో 323 మందికి వ్యవసాయ రంగంలో రు.54.27 లక్షలు, డ్వాక్రా రుణాలు 45 గ్రూపులకు రు.10.94 లక్షలు, ఎన్‌టిఆర్ భరోసాగా 319 మందికి రు.143.13 లక్షలు, సిఎం సహాయ నిధి నుండి 11 మందికి రు. 17లక్షలు మంజూరు చేశామన్నారు.



ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ఆదివాసీల సంస్కృతిని కళ్లకు కట్టనున్న మేడారం జాతర

నేటి తరాలను అలరించేలా శిల్పకళా ప్రదర్శనలు

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా ఆదివాసీల సంస్కృతి, సంప్రదా యాలను కళ్లకు కట్టే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. గిరిజనులు, ఆదివాసీల తెగల చారిత్రక ప్రాధాన్యతను నేటి తరానికి చాటిచెప్పనుంది. ఇందులో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ మేడారంలో ప్రత్యేక మ్యూజియంను ఏర్పాటు చేసింది. ఈ మ్యూజియం నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.5కోట్లు మంజూరు చేసింది. సమ్మక్క-సారక్క ఆదివాసీ మ్యూజియం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఐదెకరాల స్థలం కేటాయించింది. ఈనెలాఖరున మేడారం మహా జాతరను పురస్కరించకుని ఆదివాసీ మ్యూజియాన్ని మంత్రులు ప్రారంభించారు. సమ్మక్క-సారమ్మలు క్రీ.శ.12వ శతాబ్దంలో జీవించినట్లు చరిత్రలో లభించిన ఆధారాలను బట్టి తెలుస్తున్నది. ఆనాటి పరిస్థితులు, సంస్కృతి, సామాజిక, ఆర్థిక స్థితి తదితర అంశాలు ప్రతిబింబించేలా 15 కోయ గ్రామాలలో సేకరించిన కళాకృతులను మ్యూజియంలో ఏర్పాటు చేశారు. వన దేవతలు సమ్మక్క-సారక్క చరిత్ర సులభంగా అర్థమయ్యేలా శిల్పరూప ప్రదర్శనలు ఉన్నాయి. వారు అప్పటి పాలకులపై చేసిన వీరోచిత పోరా టాలకు కళాకృతుల ద్వారా దృశ్య రూపం ఇచ్చారు. రాతి యుగం, రాక్షసగుళ్ల యుగం నాటి గుహ చిత్రాలను కూడా మ్యూజియంలో చూడొచ్చు. కోయ, గిరిజన సంస్కృతులను తెలిపే 30 ఫోటోలను మ్యూజియం గోడలపై ఏర్పాటు చేశారు. 12వ శతాబ్దంలో గిరిజనులు వాడిన విల్లంబులు, దానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు, సమ్మక్క గద్దెకు సంబంధించిన ప్రతిరూపం, జంపన్న వాగుతో పాటు సమ్మక్క జన్మ వివరాలు మొదలుకుని గిరిజనుల పక్షాన ఆమె చేసిన వీరోచిత పోరాటాలు, జాతర వైభవం, నిర్వహణ, భక్తుల నమ్మకాలు, ఆచార వ్యవహారాలు, కోయల నృత్య విశేషాలకు, కోయల నృత్య విశేషాలకు సంబంధించి 25 నిమిషాల నిడివి ఉన్న వీడియోను కూడా మ్యూజియంలో ప్రదర్శిస్తారు. కాగా, కేవలం 22 రోజుల వ్యవధిలో ఈ గిరిజన మ్యూజియం నిర్మాణం పూర్తి చేసుకోవడం విశేషం. ఎల్ ఆకృతిలో నిర్మించిన ఈ మ్యూజియం పూర్తిగా వెదురు గుడిసెను పోలి ఉంటుంది. రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించిన గిరిజన, కోయ స్త్రీ, పురుషులు మేడారం జాతరను సందర్శించే ఆధునిక భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి.

ఆసియా ఖండంలోనే అతిపెద్ద కూకట్‌పల్లి రైతు బజార్ ఆధునీకరణ

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: ఆసియా ఖండంలోనే అతిపెద్దదిగా గుర్తింపు పొందిన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కెపీహెచ్‌బీ కాలనీ)లోని కూకట్‌పల్లి రైతు బజారును ఆధుకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఈ రైతు బజార్‌లో వినియోగదారుల సంఖ్య పెరగడంతో పార్కింగ్ తదితర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న రైతు బజార్ స్థానంలోనే అన్ని వసతులతో జీ+2 భవనాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రైతు బజార్ ఆధునీకరణ కోసం 4.80 కోట్ల రూపాయల మేర నిధులను కేటాయించారు. త్వరలోనే మంత్రి టి.హారీష్‌రావు రైతు బజార్ వ్తితన పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలోని ఎకరం స్థలంలో 1999 జూన్‌లో కూకట్‌పల్లి రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ 180 దుకాణాలు ఉండగా, వీటిలో 75 షాపులను స్వయం సహాక బృందాలకు చెందిన మహిళలకు కేటాయించారు. మరో 105 దుకాణాలను గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయలు పండించే రైతులకు కేటాయించారు. 105 షాపుల్లో ఇద్దరు చొప్పున 210 మంది రైతులు నిత్యం పండించిన కూరగాయలను విక్రయిస్తున ఆనరు. ప్రతీ రోజు ఈ రైతు బజారుకు 8,100 నుండి 10 వేల మంది వరకూ వినియోగదారులు వస్తుంటారు. అదే ఆదివారం, సెలవు రోజుల్లో దాదాపు 13,100 మంది వస్తుంటారని మార్కెటింగ్ శాఖ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఎక్కువ సంఖ్యలో వినియోగదారులు వస్తుండడంతో రైతు బజార్‌లో పార్కింగ్ తదితర సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు రైతు బజార్‌లో కూరగాయలు విక్రయించే రైతులకు విశ్రాంతి గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొత్తగా నిర్మించబోతున్న భవనంలో మొదటి అంతస్తులో కూరగాయలు విక్రయించేందుక దుకాణాలను నిర్మించనున్నారు. రెండో అంతస్తులో రైతులకు విశ్రాంతి గదులు, క్యాంటిన్, సులభ్ కాంపెక్స్ నిర్మించుతారు. కింది భాగంలో మొత్తం వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించనున్నారు. ఈ ఆధునీకరణ పనుల సందర్భంగా ప్రస్తుతం ఉన్న ఈ రైతు బజార్‌ను కేపీహెచ్‌బీ కాలనీలోకి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్ పట్ల నిర్లక్ష్యం: మాజీ సిఎస్ కృష్ణారావు

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్ల పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు విమర్శించారు. ఈమేరకు టిట్వర్‌లో మంగళవారం ఆయన ఈ విషయాన్ని ట్విట్ చేశారు. ఆరు నెలలుగా ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు మేనేజింగ్ డైరక్టర్‌గా కాళీగా ఉందని, అయితే పద్మను ఈ పదవికి నియమించినప్పటికీ తిరిగి మంగళవారం బదిలీ చేశారన్నారు. ఇక కాపు కార్పొరేషన్‌కు కేవలంజ జాయింట్ డైరక్టర్ స్థాయి అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించారన్నారు. దీంతో కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్ల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతోందని చెప్పారు. ఈ కార్పొషన్ల ఎండి పదవికి పూర్తి స్థాయిలో ఐఎఎస్ అధికారిని నియమించకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే వల్లభనేని కార్యాలయం దగ్ధం

గన్నవరం(కృష్ణా), జనవరి 23ప్రభాతవార్త : అధికార పార్టీ గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ కార్యాలయం మంగళవారంరాత్రి కాలి పోయింది. కార్యాలయంలోని సమావేశ గదిలో ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ మంటలు క్షణాల్లో పక్కగదులకు వ్యాపిం చాయి. వెంటనే గమనించిన కార్యాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. మంటలు అదుపులోకి వచ్చి నప్పటికీ పొగకమ్ముకుంది. కార్యాలయంలోని ఫర్నీచర్‌ను, పత్రాలను, ఫైళ్ళను బయటకు తీసు కువచ్చారు. ఈప్రమాదంలో టివి, ఏసి, విలువైన సోఫాలు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో వంశీ హైదరాబాద్‌లో ఉన్నారు. ప్రమాదానికి విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ కారణమని ఎమ్మెల్యే కార్యాలసిబ్బంది తెలిపారు. ప్రమాదంలో సుమారు రూ.7లక్షలకు పైగా ఆస్థి నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నట్లు గన్నవరం అగ్నిమాపక అధికారి మురళీ కొండబాబు తెలిపారు. గన్నవరం సిఐ కె.శ్రీధర్ కుమార్ ప్రమాదస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

మంత్రి ఉమ సందర్శన : ఎమ్మెల్యే కార్యాలయం అగ్నికి ఆహుతయిన విషయం తెలుసుకున్న రాష్ట్రజలవనరులశాఖామంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు, ఎమ్మెల్సీ, జిల్లా టిడిపి అధ్య క్షుడు బచ్చుల అర్జునుడు హుటాహుటిన గన్న వరం చేరుకుని కాలిపోయిన ఎమ్మెల్యే కార్యాల యాన్ని సందర్శించి, పరిశీలించారు. ప్ర మాదకారణాలను వంశీ అనుచరులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ గన్నవరంలో టిడిపిఇ చక్కని కార్యాలయం నిర్మించారని ఈకార్యాలయం అగ్నికి ఆహుతి కావటం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో విలువైన ఫైళ్ళు, ఫర్నీచర్ కాలిపోవటంతో లక్షలాదిరూపాయల నష్టం వాటిల్లిందన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా ఇక ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అండర్ 19 ప్రపంచకప్‌లో అరుదైన రికార్డు
35 పరుగులిచ్చి 8 వికెట్లు తీసిన ఆస్ట్రేలియా బౌలర్ పోప్


పోప్

క్వీన్‌స్టోన్: ఐసిసి అండర్ 19 ప్రపంచకప్‌లో యువ ఆటగాళ్లు సంచలనాలు నమోదు చేస్తున్నారు. న్యూజిలాండ్‌లో జరుగుతోన్న ఈ టోర్నీలో ప్రస్తుతం క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన 18 ఏళ్ల లాయిడ్ పోప్ జట్టుకు ఓ హీరోలా మారాడు. 8 వికెట్లు తీసి రికార్డు సృష్టించాడు. మంగళవారం క్వీన్‌స్టోన్ ఈవెంట్స్ సెంటర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో లెగ్ స్పిన్నర్ అయిన పోప్ అద్భుతమైన బౌలింగ్‌ను ప్రదర్శించాడు. మ్యాచ్ మొత్తంలో కేవలం 35 పరుగులు ఇవ్వడంతో పాటు ఎనిమిది వికెట్లను తీశాడు. లాడ్ పోప్ విజృంభణకు ఇంగ్లాండ్ 96 పరుగులకే ఆల్ ఔట్ కాగా, ఆస్ట్రేలియా 31 పరుగులతో విజయాన్ని దక్కించుకుంది. టాస్ గెలిచిన ఆసీస్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లాండ్ బౌలర్లు బాంబర్, పెన్నింగ్టన్, జాక్స్ ధాటికి ఆసీస్ 33.3 ఓవర్లలో 127 పరుగులు చేసింది. లక్ష్యం చిన్నదే కావడంతో ఎవరైనా ఇంగ్లాండ్ విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లడం ఖాయం అనుకున్నారు. అందరి అంచనాలను తలకిందులు చేశాడు. ఆసీస్ బౌలర్ పోప్. నిప్పులు చెరిగే బంతులు విసిరి బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్‌కు క్యూకట్టించాడు. ఇద్దరు ఆటగాళ్లు మినహా మిగతా వారంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. 23.4 ఓవర్లలో 96 పరుగులకే ఇంగ్లాండ్ చేతులెత్తేసింది. 31 పరుగుల తేడాతో ఆసీస్ విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన పోప్‌ను ఆ దేశ మాజీ దిగ్గజం షేన్ వార్న్‌తో పోల్చడం మొదలుపెట్టారు. మరో షేన్ వార్న్ వచ్చేశాడంటూ ఆసీస్ మీడియా పోప్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ప్రస్తుత టోర్నీలో ఒకే మ్యాచ్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో పోప్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన పోప్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. పోప్ చేసిన 8/35 రికార్డు అంతకుముందు తన జట్టుకే చెందిన జాసన్ రాల్‌స్టన్ న్యూగినియా జట్టుపై చేసిన 7/15రికార్డు ఉంది. దాన్ని పోప్ తుడిచి పెట్టేశాడు.

నేటి నుంచి భారత్-దక్షిణాఫ్రికా మూడో టెస్టు


జోహెన్స్‌బర్గ్

జోహెన్స్‌బర్గ్: భారత్-దక్షిణాఫ్రికా మధ్య బుధవారం నుంచి మూడో టెస్టు ప్రారంభం కానుంది. ఇప్పటికే రెండు టెస్టులు గెలిచి దక్షిణాఫ్రికా సిరీస్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. మూడో టెస్టులోనూ గెలిచిన భారత్‌పై క్లీన్‌స్వీప్ చేయాలని సఫారీలు వ్యూహాలు రచిస్తుండగా, మూడో టెస్టులో ఎలాగైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని టీమిండియా భావిస్తోంది. జోహెన్స్‌బర్గ్ వేదికగా ఇరుజట్ల మధ్య మూడో టెస్టు జనవరి 24న ప్రారంభం కానుంది. జోహెన్స్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో బుధవారం మధ్యాహ్నం 1.30గం.ల నుంచి ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.

మూడో టెస్టుకు పేస్,బౌన్సీ పిచ్: మూడో టెస్టుకు పేస్, బౌన్స్‌కి సహకరించే పిచ్‌ను తాను రూపొందించినట్లు వాండరర్స్ మైదానం క్యూరేటర్ బ్యాయల్ వెల్లడించారు. సెంచూరియన్ వేదికగా గత వారం ముగిసిన రెండో టెస్టులో పిచ్‌పై ఇరు జట్ల ఆటగాళ్లు అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో మూడో టెస్టు నిర్వహణపై దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుప్రత్యేక శ్రద్ధతీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇప్పటికే పిచ్‌ని పరిశీలించిన ఇరు జట్ల కెప్టెన్లు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దక్షిణాఫ్రికా క్రికెటర్లు పిచ్‌పై సంతోషం వ్యక్తం చేశారు. వికెట్ ఖచ్చితంగా పేస్, బౌన్స్‌కి అనుకూలిస్తుంది. నాకు తెలిసినంత వరకు ఇరు జట్ల ఆటగాళ్లు పిచ్‌ని చూసిన తర్వాత ఎలాంఇ ప్రశ్నలు వేయరు అనుకుంటున్నా. సఫారీ జట్టుకే కాదు. భారత బౌలర్లకి కూడా పిచ్ అనుకూలిస్తుంది. ఐదు రోజుల పాటు పిచ్‌లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. కాబట్టి, ఇరు జట్లకీ ఇది ఆమోద యోగ్యమైన పిచ్ అని క్యూరేటర్ వివరించాడు.

భారత్‌పై క్లీన్‌స్వీప్ మా టార్గెట్ : ఫిలాండర్

భారత్‌ను టెస్టుల్లో క్లీన్‌స్వీప్ చేయడమే ప్రస్తుతం తమ జట్టు లక్ష్యమని దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ ఫిలాండర్ వెల్లడించారు. మూడు టెస్టుల ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు టెస్టులు ముగియగా, దక్షిణాఫ్రికా 2-0తో ఆధిక్యంలో కొనసాగుతోంది. బుధవారం నుంచి చివరి టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో మీడి యాతో ఫిలాండర్ మాట్లాడాడు. తొలి రెండు టెస్టుల్లోనూ భారత బౌలర్లు మెరిసినా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. దీంతో కనీసం మూడో టెస్టులోనైనా సత్తాచాటి పరువు నిలుపుకోవాలని టీమిండియా ఆశిస్తోంది. చివరి టెస్టు గురించఇ దక్షిణాఫ్రికా ఏమి అతిగా ఆలోచించడం లేదు. జట్టుకి ఇది మరో మ్యాచ్ మాత్రమే. కానీ, ప్రతి మ్యాచ్ గెలవాలనే తప నతోనే ఆడతాం. ఇప్పటికే సిరీస్ చేజిక్కినా, ఉదాసీనత తావివ్వకుండా మూడో టెస్టులోనూ గెలిచి సిరీస్‌లో భారత్‌ని వైట్‌వాష్ చేస్తాం. ఇందుకోసం ఇప్పటికే కఠినంగా ప్రాక్టీస్ చేసి బుధ వారం మ్యాచ్‌కి సిద్ధమయ్యాం. టెస్టు ర్యాంకింగ్స్‌లో జట్టు మళ్లీ అగ్రస్థానాన్ని దక్కించుకోవాలంటే, ఇకపై ఆడే అన్ని టెస్టుల్లోనూ గెలవాలనే నిర్ణయించుకున్నామని ఫిలాండ్ ధీమా వ్యక్తం చేశాడు.

రాజీవ్ ఆల్ ఇండియా క్రికెట్‌లో హైదరాబాద్ విజయం

ఫతేమైదాన్,జనవరి 23 ప్రభాతవార్త: క్రికెట్ ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ క్రీడా మైదానాల్లో జరుగుతున్న 5వ రాజీవ్ గాంధీ ఆల్‌ఇండియా అండర్ -19 టీ 20 క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. మహారాష్ట్ర, హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ గెలుపొందింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న మహారాష్ట్ర జట్టు 16.3 ఓవర్లల్లో 10 వికెట్లు కోల్పోయి 59 పరుగులు సాధించింది. ఈ జట్టులో పవన్ 14 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ జట్టు 7.5 ఓవర్లలో వికెట్ నష్ట పోకుండా 60 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది. సాయి 36 పరుగులు సాధించాడు. రాహుల్ రెడ్డి 6 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీయగా, అగన్, అశీస్ ఇద్దరు కలిసి 3 వికెట్లు తీశాడు. తెలంగాణ,రాజస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 18 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 79 పరుగులు సాధించింది. ఈ జట్టులో కార్తీక్ 19 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ 8 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయిన 206 పరుగులు బారీ స్కోర్ సాధించింది. ఈ జట్టులో ఎస్ఎస్ గుప్తా సెంచరీ పూర్తి చేసుకొని 110 పరుగులు సాధించగా, రోహిత్ సాగర్ 36,రాఖేష్ 31 పరుగులు సాధించాడు. బౌలింగ్‌లో పవన్ 2 వికెట్లు, వెంగముద్ 2 వికెట్లు సాధించాడు. కర్ణాటక, చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక గెలుపొందింది. నిర్ణీత ఓవర్లలో కర్ణాటక 3 వికెట్లు కోల్పోయి 126 పరుగులు సాధించింది. జట్టులో రవి 75 పరుగులతో పాటు 2 వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 5 వికెట్లు కోల్పోయి 87 పరుగులు మాత్రమే సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూర్ జట్టు 6 వికెట్లు కోల్పోయి 149 పరుగులు సాధించింది. ఈ జట్టులో రియాస్ 51 పరుగు సాధించాడు. జయరామ్ 2 వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆంధ్రప్రదేశ్ జట్టు 15.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 58 పరుగులు సాధించింది. ఈ జట్టులో అలీమ్ 21 పరుగు, బౌలింగ్‌లో హరిశ్ 21 పరుగులు ఇచ్చి నిఖిల్ 4 వికెట్లు సాధించాడు. ఉత్తరప్రదేశ్ తమిళనాడు మధ్య జరిగిన మ్యాచ్‌లో తమిళనాడు గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఉత్తరప్రదేశ్ జట్టు 16.3 ఓవర్లలో 10 కికెట్లు కోల్పోయి కేవలం 80 పరుగులు మాత్రమే సాధించింది. జట్టులో వినాయక్ సింగ్ 26 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన తమిళనాడు జట్టు 16.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 84 పరుగులు సాధించింది. ఈ జట్టులో కార్తీక్ 28 పరుగులు సాధించాడు. జార్ఖండ్, అరుణాచల్ ప్రదేశ్ మ్యాచ్‌లో జార్ఖాండ్ గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన జార్ఖాండ్ జట్టు 18 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 159 పరుగులు సాధించింది. ఈ జట్టులో శంకర్ 95, రాజా 54 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన అరుణాచల్ ప్రదేశ్ 17.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 89 పరుగులు మాత్రమే సాధించింది. బౌలింగ్‌లో శంకర్ 11 పరుగులు ఇచ్చి 4 వికెట్లు కూలాచ్చడు.హర్యానా, సిఎస్ఎఫ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సిఎస్ఎఫ్ఐ జట్టు 10 వికెట్ల తేడాతో హర్యానా గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన హర్యానా జట్టు 17 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 80 పరుగులు సాధించింది. ఈ జట్టులో కార్తీక్ 48 బంతుల్లో 51 పరుగులు సాధించాడు. బౌలింగ్‌లో అజయ్ 2 వికెట్లు,నిఖిత్ రెడ్డి 2 వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన సిఎఫ్ఐ జట్టు 9.1 ఓవర్లలో 84 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది. ఈ జట్టులో వంశీ 38 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు.


సిఎఫ్ఐ, హార్యానా జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్న సిఎఫ్ఐ జట్టు క్రీడాకారుడు అజయ్

ఐసిసి మహిళల టీ20కి తొలిసారి ఆతిథ్యమిస్తోన్న విండీస్



వెస్టిండీస్: ఈ ఏడాది నవంబర్ 9 నుంచి 24 వరకు జరిగే మహిళల టీ20 ప్రపంచకప్ వెస్టిండీస్ ఆతిథ్యమిస్తోంది. వెస్టిండీస్‌లోని అంటిగ్వా, బార్బుడా, సెయింట్ లూసికాలు ఈ ప్రపంచ కప్‌కు ఆతిథ్యమిస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మంగళవారం అధికారిక ప్రకటన చేసింది. బిడ్డింగ్ ప్రాసెస్‌లో క్రికెట్ వెస్టిండీస్ మహిళల ప్రపంచకప్ కోసం మొత్తం మూడు వేదికలను ఎంపిక చేసింది. ప్రిలిమినరీ రౌండ్ మ్యాచ్‌లకు గాను సెయింటి లూసికాలోని గుయానా నేషనల్ స్టేడియంతో పాటు డారెన్ సమీ స్టేడియం ఆతిథ్యమివ్వనున్నాయి. ఇక, అంటిగ్వాలోని సర్ వివ్ రిచర్డ్స్ స్టేడియంలో రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనుండగా, ఫైనల్‌కు బార్బుడా స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. మహిళల ప్రపంచకప్ టోర్నీకి ఇప్పటికే ఆతిథ్య వెస్టిండీస్‌తో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక దేశాలు సాధించాయి.

మొత్తం 9 దేశాలు పాల్గొనే ఈ టోర్నీలో ఇప్పటికే ఏడు దేశాలు అర్హత సాధించాయి. మిగతా రెండు స్థానాల కోసం బంగ్లాదేశ్, హాలెండ్, ఐర్లాండ్, పాపువా న్యూ గినియా, స్కాట్లాండ్, థాయ్‌లాండ్, ఉగాండా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స ్మధ్య తీవ్ర పోటీ నెలకొంది. నవంబర్‌ల జరిగే ఈ మహిళల ప్రపంచకప్ టోర్నీకి వెస్లిండీస్ తొలిసారి ఆతిథ్యమి స్తోంది. కాగా, 2016లో కోల్‌కతా వేదికగా జరిగిన మహిళల ప్రపంచకప్ టోర్నీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ జట్టు కెప్టెన్ టేలర్ 2017 సంవత్సరానికి గాను ఐసిసి ఉమెన్ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది.

టీ20 జట్టులోకి మళ్లీ వస్తా : సురేశ్ రైనా

న్యూఢిల్లీ: టీమిండియాలోకి త్వరలోనే తాను పునరాగమనం చేస్తానని భారత మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనా ధీమా వ్యక్తం చేశాడు. గత ఏడాది చివర్లో యో-యో ఫిట్‌నెస్ టెస్టు పాసైన సురేశ్ రైనా, ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో భాగంగా సోమవారం బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ తరుపున మెరుపు శతకంతో ఫామ్‌లోకి వచ్చాడు. ఫిట్‌నెస్ సమస్యలు, పేలవ ఫామ్ కారణంగా దాదాపు రెండేళ్లుగా వన్డే జట్టుకు దూరంగా ఉంటున్నా రైనా...గత ఏడాది టీ20 జట్టులో ఆడాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 18 నుంచి దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనున్న నేపథ్యంలో టీమిండియా నుంచి తనకు పిలుపొస్తుందనే ధీమాతో రైనా ఉన్నాడు. భారత్ జట్టులోకి పునరాగమనం చేసేందుకు చాలా కష్టపడుతున్నాను. టీ20ల్లో మళ్లీ శతకంతో ఫామ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. అదీ సౌరవ్ గంగూలీ లాంటి గొప్ప క్రికెటర్లు ప్రత్యక్షంగా చూస్తున్న సమయంలో శతకం సాధించడం మరింత సంతోషం. గత కొద్ది రోజు లుగా కోచ్ సాయంతో ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తూ తప్పిదాలను దిద్దుకుంటున్నా. త్వరలోనే టీమిండియా తరుపున టీ20లు ఆడతాననే నమ్మకం నాకుంది.


ప్రస్తుత ఫామ్‌ని కొనసాగించాలని ఆశిస్తున్నానని రైనా వివరించాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.